
## పూర్తినవల





నారిగా! ఒరేయ్! నారిగా!

అది పిలుపుకాదు. గర్జన! అలా గర్జిస్తున్నది మృగరాజుకాదు. ఆ ప్రాంతానికి మకుటంలేని మహారాజు అని కొందరు పొగిడే రావుగారు.

కొందరు చైన్‌స్మోకర్స్‌కి పెదవుల మధ్య సిగరెట్ వుంటుంది ఎప్పుడూ. కాకుంటే, కాస్సేపది వేలి ప్రేళ్లమధ్యకి మారుతుంటుందంతే! కొందరి పెదవుల మధ్య 'పైప్'! వాటిలోనూ బంగారు, వెండి, దంతం, మట్టి, ఇలా వారివారి అంతస్తులను బట్టి వుంటాయి. కొందరి నోళ్లలో నిరంతరం పొగాకు తమ్మే, మరి కొందరి నోళ్లలో ఏమం పోకలు, వక్కలు, లేదా కారా కిళ్లీ, ఇలా అందరికీ వారి వారి వ్యసనాల తాలూకు పదార్థాలుంటాయి. కొందరికి కాఫీ కప్పు, సోడకి వేలికే ఆభరణంలా పోసెస్తుంటుంది.

కానీ రావుగారి నోట్లో మాత్రం ఏమీ వుండదు గానీ, ఆయన గారి నాలుక మీద తెలుగుభాషకు సంబంధించిన అతి అసాంఘిక, నాగరికమైన బండ తిట్లన్నీ వుంటాయి. ఆయన జోక్ వేస్తే బూతుమాట. పెదవి కదిపితే బండతిట్టు, కోపంవస్తే ఇక వరదే పని. తిట్ల వరద. ఎదుటివాడిని కాకా పట్టదల్చుకున్నా, వెటకారం చేయదలచినా, అందులోనూ ఏదో ఓ పెద్ద తిట్టు అప్రయత్నంగా వెలువడుతుంది. ఆయనగారి సన్నిహితులంతా ఈ తిట్లకి అలవాటు పడినవారే. బహుశా ఆయన పుట్టినక్షణంలో ఏ తిట్టుదేవతో ఆయనగారి నాలుక మీద తిట్టు బీజాక్షరాలేవో రాసేవుంటుంది లెమ్మని ఆయనగారి ఆప్తమిత్రులు సరదాగా అంటుంటారు.

అలాగని రావుగారు చదువురానివాడేం కాదు. నెల్లూరు జిల్లాలోని ఓ మారుమూల పల్లెలో పుట్టిన ఆయన... జన్మించిన సందర్భంలో దేవదుందుభులు మ్రోగటం, పూలవానలు కురవటం లాంటి విచిత్రాలేవీ జరగలేదు కానీ, ఉమ్మడి కుటుంబంలోని ఓ ముగ్గురు అన్నదమ్ములు తమలో ఎవరికీ సంతాన ప్రాప్తి లేకపోగా ఇద్దరు ముగ్గురు భార్యల్ని పెళ్లాడి, నిరాశపడి, ఇక తమదైన ఆస్తి అంతా ఏ దత్తుడికో దౌర్భాగ్యుడికో చెందాల్సి కాబోలు అని తెగబాధపడిపోతున్న సమయంలో ఆ అన్నదమ్ములలో మధ్యవాడైన రఘుపతి రెండో భార్య రత్తమ్మకు పుట్టాడు రావు. అందుచేత ఆ కుటుంబం వారే బాలసారెనాడు భారీగా ఖర్చించి, అన్నదానం చేసి, తమతో తమ వంశోద్ధారకుడికీ కూడా ఓ ప్రత్యేకతని ఆపాదించుకున్నారు. తమ ఇలవేల్పు అయిన లక్ష్మీనరసింహస్వామి పేరు వచ్చేలా "లక్ష్మీనరసింహారావు" అని పెట్టారు పుత్రరాడి పేరు. రానురాను పేరు పొడుగనిపించి 'రావుగారి'గా స్థిరపడిపోయాడు. అట్టే చదువులు సంధ్యలు ఎక్కువగా ఎవరికీ అంటని ఆ గ్రామ ప్రాంతంలో రావుగారే మొదటిసారిగా ప్లీడరు పరీక్ష వ్రాసి, పాసైన ఘనుడు. అలా కూడా రావుగారు అనే గౌరవాన్ని పొందగలిగాడు. అయితే లాయరుగా ఎక్కడైనా ప్రాక్టీసు పెడదామన్న ఆలోచన వంగ లేదతగాడికి. కారణం పల్లెలో మూడు వాటాల ఆస్తి, తెల్లకొండల్లాటి ఆరుగాండ్ల (ఆరు జతల) ఎద్దులూ, పాడీ, పంటా వుండగా పల్లెవిడిచి పట్నం పోవాలనిపించలేదు. పల్లెలో స్థిరనివాసం నిర్ణయమైనాక తనదైన ఓ ప్రత్యేక హోదా మెయిన్‌టెయిన్ చేస్తున్నాడు రావుగారు. కార్డు ముక్క వ్రాయించుకోవాలన్నా, కవరుమీద అడ్రసు ఇంగ్లీషులో రాయించుకోవాలన్నా, టెలిగ్రాం చదివించుకోవాలన్నా ఇలా ఏ చిన్న అక్కర వచ్చినా, రావుగారి దగ్గరకు పరుగెత్తుకు వస్తారు జనం. వారిలో కొందరు చదువుకున్నవారున్నా 'లా' చదివినవాడూ, అపరిమితమైన ఆస్తికి ఏకైక వారసుడూ, వచ్చినా, కోప్పడినా తిట్లతోనే పోసేవాడూ అయిన రావుగారిమీద ఆ ప్రాంతం ప్రజలకు ప్రత్యేక అభిమానం. గ్రామానికి ఏదో కొంత మేలుచేశాడన్న కృతజ్ఞత కూడా వుంది. అందుకే అక్కడతగాడు మకుటంలేని మహారాజు. అక్కరవున్న వారికి పది రూపాయలు అప్పుపెట్టినా, దానం ఇచ్చినా ఆయనదే మొదటి చెయ్యి. ఆ కారణం

గా కూడా ఆయనగారి తిట్లు దీవెనలా భరించే సహనం అలవర్చుకున్నారు జనం.

అసలే 'రావు'ది భారీవిగ్రహం. గారాబం, వెన్నమీగడం బలంతో పాతకాలపు పురాణకాలపు 'భీముడి' లా వుంటాడతగాడు. అతగాడి ప్రక్కన నిలబడితే, అతగాడి భార్య సీతమ్మ, సన్నగా, పొట్టిగా మహోన్నతం నీడలో కూర్చున్న నువ్వు పిట్టలా వుంటుంది!

ఈ రోజు ఉదయాన్నే రావుగారికి నారిగాడి మీద పీకల వరకూ కోపం వచ్చింది. కోపంలేని సమయాలలోనే ఆయనగారి నోరు ఉప్పెన నాటి వరదలా తిట్లుసాగిస్తుంటుంది. ఇక కోపం వచ్చినపుడు చెప్పాలా? అది గోదావరి వరదలా గట్లు పుట్టలు తెంచుక మరీ ప్రవహిస్తుంది. 'నారిగా! ఒరేయ్ నారిగా'! మళ్లీ గర్జించారాయనగారు. ఈ మారు గర్జనతో ఆగలేదు. తిట్ల ప్రవాహం గట్టుతెంచుక సాగుతోంది. నారిగాడు అనబడే నారయ్య, పశువుల కొట్టాం వెనకగా, మొర్రి క్రింద పెట్టిన్న కొయ్యదుంగ మీద కూర్చుని చుట్టతాగుతున్నాడు. యజమాని అయిన 'రావుగారి'కి తిట్ల వ్యసనంలానే, నౌకరు అయిన నారయ్యకు 'చుట్ట' వ్యసనం. రావుగారు కూర్చునివున్న వరండాకూ, నారయ్య చాటుగా కూర్చునివున్న పశువుల కొట్టానికీ అట్టే దూరం లేదు. రావుగారి నోటి నుండి గంటకి వంద కిలోమీటర్ల వేగంతో వెలువడుతున్న తిట్లు తుఫానుహోరు నారయ్యకు వినిపిస్తూనే వుంది. అయినా నారయ్య తాను కోరినప్పుడు చెప్పుడు రప్పించుకోగల మహాజ్ఞాని! ప్రపంచంలో అతగాడి కిష్టమైనవి రెండే రెండు! మొదటిది చుట్టలు. రెండోది పశువులు! తాను, చుట్ట, పశువులు మాత్రమే నిత్యమూ, సత్యమూ అయినవనీ, మిగతా ప్రపంచమంతా రజ్జుసర్ప భ్రాంతిలాంటిదనీ అతగాడి ప్రగాఢ విశ్వాసం. చుట్టపొగ నోట్లోకి పీల్చటం, ఆ దివ్యామభూతిలో ఒకానొక సమాధి స్థితిని పొందినట్లు, అవాజ్ఞనస గోచరమైనపోయిలో నిలిచిపోవటం, ఆ తర్వాత కాస్సేపటికి తాపీగా పొగ వదలటం, అన్న ఈ ప్రక్రియలు మూడూ 'కుంభక, పూరక, రేచక' పద్ధతిలో జరుగుతుంటాయి. పశువు మూపుమీద చెయ్యి వేశాడంటే చాలు. చెన్ను నిమిరితే చాలు, గంగడోలు నవరిస్తే చాలు. అవి అతగాడికేం చెబుతాయో ఎవరికీ తెలీదుగానీ, అతగాడు మాత్రం అవి హుషారుగా వున్నాయో లేదో ఈ రోజు అరక దున్నేందుకు ఇష్టపడుతున్నాయో లేదో, అలిగివున్నయో లేదో, ఆ స్పర్శ ద్వారానే కనుక్కుని, ఇతరులకు చెప్పేస్తాడు. వాటి కోపం, ప్రేమ, ప్రణయం, ఆకలి, రోగం, ఒకటేమిటి? అన్నీ తెలుసతగాడికి. పశువుని 'పశువు' 'గొడ్డు' అనడెప్పుడూ. 'పసరం' అంటాడు ముద్దుగా.

పది నిముషాలు గడిచిపోయాయి. అక్కడ రావుగారు తిట్టి తిట్టి అలసిపోయారో, తెలుగు భాషలోని తిట్లు అయిపోయాయో తెలీదుగానీ.

'ఒరేయ్ శాయిలూ! ఆ నారిగాడసలు బ్రతికున్నాడో, చచ్చాడో చూసిరారా! అంటూ ఆపేసి, ఈజీ ఛైర్‌లో రిలాక్స్ అయ్యారు. ఆ అవకాశం కోసమే చూస్తున్న శాయిలు సంధించి విడిచిన బాణంలా కొట్టం వెనకాలకు పరుగెత్తాడు. ఆ సరికి నారయ్య 'చుట్ట పీల్చే దివ్యామభూతి' కూడా పూర్తయింది. ఈడ కూకునుండావా? అయ్యగోరు కేకలెయ్యటం ఇనిపించలే? రా! తొరగా! అందాకా అయ్యగారికి 'అగ్గి' అంటించి ఆయన్ని తిట్లవరదలోకి నెట్టిన శాయిలు, లోలోపల సంతోషాన్ని అణుచుకుంటూ అన్నాడు నారయ్యకేసి చూస్తూ.

"ఎందుకురా శాయిలూ? పొద్దున్నే అయ్యగారట్టా కేకలేతున్నారు?" శాయిలువేపు అనుమానంగా చూస్తూ అడిగాడు నారయ్య.

"ఏమిటికో! నాకేటిదెల్సు?"

"నీకు తెలీకుండావే, పరగడుపున అయ్యగారట్టా తిడుతుండాకా నన్ను? సాడీకోరు నిదవా? ఏటి చెప్పినావో నామీన!" నోటనిండా పూరిన నీటిని వుమ్మేస్తూ లేచాడు నారయ్య.

"ఇదీ మరీ బాగుందోయ్ నారయ్యా! నా మీన బడి ఏడుత్తావేటి? సాడీలు సెప్పే ఉద్దేగవా నాకు? అయ్యగోరెందుకు కేకలేత్తుండారో, కారణం నాకేటి తెలుసుద్ది? ఫో! ఫో! ఏలాగ పరపర్తి లోకలూ, మూపులూ నిమురుతా కూకుంటే తెల్లారుద్దా నాకు? బోలెడంత పనుంది! రుసరుసలాడుతూ కొట్టం శుభ్రంచేసే పనిలో మునిగిపోయాడు శాయిలు. నారయ్యకిక తప్పలేదు. మెల్లిగా రావుగారి ముందు కొచ్చి నిలబడ్డాడు. నారయ్యను చూడగానే మళ్లీ రావుగారిలో కోపం తారస్థాయికి చేరుకుంది.

"నిన్న మన ఎద్దుల్ని ఆ కృష్ణమూర్తిగారి చేలో మోపావుకదూ?" కోపంగా అరిచాడు రావుగారు.

"ఎవురు సెప్పారండీ?" అన్నాడు నారయ్య తాపీగా.

"ఎవరు చెబితే నీకెందుకు? మేపావా? లేదా"? రావుగారు కటువుగా అరిచారు.

"లేదండీ!"

"లేదూ? నిజం చెప్పు! ఈ రోజు నీ సంగతేదో అటో ఇటో తేలిపోవాలి"! రావుగారు పట్టుదలగా అరిచారు. శాయిలు కొట్టం శుభ్రం చేస్తున్నట్లే ఓరగా చూస్తున్నాడు ఇటువేపు. వాడి పంచేంద్రియాలూ, అయ్యగారు తమవున్న వరండాలోనే ఉన్నాయని పసికట్టాడు నారయ్య. లోలోపల శాయిలుగాడిమీద పళ్లు నూరుకున్నాడు. అయినా ధృడంగా అన్నాడు.

"లేనే లేదండీ బాబుగారూ! నేనసలు మేపలేదు. కాకుంటే మన ఎద్దుల్ని ఆ టేపు బీటి వేపు తోలుకెల్తున్నానండీ మేతకి! మద్దెలో కిష్టమూర్తిగారి చేనుంది కదండీ! అదేం పట్టాపొలం కాదు. శివాయి భూమి! అనాదీనం! అది! అయ్యా.... నిజె? ఎద్దులే మేసాయండీ! నే మేపలేదుగాక మేపలేదు! పచ్చగా గడ్డి యాడ కనిపిత్తే, అడికి పసరాలు ఆగూదియ్యవేటి? అవేం మనుసులా! వద్దంటే ఇనుకోవటానికి! కొన్ని పన్లు సెయ్యొద్దంటే మనుసులే ఇనుకోరే ఒక్కోసారి, మరి పసరాలు ఇంటాయటండీ పచ్చ గడ్డి కనిపిత్తే?

రావుగారు అవాక్కుగా కూర్చుండిపోయారు ఓ నిముషం పాటు! మరోకప్పుడయితే నారయ్య తర్కానికి నవ్వు ముంచుకొచ్చేదే గానీ, ఈ రోజు పరిస్థితి అది కాదు. ఇందులో రాజకీయం వుంది. తన భవిష్యత్తు ప్రశ్నార్థక ఉంది. కృష్ణమూర్తి చేను తన ఎద్దులు మేసాయి! అది వూరందరికీ తెలిసింది! కృష్ణమూర్తి "పోనీలే" అని "దయగా" వదిలాడట బందెలదొడ్డికి తోలకుండా! అదీ వూరంతటికీ తెలిసింది! ఇందులో ఎంతటి అవమానం. రాజకీయ పుటెత్తున్నదీ ఈ "పసరం" గాడికెలాతెలుస్తుంది? "పోనీలే"! అని కృష్ణమూర్తి ఎందుకూరుకున్నాడు? నిజానికి తన ఎద్దులు మేసిన భాగం అరసెంటు అయితే, మిగతా చేనూ, చేలోని కంది, రాత్రికి రాత్రి మనుషుల చేత కోయించి, పశువుల చేత నంగ దొక్కించి, అదంతా తన ఎద్దులు మేసాయనీ, పైరు నష్టపరిహారమని "యాగీ" చేసి పది మందిలో పరువుతీసేవాడు కృష్ణమూర్తి.

"దావా" అంటూ బెదిరించేవాడు. "పోనీలే" అంటూ గొప్పగా క్షమించేసిన పోజుపెట్టాడంటే... ఏదో పెద్ద ఎత్తే ఇది! శాయిలు రహస్యంగా ఈ విషయమంతా ఉదయాన్నే చెప్పాడు కాబట్టి తన పశువులు, నారయ్య అలా మేపిన వైనం అయినా తెలిసింది! లేకుంటే బ్రహ్మరుద్రాదులకు తెలియనివ్వడు నారయ్య! అతగాడికి కావలసింది పశువులు కడుపునిండా మెయ్యటం మాత్రమే! అది ఎవరి చేనుగానీ, ఎవరి పైరుగానీ నాకు!

"అవి పశురాలు సరే! నువ్వు మనిషివి కావూ? వాటి వెనకాల నువ్వెళ్లిందెందుకు? వాటిని కాపలా కాయటానికా? లేక ఎవరి చేనో మెయ్యనివ్వటానికా?" గొంతు చించుకుంటున్నట్లు అరిచాడు రావుగారు.

నారయ్యక్కూడా కోపం ముంచుకొచ్చింది. పశురాలు కాస్తంత పచ్చగడ్డి మేస్తే ఇంతలా రేకెత్తెయ్యాలా? అదుగో, గుడ్లగూబలా చూస్తున్న ఆ శాయిలుగాడి పనే అయ్యుంటుందిదంతా! సాడీకోరు వెధవ! ఏదో అగ్గి అంటించేసాడు అయ్యగారికీ పొద్దున్నే! "నేను మడిసినే బాబూ! మరి నా మాట తమరెప్పుడైనా ఇంటున్నారా? వున్న భూమంతా పొగాకు ఏట్టకండి బాబూ, పశురాలకు పచ్చిమేత ఓ నాలుగెకరాలేసుకుందాం అని నెత్తీనోరూ బాదుకుంటే ఇనిపించుకున్నారా? ఈ ఏడు వాటికి 'దానా' లేకపోయె! అవి పచ్చిమేత కోసం మొగం వాచిపోయె!

ఆ సాడీకోరెదవ శాయిలుగాడి మాటంటే తమరికేమొచ్చె గురిపడిరింది బాబూ! ఒడికి పశురాలు ఎట్టాపోతే ఏం? 'పొగాకు' 'పొగాకు' అంటూ అడుగంతుకెత్తుంటే తమరేడ్చుత్తిరి! వూళ్లో అందరి పశురాలూ పచ్చిగడ్డి మేసి పెళ్లగం తురేత్తుంటే మనయి ఈడుకోసుకుంటూ ఎండు గడ్డేమేయాలొచ్చె! మొన్నగాక ఆ మొన్న కొనుక్కొచ్చారంట, క్రిష్టమూర్తిగారు బక్కకోడెదొన్ని! ఒక రోజు అల్లా చేలో కొత్తగడ్డి మేసి ఎలిసె అందోతెల్లులా వుంది! రంకెలెత్తుందాది. నారయ్య చెప్పుకుపోతున్నాడు.

కామధేనువులాంటి ఆవు, కల్పవృక్షంలాంటి పొలము, గంగిగోవులాంటి సీతమ్మలాంటి భార్య వుండగా రావుగారెవరేనా సరే అతి త్వరలో 'రావణాసురుడు'గానో 'హిరణ్యకశిపుడు'గానో మారే ప్రమాదం ఎంతైనా వుంటుంది పల్లెటూళ్లలో. కాని రావుగారికి రాజకీయాల పిచ్చి మొదలై అదీ మధ్యనే ముదురుతోంది. అంచేత రాజకీయాల్లో పైకి రావాలనే దీక్షలో, ఇతర వ్యసనాల్నిగానీ బలోపసల్నిగానీ పైకి రానివ్వటం లేదాయనగారు.

అయితే ఆ గ్రామంలోనే కృష్ణమూర్తి అనే రావుగారి సమవయస్కుడు కూడా రావుగారికి అన్నిటిల్లోనూ పోటీగా పైకి వస్తున్నాడు. అప్పట్లో రావుగారితో పోటీ చేయలేకున్నా, అతగాడూ ఎం.ఏ పాసయ్యాడు. అతగాడి తల్లి తండ్రీ చిన్నప్పుడు చనిపోవటంతో పెంచిన మేనమామ ఎం.ఏ వరకూ చదువు చెప్పించాడు. ఈ గ్రామంలోనే వంశయ్యగారి ఏకైక కూతురు రాజ్యలక్ష్మిని పెళ్లాడి, వంశయ్యగారి వ్యవసాయం చూసుకుంటూ ఈ గ్రామంలోనే వుండిపోయేట్లు ఇల్లరికపుటల్లుడిగా వచ్చాడు కృష్ణమూర్తి. పేరుకు ఇల్లరికపుటల్లుడే గాని, కృష్ణమూర్తి చాలా ఆత్మాభిమానం కలవాడిగా పేరుతెచ్చుకున్నాడు. భార్య రాజ్యలక్ష్మి ద్వారముంతోబాటు, అత్తగార్ని, మామగార్ని కూడా తన మంచితనంతో గెల్చుకున్నాడు. గ్రామంలో పెద్దలని మెప్పించాడు. అంట్లో అతగాడు అల్లుడు కాడు, కొడుకు! స్వంతదారు. గ్రామంలో అతగాడు మర్యాదా, మన్ననా తెలిసిన యువకుడు. రావుగారితో అన్నిటా సమానహోదా కలిగిన వ్యక్తిగా గుర్తింపబడ్డాడు. చదివింది ఎం.ఏ అయినా, పుట్టింది రైతు కుటుంబంలో కావటం వల్ల కృష్ణమూర్తికి వ్యవసాయమన్నా, ఎద్దులన్నా, కోడెలన్నా, పశువులన్నా అపరిమితమైన ఉత్సాహం. తన కోడెల్ని సంతలో బహుమతి గెల్చుకొనేలా చేయాలని ఈ మధ్య వాటికోసం ప్రత్యేక 'దాణా'లు ఏర్పాటుచేస్తున్నాడు కృష్ణమూర్తి. ఇవన్నీ శాయిలు ద్వారా ఎప్పటికప్పుడు వింటున్నాడు రావుగారు.

పల్లెటూళ్లలో 'పగ'లు అంటుకోవు. అంటించబడతాయి. 'పార్టీలు' లేవవు. లేవబడతాయి. ఇప్పటిప్పుడే ఇందాకా ప్రశాంతంగావున్న ఆ గ్రామంలో రాజకీయ దుర్గంధం లేసుకువస్తోంది. తనకి పోటీగా కృష్ణమూర్తి పేరుపైకి వస్తోందన్న 'జెలసీ' రావుగారిలో ప్రారంభమౌతోంది. ఆ ఈర్ష్యకు చమురుపోసి, అగ్గి అంటించి ఎప్పటికప్పుడు పైకి ఎగదోసే ప్రబుద్ధులుకూడా తయారౌతున్నారు. రావుగారి దృష్టి గ్రామ రాజకీయాల మీదుగా తాలూకా, జిల్లా, రాష్ట్రం వేపు సారించేందుకు దోహదం చేస్తూ కొందరు భజనపరులు బయల్దేరారు.

ఆ రోజు రావుగారికి అగ్గి అంటుకున్నట్లుంది ఒళ్లంతా. రెండేళ్ల క్రితం సేద్యపుపనుల్లోకి రోజు కూలీగా ప్రవేశించిన శాయిలు. తనదైన ఓ ప్రత్యేక తెలివి తేటలతో రావుగారిని 'స్టడీ' చేశాడు అస్తమానూ. దిక్కూమొక్కూలేక, దక్షిణాది నుంచి వలస వచ్చేశానని చెప్పుకొని గ్రామంలో రావుగారి అండచేరిన శాయిలు. రెండేళ్లలో కండబట్టి, వన్నె తేలాడు. వాడి మెదడు కూడా ఆ మేరకు పెరిగింది. రావుగారికి అవసరమనిపించే కబుర్లేవో గ్రహించాడు. ఆ మేరకు ఏది చిక్కినప్పుడల్లా రావుగారికి కబుర్లు చెప్పి అరికాళ్ల మర్దనా చేసి, రావుగారిదగ్గర చనువునీ, మెప్పునీ సంపాయించేశాడు. వాడు ఉదయాన్నే ఏదో 'రవ్వ' అంటించేశాడు రావుగారికి. నిద్రలేచి, మేడదిగి వచ్చి, సీతమ్మ కడిగిన ముత్యంలా ఎదురొచ్చి, అందించిన కాఫీ గ్లాసందుకొని సిప్ చేస్తూ కొట్టంలో గాటిగుంజలకు కట్టేసివున్న నందుల్లాటి, పెద్ద పెద్ద తెల్ల కొండల్లాటి ఎనిమిది ఎద్దుల్ని గర్వంగా చూసుకుంటున్న రావుగారికి, శాయిలుగాడందించిన 'నిప్పురవ్వ' తాగుతున్న కాఫీ కంటే వేడిగా, మెదడు, శరీరమూ చురుక్కుమనేలా అనిపించింది. ఫలితంగా, నారిగాడు అనబడే నారయ్య మీద తిట్ల యుద్ధం ప్రకటించేశారాయనగారు. ఇప్పుడు నారయ్య సుదీర్ఘంగా చెప్పుకుపోతున్న జవాబుతో ఆయనకింకా మరిగిపోతోంది రక్తం. అయినా నారయ్య 'అయ్యగారి' మూడ్ గమనించే స్థితిలో లేడు. తన ధోరణి తాను సాగించుకుపోతున్నాడు.

"పశువుల ఉసురు సామాన్యమైనదేటి బాబూ? మనకు నోరుండాది. తిడతాం, తినటానికి క్యా వసేం దేదో అడుగుతాం! అటికేంవుండాది? మనమే అటి కడుపు కనిపెట్టి మేపాం! ఎన్ని ఏటిచాయలు తుంగైనా మేపుకొద్దారని మన పశురాల్ని తోలుకెల్లామ. దోవలో కిష్టమూర్తిగారి చేనుండాది నిజమే! కిష్టమూర్తిగారు చేలో ఏదో కొత్తరకం గడ్డి నాటించాడు! దాని పేరేటో వుందండీ బాసలో! కోత్తావుంటే పెరుగుతావుంటాదిట. నవనవలాడుతూ పెరుగుతుంటాది. మాంచి ఎండాకాలమైనా మిషన్‌తో నీళ్ళెత్తే మోకాళ్లెత్తున పెరిగొత్తాదిట! ఆ గడ్డి వాసన తగిలిందో ఏటో... పశురాలు మరి నిలవలేదండీ! అగెత్తాయి. ఈ లోగా నేనదిరించాను అట్నే. కిష్టమూర్తి సేద్యగాడు పిచ్చిగాడు మీకెరికే కదా? ఆడూ సాడీలు సెప్పటంలో ఈ శాయిలుగాడికి తాతో, ముత్తాతో. కిష్టమూర్తిగాన్ని కేకేసుకొచ్చాడు. కిష్టమూర్తి గారు కూడా వచ్చి పశురాల్ని చూచి ఏం అనలేదు. నవ్వాడు.

పోన్లేనారయ్యా! పశువులుకదా? పచ్చిగడ్డి వాసనకి పరిగెత్తుకువచ్చాయి. నువ్వు మాత్రం కావాలని తోలావా ఏమిటి? మరోమారు రానివ్వకు చేలోకి ఎద్దుల్ని, మీ బాబుగారు రావుగారికి చెప్పి, మీరూ ఇలాటి గడ్డి... వారు దొరుకుతుంది పశువుల ఫారమ్స్‌లో. అది తెచ్చి నాలుగెకరాలు నాటేశారంటే, ఎప్పుడూ తరగకుండా పచ్చిగడ్డి వుంటుంది. అసలే రావుగారి గిత్తలు పందెపు గిత్తలైపోయె! జిల్లాలో పేరుపొందిన పశువులైపోయె! వాటికి 'దాణా' మంచిదుండాలి! నీ చేతిలో మంచి మేపువుంటే అసలే కొండల్లా వున్న ఎద్దులు నిజంగా వెండి కొండల్లా కనిపించి, రాష్ట్రంలో జరిగే ఎద్దుల పోటీలన్నిటిల్లోనూ ఫస్టు ప్రైజు తెచ్చుకుంటాయి. అని మెచ్చుకున్నాడండీ! మనెద్దుల గంగడోళ్ల ఎంత ప్రేమగానో నిమిరాడండీ! "రావుగారి లక్ష్మి అంతా ఈ కోడెల్లో వుంది నారయ్య" అని మూపులు తట్టాడండీ! నారయ్య ఓ విధమైన తన్మయత్వంతో అన్నాడు.

ఇంత సుదీర్ఘమైన జవాబు, శ్రద్ధగా వింటుంటే రావుగారి 'ఊహ' మరికాస్త దెబ్బతిన్నది. కృష్ణమూర్తి అంత సౌమ్యంగా చెప్పాడు. అంత గొప్పగా తన ఎద్దుల్ని పొగిడాడా? మరి శాయిలు గాడేమిటి అలా చెప్పాడు. కృష్ణమూర్తి తనని, తన ఎద్దుల్ని బండబూతులు తిట్టాడని చెప్పాడే! "ఎద్దులకామాత్రం పచ్చిగడ్డి మేపుకోలేని మీ బాబుగారు ఎద్దుల్నెందుకుంచుకున్నట్లు? అమ్మిపారెయ్యక?" అన్నాడనికూడా చెప్పాడేమిటి

ఇదంతా ఓ చెవితో వింటున్న శాయిలు కొట్టంలోనుంచి పరిగెత్తుక వచ్చాడు. కొంపలంటుకుపోతున్నట్లు వాడిచేతుల నిండా పేడ, మన్ను అంటి ఉంది. అవి కడుక్కు వస్తానని కూడా అనిపించలేదు వాడికి. కొరకొర నారయ్య వేపు చూస్తూ అరిచాడు అట్టాగంటే, మరిసాడీకోరెదవను నేనేగా నువ్వు చెప్పేది! జనపనార కొట్టించేందుకు నేనూ కూలీలను వెంట బెట్టుక నీ వెనకాలేగదా వాగు వాయల కొచ్చాను? కిష్టమూర్తి తిట్టిన తిట్లన్నీ నే ఇనలేదేటి? కూలీలు కూడా ఉన్నారుగదా సాక్ష్యం.

ఎట్టా తిట్టిండు! ఎట్టా తిట్టిండు! మన బాబుగారి నోటికి ఒక్కవాడు రావు అట్టాంటి తిట్లు! ఎద్దుల్ని తిడితే పోన్లెమ్మనుకున్నాను. నన్ను తిడితే ఫరవాలేదు. పీక్కావలసిందే ఆ శాస్త్రమనున్నాను..కానీ..కానీ ..పుట్టిన కాడ్నుంచీ 'గాముమనీ, గామ పెజలనీ! మంచనీ..సట్టుకు పొక్కాడే, మన బాబుగార్ని.. ఎంతలేసి మాటలన్నాడు.. ఆవేశంగా చేతులూపుతూ శాయిలుగాడలా అంటుంటే నిర్ఘాంతపోయాడు నారయ్య.

తన చెవులకు కిష్టమూర్తి తిట్టాడని చెబుతున్న ఆ తిట్లన్నీ వినిపించలేదేమిటి నిన్న. ఈ శాయిలు గాడి కొక్కడికే కృష్ణమూర్తి నవ్వుతూ తనతో మాట్లాడిన మాటలన్నీ తిట్లుగా వినిపించాయా? ఏమిటీ మాయ నాటకం!

శాయిలు మళ్లీ గింజుకున్నాడు. "ఏమన్నాడా కృష్ణమూర్తి? తెనాలి రామలింగడు గుర్రాన్ని పెంచినట్లు పెంచుతున్నాడట్టా నారయ్యా మీ బాబుగారు ఎద్దుల్ని? పచ్చిగడ్డి పరక చూస్తే మొహంవాచి పీక్కు తింటున్నాయి. 'అనలేదూ?' మీ బాబుగారికి డబ్బు కంది! రాజకీయాల కంది పట్టిందిగానీ, సేద్యమూ! ఎద్దులూ పట్టాయా! అనలేదూ? "ఉన్న భూమంతా పొగాకు వేసి లక్షల లాభాలు ఇక్కడా! కోటలో పాగావేసి రాజకీయంగా అక్కడా ఒక్కసారే మకుటంలేని మహారాజై పోదామనుకుంటున్నాడేమిటి రావుగారు?" అనలేదూ?

"గాలీ, భూమీ, నీరూ, నిప్పు, పైరుమా మనుషులొక్కరూ అనుభవించటానికి గామరా

# 'జ్యోతి' ఏజెంట్లకో పోటీ (వివరాలు లోపలి పేజీల్లో)

నారయ్యా! మనతోబాటు'' నిజానికి మన ఇంటే మంచిపుట్టిన జీవాలున్నప్పటికీ ప్రపంచంలో భాగమూ, హక్కుందిరా!'' అనలేదూ? ఇలగా 'చెప్పుకొంటూ...ఉన్నాడంటే... నా కడుపు తరుక్కు పోతుంది..

"కావలిస్తే ఓ రోజు మీ పేద్దగాళ్ల చరుసుగా పెట్టి'' పొయ్యి దంపుడూ కొట్టు గడిచింత కోసి మోపులు పెట్టలేక మీ ఎద్దులకు వేసుకోండి భాగ్యమా? బంగారమా! కోస్తుంటే పెరుగుతుంటుందా గడ్డి! ఓ రోజు మీ పశువులు తప్పిగా కొట్టుకుంటుంది.'' అన్నావా? లేదా? అప్పటికి అంతేలే గొప్ప...దొడ్డి గడ్డి తవకేస్తున్నట్లు మన బాబుగారి ఎద్దులకు లేనట్లు.. మనబాబుగారి ఎద్దుల మీద తనకు 'ప్రేమ' ఒలికిపోతున్నట్లు.. శాయులు ఎంతంగా తలా, కాళ్లూ, చేతులూ, తోకా అంత ఘాటుగా చెబుతుంటే నారయ్య నిర్ఘాంత పోయాడు! శాయిగాడి నాటికి రాములు దట్టగాడిని పిడి భాగవతాలాడే వాళ్ల యాత్రల్లో వుండి పొట్ట పోసుకుంటుండే వాడని, వాడికి ఏ పాత్ర అయినా చక్కగా నటిస్తూ పాడటం, ఆడటం, మాట్లాడటం తెలుసని నారయ్యకు తెలుసు. పిడి భాగవతంలో వేషాలు వచ్చాడని, మెప్పిస్తాడని తెలుసుగానీ! ఇలా అబద్ధాంలో గోడకే కట్టేస్తాడని తెలీదు. అసలు వచ్చేదు అసలుగా అబద్ధాలాడి- అవి ఒకటేలా మంచి 'బాస'లో చెప్పి ఎదుటి వాడిని నమ్మించే నేర్పు శాయిగాడికుందని ఈ క్షణంలోనే తెలుసు కున్న నారయ్య నిర్ఘాంతపోయి క్షణకాలం నోట మాట రాక నిల్చుండిపోయాడు శాయులేస్తు, తనకు ఈ రెండేళ్లుగా తెలిసిన శాయిగాడు గాక, మరేదో కొత్త భూతం వున్నట్లు చూస్తూ.

రావుగారికి సొగసు పొగర్లా వరజమ్ముకు వచ్చింది మళ్ళీ కోపం కృష్ణమూర్తి అన్న మాటలు అంటాడా! ఇల్లరికపుటల్లుడుగా వచ్చిన దిక్కులేని కృష్ణమూర్తి.. నాయన తరాలుగా ఈ గ్రామంలో పుట్టి పెరిగి, పేర్లొందపోయిన తన వంశం లాంటి... వంశోద్ధారకుణ్ణి... తనని... వి.గేట్ రావుగార్ని...'ఆఫ్టరాల్'గా భావించి, అనే స్థాయికి ఎదిగిపోయాడు. అంటే అతగాడికి తయిరితే వెనకాల పెద్దఅండ ఏర్పాటే ఉంటుంది రాజకీయంగా. తనని ఎద్దుల సాయంతో ఎద్దేవా చేస్తాడూ! వెధవ గడ్డి విషయంలో పరోక్షంగా పంపే ఇస్తాడు! నలుగురి ముందూ "మీరు కోసుకున్నంత కోసుకుని ఓ రోజు మేపుకోండి! అంటూ ముష్టి గడ్డి 'దానం' ఇస్తానంటాడు దానకర్ణుడి పోజులో! పశువుల్ని అందునా పతి ఏటా ఏదో ఓ కోడెను జిల్లా స్థాయి పోటీలో బహుమతి గెల్చుకొనే తన కోడెలకు హా మ్యాచుకోనంతంటీ సంపాదిస్తాడా! ఇదెంత అవమానం? ఎంత అసహ్యం? తనమీద పరోక్షంగా తీసిన ఎంతదెబ్బ!

దీనంతటికీ కారణం ఎవరు? ఈ నారిగాడు? ఈ ఎద్దులు! ఎద్దులంటే పశువులు ఏడు..ఏడు.. మనిషికాదా? ఏళ్ల తను జాలి తండి పశువు కాదాడు, మేపుడు ఉంచుకున్నాడు! మరో పని చేతాడు. చేయలేడు. చేయకూడదా! పిడిచేత అన్ని పన్లు చేయించాలని వందేళ్లు కాని మరీ ఓడి పోయాడు. మగరా పేద్దగాళ్ళు. ఏదొక్కడే పశువు ల మేపే మొనగాడా? ఎక్కడా వెల్లని వెధవ అనీ దిక్కులేని వాడని తన తండ్రి హయాంలో, పిడి తండ్రి నమ్మకంగా పేద్దవు పనులు చేశాడని, కేవలం జాలితో.. జాలితో మాత్రమే తనూ ఉండనిచ్చాడుమే తప్ప పీడు చేసే నిర్వాకం ఏమిటి? నామము నామము గడ్డి! బస్తాలు బస్తాలు తవుడూ! తెలక పిండి! ఎద్దుల కోసం తేలాయిస్తే ఎవడైనా మేపుతాడు ఎద్దుల్ని, కోడెల్ని కొండల్లా. సంచెవు గిత్తల్లా! పోటీలో పాల్గొని వైజులు గెల్చుకుంటు న్నాయంటే తను కొని ఇస్తున్న 'దాణా' గానీ, పీడి చేతిలోని 'మేపురేఖ' కాదు. పీడి నిర్వాకంతోబాటు తన ఎద్దులు పోటీల్లో బహుమతులు గెల్చుకుంటున్నా యనుకుంటున్నాడు కాబోలు. అసలు కోడెలు బలిష్ఠమైన 'బీడ్' "ఐతే ఎవరు మేపినా ఒకటే! రావుగారి ఆలోచనల్ని చెదరగొడ్తూ నారయ్య అరిచాడు." ఒరేయ్! 'శాయులూ! ఎందుకొరే? అన్ని అబద్ధాలు చెబుతున్నావు బాబుగారితో "అంటూ. నావి...నావి అబద్ధాలు?" శాయులు గుండెలు బరువెత్తి వగుస్తుంటూ ఆవేశంగా అరిచాడు. అంతలోనే కిష్టమూర్తి తిట్టిన తిట్లన్నీ బుజాసేత్తాను! అని కూడా అరిచాడు.

'అప్పుడే! నానెదో, ముందేదో గింజలిచ్చి అబ ద్ధాలు బుజాచేయమని చెబితే, సొంతం చెప్పే మనుషులు మనుషుల్లో ఈ మధ్యన ఎక్కువయ్యా రు సిలాసే అన్నాడు నారయ్య కోపంగా.

బాబాను! అప్పుడప్పుడూ కిష్టమూర్తి నన్ను పి లి ఇస్తుంటాడు కాబోలు అట్టా! అందుకే బాబుగోరి పుట్టు తింటూ, బాబుగోరికై 'దోహం' తలపెట్టావు కిష్టమూర్తి గారితో మంతనాలు సేత్తుంటావు చేలో. కిష్టమూర్తికి కొత్త గిత్తల్ని కొని బాగామేపి సంతలో పోటీకి తెమ్మని నూరిపోత్తుంటావు.. అందరూ నిలాసే 'దోహం' సేసేవారనుకుంటావు!' అన్నాడు శాయులు గొంతుపెంచుకుంటూ.

వింటున్న రావుగారికి ఎక్కువుడేదో విడిపోయి నట్టైంది. రాజకీయాల్లో ఇలాంటి నెన్ను పేట్లుం టాయని ఈ మధ్యనే అవగాహనకు వస్తోంది. నారయ్యకూడా అందుకు తయారయ్యాడేమో! ఆ ఆలోచన రాగానే రావుగారికి నారయ్య భయంగా తన శత్రువర్గంలోని వాడేమోనన్న అనుమానం కొండంతై పెరిగింది. మూడు, నాలుగో తరాలుగా నారయ్య పెద్దలంతా, తమ కుటుంబ పెద్దలకు నమ్మకంగా చేశారనే విషయం మరపుకు వచ్చిందా క్షణంలో! "ఒరేయ్ శాయులూ! ఏమ్మాట లురా అవి? కిష్టమూర్తి గారేదో పసరాలకు సంబం ధించిన 'బొమ్మ' తెచ్చారట. అందులో పెద్ద పెద్ద కోడెం బొమ్మలున్నాయి. అవి అన్ని దేశాల పసరాల బొమ్మలంట! అట్టా పసరాలు బలంగా పెరగాలంటే ఏయే కాలాల్లో ఏయే దాణాలు పెట్టాలో, ఏం మందులు వాడాలో, చిన్న చిన్న జబ్బులొస్తే ఎట్టా నయం చేసుకోవాలో 'బాస'లో రాసుంటుందట! మొన్న నా రోజు మన పసరాల్ని తోలుకుపోతుంటే పిల్చి మరీ 'బొమ్మ' చూపించి సెప్పాడాయన. మీ బాబుగారికోసారి ఈ 'బొమ్మ' చదవమని చెప్పు నారయ్యా. నే చదివాక ఇస్తాను. 'మీ బాబుగారి ఎద్దులు మీ బాబుగారికే కాదు, నాకూ! మన వూరికీ, మన జిల్లాకే గర్వకారణంగా వుంటాయి!' అని తెగ మెచ్చుకున్నాడు. అవి మంతనాలా? 'దోహమా?'

నారయ్య మాటలు పూర్తికాకుండానే రావుగారు గర్జించారు.

నోర్మూయ్ నారయ్యా! అర్థమైన సంపోయా నాకెవరూ ఇవ్వక్కర్లా! కావలిస్తే ఆ కృష్ణమూర్తినే కొత్త కోడెల్ని కొని ఆ 'బొమ్మ'లో రాసున్నట్లు మేపి పోటీల్లో బహుమతులు గెలిపించుకోమను. కావలిస్తే నవ్వా నా దగ్గర పని చాలించుకుని.. ఆ కృష్ణమూర్తి దగ్గరే చేరు! ఆయన గిత్తల్నే మేపు.

శాయిగాడు బాబుగారి మెప్పుకోసం పక పక నవ్వాడు. 'ఇక్కడ శ్రీ శ్రీ నారయ్యగోరి పని కాస్తా పోతే ఇక నారయ్య గోచేం తింటారో!' నాలుకల్లో లాగా అభినయం చేస్తూ అన్నాడు శాయులు.

'నా పనేమిటికి పోద్దిరా శాయులూ! మా జేజ నాయన హయాం నుంచీ మే మీ ఇంటికాడ్నే తిన్నాం వున్నాం! మధ్యన వూడే వచ్చింది. మన్నేరా! పోతే నువ్వే పోతావు! నే లేనిపోతే అంచాయిస్తేసిన ఎద్దులు బిగుసు పడిపోతాయి. అటువొటిది నేనూ వుండలేను.. ఎవడన్నర ఎవరూ! సాకికోలేరా..

'నారయ్య మాటలు పూర్తి కాకుండానే రావుగారు కోపంతో గర్జిస్తూ... నారయ్య పీది మీదికి వస్తూ నారిగా! ఒరేయ్! శాయిగాడ్ని ఏదేనా అంటే చంపేస్తాను.. ఛా! నీ కెక్కడ పనీ లేదు.. నువ్వు నాకవసరం లేదు. ఆ కృష్ణమూర్తి ఎద్దుల్నే మేపుకో ఫో అంటూ చెయ్యెత్తి.. దెబ్బవేయకుండా ఎలాగో తనని తాను అదుపులో పెట్టుకున్నాడు రావుగారు..

నారయ్య కంపించిపోయాడు.. శాయిగాడి మాటల్నే నమ్ముతున్నాడా బాబుగారు? తన మీద.. బిడ్డలాటి తన మీద.. ఎన్ని తిట్లు తిడుతు న్నా పడివుండే తనమీద చెయ్యెత్తికొట్టే వచ్చేంతగా మారిపోయాడా? ప...పసరాలు.. తడబడ్తూ ఏదో చెప్పబోయాడు నారయ్య.. ప...స్తు...స్తు పసరాల్ని మేపటానికి మే మందరం వున్నాం లేవోయ్! అంద రం పశువుల్లో పుట్టి పెరిగి నోళ్లమే! నువ్వు పసరానివో మనిషివో! తేల్చుకుంటి కాబోలు.. నీ పెళ్ళాం పుల్లమ్మ పాపం! గుట్టుగా లేచిపోయింది. కదూ? శాయులు వెక్కిరిస్తూ విరగబడి నవ్వాడు.

'పసలన్నర పనట! పెళ్ళాన్ని ఏలుకోవటం చేతకానివాడు'

పసరాల్ని పంచెవు గిత్తల్ని చేసే మొనగాడు తనా క్కడే అనుకుంటాడు! ఛీ.. ఇకనాడు! ఇదే చెప్పు లం... ఇంతకు ముందిలా నిన్ను కృష్ణమూర్తి నన్ను అవమానించటం రెండు మూడు మార్లు జరిగిం దని నా చెవికా వచ్చింది.. క్షమించాను! కానీ ఇక ఈసారి క్షమించను! ఫో! నా కళ్ళముందు నుంచి ఫో! నా రోళ్లో అమ్మెళ్లావో.. చంపేస్తాను జా గ్రత్త! ఈ నాటితో నీకూ నా ఇంటికీ ఋణం తీరిపోయింది! రావుగారు ఉన్మాదంతో కోపం మరిచిపోయిన మనిషిలా గర్జించారు.

పసవులు ఎదుటి పశువుమీద కోపం వస్తే కొమ్ము విసురుతుంది. అయితే ఆ ద్వేషం

తాత్కాలికమే! మళ్లీ ఆ పశువులన్నీ ఒకే-కొట్టంలో, ఒకే మందలో కలిసి మెలిసి వుంటాయి. కానీ మనిషి అలాకాదు. ఎదుటి మనిషి మనసు పరాలల్లోని అతి సున్నితపు పొరలమీద 'దొంగ దెబ్బ' వేసి కసి తీర్చుకుంటాడు.

పుల్లమ్మ లేచిపోయిందన్న గతం-నగ్నసత్యం నారయ్య హృదయాన్ని ఎంత గాయపరుస్తుందో రావుగారికీ, శాయిలుకే గాక..ఈ తతంగమంతా బిక్కుబిక్కుమని ఇంట్లోనుంచి చూస్తూ, వింటున్న సీతమ్మ క్కూడా తెలుసు. ఎదురుచెప్పే ధైర్యం లేక..గిలగిల లాడిపోతోందామె ఇందాకట్నుంచీ ఆ తిట్ల వరదలో భార్య అయ్యేది.. దేవుడయ్యేది కొట్టుకు

పోతారేగానీ! గట్టుకు తేలలేరన్నది ఆమెకు అనుభవం నేర్పిన పాఠం. అంచేత నారయ్యను శాయిలుగాడి ప్రోత్సాహంతో భర్త తిడ్తున్న ప్రతి తిట్టూ, తనవిలా భావించి తల్లడించుకుంది. కానీ, చివరగా శాయిలు! భర్తా కలిసి పుల్లమ్మ ప్రస్తావన తెచ్చి నారయ్యను కొట్టిన దెబ్బ.. ఆమె శరీరం ఒక్కసారిగా రోమాంచితమై పోయింది. ఆ క్షణంలో నారయ్య కళ్ళలో.. కసాయి వాడి కత్తి కనిపించి కంపించిపోయే పసరం కళ్ళు కనిపించాయామెకు!

నిజంగానే భర్త నారయ్యను పని మానిపించి పంపేస్తున్నారా? రావుగారింటినుంచి వచ్చాక! నారయ్యకు ఊరి చివరగా ఉన్న తన ఇల్లు అనబడే చిట్టి గుడిశెలోకి వచ్చాడేగానీ, ఆ ఇంట్లో కూర్చో బుద్ధి కాలేదు. రోజూ అయితే ఇంకాస్సేపటికి సీతమ్మ కట్టి ఇచ్చే వేడి అన్నం మూట చిక్కంలో పెట్టుకొని, చిక్కం కర్రకు తగిలించుకొని ఎద్దుల్ని తోలుకొని బీటికేసి ఏటి ఒడ్డుకేసి మేపటానికి వెళ్ళి, మధ్యాహ్నం ఎద్దులు నెమరువేస్తూ పడుకొని వున్నప్పుడు ఏటి ఒడ్డున కూర్చుని అన్నం తిని ఏట్లో నీళ్ళు తాగి గుబురుగా వుండే ఏ చెట్టు కిందో పడుకుని ఓ కునుకు తీసి తిరిగి సాయంత్రం ఎద్దుల్ని తోలుకుని ఇంటికి వచ్చేవాడు. ఈ రోజు రావుగారు మెడబట్టి గెంటినంత పని చేయటంతో, ముఖ్యంగా పుల్లమ్మ ప్రస్తావన ఆ శాయిలుగాడు తెస్తే, రావుగారు మందలించకపోగా తనూ, "చవట వెధవ! పెళ్ళాన్ని ఏలుకోవటం చేతగానివాడివి.." అంటూ బరిసెపోటు లాంటి మాట అనటంతో అతగాడి నవనాడులూ నీరసించి పోయాయి.. ఇటు ఎద్దుల్ని తోలుకు వచ్చాక అవి హాయిగా మేస్తుంటే ఒక్కోసారి ఏటి కవతలవున్న కొండ ఎక్కి, పెద్ద బండమీద కూర్చునేవాడు. చిన్నప్పట్నుంచీ అలాగే కూర్చునేవాడు. రోజురోజుకూ ఏటి చుట్టు పక్కల 'బీడు' తరిగి పోవటమేగాక, అక్కడ ఎవరికి వాళ్ళు "అనాథీనం భూమి.." 'శివాయి భూమి' అంటూ ఆక్రమించుకుని సాగు చేసుకుంటుంటే.. నారయ్యకనిపించేది- మనిషిలో ఎంతాశో! వున్నాళ్లకీ ఆశే! వందెకరాలున్న దొరగారికి! పసరాలు మేసే బీటిలో, అనాథీనం భూమెందుకో? అదీ ఆక్రమించుకుని కందిపైరు వల్లకుంటే కరువొచ్చిందా? అటు పసరాలు అడుగెట్టకూడదు! ఎడితే బందెల దొడ్డికి దోలింపిస్తాడు. అబ్బా! మనిషి ఆశకంతు లేదేమో! పసరం పచ్చగడ్డి మూత్రే ఆశపడతాది. అది దాని ఆహారం! మరీ మనిషికి సెపంచకంలో అంతా తనే ఆక్రమించుకోవాలని ఆశ... ఇంతగా ఎందుకొస్తుందో? అని ఆలోచించుకునే వాడు.

తర్వాత ఏటి కేడు జరిగే కొద్దీ పొలాల్లో పైర్లలో మార్పులువస్తూ- పశువులు తినని పైరుగా.. 'పొగాకు' వేస్తూ, అది ఒక్కసారిగా లక్షలు తెస్తుందనే ఆశ బలిసి పోవటం చూశాక- 'ఇక ఈ భూమ్మీద మనిసి తనొక్కడే తప్ప మరో జీవం బతకటం సహించలేడా!' అనిపించేది. అయితే మనిషిలోనే మరో కొత్త పశువుపుట్టి, పెరిగి విజృంభిస్తోందనీ, ఆ మృగం ఆ మనిషిని చకరకాలుగా ఆడించి చివరకు చంపేస్తుందనీ నారయ్యకు తెలీదు. అంతటి ఆలోచన వచ్చే తెలివీ లేదు. నారయ్య పసరాల్లో పసరం!

ఈ రోజు నారయ్య వుట్టినే కాళ్లీడ్చుకుంటూ వచ్చి, ఏరుదాటి కొండ ఎక్కాడు. అలవాటుగా తను కూర్చునే పెద్ద చదరపు బండమీద కూర్చున్నాడు. ఏటి చుట్టూరా కనిపించినంత మేర పొలాలు, పొగాకు పైరువుంది. ఏటి చుట్టూరా ఏపుగా అడవిలా పెరిగివుండిన చెట్లన్నీ ఆ పొగాకు బ్యారన్ల కోసం కొట్టివేయబడి.. అక్కడక్కడా పచ్చిగడ్డితో రాయి రప్పతోవున్న నేల బయలు పడివుంది.

ఎందుకో నారయ్యకు తన బాల్యం మొదలు.. ఈ రోజువరకూ జరిగిపోయిన గత జీవితం అంతా గుర్తుకు వస్తోంది వద్దన్నా. ఆ బండమీద అలా పడుకుని ఏవేవో దృశ్యాల్ని నెమరు వేసుకుంటున్న నారయ్య మగత నిద్రకాని విచిత్రస్థితిలో వున్నాడు.

●●●●

తల్లిని పురిట్లోనే స్వర్గానికి పంపించాడనే నింద వేసుకున్న నారయ్యను నారయ్య తండ్రి లక్ష్మయ్య ప్రాణంగా పెంచుకున్నాడు. లక్ష్మయ్య చేసేది పాలేరు పనేమైనా, నిజాయితీగా బ్రతికేవాడు. నారయ్యకు పదో ఏడు వచ్చేసరికి లక్ష్మయ్య కొడుకుని ఓ మోతుబరి రైతుదగ్గర గొర్రె పిల్లల్ని కాసే పనిమీద పెట్టాడు. ఊరి చివరగా వుంటుంది నారయ్య వాళ్ళిల్లు. చదరంగా చెక్కించిన రాళ్లతో గుండ్రంగా వలయాకారంలో కట్టించి, పైన పూరి కప్పు వేయించాడు లక్ష్మయ్య. ఎంతటి హోరు గాలికైనా, చలికైనా ఎండగాలికైనా చలించదా ఇల్లు. పొలానికి వెళ్ళే ఎద్దులు, ఆవులు, గేదెలు, గొర్రెలు ఇలా ఏవైనా సరే మేతకు వెళ్ళాలంటే లక్ష్మయ్య వాళ్ళింటి ముందు నుంచే వెళ్ళాలి.

గొర్రెల్ని మేపటానికి, గొర్రెల వెనకాలే వెళ్లేవాడు నారయ్య. చేతిలో పెద్ద బాణాకర్ర చివర చిక్కంలో రైతు భార్య కట్టించిన సంకటి మూట, చేతిలో వెదురు పిల్లంగ్రోవి వాడి అలంకారాలు. గొర్రెలు కాచే కుర్రాళ్ల గుర్తుపట్టేనంత తేలిగ్గా గొర్రెల్ని స్వంతదారులైన రైతులు కూడా గుర్తుపట్టి తీరు చప్పన తమవేవో, పరాయివేవో, ఆ మందా, ఈ మందా కలిసిపోయి పొరబాటుగా నాలుగు గొర్రెలు ఆ మందలోవి, నాలుగు గొర్రెలు ఈ మందలోకి వచ్చాయంటే రైతులు గుర్తుపట్టలేక, గుర్తుపట్టలేమని చెప్పుకోలేక గంభీరంగా, కాసే కుర్రాళ్లే పిలిచి, 'నువ్వే తోలిపెట్టరా' అనేస్తారు. నారయ్య అలాటప్పుడు అద్భుతంగా గుర్తుపట్టి, విడదీసే వాడు ఏ మందను ఆ మంద

"మాకంత ఖచ్చితంగా తెలీదురా! నువ్వెలా గుర్తుపట్టగలవురా నారయ్యా? అనే వాళ్ళు రైతులు ఆశ్చర్యంగా.

"పది మందర్ని కలగాపులగంగా కలిపెయ్యండి, పొలుతాగే గొర్రె పిల్లల్ని వదలండి పొలకు. "బే!బే" అంటూ ఏ మందలో ఉన్నా సరే దేని తల్లి దగ్గరకు అది పరుగెడుతుంది. తన పిల్ల కాదని వాసన చూచి తెలుసుకుని, ఆ తల్లి గొర్రె ఒక్క తాపు తంతుంది ఆ పిల్లని! తన పిల్లే అయితే చక్కగా చేపుకుని పాలిచ్చేత్తాది. ముక్కూ, మొహమూ ఒక్కలా వుంటే మాత్రం? పసరాల్లో ఏటి కది 'పత్తేకం' కదా అనే వాడు నారయ్య నవ్వుతూ. లక్ష్మయ్య తండ్రి రావుగారి తాతగారి దగ్గర పాలేరుగా పనిచేశాడు. లక్ష్మయ్య రావుగారి తండ్రి దగ్గర స్థిరపడ్డాడు. నారయ్యకు బాగా ఊహతెలిసే కొద్దీ వాడికి పశువులతోటే లోకం అయిపోయింది.

గొర్రెలకోసం కట్టిన 'కొర్లదొడ్లో' గొర్రె పిల్లల్ని రాత్రివేలా 'పిల్లగూడు' కింద కప్పెట్టి ఎత్తుగా కట్టిన 'మంచె' మీద పడుకుని నిద్రొచ్చేవరకూ, వెదురు పిల్లంగ్రోవితో పిచ్చిరాగాలు పలికించటమే ఆ వయసులో వాడి ప్రపంచం! నిదలో కూడా దొడ్డి చుట్టూరా తడికెలు గట్టిగా కట్టివున్నాయి కదా అవో, 'తోడేలు' దొడ్లో దొంగచాటుగా జొరబడలేదుగదా? అని వులికి వులికి పడి లేచి కూర్చుని చుట్టూరా పరకాయించి చూచేవాడు. గొర్రెలన్నీ నిశ్చింతగా నిద్రపోతుంటే, రోజూ తను తినగా మిగిలిన సంకటి వేస్తుంటే, తిని బలిసిన కుక్క, తన ఉనికిని తెలియజేసుకుంటూ విశ్వాసపాత్రంగా అప్పుడప్పుడూ మొరుగుతుంటే హాయిగా పడుకునేవాడు. తెల్లారేలోగా ఐదారు సార్లైనా మంచెదిగి గొర్ల చుట్టూరా గస్తీ తిరిగితేగానీ వాడి ప్రాణం హాయిగా ఉండదు.

ఆ గొర్రెల రొమ్ము! ఓ విధమైన బొమ్మ వాసనా, వాడికేనాడూ "రోత" అనిపించలేదు.

ఒక్కోసారి గొర్ల దొడ్లలో దొంగలు జొరబడతారు. గొర్లకాపలా మనుషులు మంచెమీద పంచి నిద్రలోవుండగా దొడ్డిలో జొరబడ్డ దొంగలు, ముందస్తుగా తాము పట్టుకు పోదల్చుకున్న గొర్రెల కంఠాలు పూపిరాడకుండా గట్టిగా పట్టుకుంటారు.. అవి అరవకుండా! ప్రాణాలపోయే స్థితిలో వున్న వాటిని దొడ్డిలోంచి చుట్టూరా దడికట్టివున్న తడికెల మీదుగా విసిరివేస్తారు. అవతలవున్న తోడు దొంగలు వాటిని ఒడుపుగా పట్టుకుంటారు. వెంటనే అన్నిటికీ అడవి తీగలతోనో, నారపీచులలోనో నోళ్ళు కట్టేస్తారు. చెట్టుకు తల్లకిందులుగా వేళ్ళాడదీస్తారు. తోలు వలుస్తారు. ఆ తోళ్ళు పట్టుకుపోతారు. అవి బస్తీలల్లో అమ్ముకుంటే మంచిధర వస్తుంది!

తెల్లగా తెల్లారాక ఏ దొడ్లో దొంగతనం జరిగిందో తెలుసుకుంటారు గొర్రెల కాపర్లు. దూరంగా, పైతోలు కిరాతకంగా వలవబడి ప్రాణం పూర్తిగా పోక, నెత్తురు ముద్దలా వికృతంగా కాళ్ళు గిలాగిలా కొట్టుకుంటూ గొర్రెలు లేక మేకలు కనిపిస్తాయి.

ఆ స్థితిలో ఆ మూగజీవాల్ని చూచినప్పుడు నారయ్య ప్రాణం గిలగిల్లాడిపోతుంది. "ఛా! వీళ్ళు మనుషులా? నోరులేని పసరాల ప్రాణాలు నిలువునా ఇట్టా తీస్తారేమిటీ? ఈళ్ళకంటే అడవిలోవుండే పులులూ! సింహాలు, అడవి దున్నలూ, తోడేళ్ళూ, నక్కలూ మేలుకదూ! తోడేలైనా మందలో జొరబడితే, కసిక్కిన మెడ కొరికి వనంలో చంపుద్దిగానీ ఇట్టా తోలుతీసి! ఎంత హింస పెట్టిచంపదే! ఛీ! ఈళ్ళు మనుషులు కారు. మృగాలు కారు.. పసరాలుకారు ఏటో మరి! అలా ఆరోజు రోజంతా బాధపడిపోయి అన్నం, నీళ్ళు ముట్టుకొనేవాడు కాదు.

బాల్యందాటి యవ్వనంలోకి అడుగెట్టాక తోటి కుర్రాళ్ళంతా చాటుమాటు సరసాలలో గడ్డివాములచాటు ప్రణయాలు సాగిస్తున్న రోజులలో నారయ్య ఆవుల కాపరిగా, గిత్తలు మేపేవాడిగా స్థిరపడ్డాడు రావుగారింట్లో. అంతక్రితం ఒక్క సంవత్సరం ముందుగా లక్ష్మయ్య హఠాత్తుగా పాము కరిచి చనిపోయాడు. చనిపోయేముందు లక్ష్మయ్య, నారయ్యకు తన ఆస్తిగా ఆ ఇంటినీ, ఇరవై తులాల వెండి బిళ్ళ, వెండి మొలతాడునీ, పదితులాల వెండి మెడ కంటినీ, పదితులాల వెండి కాలి కడియాన్నీ నారయ్య మొలకీ, మెడకీ, కాలికీ తగిలించాడు. ఆరడుగులపైగా పొడుగు పెరిగి! అంతకు తగ్గ లావుతో గిరజాల జుట్టుతో నల్లగా అంభీరులా వుండే నారయ్య ఏరుకాని పంచెమీద, తెల్లగా తళతళ మెరిసే వెండి బిళ్ళల మొలతాడుతో, నల్లని మెడలో తెల్లగా నెలవంకలా మెరిసిపోయే మెడకంటెలో ఎగుగట్టిన పంచె కిందుగా! నల్లగా దూలాల్లావున్న కాలికి బిగు

సుకుపోయి ఉండే కాలి కడియంతో, బొగాకర్ర చేత బుచ్చుక ఆవుల్ని, గిత్తల్ని అదిలిస్తూ కదులుతుంటే నల్లనికొండ అలా అలంకారాలు వేసుక కదులుత్తున్నట్టుండేది. కాలభైరవుడో, వీరభద్రుడో పసరాలను కాపలా కాస్తున్నాడనిపించేది. అమాయకపు పిల్లాడు! తవరే కాపాడాల!" అని తరచూ అంటుండేవాడు లక్ష్మయ్య, రావుగారి తండ్రితో. ఆయన నవ్వేసి .."నువ్వూ నేనూ వెళ్ళిపోతాం. మన హయాం అయిపోతోందిరా లక్ష్మయ్యా! మా రావూ మీ నారయ్య తోడుగా వుంటార్లే! పసరాలు వాడికి ప్రాణం! అవేవాటికి తిండీ, పోషణా ఇస్తాయి." అనేవాడు.

సరిగ్గా అలాగే జరిగింది. రావుగారికీ నారయ్యకూ వయస్సులోఎక్కువ తేడాలేదు. నారయ్య రావుగారికంటే ఐదారేళ్ళు చిన్న అంతే! తోటి కుర్రాళ్ళంతా యవ్వనపు పొంగుతో దుడుకుగా ప్రవర్తిస్తుంటే నారయ్య మాత్రం గ్రామంలోనే అనాదిగా పశువైద్యంలో పేరుమోసిన తాతయ్యదగ్గర, కోళ్ళకీ, గొర్రెలకీ, మేకలకీ, ఆవులకీ, ఎద్దులకీ! ఎడాపెడాగా వచ్చే జబ్బులూ, వాటికి విరుగుడుగా ఇవ్వవలసిన ఆకు పసర్లూ, ఆకులూ, తీగెలూ, తెలుసుకున్నాడు. వాటిలో వేటికి ప్రమాదవశాత్తూ కాళ్ళు విరిగినా తుంటి ఎముక దెబ్బతిన్నా, ముల్లు విరిగినా, పుళ్ళుపడి పురుగులు పట్టినా అద్భుతంగా నయం చేయటం, కట్లు కట్టడం, పట్టువేయడం, పురుగులు తొలగించి శుభ్రపరిచి గాయంమానే మందు అడవి ఆకులతోనే తయారు చేయటంలాటివి చేసేవాడు.

"వెధవ కోడికాలు విరిగితే అంత హావు పట్టుకట్టి, కాలు నయం చెయ్యాలిట్రా నారయ్యా! ఓ పూట కూరొండుకుంటే పోలా?" అని ఎవరైనా అంటే చాలు, నారయ్యకు తగని కోపం "నీ కొడుక్కైతే... అట్టాగే కూరొండుతావా?" అనేవాడు గబుక్కున. "నా కొడుకూ! ఆ కోడీ ఒకటేనట్రా"? అనేవాడు ఎదుటి వాడూ కోపంగా "కాకేం? దానిదీ పానమే! నీ కొడుకుదీ పానమే! నొప్పి అందరికీ ఒకటేనా మావా! ఎండలో, వానలో బురద దుక్కి దున్నించి, పండించుకు తిని తీరా అవి ఎత్తుబడే రోజు రాగానే! "మాదిగింటి"కిత్తావు పసరాల్ని నువ్వు! రేపు నువ్వూ పనిచెయ్యలేని రోజు నీకొడుకుంట్లాగే చేస్తే రోగం కుదురుతాది!" అని దులిపి పారేసేవాడు.

ఏ ఎముక విరిగిందో, ఏ కీలు తొలగిందో కనిపెట్టి! జాగ్రత్తగా కూడదోసి! కోడిగుడ్డు సొన్న! ఆవాలు, ఆకుపసరూ, సున్నం, బెల్లం కలిపినూరిన పట్టేసేసి, చాలా పశువులకు "కొత్త జీవితం" ఇచ్చే నారయ్య వైద్యం మీద చాలామందికి గురి కూడా ఏర్పడుతోంది.

కొన్ని పశువులకు పుత్తేం పిదా! కీళ్ళ సందుల్లో ముద్రలు(వాతలు) వేయాల్సి వచ్చేది జబ్బునిబట్టి. ఎర్రగా కాల్చిన కర్రతో వాటికి ముద్ర వేసే ముందు.. "ముద్దలెయ్యాలని నాకేం మువ్వుటలేదే! నోరులేని పసరానికి వాతెయ్యటం నాకేం ఆటగాదే తల్లీ! రేపీపాటికి నువు లేచి నడవాలి. పచ్చిక బీటిలో పిల్లగంతులెయ్యాలి. మరి రోగం వస్తే, మందు తాగుతాం గదా మనుసులం"! అంటూ పశువులతో మాట్లాడుతుంటే ఇతరులు నవ్వుకుంటున్నది వాడికి తెలీదు గానీ, వాడికి మాత్రం ఆ సమయంలో తనూ ఆ పసరాల్లో ఓ పసరం అనే భావన. అవీ, తానూ ఈ నేలతల్లి ఒక్కలానే కన్న బిడ్డలనే భావన బలంగా వుంటుంది.

నారయ్యకు పెళ్ళి చెయ్యాలని, నారయ్య మామ వరసయ్యే దూరపు చుట్టం వరసయ్య పిల్లల్ని విచారింపటం మొదలెట్టాడు.

"వాడికి పెళ్ళెందుకు! పసరాలుంటే చాలు!" అన్నారెందరో వెక్కిరింతగా.

అదీ నిజమే! నారయ్య పదేలోకం. అడవిలో ఏ ప్రాంతంలో ఎక్కువ గడ్డిమొలుస్తుందీ! ఏ రకం గడ్డి పసరానికి ఇష్టంగా వుంటుంది తినటానికి! ఏయే ఋతువులలో కొండవాలులోని ఏయే "కుంటలలో" నీళ్ళుంటాయి పసరాలు తాగడానికి? అడవిలోని ఏ ప్రాంతంలో చిరుతలు- పెద్ద పులులు లాటివి పొంచి ఉంటాయి? అదే వాడి నిరంతరం ఆలోచనా పరిధిలోని ముఖ్యాంశాలు. అడవిలోకి పశువులు వెళ్ళాలంటే ముందస్తుగా గొడ్డలీ, బరిసెలాటి "కత్తుల పారా" పట్టుక నారయ్య వెళతాడు. వాడి కళ్ళూ, మెదడూ సర్వం... మేస్తున్న పశువుల మీదే కేంద్రీకృతమై వుంటాయి. ఆవులు గేదెలు అడవిలో ఈనబడతాయి. అవి ఈనే వరకూ దగ్గరే కూర్చుని దూడకళ్ళు తెరచి, శరీరంతడి ఆరి పాలుకుడిచాక, దూడను భుజంమీద వేసుక, ఈనిన ఆవునో, గేదెనో తోలుకు రావటం వాడికి హాబీ!

నారయ్యకు మొలనున్న వెండికాసుల మొలతాడూ, మెడలో వున్న వెండి కంటే, కాలి కడియంగాక, కుడిచేతికి బంగారు "తిరుచెప్పు పోగు" కూడా వుంది. వెలనెలా కాపుకూలీగా వచ్చే బోలెడంత ధాన్యం వుంది. ఊరి చివరగా రాతికట్టుబడి ఇల్లూ, అమ్మ, నాన్న ఎవరూ లేని ఒంటరి తనం కూడా నారయ్య పెళ్ళికి వాడికి అదనపు అర్హతలిచ్చాయి.

'అత్తపోరు! ఆడబిడ్డపోరు లేదు. పిల్ల సుఖపడుతుంది." అని పుల్లమ్మనిచ్చారు. తలో చేయీ వేసి పెళ్ళి జరిపించారు దూరపు బంధువులు. పుల్లమ్మ కాపురానికొచ్చింది.

"నల్లగా దుక్కల్లే వున్న నారయ్య పక్కన, పచ్చగా దబ్బపండు ఛాయలో కుదిమట్టంగా అందంగా వుండే పుల్లమ్మ కాకిముక్కుకు దొండపండులా లేదూ!" అన్నాడు రావు. ఆ సంవత్సరమే అతగాడు బి.ఎ పరీక్ష వ్రాసి వచ్చాడు.

"ఏం ఫర్వాలేదు. లక్ష్మీనారాయణుల్లా ఈడూ, జోడూ చక్కగా వున్నారు" అన్నాడు తండ్రి రఘుపతి దంపతుల్ని ఆశీర్వదించి, కొత్తపంచల జతా! కొత్తచీరె, రవికెలగుడ్డా తాంబూలం ఇప్పించి.

పెళ్ళాం చేతి వంటలూ! పిండి వంటలూ, స్థిమితమైన జీవితం అమరటంతో నారయ్య ఏడాది తిరిగేసరికి మరింత బలిష్ఠంగా తేలాడు. నారయ్యకు పుల్లమ్మ మీద వల్లమాలిన ప్రేమ "పసి పసరంలా వుంది!" అనుకునేవాడు తరచూ. మనసులో అయితే రానురాను పుల్లమ్మకు నారయ్య వ్యవహారం నచ్చలేదు. ఆరుబయట వెన్నెట్లో నులక మంచాల మీద పడుకుని సరదాగా కబుర్లు చెప్పుకునే వేళా...

"ఒరేయ్ నారయ్యా! సాయంత్రం అడవి నుంచి ఆవు ఇంటికి రాలేదు రా నాయనా! ఈనమోపి వున్నది కూడాను. అడవిలో ఈనబడిందేమో! చిరుత తిరుగుతోంది కూడాను. ఒక్కణ్ణీ వెళ్ళటానికి ధైర్యం చాలటంలేదు కాస్త సాయం రావూ?" అని ఎవరేనా కేకవేస్తే..

నారయ్యగాక, మరెవరైనా అయితే "నాకీ పూట సలపరంగా వుంది మామా! ఒళ్ళంతా నలీ, కుమ్మినట్టు పోట్లు..." అంటూ రాని రోగాన్ని లేని చలిని నటించి దుప్పటి కప్పుక వచ్చిన వాళ్ళని, వచ్చినదారినే సాగనంపునేమో? కానీ నారయ్యలాకాదే! అయ్యయ్యో! అట్టాగా మామా! పసరమా? మరోటా? ఏ చెట్టు తీగకో కొమ్ములు ఇరుక చెట్టుకున్నదంటే చిరుతొచ్చి మీదపడితే దిక్కేమిటి పాపం? పదపద! ఎదకేంటి! రేపు పోవచ్చు" అంటూ వచ్చిన వాడికంటే వేగంగా తనే పరుగు తియ్యటం వెనకాల పణుగుతున్న పుల్లమ్మని పట్టించుకోకుండా పరుగెత్తటం.. బొత్తిగా నచ్చలేదు పుల్లమ్మకి.

ఏ తెల్లారుఝామున్నో పొంగిపొర్లే ఉత్సాహంతో అడవిలో చిక్కుకుపోయిన ఆవు-జాడ తనెలా తెలుసుకున్నదీ! ఈనిన తరువాత ఆ పుట్టిన దూడ ఎంతచక్కగా వున్నదీ, తానెలా దాన్ని భుజంమీద వేసుక, ఆవుని తోలుక వచ్చిందీ వర్ణించి వర్ణించి చెబుతూ వచ్చే మొగుడి వాలకం, ఆ విజయగర్వం, పుల్లమ్మలో పులకరింతలు కలిగించకపోగా ఒళ్ళంతా కారంరాసినట్లుంటోంది. అలకసాగించేది.

"పుల్లీ! అట్టా మూతి బిగించుకోకే, నేజేసిన నేరమేమిటంటావు? ఓవేళ నువ్వే అట్టా అడవిలో చిక్కడి పోతావనుకో! బేజారైపోతావా? పోవా? నా బోటిగాడెవరో ఒకరొచ్చి రచ్చించాలా? వద్దా? మూటొక్కటే రాదనేగానీ! పసరాలు మనుసుల కంటే ఎక్కువే!

బతికున్నా! చచ్చినా అవి మనుసులకే ఉపయోగపడుతున్నాయి కాదుటే! మనం కూడు కాల్లో నలుసంత ముల్లిరిగితే వూరెగిరిపోయేలా అమ్మో , అయ్యో అని గోలచేసి పారేత్తాం.

కసాయోడు పీకలు కోసేస్తున్నా, కన్నీళ్ళు తప్ప, కాదని అరుస్తున్నాయేమో చూడు!" అని నవ్వి చెప్పేవాడు, అయితే, వాడికి బస్తీలో డాక్టర్లుమాదు ఏవేళప్పుడు కేసొచ్చినా చాలాగే పరుగెత్తుతారు. ఇతర ఉద్యోగులూ అంతే పని వత్తిడిని బట్టి! మరి వీలాగే వాళ్ళపెళ్ళాలూ వీలానే ఏడవాలంటే బతుకులో రోజులు చాలుతాయా? కన్నీళ్ళు మిగులుతాయా?" అని చెప్పటం చేతరాదు. చెప్పగల తెలివి లేదు.

గ్రామంలో అప్పుడప్పుడే నాగరికత తాలూకు కొత్త పరిమళాలు వెదజల్లబడుతున్నాయి. బి.ఎల్ పాసైన రావుగారితోబాటు అవి గ్రామంలో స్థిరపడుతున్నాయి. కుర్రకారు రావుగారి అనుచరులుగా, అనుయాయులుగా మారుతూ, వారు తెస్తున్న నాగరికతల్ని! నవలల్ని ఆకళింపు చేసుకుంటున్నారు. బస్తీకి బస్సు సౌకర్యం కలగటంతో సినిమాలు చూసేందుక్కూడా వెళ్ళటం రావడంతో పల్లె, పట్నవాసపు "షోకులు" నేర్చుకుంటున్న పడుచులా మారుతోంది.

పుల్లమ్మలోనూ మెల్లిగా మార్పువస్తోంది. ఇంట్లో మంచి, చెడూ చెప్పే పెద్ద దిక్కుగానీ! "అది తప్పు, ఇది ఒప్పు" అని మందలించే ఆడదిక్కుగానీ లేకపోవడంతో, ఆమె తన గురించి తాను ఆత్మవిమర్శ చేసుకునే అవకాశంగానీ, కొద్దిపాటి భయంగానీ లేకుండాపోయాయి. పగలంతా పసరాల వెంట తిరిగి రాత్రికిగానీ ఇల్లు చేరుకోడు నారయ్య. నారయ్య ఆదాయం ఇద్దరికీ ఎలా తిన్నా మిగిలి పోయేంతగా వుండటంతో ఆమె కూలికీ, నాలికీ వెళ్ళాల్సిన అవసరమూ రాలేదు. ఇంటిపట్టున వుండి కోరిన తిండి తినే పుల్లమ్మ పసిమి రంగు మరింత వన్నెతేలింది. ఆమెలో కొవ్వెక్కిన పసరం ఒకటి అప్పుడప్పుడే తలెత్తటం ప్రారంభించింది. విశాలంగా గాలీ, వెలుతురికి లోటు లేకుండా వుండాలనే ఉద్దేశ్యంతో ఆ కాలంలో లక్ష్మయ్య ఊరి క్కాస్త ఎడంగా కట్టించిన ఆ ఇల్లు ఆమెకిప్పుడు జైలులా అనిపిస్తోంది. అయితే, పుల్లమ్మలానే తిని తీరిక కూర్చునే అమ్మలక్కలూ, పుల్లమ్మ అందం చూస్తూ, ఆమెతో కబుర్లు చెబుతూ పొద్దుపుచ్చుకుందామని చూచే కుర్రకారు కుర్రాళ్ళు, ఆ ఇంటికి రాకపోకలు సాగిస్తున్నారిప్పుడు.

"వాడో పసరం! ఓ శుద్ధా? మూర్ఖుడా?" అని నారయ్యని ఎద్దేవా చేస్తూ! ఆమెలోని వయస్సు పొంగుల్ని పరోక్షంగా ఎగదోస్తున్నారు కుర్రాళ్ళు కొందరు.

పుల్లమ్మకూ వాళ్ళమాటలలో నిజం ఉందని

...పిస్తోంది. ఏదో మైకం ఆవహిస్తోంది. ఆ మత్తులో నారయ్యలోని వల్లని హృదయంగానీ.. పశువుల్ని మనుషుల్ని సమంగా ప్రేమించగల విశాల దృక్పథంగానీ గుర్తుకు రావటంలేదు.

"మూడేళ్ళు తిరిగినా నీ కడుపు పండలేదేమిటే పుల్లీ! మేమప్పుడే ఇద్దరు పిల్లల్ని కనేశాం" అని కనటం ఒక్కటే తమ ఆడతనానికి అసలు ఘనతగా గొప్పగా చెప్పుకునే పని ఇల్లాళ్ళా...

"మీ ఆయన కంపెనీలో కూడా "గొర్రె లూ, గిత్తలూ, ఆవులూ, గేదెలేనటగదా పుల్లమ్మా! ఖర్మం చాలకపోతే వాటి ఆలోచనంతా సాగేటప్పుడు వీటి గర్భధారణ జరిగేనా,. ఇక పుట్టబోయేది మీ ఆయన భాష ప్రకారం ఖాయంగా "పసరమే!". అప్పుడు నీ పేరూ, మీ ఆయన పేరూ, మీకు పుట్టిన పసరం పేరూ, ఫోటోలు కూడా పేపర్లో వేస్తారు. అలా మన ఊరిని పేపరుకు ఎక్కిస్తారు! ఇప్పుడిప్పుడే బస్తీ చదువులకు వెళ్ళి అక్కడ నది ఏనా! మానవ సృష్టి రహస్యాల్ని మాత్రం బాగా క్షుణ్ణంగా తెలుసుకున్నామన్న ధీమాతో నీ విషయం పైనా పరువుగా మాట్లాడటం.' "గొడ్డు"గా భావించే పదువు "కొంటున్న" గొప్పింటి పిల్లాళ్ళు పుల్లమ్మలోని కొత్త పశువును రకరకాలుగా పరిశీలిస్తూ వారినా రెచ్చగొడుతున్నారు.

రఘుపతిగారిప్పుడు బాగా పెద్దవారై పోయారు. బొత్తిగా తిరగలేకుండా మంచంలోనే వున్నారు. ఆయనగారికి మాటాడుగా పుల్లమ్మ ఆలోచనం తీరు తెలిసిందేమో... నారయ్యను దగ్గరకు పిలిచి లోకరీతి ఏదో చెబుతున్న ధోరణిలో చెప్పారు ఆయన.

"చూడు నారయ్యా! ఆడ మనిషైనా మగవాడైనా బాగా బలిసిన గిత్తలైనా... కడుపుకింత తిండి, చేతినిండా పని వుండాలి. పనిలేని ఆడ పని చెయ్యాలంటే, పనిలేని మగాడిది ఆలోచనలు చెయ్య, పనిలేని గిత్త దూడ, పోట్లగిత్తలాగారి ఊరికే పనిలా మారుతుంది. జరుగుబాటు వున్నంత మాత్రాన పని చేయకూడదన్న నియమం వుండకూడదు ఎవరికీ! అలా పనిలేని స్త్రీకి బద్ధకం ఎక్కువవుతుంది. అనవసరమైన ఆలోచనలు వస్తాయి. ఆ ఆలోచనలు ఆరోగ్యకరమైనవికాక, ఇతరుల జీవితాంలో కల్పించుకోవటం, అతి పెత్తనం వహించటం తనను తాను గొప్పగా ఊహించుకోవటం ఎందుకని రాను రాను ఆ మగాడికే ఓ గుదిబండగా కొరకరాని కొయ్యగామారి తర్వాత తన కోడళ్ళని చావ చంపాన పెట్టే అత్తగారిగా మారటమో.. లేదా యిత్తవు పిశాచంలా మిగిలిపోవటమో జరుగుతోంది. మగాడికైనా అంతే! బద్ధకస్తుడైన మగాడు ఆ భార్య పాలిటి శాపం! విలాసపురుషుడైన వాడిని పోషించే బాధ్యత భార్యదే అవుతోంది. ఓ రెండు గేదెల్ని కొని నీ భార్య పుల్లమ్మకి అప్పగించు. వాటిని మేపటం, పాడి వెయ్యటంవల్ల చేతినిండా పని వుంటుంది. ఒంటినిండా నగలు అమరుతాయి నెయ్యి అమ్మటం వల్ల. తాను శ్రమపడి, సంసారానికి తనవంతు కృషి చేస్తున్నానన్న తృప్తి కలుగుతుంది.

లేదా, ఆమెను మనింట్లోనే చిన్న, పెద్ద పనులకు వినియోగించుకుంటాము. మా కోడలు నీకన్న వయస్సులో చిన్నది. శారీరకంగానూ సన్నగా, పొట్టిగా అర్భకంగా వుంటుంది. మా ఇంటినిండా మా అన్నలు పదిమంది ఇలా మనుమరాళ్ళం పోరె వంతమందిమి ఉన్నాము. అమెకే వాటికి జాస్తిగా వుంది. నీ భార్య పుల్లమ్మ సీతకు తోడుగా వుంటుంది" అన్నారు.

పెద్దబాబుగారెందుకలా చెబుతున్నారో నారయ్యకు అర్థంకాలేదు. కానీ పుల్లమ్మ ఆడది కదా? తను చేసుకోదగిన పనులేవో తను కల్పించుకోలేదా? అనుకున్నాడు. పెద్దబాబుగారు కోరారు గనుక, పుల్లమ్మను చినబాబుగారి భార్య సీతమ్మ తల్లికి తోడుగా వుండమనిపించింది. ఆ మాటే పుల్లమ్మతో చెప్పాడు నారయ్య. పుల్లమ్మ కూడా సంతోషంగానే అంగీకరించింది.

రావుగారికి 'లా' చదివే రోజుల్లోనే కొంత మునిసిపల్లె పెళ్ళిచేశారు పెద్దమ్మలు, పెద్ద నాన్నలుపట్టుబట్టి. "లా"లో ఆయనగారు చేరగానే పెద్దనాన్నకు జబ్బు చేసింది చాలా. ఆయన బెజారైపోయి "నే పోతానో ఏమోరా రఘుపతీ! మనందరికీ ఒక్కగానొక్క కొడుకు లక్ష్మీనరసింహం.. వాడి పెళ్ళి చూడాలనేను. వాడూ, కోడలు ఇంట్లో తిరుగుతుంటే చూడాలి. అని పట్టుబట్టాడు. రఘుపతి గారికక ఏమీ పాలుపోలేదు. లా పూర్తయ్యాక అయితే గొప్పింటి సంబంధాలు లక్షల కట్నాలతో వస్తాయి తన కొడుక్కని ఆయన గారి మనసులో వుంది. కానీ అన్న "మనం కట్నాలు తీసుకునే ఖర్మం ఏమొచ్చిందిరా రఘుపతీ! మనవాడికి ఏడు తరాలకు సరిపడా ఆస్తి వుంది. చక్కగా ఇంటిపనులు చూసుకుంటూ అణకువగా ఉండే సంబంధం చూడు అన్నాడు. రఘుపతికీ ఆ మాట మంచిగానే తోచింది. వెంటనే హడావుడిగా సంబంధాలు చూడసాగారు.

సీతకరిగిపింటి పిల్లకాదు. చిన్నతనంలోనే "కలరా" సోకి తలిదండ్రుల్ని పోగొట్టుకున్న సీత, మేనమామ తన అఘాయిత్యపు భార్యని ఒప్పించి మరీ పెంచగా పెరిగింది. సీత మేనమామ రామానుజం హైస్కూలులో తెలుగు మాస్టారు. ఆయన భార్య రాధమ్మకి పిల్లని త్వరగా పెళ్ళి వదిలించుకోవాలనివుంది. తన ముగ్గురు పిల్లల్ని చక్కగా పెంచుకోవాలని, తన పిల్లలకే పెంచివంటలు వగైరా పెట్టుకోవాలని ఆరాటం. అయితే రామానుజం "తల్లీ, తండ్రి లేని ఆ పిల్ల ఉసురు మనకి తగిలితే... మన పిల్లలు పైకిరారు. ఎలాగోలా నాలుగో బిడ్డ మనకనుకొని పెంచు. పెళ్ళిచేసి పంపేద్దాం. వాళ్ళమ్మా నాన్నల ఆస్తి, నగలు ఆ పిల్ల పెంపకానికీ, పెళ్ళికీ సరిపడావున్నాయి కదా! అని కరపోరగా రాధమ్మ అంగీకరించిందా పిల్లను పెంచేందుకు. సీతను మంచి చదువులు చదివిస్తామని, ఆమె కాళ్ళమీద ఆమె నిలబడే ఏర్పాటు చేద్దామని వుండేది రామానుజానికి కానీ, సీత ఐదోక్లాసు పాసైందోలేదో రాధమ్మకి ఎక్కడలేని నీరసం వచ్చింది. సీత అప్పటినించి అత్తకి సాయంగా అన్ని పనులూ చేస్తూ చదువు మానేసింది. రామానుజానికి తెలుసు. రాధమ్మని నొప్పిస్తే తన సంసారం బజారున పడుతుంది. తన పిల్లల భవిష్యత్తులు పాడైపోతాయి. చాలామంది పదుముసిరి రెండో పెళ్ళి చేసుకున్న మగవాళ్ళు, ఏందుకు, ఎలా ఏ వత్తిడి కారణంగా భార్యల మాటలకి తల ఒగ్గుతారో రామానుజానికి అర్థమయ్యింది. అదే తన స్వంత బిడ్డల చదువుల విషయంలో రాధమ్మకెలాటి నిరసం రాదని రామానుజానికి తెలుసు. కానీ చేయగలిగిందేమీ లేదు. ఆ దురదృష్టవంతురాలైన మేనకోడలికాయనగారు మాత్రం చదువులని మించిన విజ్ఞానం అందిస్తుండేవాడు. ఓపికగా రాత్రివేళ లాంతరుముందు కూర్చుని సీతకు ముఖ్యాలు వైనల్ పరుచ చెప్తూ చెప్పుతూ, వాటి మూల సిద్ధాంతాలు చెప్పాడు. ఇంగ్లీషులో చదవటం, రాయటం, అర్థం చేసుకోవటం నేర్పాడు.

తెలుగులో మాత్రం క్లాసు పుస్తకాలు చోటికి పోలేదాయనగారు. వాల్మీకి రామాయణం, సంస్కృతాంధ్రాలలో క్షుణ్ణంగా బోధించాడు. వ్యాస ప్రోక్తమయిన భారతాన్ని, నన్నయ అనువదించిన తీరు, వారి వారి పద్యగద్య రచనాశైలి చక్కగా వివరించాడు. పోతన భాగవతంలోని పద్యంపద్యంలోనూ తొణికిసలాడిన శబ్దాలంకారత, భక్త్యావేశం, ప్రాస, కవిత్వాలలో బోధించి, ఛందస్సు క్షుణ్ణంగా ఆమె గ్రహించేలా చేసి, ఆమె చేత, స్వంతంగా తేటగీతి, ఆట వెలది, శార్దూలం, మత్తేభం, చంపకమాలం, ఉత్పలమాలం, సీసపద్యం, మత్తకోకిలం, మాత్రాఛందస్సులో ద్విపదలనూ, ఆటవిక గేయాలంలాను పాగే నవ్యరీతిన, కొన్ని పద్యాలు వ్రాయించాడు. ఉపనిషత్తుల సారం బోధించాడు.

"ఇవి అర్థం చేసుకుని, ఆచరించగలిగితే నాయ తల్లీ! జీవితంలో నిశ్చలంగా, నిర్భయంగా ధర్మ మార్గాన సాగిపోగలవు. పెద్దల్ని తెలుసుకుని పురాణాలని హేళన చేస్తే ఎవరూ చేయగలిగిందేమీ లేదు. తపస్సుల్లైన మహర్షులు మానవజాతి శ్రేయస్సుకు, తమ మనోవాక్కాయ కర్మలా ధారపోసి రచించిన మహాకావ్యాలవి. అప్పట్లో అవి శృతులు. శిష్యులు విని-ధారణ చేసి, ఇతరులకు బోధించేవారు. ఆ వేద కొంతకాలానికి ఆ కావ్యాలలో కొన్ని ఘట్టాలు "ప్రక్షిప్తాలు" (చేర్చబడినవి) అయ్యాయేమోకాని, ఆ మహర్షులు "నిక్షిప్తాలు"(దాచబడినవి)గా చేయలేదే ధర్మాధర్మాలని, వాటి సంఘర్షణలని!

తన స్వానుభవాలు, సమకాలీన కథాసారం అవి! ఆ మహర్షుల వాక్కులో అసత్యం లేదు. అతిశయోక్తి లేదు. ఒక్క రామాయణమే తీసుకో తల్లీ! ప్రకృతి అణువణువునూ పరిశీలించాడు లోయగానూ, కవిగానూ కూడా వాల్మీకి మహర్షి! జంతువులను, మనుషులను, దానవులను వారి వారి గుణాలలో, దాంపత్యాలలో, వివాహాలలో ధర్మాధర్మా

# కాలుష్య యంత్రం

అసలు ఈ సృష్టికే మూలం ఓంకార నాదం అని మన ప్రాచీన గ్రంథాలు తెలుపుతున్నాయి. మానవ జీవితానికి ధ్వని, శబ్దాలు చాలా ముఖ్యమైనవి.

ధ్వని సంగీతంగా మారినప్పుడు మానవుడూ, ప్రకృతీ పులకించిపోతుంది. ఇదే ఈ ధ్వని అల్లరి ఎల్లలుగా మారి



పోతే దానిని మనం వినలేకపోతాం, భరించలేకపోతాం. చెవులు మూసుకుంటాం. అంతేకాదు ఇలాంటి ధ్వని మన ఆరోగ్యం మీద కూడా ఎంతో చెడు ప్రభావాన్ని కలిగించేస్తుంది. అంతెందుకు మన కాలు ధ్వనినే మనం ఒక్కోక్కసారి భరించలేకపోతాం—

ఇదే ఈ ధ్వని కూడా ఇప్పుడు వాతావరణ కాలుష్యానికి కారణమవుతూన్నది.

...లో వేదాలను క్షుణ్ణంగా అధ్యయనం చేశాడు. ఒకనాటి కరడు బోయ, దానవరుడ్యుడు- అయిన ఆ బోయ- అది కవిగా, మహర్షిగా పరిణితి చెందింది! అలాగే వ్యాసుడూను. తనకి పుట్టిన బిడ్డలు ధృతరాష్ట్రుడు, పాండురాజు. వారికి పుట్టిన బిడ్డలు కౌరవులు, పాండవులు, వారి కథే ఆయన వ్రాశాడు ఆ నాటి ధర్మాధర్మాల సంఘర్షణలో ఓ తాత తన మనవళ్ళ చరిత్ర రాస్తే.. అది అద్భుతమా? ఇక పోతన దగ్గరకు వస్తే, వ్యాస ప్రోక్త సంస్కృత భాగవతాన్ని తెనిగించటంలో ఆయన ప్రయత్నించేటప్పుడు ఆ మహనీయుని భక్తి, భావావేశమే ఎక్కువగా పనిచేశాయి. భాగవతంలోని ప్రతి పద్యమూ కంఠస్థం చేయాలనిపించేంతటి కమ్మదనం ఆ మహనీయుని హృదయంలోనుంచి జాలువారిందా పద్యాలరూపంలో ఆయా ఘట్టాల రూపంలో!

నువ్వు ఆడపిల్లవు. ఏకెలాటి భర్త వస్తాడో.. ఎన్నాళ్ళ మాటుకొంటాడో, వివాహమన్నది కేవలం లాటరీ! అందులో నీకు అదృష్టమో, దురదృష్టమో ..ఎవరూ చెప్పలేరు. ఏలాంటి భర్త వచ్చినా, ఏలాంటి పరిస్థితులెదురైనా.. నీకు నేను బోధించిన ఈ విద్య విజ్ఞానాన్ని గుర్తుచేసుకుంటూ, నీ మనసును నిశ్చలంగా అద్దంలా ఉంచుకో.

మనిషిత్వానికి కావలసిన ఆత్మ విశ్వాసాన్ని, నైతిక విశ్వాసాన్ని నా ఈ చదువు నీకిస్తుందని, ఇవ్వాలని ఆశిస్తున్నాను. ఆశీర్వదిస్తున్నాను." అన్నారాయన.

సీతకా మేనమామ మాటలు గురుబోధలాగనిపించాయి. ఆయన ప్రసాదించిన "అక్షరజ్ఞానాన్ని" ఆమె తన పిడికెడు హృదయంలో నిక్షిప్తపరచుకుంది భావబీజరూపంలో! పంచకావ్యాలూ ఆమెకు కంఠస్థం, హృదయగతం, అస్థిగతం అయ్యాయి. ఆయా కావ్యాలలోని ప్రతి పాత్ర, ప్రతి ఘట్టం ఆమెకో గురువు. సుస్థిర మంత్రోపదేశం జరిగిన హృదయపీఠంలా ఆమె మౌనతపస్విలా మారిపోయిందా పిన్న వయసులోనే!

రావుగారి తండ్రి రఘుపతిగారికి సీత అణకువ నడవడిక చాలా నచ్చాయి. పదహారేళ్ళ సీత పసిడి బొమ్మలా, వినయం, సౌందర్యం కలగలిసినట్లుంది. అయితే చాలా పేదింటి పిల్ల ఈ రావు గారు నచ్చుతాడా? అన్న అనుమానం కలిగింది. తన కుటుంబంలో పొంగిపొరలే సంపద పాడిపంట పశువులు, ఇవన్నీ జీతగాళ్ళసాయంతో సమర్థవంతంగా నిర్వహించుకోవాలంటే ఇలాంటి ఓర్పు, శారీరకంగా మదిమట్టంగా ఉండే అమ్మాయే రావాలి. కోడలు భాగ్యశాలిగా! కలిమిలేములు పట్టించుకోలేదాయన గారు. తన కొడుకు ఆడింది ఆటగా పాడింది పాటగా పెరిగాడు. దుందుడుకు స్వభావంతో, ఇంకా దుర్వ్యసనాలు అంటని కోడెగిత్తలా మారాడు. ఆ పుత్రుడికి ఈ గంగిగోవులాటి భార్య.. ముకుతాడు వేయాలి. మమతతో ఆకట్టుకోవాలి. ఆస్తి, అంతస్తు కాపాడుకు రావాలి.

రావుగారిని పిలిపించి పిల్లని చూపించారు రఘుపతిగారు. సీతను చూడగానే తమాషాగా అనిపించింది రావుగారికి. అంభిరులా, ఆంబోతులా ఉన్న తనకే.. సన్నగా పీలగా, గువ్వలా, ఆబోతు మెడలోని మువ్వలా.. ఒదిగి కూర్చుని ఉన్న సీతకి పెళ్ళా? నవ్వొచ్చింది. అయినా ముచ్చటేసింది. కుతూహలం కలిగింది. పెళ్ళికి తన అంగీకారం తెలిపేశాడు. పెళ్ళయ్యాక ఏకాంతం దొరికాక రావుగారామెను పూలబంతిలా చేతుల్లోకి తీసుకుని, గిరగిర తిప్పారు. ఆమెకు కళ్ళు తిరిగినట్లై భయంతో భర్త హృదయంలో ఒదిగిపోయింది గువ్వలా.. మువ్వలా. "భయపడ్డావా సీతా! నేనో రాక్షసుడిలా కనిపిస్తున్నానా?" అన్నాడు మృదువుగా నవ్వుతూ.

లేదు. లేదు. మీరు నాకు దేవుడిలా కనిపిస్తున్నారు అనే ఆమె హృదయంలో మాటలు ఆమె పెద్ద పెద్ద కళ్ళు పలికాయి. పెదవులు విడీవిడకుండా చిరునవ్వు విరిసింది. వెన్నెలలా, మల్లెలా, మంచుకడిగిన పారిజాతంలా ఉన్నట్లు తోచిందామె ఆ సమయంలో అతగాడి కళ్ళకు. ముగ్ధుడై పోయాడు.

సీత కాపురానికి వచ్చేసింది. రావుగారికి 'బా' మీద ఆసక్తి తగ్గి, చదువు మానేస్తానని మొరాయించాడు. కానీ సీతే బ్రతిమాలి ఒప్పించింది. "బా" పూర్తిచేయండి.. మమకారాలు, కర్తవ్యాలని మరచిపోకూడదు. అదే దశరథుడికీ, శ్రీరాముడికీగల తేడా!" అంది మెల్లిగా.

ఏమిటీ! పురాణాలూ వల్లిస్తుందా ఈ పిల్ల? ఏంటి? ఏదో క్లాసు గ్రాడ్యుయేట్‌వి.. పంచ కావ్యాల గ్రాడ్యుయేట్‌వి అవుతావా ఏమిటి?" అన్నాడతగాడు నవ్వుతూ.

"జీవితానికి పనికివచ్చే "బా" నాకు తెల్సు. అదిచాలు." అందామె మృదువుగా నవ్వి.

"నేను 'బా' పాసుతో అక్కడే మరో అమ్మాయితో ప్రణయాలు సాగిస్తే నువ్వేం చేయగలవు సీతా!" అన్నాడతగాడు ఓసారి! సీత బెదిరి పోలేదు, సీత చదువు మానెయ్యటానికి ఇష్టపడక పోయేసరికి తిక్క కోపం వచ్చి.

"ఏం చేస్తాను? దశరథుడికి మూడు వందల యాభైమంది భార్యలు కాక, ముగ్గురు పట్టపు రాణులున్నారు. అందులో మధ్య భార్య "సుమిత్ర". ఆమె ఏంచేసింది, మౌనంగా భరించింది. సహించింది! దశరథుడు ఆమెకు పట్టపు రాణీ హోదా ఇవ్వలేదు! ముద్దుల భార్య హోదా ఇవ్వలేదు! దశరథుడు నాటికి నేటికీ ఓ రాజుగా మాత్రమే చరిత్రలో నిలిచిపోయాడు. భార్యాభర్తల అన్యోన్యతకు అర్థం చెప్పి, ఏకపత్నీవ్రతాన్ని ఆదర్శంగా నెలకొల్పిన, ఆ తండ్రి కొడుకు అయిన శ్రీరాముడు రాజుగా చరిత్రలో ప్రసిద్ధి పొందలేదు. దేవుడిగామారి రామదాసు, త్యాగరాజు, పోతన, వాల్మీకి, మొల్ల, రంగనాథుడు, కంబన్.. కబీర్, తులసీదాస్‌లాంటి ఎందరో మహాకవులంటూ, కవిత్వాలూ, భక్తులూ, భద్రాద్రిలాంటి పుణ్యక్షేత్రాలంటూ, ఆసేతు హిమాచలం అయిపోయంటూ విస్తరించి, విస్తరిల్లి పోయాడు దైవంగా! మానవ జీవితధ్యేయం, మానవజీవితపు విలువ, ఎక్కడ నిక్షిప్తమై వున్నాయో అర్థం చేసుకుంటే చాలు.. ఎవరూ.. దశరథుల్లా మారాలని ఉబలాట పడరు. రాముడినే ఆదర్శంగా ఉంచుకుంటారు. సీతనూ, ఊర్మిళనూ తేడా తెలుసుకోగలిగిన ఏ స్త్రీయైనా తనని తాను సన్మార్గంలో నడిపించుకోగలదు. ఆనాటి సీతలా!" అంది ఏదో ఆలోచిస్తూ మరోలోకంలో నుంచి మాట్లాడుతున్నట్లు.

రావుగారికి ఆనందం, ఆశ్చర్యం కలిగాయి.

"బాబోయ్! నాకెంతలేసి ఉపన్యాసాలిచ్చావు. "బా" పూర్తి చేస్తాను నీకోసం. నీ రామాయణం భాగవతం కథలన్నీ మన "నారిగాడు"న్నాడు వాడో పిచ్చి సరదం. కథలంటే చెవికోసుకుంటాడు. వాడికి చెప్తే ఎంతో బాలుగా వాడు వస్తు చేస్తున్నప్పుడు. పాపం! పిలాచే తల్లిలేని పిల్లాడు వాడు. పసరాలు తప్ప మరో లోకం తెలియని వాడు" అన్నాడతగాడు.

భర్త "బా" చదువుకోసం మద్రాస్‌లో వున్నాడు. పదిహేను రోజులకోసారి వచ్చి రెండు రోజులుండి వెళ్ళేలోగా రోలోపల భర్త వియోగానికి బాధ పడేది. అయితే, ఆ వియోగానికి ఓ లక్ష్యం వుందని తనకి తాను సర్ది చెప్పుకొనేది. ఆమె హృదయం ఆకాశమంత ఎత్తుగా ఎదిగిపోయింది రెండేళ్ళలో! జీతగాళ్ళకి అన్నాలు వండి పెట్టడం, జబ్బు పడుతున్న మామ గారికీ, అత్తగారికీ సేవ, మామగారికీ, పెద్దత్తగారికీ అన్ని పనులు స్వయంగా చేయటం, పశువుల్ని ప్రేమగా స్వయంగా మాలిమి చేయటంలో తనని తాను మరిచిపోయేది. రాత్రిళ్ళ, వ్యాసపీఠం మీద వాల్మీకి రామాయణమో, భాగవతమో పెట్టుకుని, అటు పూర్తిచేస్తూ, ఇటు చెప్పలేనంత చేసుకుని వింటుండే నారయ్యకూ తనదైన మృదుస్వరంతో వినిపిస్తూ వ్యాఖ్యలు చెప్పేది. రావుగారు వచ్చినప్పుడు మాత్రం రామాయణ పురాణపఠనం, శ్రవణం ఉండేవి కావు. సీత సీతమ్మగా మారింది ఆ ఇంటికి రాగానే. ఒక్క రావుగారే ఆమెను "సీతా!" అని పిలుస్తారు. మిగతా వాళ్ళంతా "సీతమ్మ" అంటారు ప్రేమగా. లక్ష్మయ్య సీతమ్మ రావుగార్ల కాళ్ళకి మొక్కించాడు నారయ్య చేత. పేద తల్లి లేనిబిడ్డ తల్లీ! నేనే తల్లి తండ్రి అయి పెంచాను. నేను పోతే వీడికి నువ్వే తల్లివి. తండ్రివి, గురువివి.. దైవానివి.. నువ్వే రక్షించుకుంటే, వీడా చెప్పకో తల్లీ! ఈడి బాగుపరం ఎవరు చెప్పనుకోలేను. వీడా చెప్పలేను. పిచ్చి వసరం గాళ్లే ఎలా సాకుతావో! నీ పాదాల దగ్గరే వాడి బతుకు సాగిపోవాల సజావుగా!" అన్నాడు కళ్ళ నిండుగా నీళ్ళు కమ్ముకుంటుండగా.

"నీ బిడ్డ నా బిడ్డే అనుకో లక్ష్మయ్యా!" అంది సీతమ్మ కొండంత మనసుతో. ఆనాటికి రావుగారు, సీతమ్మలకో పిల్లాడు పుట్టాడు. వాడికి "ప్రహ్లాద్" అని పెట్టారు పేరు సీత కోర్కె మేరకు. పెద్దలంతా ఇష్టపడ్డారా పేరుకు. ప్రహ్లాద, నారయ్య తన కిద్దరు బిడ్డలనుకోగలిగిన సీతమ్మ మాతృహృదయ వైశాల్యం వాళ్ళందరికీ ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని కలిగించింది.

తెల్లారుజామున పశువుల్ని పాలుతీస్తూ, దానితో బాటే కొట్టాలు వూడుస్తూ, పేడ.. తీస్తూ! పాలు పితుకుతూ, ఎద్దుల్ని గంగిడోళ్ళు నిమురుతూ ఉండే నారయ్యకామె.. రామాయణంలోనూ, భాగవతంలోనూ, తనకి వచ్చిన ఘట్టాలని, పాత్రలని చెబుతుండేది. ప్రధాన శ్రోతవాడు. నారయ్యకాయాపాత్రలు, ఆ దృశ్యాలూ, ఆ ఘట్టాలు కంఠస్థమై రాత్రివేళ కలలో ఆయా పాత్రలు, మహాత్ములు తరచూ కనిపిస్తుండేవి వాడికి.

రావుగారు "బా" పూర్తి చేసి గ్రామంలో స్థిరపడి పోయారు. ఆ తర్వాత ఓ ఏడాదిలోగానే ఇంట్లోని పెద్దలంతా వెళ్లారు వారిగా. మరణించారు. అయితే ఆ పెద్దలలో మగవారందరికీ, విచ్చలవిడి శృంగారం తాలూకు మహావ్యాధులున్నాయని వాళ్ళందరికి తెలియదు.

రావుగారు "బా" డిగ్రీ పుచ్చుకు గ్రామంలోనే వుండిపోయారు. ఆ సరికి ప్రహ్లాదుడు రెండో ఏడు వచ్చింది. అత్తగార్లు, మామగార్లు పోయాక, పసిబిడ్డ తల్లి అయిన సీతమ్మకి ఇల్లు దిద్దుకోవటం లోనే సరిపోయేది.

ఆ సమయంలోనే కృష్ణమూర్తి కూడా ఎం.ఏ పాసై, ఇల్లరికపుటల్లుడుగా ఆ గ్రామంలో అడుగెట్టాడు. రావుగారితో స్నేహంగా వుండే వాడు. రావుగారి ఎద్దుల్ని వాటావాటా మెచ్చుకొనే వాడు. ఆయన గారి ఎద్దులు ఒంగోలు 'సంత'లో పోటీలో బహుమతి గెల్చుకున్నప్పుడల్లా అభినందించేవాడు. చదువు, సంస్కారం ఉన్న కృష్ణమూర్తి, అతగాడి భార్య రాజ్యలక్ష్మి, రావుగారినీ సీతమ్మనూ ఎంచి స్నేహితులూ, అభిమానులూను. రెండు కుటుంబాల వారూ చక్కని స్నేహంతో మెలిగేవారు చాలా కాలం... కానీ తర్వాత వచ్చాయి రాజకీయాలు. ఆ గ్రామంలోకి వీధిలో వాతావరణ కాలుష్యంలా..! నేటి కాలుష్యంలా. నాగరికతా కాలుష్యంలా! మానవ జీవిత ధ్యేయాలలోనే వచ్చిన కాలుష్యం వెల్లువలా..

నారయ్య తండ్రి లక్ష్మయ్య చనిపోయాడు హఠాత్తుగా. పిల్లగానే నారయ్య ఒంటరిగా మిగిల్యాడు. సీతమ్మ ఎంతో ఓదార్చింది. పుల్లమ్మ పినత్త

ర్యం చాలా ప్రత్యేకమైంది. ఆ పిల్ల పెరిగిన వాతావరణం కాస్తంత ఆస్తివున్న కుటుంబం. ఏ పని చేయకుండా "నా పిల్లకేం అవసరం పనిచేయటం? నా పిల్లకేం తక్కువ పని చేయాలి?" అనే తల్లి మాటలలో పని చేయటమన్నది అవమానకరంగా భావించే మనస్తత్వం అలవడిందామెలో. పూరికే అమ్మలక్కలతో కబుర్లు, ఇంటింటికీ వెళ్ళి ఆరిందలా అన్ని ఆరాలు తీయటం, అందరితోనూ గిల్లి కజ్జాలు వేసుకోవటం, నిర్బాధ్యంగా వుండటం లాటివామెకు వయసుతోబాటు పెరిగాయి. పెళ్ళయ్యాక, నారయ్య ఇచ్చిన స్థిమితమైన జీవితం, పని లేకపోవటం అన్నదామెకు ఎంతో ఎంతో నచ్చింది. కానీ పెదబాబుగారి పంచాతో సీతమ్మకి సాయంగా వుండవలసి వచ్చినప్పుడు ఆమెతోబాటు పన్లు చెయ్యాలంటే తలనొప్పిగా వుండేది. ఒకరోజు పనికి వస్తే మరొకరోజు ఎగ్గొట్టేది కాదు. దానికితోడు ఇరుగుపొరుగు అమ్మలక్కలు "నీకేం ఖర్మ వెట్టివాకిరీ చేయటం! నీ మొగుడో లక్షాధికారి! నాడు రాత్రింబవళ్ళు చేసే వాకిరీ చాలదా ఆ ఇంట్లో? నువ్వూ దానిని చెయ్యాలనుకుంటున్నారు. ఆ సీతమ్మేం పెద్ద చదువులు చదివిందా? నువ్వూ మూడోక్లాసులు చదివావట గదా? అక్షరాలొచ్చుగదా నీకూ, ఇంట్లో హాయిగా కూర్చుని ఏ పుస్తకమో చదువుకో!" అని ఆమెలోని అహంకారపు మృగాన్ని తట్టిలేపారు. పుల్లమ్మకు పనికి అసలు రాకుండా మానుకుంది. సీతమ్మ, రావుగారూ పట్టించుకో లేదు. నారయ్యా పట్టించుకోలేదు.

సరిగ్గా ఆ సమయంలోనే, ఆ వూళ్ళోనే వున్న ఎలిమెంటరీ స్కూలుకి "రాజా" అనే స్పెషల్ మాస్టారు వచ్చాడు. రాజా చాలా అందంగా వుంటాడు. ఫ్యాషన్ ఫాయిల్ బాగా ఎక్కువ. నొక్కుల నొక్కుల క్రాపు అటోలా దువ్వుకుని, మరింత మెరుపుగా అలంకరించుకుంటాడు కూడా. తెల్లటి లాల్చీ, పైజామా, మెడలో బంగారు గొలుసులో లాకెట్లా "రాజ్ఞ" వుండేవాటి ఫలితంగా పరువం, ఏవం వెలికి పెద్దవాటిలో రాజా నిజంగానే ఏ మహారాజకుమారుడో, సరదాగా ఈ సామాన్య వేషం వేసుకుని, అనాటి యువరాజులు పరదేశాలలో ప్రచ్ఛన్నంగా ఇతర రాజుల కొలువులో "భటుల" నౌకరీ చేసినట్లుగా, ఈ ఎలిమెంటరీ స్కూలు టీచరుగా నటిస్తున్నాడేమోననిపిస్తుంది చాలామందికి. దానికితోడు చాలా సరదాగా మాట్లాడుతాడు. ముఖ్యంగా ఆడపిల్లల్ని ఆకర్షించే వాక్చాతుర్యం. కొంటె నవ్వు, అతగాడికి ప్రత్యేకాకర్షణలు! మోటుబరుకు పల్లెకాని అమ్మాయిలందరిలో ఇళ్ళల్లోనుంచి, కిటికీ సందుల్లోనుంచి రాజాను ఆశ్చర్యంగా చూస్తున్నారు! గడ్డికి, పొలం పనులకు వెళ్ళే మధ్య తరగతి రైతు కుటుంబాల కన్యలు ఆసక్తిగా వింటుంటారు రాజా కబుర్లు.. పుల్లమ్మ సరేసరి..రాజా చదువు చెప్పే స్కూలుకి కాస్తంత దూరంలో వనరేని, తనలాటి కనకమ్మ అనే తన వయసు యువతితోబాటు, కనకమ్మ గారి ఇళ్ళ పూరింటి వసారాలో కూర్చుని, ఆడపిల్ల నమునాకు మేరళో కనిపించగానే స్పోటగిపోయి చూసే రాజాను ఎంతగా మాస్తుంటుంది!

రాజా బి.ఏ ఆరుమార్లు ఫెయిలయ్యాడు. ఇక పరీక్షల్లో ఉండటానికి యూనివర్సిటీ అనుమతించదు గనుక, మానేశాడు. వాళ్ళమ్మ నాన్నలకి ఐదుగురు మగపిల్లలు, ముగ్గురాడ పిల్లలు పుట్టి పనిపోయినా, ఈ పుణ్యపురుషుడొక్కడూ బతికాడు! అందుకే కొన్ని పల్లెటూరి ఆచారాలను, ఆచారాలను అనుసరించి, పుట్టిన్ బిడ్డని తల్లికి దూరంగా, బొడ్డుకోసి, చేటలో పడుకోబెట్టి, ఎదురు సారెపెట్టారు పురిటి ముత్తయిదువలు. ఆ తర్వాత ఓ కొత్తచేట నిండుగా ధాన్యమూ, కొత్త చీర, రవికె, దక్షిణ, తాంబూలం పసుపు, కుంకుమ, ఎదురు సారెపెట్టి, "తిరిపెమ్మ" బిడ్డగా "తిరిపాలయ్య" అని పేరుపెట్టారు. అప్పుడు తల్లికి చూపారాబిడ్డని. అపురూపంగా పెంచారు తల్లిదండ్రులు. ఇల్లిల్లు తిరిగి యాచించి ఓ బంగారు మొలతాడు చేయించి వేసికి, ముక్కుకి ముక్కుపోగు పెట్టించి స్థిమితపడ్డారు. తిరిపాయికూర్లదింతమండి ముద్దు, హద్దులు దాటగా, వాడికి వయసు పెరిగే కొద్దీ తానొక అవతార పురుషుణ్ణనీ, ఈ ప్రపంచమంతా, వివిధ సుఖాలనీ భోగించుటకనీ, తనకోసం ఎదురు చూస్తోందనీ, ఆయా సుఖాలని అనుభవించటానికే తాను పుట్టి పెరిగాడని ఓ అపోహ "నిజంగా" ఏర్పడిపోయింది హృదయంలో. పేరు అలావున్నా తిరిపాలు, తల్లిదండ్రి గారాబంలో, పేద పట్టుట్లో, సోమరితనంలో మాంఛి పోషకాహారం సమకూరటంలో, వయసుకు మించి ఎదిగి "అందగాడిలా" మారాడు. అతగాడి నొక్కుల క్రాపు అతగాడి అందానికో "ఎస్సెట్" అనే వాళ్ళు స్నేహితులంతా! చదువులో ఒక్కో క్లాసు రెండేళ్ళు చదువుతూ, పద్నాలుగేళ్ళకే టీసీండ్ ప్లాయి దాటి సెగరెట్ల స్థాయికి పెరిగి, బి.ఏ లో చేరేనాటికి, శ్రీ కృష్ణపరమాత్ముని రాసలీలల్లా అమ్మాయిలతో ప్రేమకలాపాలు అద్భుతంగా సాగించే అభినవ మన్మథుడిలా పేరు తెచ్చుకున్నాడు. పేరు మోటుగా వుందని స్కూలు నుంచి కాలేజీకి మారే తరుణంలో "రాజారావ్" అని పేరు మార్పించాడు రిజిస్టరులో, యూనివర్సిటీలో దబ్బు కట్టి పేపరు ప్రకటన ఇచ్చాడు. "రాజా!" అని పిలిస్తేనే పలుకుతానని చెప్పాడు అందరికీ.

రాజా స్పోర్ట్స్‌లో చాలా బహుమతులు గెల్చుకున్నాడు. కాలేజీ నాటకాల్లో హీరోవేషాలు వేశాడు. వెరసి చదువుకొంటున్న ఆడపిల్లల మనసులు దోచే "హాబీ" అలవరుచుకున్నాడు. ఇద్దరు ముగ్గురు అమ్మాయిలు, ఈ రాజా తమనొక్కర్తెనే ప్రేమిస్తున్నాడనే భ్రమలో, కాలుజారి పెద్దలకి విషయాలు తెలిపి, పెళ్ళి ప్రూపొస్తేలే పారిపోయే రాజాతో ప్రణయం సాగించినందుకు సిగ్గుపడి, పెద్దల సమయస్ఫూర్తిలో, వాళ్ళు కుదిర్చిన సంబంధాలు చేసుక, జీవితాల్లో స్థిరపడ్డారు. పుష్పక విమానం లాటి రాజా ప్రేమ హృదయంలో ఎక్కువసార్లు పోయిన కొందరాడపిల్లలు మౌనంగా రోదించి, ఆత్మవిశ్వాసం కోల్పోయి జీవచ్ఛవాల్లా మారారు. వారిలో ఇద్దరి అన్నదమ్ములు రాజాకి దేహశుద్ధి చేసి వదిలేశారు.

రాజా తలిదండ్రులకి పుత్రరత్నం నిర్వాకం తెలిసిపోయింది! వాళ్ళూ పెద్దవాళ్ళైపోయారు. "వున్నా మనకలం" తపించటం మాటలావున్నా ఈ సమారుడు వున్నాడనుకునక్కాని తమకింకెరుడు ఇష్టు న్నాడని తేలిపోయింది. తమకి తెలిసిన పెద్దల కాళ్ళు పట్టుకుని టీచర్స్ ట్రైనింగ్‌లో సీటు తెప్పించి, అది పాసైనట్లు సర్టిఫికేటు రావటానికి తమ ఆస్తిని అమ్ముకొనుమును ఓ "మాస్టారి"గా మార్చేసరికి వాళ్ళిద్దరి తలప్రాణం తోకకి వచ్చింది.

రాజా చాలా సెక్సీ నవలలు ఒట్టేసుకొన్నాడు. వలం అనాటి భాందన సమాజంమీద తిరగబడ్డా నవే భావంతోగాక- వలం స్త్రీని విచ్చలవిడిగా తిరగమన్నాడనే అర్థాన్ని తీసి, తనకి తెలిసిన కాస్తంత అక్షరాలొచ్చిన అమాయకపు కన్యలకు చక్కని కంఠస్వరంతో ఉపన్యాసాలలా చెప్పటం, "ఏస్ సెక్సీ" నవలలు కొన్ని ఒట్టాడ్డా చేయటం ప్రారంభించాడు.

తమకు అక్షరాలు కూడబలుక్కుని చదవటం రావటమే ఓ గొప్ప నాగరికతగా భావిస్తున్న ఆ పడుచుపిల్లలు రాజారావు ప్రోత్సాహంతో ఆ "బూతుల" చదువుకుంటుంటే, ఇంట్లో అవేమిటో తెలియని పెద్దలు పాపం! తమ పూతుళ్ళు గొప్ప సాహిత్యమేదో "ఉపాసనా" పట్టేస్తున్నారని మురిసిపోవటం ప్రారంభించారు. ఎందరో అమాయక ఆడపిల్లల్లో రాజారావుద్వారా, ఆ పిచ్చి సెక్సు పుస్తకాలు చేతులు మారసాగాయి. అక్షర జ్ఞానం వున్న ఆడ, మగపిల్లలకవి వేదాలు! "కామం" అన్నదే మనిషి జీవితానికి ధ్యేయం. కామం తీర్చుకోవటమే మనిషికి లక్ష్యం. దానికో వావి, వరసా, వయసూ, మనసూ అవసరం లేదు. జంతువులెంత స్వేచ్ఛా ప్రణయం సాగిస్తున్నాయో ... పక్షులెంత స్వేచ్ఛగా ఎగిరిపోతాయో, అలానే మనిషీ కామం విషయంలో హద్దుల్ని చెరిపెయ్యాలి. "అనే ఒకానొక సిద్ధాంతం అంటువ్యాధిలా, సుఖవ్యాధిలా, లోలోపల పాకిపోవటారంభించింది.

ఆయితే నారయ్య లాటివాడికి చదువు లేదు. ఎవరెవరి చెప్పి తెలిపి లేదట్లేదు. ఒకసారి వాడూ రాజారావు ఉపన్యాసం విన్నాడు. ఇంటికొచ్చి పడుకున్నాక, ఆ రాత్రంతా ఆలోచిస్తూండి పోయాడు.

ఈ బస్తీ పు రాడు బడిపంతులు. ఆ పురాడు బడిపంతులు పిల్లలకి చదువు చెప్పాలి. "చదువంటే మడిసికి "మూడోకన్ను" రా నారిగా! అది అందరికీ అబ్బుతుందా! ఎవరో అదృష్టవంతులకి సరస్వతి తల్లి దయతలచిన వారికే మాత్రమే వస్తుంది!" అని పెద్ద భాగవతులు అనే మాలదాసం (హరిదాసు) ఓసారి అన్నాడు. అలాటి చదువు పిల్లలకి బోధించాల్సిన ఈ పంతులు, ఇట్లా చెబుతున్నాడేమిటి పెద్దలకి?

పల్లెటూళ్ళలో వుండి, ప్రకృతి తల్లిని సన్నిహితంగా పరిశీలిస్తే, ఈ మాస్టారులాటి వాళ్ళకి కొన్ని నిజాలు అర్థమౌతాయేమో! ఆ ప్రకృతి తల్లి ఒడిలోని ప్రతి ప్రాణికీ ఓ నియమం వుంది. నీతి వుంది. ధ్యేయం వుంది. ధ్యానం వుంది. భాష వుంది. భావముంది.

ప్రతి చీమ, దోమ, ఈగ, పురుగు, పాము, పక్షి అన్నీ ఒకానొక ఋతువులో మాత్రమే జత కడతాయి. గర్భం ధరించాక మళ్ళో పురుషప్రాణి (మగజాతి)ని చేరనివ్వదా స్త్రీప్రాణి. గుడ్లుపెట్టి, పొదిగి, ఆవి పిల్లలయీ మరలా ఋతువు వచ్చేవరకూ ఆయా ప్రాణులలో కామం జోలికి పోవు! అంతటి నిగ్రహం, నియమం వున్నాయి.

రెండు పిచికలు, రెండు ఎలుకలు, రెండు పావురాళ్ళు ఇలా పక్షులన్నీ జంటలుగా గూళ్ళు నిర్మించుకుంటాయి. తమ పిల్లలకి రెక్కలు వచ్చే వరకూ ఆహారం సమకూర్చుతాయి. ప్రమాదవశాత్తు జంటలో ఓ పక్షి మరణించినప్పుడు, దాని జంట పక్షి ఆవేదన, ఆర్తనాదం మనసున్న ఏ మనిషికైనా బోధపడుతుంది. వాటికి భాష వుంది. భావ వ్యక్తీకరణ వుంది, మనిషికే ఆ భాషనీ, భావాన్నీ, అందుకోగల తెలివి, జ్ఞానం లేదు.

పశువులూ ఋతు క్రమంలోనే జతకడతాయి.

ఇదో సృష్టి నియమం. మూగపక్షులు, మూగపశువులు, మూగప్రాణులు ఉన్నతమైన నియమాలని తు.చ తప్పకుండా అనుసరిస్తుండగా, మనిషికే మొహించింది.

ఏమైంది నాగరికత? నాగరికత అన్న భ్రమా? జీవం వియత్తం నుంచి పరిణామమైన మానవుడు ఆహారాన్ని, పచ్చిమాంసం స్థాయినుంచి రకరకాల రుచికర పదార్థాలు, పానీయాలు నిషా చేయటం వరకూ "వండుకోవటం.. తినటం.. తాగటం.." అనే ధ్యేయంలోకి సాగి, ఆ నిరంతర ఆహారంతో కొవ్వెక్కిన శరీరం, మెదడును, మేధని ఆణచివేసే "అహం"లో తనకి కాంక్షలంగా ధర్మార్థ కామ మోక్షాలనే చతుర్విధ పురుషార్థాలలో మూడవదైన కామాన్నే ప్రధానంగా ఎంచుకుని, ఎందరు నాలాకాలాయి, ఉపిత్తాలువిలాయి, వావి వరుసలూ, హద్దుల్ని చెరిపేసే, మానసికంగా దివాళాకోరుతనంగా

# యువ పాఠకులకో పోటీ (వివరాలు లోపలి పేజీల్లో)

మంచి పాఠకుడుగా మారిపోడూ?

అది సమర్థించుకోనేందుకు ఓ సిద్ధాంతమూ, పుస్తకాలా! ఈ సమస్త ప్రకృతికే ప్రతిసృష్టి ఏ పుస్తకాంద్వారా, ఏ సెక్స్ పాఠంద్వారా, బొమ్మల ద్వారా, ఉపన్యాసం ద్వారా జరుగుతోంది?

ఇంత హేతుబద్ధకంగా తనభాషలో, తనదైన మనసుతో ఆలోచనలు సాగిపోతుంటాయి నారయ్యలో. పుల్లమ్మలో మాత్రం రాజారావు మాటలు గొప్పగా.. ఎవరో గంధర్వుడు అద్భుతంగా పాడుతున్న గానంలా వినిపిస్తున్నాయి. ఆమెకో పాతికేళ్ళ కూతురు "సరోజ" అనే అమ్మాయితో చాలా స్నేహం వుంది. సరోజకూ మేనమామతో పెళ్ళయింది. ఆ మేనమామంటే సరోజకిష్టం లేదు. ఆమె పుట్టింటనే వుంటుంది. రాజారావు పుస్తకాలు సరోజ చదివి, పుల్లమ్మకు కథ చెప్పి, చదివిన అక్షరాంతో, తన్మయం తరువాతో పుల్లమ్మ ఆ చదువుతున్నట్టు నటిస్తుంటే వింటుంది...

"పుల్లమ్మా! ఈ పెద్దవాళ్ళకి బుద్ధిలేదే! పిచ్చి పిచ్చి మాటలంటూ కొట్టుక చస్తుంటారు! రాజారావు మాస్టారు ఎంత బాగా చెప్తారు!" అంటూ వస్తుంటుంది తరచూ.

రాజారావు తనదైన ఆ తెలివితో ఇటు నారయ్యగారి కుటుంబంతోనూ, అటు కృష్ణమూర్తి కుటుంబంతోనూ "స్నేహం" మొదలెట్టాడు. ఏ పని చెప్పినా చేసినా... మాస్టారిగా. సాధారణంగా పల్లెల్లో బడి మాస్టారు, డాక్టర్లు, పూజారి పై ఊరి వాళ్ళకి పల్లె ప్రజలు చాలా సాయాలు చేస్తుంటారు గౌరవంకొద్దీ. పప్పులు, ఊరగాయలు, భోజనం, గృహవసతి, పత్రికలు, ఇలా చాలా రకాలుగా వాళ్ళని ఆత్మీయంగా చూసుకుంటారు. అది పల్లె ప్రేమ, పల్లెటూళ్ళ విశ్వసనీయ మార్గం. సేవలు చేసే స్వభావం. అలాగే అటు రాజ్యలక్ష్మి, ఇటు సీత కూడా రాజారావుని తమ తోబుట్టువులా ఆదరించేవారు. పండగలకి పబ్బాలకి భోజనాలకి పిలిచేవారు. కానీ రాజారావు రాజ్యలక్ష్మిని, సీతమ్మని, తన మాటల జాలంలోకి లాగాలని తన 'పుస్తకాల' సాహిత్యాన్ని ఆ స్త్రీలలో ప్రవేశపెట్టడం మొదలెట్టి, తద్వారా గ్రామానికే పెద్ద కుటుంబాలైన కోటలాంటి ఆ రెండు కుటుంబాల స్త్రీలని తన వలలోకి లాగి, కోటలో పాగా వేద్దామనుకున్నాడు.

రాజ్యలక్ష్మి పల్లెలో పుట్టి పెరిగి, పదోక్లాసు వరకూ చదువుకున్నది. తెలివైన వ్యక్తి కూతురు. ఆస్తికి అంతస్తుకూ, నీతి నియమాలకూ లోటులేని కుటుంబం. కృష్ణమూర్తి ఇల్లరికపుటల్లుడుగా వచ్చి, స్థిరపడ్డాక, ఆనాటి సంస్కారం, సేవా భావంతో, ముందు భార్యకి ఎంతో దగ్గరగా ఉండాలనే తీరులో ఉంటున్నాడు.

"రాజ్యం! మనిషి ఎలా పుట్టాడు? ఎలా ఎదిగాడు? అనే విషయం ప్రశ్న కంటే!" మనిషి మనిషిగా ఏం చేశాడు? తనకే కాదు, ఇతరులకి? సాంస్కృతికంగా, సమాజపరంగా, సేవాపరంగా, కళాపరంగా, ఆధ్యాత్మికపరంగా, రాజకీయపరంగా తన చుట్టూ ఉన్న వాతావరణంలోని ప్రకృతి, జ్ఞానాన్ని పొందేందుకు ఓ విలువైన వెలుగునివ్వగలిగే దేనా అనేది ముఖ్యమైన అంశం!

ఈ ఉన్నత ధ్యేయం మనంపెట్టుకుంటే, మన ఆలోచనలకి మన పిల్లలకి వచ్చే అవకాశముంది! రాయన్నా, వాళ్ళ సమాజానికి మేలు చేయలేకున్నా కీడుచేసే మనుషులు, రాక్షసులుగా మాత్రం మారరు. నాకు నీ సహకారం ప్రోత్సాహం కావాలి!" అన్నాడు.

రాజ్యలక్ష్మికి కృష్ణమూర్తిమాట వేదం! తనదైన గారాబం, కొంతంత మొండితనం ఉన్నా, కృష్ణమూర్తి అడుగుజాడల్లో నడుస్తోందామె కొన్ని నాళ్ళు. తర్కంలేని చోట ఆత్మార్పణం ఉంది. తర్కంలేనిచోట అత్యంత విశ్వాసం ఉంది. తర్కంలేనిచోట అత్యంత ఆత్మ సంతృప్తి, ఆత్మానందం ఉన్నాయి. అవే ఉన్నాయి రాజ్యలక్ష్మిలో. వాళ్ళకి ఒక పాప. పేరు 'స్నేహలత' అని పెట్టాడు కృష్ణమూర్తి. 'లత' అంటారు ముద్దుగా అందరూ. ప్రహ్లాదకంటే రెండేళ్ళు చిన్నది లత. ఆ రెండు కుటుంబాల మధ్యా అరమరికలేని స్నేహం, ఈ పిల్లల ముద్దుముచ్చట్లూ ఓ కారణం అయ్యాయి. రాజ్యలక్ష్మి రాజారావు ఆలోచనల్ని పసిగట్టింది. ఆ దాడి ఎలా ఎదుర్కోవాలో తోచలేదు మొదట్లోనామెకు. గట్టిగా కేకలు వేస్తే, పల్లెల్లో, పెద్ద కుటుంబాల మీద, ముఖ్యంగా ఆ కుటుంబాల ఆడవారి మీద, బురద చల్లడానికి సిద్ధంగా కొందరు సిద్ధంగా ఉంటారు. "ఆ! ఎందుకులే, వినోదానికి చెప్పి, రాజేదే అతగాడికి మరి పని ఉంటుంది. కృష్ణమూర్తి ఇల్లరికపుటల్లుడాయె! అటు పెళ్ళాన్ని, పెళ్ళాం అయిన్ని సమర్థించే అత్త మామల్ని ఎదిరించలేడాయె!" అంటూ అస్త్రం ఇట్టే సంధించి పరోక్షంగా రాజ్యలక్ష్మినే అల్లరిపాలు చేస్తారు. అయినా తోచక, భర్త కృష్ణమూర్తితో చెప్పిందామె పరిస్థితంతా సూచనగా.

కృష్ణమూర్తి నవ్వి "నే మాట్లాడుతాలే" అన్నాడు. మర్నాడు రాజారావుని భోజనానికి పిలిచాడు. భోజనాలయ్యాక కృష్ణమూర్తి సాహిత్య చర్చ మొదలెట్టాడు.

'మీరు చాలా పుస్తకాలు చదువుతుంటారు!' అన్నాడు. రాజారావు నవ్వుతూ "అవును" అన్నాడు వినయంగా. కొంపదీసి రాజ్యలక్ష్మి తాచదివిన పుస్తకాల్ని ధర్మం చూపించలేదు కదా? అనే ఆయన మాటల సారాంశానికి.

"సేమా ఇంటర్! బి.ఏ చదివేరోజుల్లో తెగ చదివే వాళ్ళ ఆలాంటి పుస్తకాలని. ఆ వయసులో ఏ యువకుడైనా ఆ పనే చేస్తాడనుకోండి. సెక్స్ పట్ల ఓ వ్యామోహం, వయసు గాలి అలా చదివిస్తుంది. కానీ అదే పనిగా ఎప్పుడూ అలాంటి నవలలు చదివాక విసుగొచ్చింది. ప్రపంచంలో సెక్స్ ఒక్కటే ప్రధాన ఆకర్షణ, అంశం అయి ఉంటే, మిగతా సృష్టి, పక్షులు, పశువులులాగే మనిషికి ముక్కు, చెవులు కళ్ళు, కాళ్ళు, జననాంగాలే గాక, అదనంగా మెదడు, మేధ అనేది ఎందుకిచ్చాడో దేవుడు?" అనే ఆలోచన కలిగింది... ఆ రెండే మనిషిని పక్షులనుంచి, పశువులనుంచి వేరుచేస్తున్నాయని, ఆకలి, నిద్ర, మైథునంలాటి కోరికలన్నీ ప్రతివాటికీ ఉన్నాయి. మనిషికీ ఉన్నాయి. వాటికతీతమైన మెదడుతో మనిషి తనలోకి తాను చూసుకుని విశ్వాంతరాళం లోనికి చూడగల దివ్య దూరదృష్టిని సాధించుకోగలడని గ్రహించాను. ఆ తర్వాత ఎన్ని వచ్చాయో నవలలు, కావ్యాలు, సాహిత్యం ప్రపంచంలో సృష్టించిన మహాకవులు, రచయితలు, రచయిత్రులు అంతా, మనిషిని అంతర్దృష్టిని, దివ్యదృష్టిని, దూరదృష్టిని తమ రచనల ద్వారా అందించే మహోన్నత కృషి చేశారని, వారు ఋషితుల్యులని గ్రహించాను. అదో పుస్తకాల మహాసాగరంలో కొన్ని నీటి బిందువులుగా కొన్ని పుస్తకాలని నా అభిరుచి మేరకు మా హోం లైబ్రరీలో ఉంచుకున్నాను.

మా రాజ్యానికీ నా అభిరుచులు నచ్చుతాయి. ఆమె ఆలోచనా ధోరణి అదే. అందుకే పుస్తకాలు ఆమె చదివినా, నేను చదివినా, మాకొకటే ఆలోచనవస్తుంది.

ఓ గేదె ఓ దున్నపోతు, గేదె మీద మదపు సమయంలో ఎలా చేసే సంగమం, చుట్టుపక్కల ఎవరో చూస్తున్నారని, ఏంటన్నారని తెలియని వాటి పశుత్వం', ఓ ఆవు, ఓ ఆంబోతు, ఓ కోడిపెట్ట, కోడి పుంజు, పిల్లుల సంగమం మరీ ఘోరం, గాడిదల సరసం. ఓ కుక్కల సంగమం అయితేనే... పాముల జంట ఎవి తన్మయంగా మారింది మా పద్ధతు. అలా ఉంటాయా పుస్తకాలు... చదువుతుంటే జుగుప్సకలుగుతుంది. మనలోని ప్రేమభావాన్ని మనం ఒక మాటద్వారా, ఒక చూపుద్వారా, ఒక చిన్ని శారీరక కదలిక ద్వారా పరస్పరం తెలుసుకోగల అపారం అదృష్టం భగవంతుడు మానవజాతికి కల్పించాడు మెదడుద్వారా! ఈ పుస్తకాలా మెదడును తినేసి, మళ్ళీ జంతు స్థాయికి మనిషిని మలచి, మన పిల్లలకి పవిత్ర ప్రణయ భావాలకు, నిష్కల్మష ప్రణయం తెలియనివ్వకుండా చేస్తాయి...

రోజూ ఓ పుస్తకం ఓ నవల ఇస్తాను నా దగ్గరున్నవి. మీరూ గ్రాడ్యుయేట్ కదా? ఓ గ్రీ రాయండి చూడండి.. అయినవాళ్ళ దీవి వారందరు మనం చేసే సాహిత్యం కాదు కదా? ఆ పుస్తకాల్లో లక్ష్యం తెలుస్తుంది. అర్థంచేసుకోండి... మీ ఆలోచనా పరిధి ఎంత పెరుగుతుందో చూడండి. రాజ్యం! ఈయన మాస్టారుగారికివ్వు పుస్తకాలు.. చాలి కివ్వు. మన పుస్తకాలు చదువుతాడు!" అన్నాడు.

రాజారావు మరింత బిత్తరపోయాడు. ఏమీ మాట్లాడలేకపోయాడు. ఆ తర్వాత తనని గ్రామ సంబోధనలకి, కృష్ణమూర్తిచ్చిన పుస్తకాలు చదివి ఆ భావాలు రాలేదు. ఆ పుస్తకాలు అర్థంకావటం లేదు, తన మెదడుకందని గ్రహించి.

ఇక సీతమ్మ పద్ధతి వేరుగా ఉంది.

రావుగారికి విషయం చెప్పగానే "విధవను సరిచేయటం ఇంత ఆలోచనేముంది సీతా? ఈ గ్రామంలో నా వయసువాడికే, మంచివాడికే, ఎవరికీ అంతస్తుకి తీసిపోడు. రాడు.

రాజారావుని పెన్షన్ రాయిస్ తగ్గించి, ఉద్యోగం చేసి, ఈ ఊరి నుంచి ట్రాన్స్‌ఫర్ చేయించేస్తాడు. మొదట నీ మన జీవనాలకో విషయం చెప్పినా విషయంలోంచి మన పేరు బయటికి రాకుండా రాజారావు సంగతి తెలుగులో బైటలో వేసేస్తాడు రెండోసారి నీ చేస్తాడు!" అన్నాడు నవ్వుతూ.

సీత అంగీకరించలేదా మరి.

మనిషిలో మార్పు తన్నులతో రాదు. మరింత ద్వేషం పెరిగేందుకే ఉపయోగపడతాయా దెబ్బలు.

పశువు, మనిషి చేతిలోని కర్రపుల్ల (అది ఎంత సన్నదైనా పెద్దదైనా) చూసి భయపడుతుంది. కట్టుబడుతుంది. 'హెచ్' అన్న అదిలింపుకు లొంగి ఉంటుంది. దాని మెదడు పొరలు తక్కువ దూరం.

మనిషి అలాకాదు. విచ్చని పొరలు, స్మృతిపేటిక. గ్రహణ, ధారణ, ఆలోచనలా పొరల లక్షణాలు. అవి మార్చటం దెబ్బలతో, కర్రలతో, అదిలింపులతో కాదు. మానసికమైన మార్పుతేవాలి. రావాలి.

రాజారావుని పండగవేళ భోజనానికి పిలిచింది. భోజనాలు పూర్తయ్యాక... పురాణ శ్రవణంలా రామాయణ కావ్యం మీద చర్చమొదలెట్టింది. నారయ్య ప్రధాన శ్రోతగా ఉన్నాడు. "నా తమ్ముడితో ఈరోజు రామాయణం చర్చించాలని ఉంది!" అంది రావుగారితో.

"ఆల్‌రైట్! రామాయణ చర్చిస్తావో, రావణ సంహారం సర్చిస్తావో నాకెందుకు? కృష్ణమూర్తీ! నేను, ఈరోజు, ఈ గ్రామానికి పాఠశాల భవనానికి స్థలం గిఫ్టుచేస్తున్న కీటాయించాలో ఓ పథకం వేసుకోవాలనుకున్నాం. ఉత్సాహవంతులైన గ్రామ యువకుల్ని పిలిపించి చర్చిస్తాం. శ్రమదానం, గవర్నమెంటు గ్రాంటు అంతా చర్చించి, ఓ సంవత్సరంలోగా, మంచి భవనం మన గ్రామంలో వెలిసే ఏర్పాటుచేస్తాం. నా విరాళంగా నేను వెయ్యి రూపాయలిస్తున్నాను. కృష్ణమూర్తి ఐదువందలు... డబ్బివ్వలేని యువకులు శ్రమదానం చేస్తారు.... నీ తమ్ముడా...ఎవరూ? వహ్వా! రాజారావా? భేష్! ఈ అక్కకి బోధించే వాడికి అవకాశం! నాయనా! బావమరదీ! రాజారావ్!

మీ అక్క రామాయణం గురించి మాట్లాడటం మొదలెట్టిందీ అంటే, ఇక అపటం అంటూ ఉండదు. శ్రోతలంతా వెళ్లిపోయినా గమనించదు. ఆమె చిత్రలా నాకే ఈ నారిగాడు మాత్రం, హనుమంతుడిలా కూర్చుని వింటుంటాడు.

ఈ రోజుక నీ పుణ్యం పరిపక్వమయింది. నే వెళ్తాస్తా. రమణయ్య దగ్గర నాకోసం ... పెట్టారా, ఉమనయా నేవి ఉంటారు!" అంటూ, ఓ జీతగాణ్ణి వెంటపెట్టుకు వెళ్లిపోయాడు.

సీత మొదలెట్టింది. నారయ్య శ్రోతగా అక్కడే ఉన్నాడు.

"తమ్ముడూ!" అంది.

షాక్ తిన్నాడు రాజారావు ఈ పర్వ కొంతకు సిద్ధంగా లేడు. ఈ పిలుపుకాతడు సిద్ధమై లేడు. అందుకే క్షణకాలం కంపించిపోయాడు.

"ఈ దేశం గాలిలో, నీటిలో, నేలలో, భూమిలో, ఆకాశంలో, నీతి, నియమం నిక్షిప్తమై ఉన్నాయి యుగయుగాలుగా. ఈ దేశపు స్త్రీలో ఎక్కువ పాళ్లలో, పురుషులలో అవసరమైన పాళ్లలో సంస్కార రూపంలో కలిసి కరిగిపోయాయి. నాత్రైనా, సామాన్యుడైనా పురుషుడు బయటి ప్రపంచంలో మెలగాలి. బయటి ప్రపంచపు వర్తకులు, వంచనలు, వృత్తి, ప్రవృత్తి పరమైన పోట్లాటలు, అతనికి తప్పవిని. అందేత నీతి నియమాలని అతను తనదైన పురుషత్వపు గాంభీర్యంతో, తనదైన జీవితపు విలువలతో, ఆశ్రిత, సంఘపు, రాజకీయ పరిస్థితులతో కలిపి పంచుకుంటాడు. అనుసరిస్తాడు. ఆచరిస్తాడు. అందేత ఒక్కోసారి మగవాడు తప్పనిసరిగా నీతిబాహ్యుడూ, నియమోల్లంఘన చేయగలిగినవాడూ అవుతాడు. లేదా నీతి, నియమం పేరుతో అయినవారికి, కానివారికి, కొన్ని అవకాశాలు చేయువంటి వస్తుంది.

ఈ దేశపు స్త్రీ అలాకాదు. భర్త సాన్నిహిత్యం కోసం రాజ్యాన్ని, రాజభోగాల్ని తృణప్రాయంగా ఎంచిన సీత పాతివ్రత్యం, యమలోకమని చెప్పబడే చూడలేని చీకటిమయ ప్రమాదకర ప్రదేశానికి భర్త ప్రాణంకోసం మూఢ ఆత్మ విశ్వాసంతో వెళ్ల ఎంచిన సావిత్రి ధైర్యం, ఒక స్త్రీ వ్యామోహపరుడు తన ప్రతిబింబాన్ని అద్దంలో చూసి, తనని నీచంగా వాంఛిస్తున్నాడని తెలిసి, తన శరీరపు జాడిద రక్షు, ఆ నీచుడికి మరేమీ దక్కకూడదనుకుని, వేలాది స్త్రీలతో సహా దహనం చేసుకున్న ఓ పద్మిని వ్రజ సంకల్పం... ఇవన్నీ ఈ దేశపు స్త్రీలో అణువణువులో జీర్ణించుకుపోయిన సంస్కార బీజాలు...

ఒక చిన్న ప్రలోభం. ఒక మహారాజు కోడలు, ఒక మహారాజు కూతురు, ఒక మహారాజు భార్య అయిన సీత... ఒక బంగారు మృగం జింకను చూసి, భర్తవియోగాన్ని తాత్కాలికంగా తనంత తానుగా కోరింది. ప్రలోభంతో ఆ ప్రలోభం ఆమెను రావణుడి బలాత్కారపు స్పర్శకు, కామ వాంఛ నిండిన చూపులకూ, ఆ తాటాకు బాణాల్లాంటి మాటలకూ గురిచేసింది.. ఆ తర్వాత, ఆమె రావణుడి ఐశ్వర్యాన్ని, ప్రగల్భాలను తృణప్రాయంగా ఎంచింది. దృఢ సంకల్పంతో ప్రలోభ రహిత హృదయంతో రామసాన్నిధ్యం కోరి సాధించింది....

నగలు స్త్రీ... కేవలం సెక్సు పుస్తకాలు ఒక స్థితివాలు కాదీ దేశంలో... తన చదువు, తన మొగుడి చదువు, తనని కన్నవారి, కట్టుకున్నవారి చదువు.... తన భద్రత, తన రక్షణ... ఇవన్నీ ఆలోచించుకుంటుంది స్తిమితంగా. ఆ స్తిమితం లేని ఒకానొక స్త్రీ మాత్రమే, ఇలాటి పిచ్చి ఆకర్షణలకు లొంగుతుంది. కాలుజారుతుంది. ఇది మొట్ట రామాయణం. లేలిక పద్యాలతో తేటతెల్లంగా చెప్పించా కవయిత్రి. ఈరోజు ఇది చదువు. ఇది పూర్తయ్యాక, వాల్మీకి రామాయణం తెలుగు అనువాదం ఇస్తాను... యుగయుగాలుగా చెదరని స్త్రీత్వపు ఓ జాతి జాతికే సంస్కారాన్ని బోధించిన కావ్యం అది. మానవజాతికే మార్గనిర్దేశం చేసిన విలక్షణత్వం కల కథ అది... మొల్ల తెలుగు మొయిన్‌గా ఓసారి తీసుకున్నావట కదా బి.ఎ.లో? పద్యాలు బాగా అర్థమవుతాయి. తులసీ రామాయణం, రంగనాథ రామాయణం, భాస్కర రామాయణం... ఇలా ఎన్నో ఉన్నాయి... అందరు కవుల్ని అంతలా ఉత్తేజితుల్ని చేసిన ఆ రామాయణం ...దిని ఆలోచించు. నువ్వు నీ ఈ సెక్సు పుస్తకాలు ఎంత పేలవమైనవో... ఎంత మనికిమాలినవో బోధపడ్తుంది. లేనిది తాగటానికి ఇష్టపడతాడు మనిషి. మంచుడు రసం తాగుతాడా? అలాగే ఇదీనూ.

నువ్వడిగిన పుస్తకాలు నేనెలు మానలేదు. చదవలేదు. కారణం అనవసరంగా కాలాన్ని అనాటి పిచ్చి పుస్తకాలు చదవటంలో నేను వృధా చెయ్యటానికి ఇష్టపడను. ఆ బదులుగా, ఆ రేడియం భాషలింటాను. ఆ పద్యం భాష గురించి ఆలోచిస్తాను. ఈ పెళ్లి రంగురంగుల పువ్వులతో తాదాత్మ్యం చెందటంలో నాకెంతో హాయి ఉంది. మగతా వేళల్లో మీ బావగారి పక్క, ఇంటి పక్క, పిల్లాడి పని ఉండనే ఉంది!" అంది ఆనాటి పుస్తకాలు తిరిగి ఇస్తూ.

రాజారావు అవాక్కయిపోయాడు. ఒకానొక అగ్నిశిఖను ఆదాయిగా ముట్టుకోబోయి, ఆ సెగకు చేతులు కమిలిన అనుభూతి కలిగింది. ఒకానొక మంచుశిఖరం మీద హఠాత్తుగా పడి, ఆ శీతలతకు శరీరం గడ్డకట్టుకు పోయినట్లయ్యింది. ఒకానొక దివ్య ఝరీ ప్రవాహవేగంలో, ఉక్కిరిబిక్కిరై కొట్టుకుపోతున్నట్లనిపించింది. పిచ్చిలా... వేలో మేయబోయి మెదడు గురిగొయ్యి తగిలించుకున్న దొంగవసరంలా... ఆతగాడు బయటకు జారుకున్నాడు.

ఇక ఇక్కడ తన ఆటలు సాగవని తెలిసిన రాజారావు ఆ పరికే సరోజలాటి అమ్మాయిల్ని తన వలలో వేసుకుని ఉన్నాడు. వాయిమాటలు ప్రణయాలు తప్పకావనే సువస్థితికి వాళ్లని తెచ్చాడు.

ఆ కుటుంబాల వారిది గమనించి లోలోపల నెత్తినోరూ బాదుకున్నారు. ఆడ పిల్లల్ని అత్తారిళ్లకు పంపకంపెట్టారు. కొందరాడ పిల్లల కాపురాలు చక్కనై పోయాయి. మరి కొందరు మెట్టుపుట్టకోగలిగారు. రాజారావుకి అనుయాయులుగా మారారు కొందరు బస్తీలో "చదువు కొంటున్న' పల్లెటూరి యువకులు. వాళ్లకు రాజారావు సిద్ధాంతం గొప్పగా నచ్చింది. పుల్లమ్మలోని చక్కదనాన్ని తట్టి లేపింది రాజారావు అయితే, ఓ మోతుబరి రైతు కొడుకు, ఆమెను ఆమె జీవన పరిధి నుండి, దాంపత్య పరిధి నుండి, నైతిక పరిధి నుండి అవతలికి లాగించి, తనవెంట ఓ దూరపు బస్తీకి లేవదీసుకు పోయాడు.

"పుల్లమ్మ లేచిపోయింది ఫలానా మోతుబరి రైతు కొడుకు రామేశంతో" అనే వార్త ఊరూరు చిన్నాపెద్ద మాట్లాడుకొంటూనాటు ఆ ప్రాంతమంతా వ్యాపించింది. ఓ రోజు ఊరూరు తెలతెల వారుతున్న సమయంలో!

వారం పదిరోజులు ఆ పడ్రాడి కోసం వాళ్ల బంధువులంతా రహస్యంగా వెదకటానికి పరుగెత్తారు.

నారయ్య గుండెల్లో, విశ్వాసఘాతుకమైన పనరమేదో, తనని పెంచిపోషించిన కన్నతండ్రి లాటి కాపరిని వాడిమైన కొమ్ములతో పొడిచి, గుండెను చీల్చి వేసినట్లు అనుభూతి కలిగింది.

సీతమ్మ, రావుగారు, రాజ్యలక్ష్మి, కృష్ణమూర్తి అంతా ఈ పరిణామాన్ని ఊహిస్తున్న వారేగాని, బొత్తిగా ఇలా జరిగి తీరుతుందనుకోలేదు. అందరికందరూ దిగ్భ్రాంతి పొంది, నారయ్యనెలా ఊరడించాలో, ఎలా ఓదార్చాలో బోధపడక, మౌనంగా ఉండిపోయారు. సుమారు నెలతర్వాత రామేశం తిరిగి వచ్చాడు. బంధువులంతగాడికి నేర్పిన మేరకు "పుల్లమ్మా? ఆమె సంగతి నాకేం తెలుసు?" అన్నాడు అమాయకత్వం నటిస్తూ. ఆ వెంటనే రామేశానికి వాళ్ల బంధువులమ్మాయితో లక్ష రూపాయల విలువచేసే పొలం కట్నంగా ఇచ్చి వైభవంగా పెళ్లి చేశారు వాళ్ళ పెద్దలు తమ పుత్రరత్నం అమాయకత్వాన్ని, తమ అంతస్తునూ బుజావు చేస్తూ.

చిన్నా మొన్నా తెలియని ఒకానొక బ్రహ్మాండమైన సిటీలో ఓ మూల చిన్న లాడ్జిలో రామేశం చేత వదిలివేయబడి, ఒంటిమీద వది తులాల బంగారం రామేశమే ఖర్చు పెట్టుకోగా తను దగా పడిందని తెలిసిన పుల్లమ్మ ఏమైందో, ఎటు పోయిందో ఎవరికీ తెలియదు. టీబీలో మాడుపోయిన అశోతు వసరంలా ఆమె... ఎక్కడ ఎలా ఏమయ్యిందో ఎవరూ పట్టించుకోలేదు!

• • •

నారయ్యకు ఏడోఏడు జరుగుతుండగా, ఓ రోజు ఓ విచిత్రమైన సంఘటన జరిగింది. అది అప్పట్లో నారయ్యకూ, నారయ్య తండ్రి లక్ష్మయ్యకూ తప్ప మరొకళ్లకి తెలియదు.

నారయ్య ఏటి కవతలగా ఉన్న దేవుడి కొండ తప్పల దగ్గరగా గొర్రెల్ని మేపుకు తోలి, వాటి పిల్లన గ్రోవితో పిచ్చిరాగాలు పలికిస్తున్నాడు వాడిష్ట ప్రకారం. అలా పలికిస్తూ పలికిస్తూనే తప్పలలో, బాగా కొండపైకి వెళ్ళి, ఓ చదరపు బండమీద పడుకుని నిద్రపోయాడు.

నారయ్య తండ్రి లక్ష్మయ్య ఏటి ఒడ్డున కూర్చుని, రఘుపతిగారి కోడలు అద్దాల చీరల తలపెట్టెడలు ఉతుకుతున్నాడు. మట్టూరా ఏటి

ఒడ్డున తుంగ ఏపుగా పెరిగిన పచ్చగడ్డి, దరహాసం చిందిస్తూ పచ్చగా రంగులేస్తున్నాయి. కోడెం కొమ్ములూ, మువ్వలూ, మెడగజ్జెలు, ఒడ్డాణం చిక్కాలు అందంగా పొదుగుతూ, జనపనార, ఎర్ర, ఆకుపచ్చ పూలు దారాలు మిద్దాయా అమర్చి, అందంగా వాలు పుట్టడంలో ఆ ప్రాంతంలో లక్ష్మయ్యను మించి మరెవరూ లేరు. దూర ప్రాంతాల నుంచి ఎందరో పోతుబంధి రైతులు తమతమ వెంట కోడెద్దులు ఎద్దులూ, నందుల్లాంటి కోడెలూ, లేగ దూడలూ ఉన్నా ఆసాములు ఒడ్డాణం చిక్కం కట్టేలు, కొమ్ముల మువ్వలు, మెడ పట్టీలు అల్లించుకోవడానికి ప్రత్యేకంగా లక్ష్మయ్య దగ్గరికి తమ మనుషుల్ని పంపుతారు. కావలసిన జనపనార, పూలు, గజ్జెలు, ఒడ్డాలు ఇస్తే చెప్పి చెయిస్తాడు లక్ష్మయ్య. అవి కొనిచ్చి వెళతారు. షుమారు పదిరోజుల్లో తిరిగి సమయంలో అవి అల్లి సిద్ధంచేస్తాడు లక్ష్మయ్య. వాళ్ళ ఇష్టప్రకారం 'హారీ'గా తీసుకోడు. ఇదో గొప్ప కళ. ఇదో గొప్ప వరం. అందరికీ వస్తుందా? దేవుడిచ్చిన వరం. దాన్ని డబ్బుకు పెట్టడమేమిటి? పక్కాని పడుచుకి బంగారు నగలు ఎలాగో అందాన్నిస్తే, పక్కాని మేలుజాతి కోడెకు ఈ ఒడ్డాణం చిక్కం గజ్జెలు, పూలదారాల్లు, జనపనారతో చేసిన అవి తోక పట్టు ఎంతో అందాన్నిస్తాయి. నోరు లేని ఆ పశువు బహుశా మనసులో మురిసిపోతుంది. అలా అనుకుంటాడు లక్ష్మయ్య. ఆ మాటే చెబుతాడు తన మోటు భాషలో. అయితే అలాంటి ఆ పనితనపు అద్భుత కళకు తన పంటు బహుమతిగా, ఋణం కొంత తీర్చుకున్నట్టుగా, ఆ పోతుబంధులు, ఏటా వచ్చే భోగి, సంక్రాంతి సా..., కనుమ పండుగ ముఖ్యంగా పశువులకోసం చేసే పండుగ కనుక 'కనుమ'నాడు లక్ష్మయ్యను పిలిచి పండుగ పిండివంటలతో భోజనం పెట్టి, కొత్త పంచె చాపు ఇస్తుంటారు. పనిలో పనిగా తల్లి లేని వారయ్యకూ లాగూ, చొక్కా కుట్టిస్తారు కొత్తగా. లక్ష్మయ్య ఇల్లు కట్టుకోవాలనుకున్నప్పుడు పక్కాగా మంచిన కొండరాళ్ళు ఒకరిస్తే, వేసిన దూలాలు మరికొందరిచ్చారు. వాసాయిగా అమర్చిన 'పేప' కొమ్ములొకరు ఉచితంగా తెచ్చి తోలారు. ఇలా తమలో ఒక్కడిగా లక్ష్మయ్యను చేసుకుని ఋణం తీర్చుకొనేవారు.

(పిల్లాయన్నీ పడుసాపేసరికి వారయ్యకి ఆ 'ఎద్దె' నేర్పించాడు లక్ష్మయ్య).

అలాంటి లక్ష్మయ్య పనిలో నిమగ్నమైపోయాడు. పొద్దు వాలా పడిపోతున్న కొండ... నారిగాడు పడమటి పుష్పబంతి, శీతాకాలపు ఎండే అయినా, బంత కనుక మరుక్షణమే మాయమవుతుంది. వారయ్యకు అప్పుడే మెలుకువ వచ్చింది. "ఎరో! మద్దేనం అయ్యిందే! అయ్యా నా కోసం ఏమను చూస్తున్నాడో గావాల అన్నాడే!" అనుకుంటూ లే, విపరీతమైన దాహం అనిపించడంతో, కొండ మలుపు తిరిగి, వాలుగా, రహస్యంగా వున్న ఓ "దొన" (జలాశయం) దగ్గరకు పరిగెత్తాడు. అలాంటి 'దొనలు' ఆ కొండలో చాలా వున్నాయి. అయితే కొండవాళ్ళలోంచి మెలికలు పడిన పెద్ద పెద్ద కొమ్ములు ఆ బండరాళ్ళ కిందికంటా వారి వుంటాయి. ఆ బండరాళ్ళ నడుమ ప్రకృతి సహజంగా ఏర్పడిన జలాశయం, ఆ గుబురు చెట్ల కొమ్మల్లో ఎవరికీ కనిపించదు. అలాంటి వాటినే "దొంగ దొనలు" అంటారు పల్లె ప్రజలు. కొండంతో చాలా పరిచయమున్నవారికే, పశువుల కాపర్లకూ తెలుస్తాయి అలాంటివి. దొంగలు కొండనూ, "దొంగదొన" కాదే కొందరు, కొండగుహల్లో దాక్కుని ఇలాంటి దొనలు వచ్చి నీరు తాగుతారు మంచినీటికి.

నారిగాడు వాళ్ళెవరో తొలిసారి గుర్తుంచుకున్నా డిలాంటి వాటిని గొర్రెల్ని, మేకల్ని మేపుతూ ఎలాగో చూసేవాడు.

ఎదురుగా పూర్తిగా పరచిన ఆ పిల్లాడి కళ్ళకు, దొంగ దొనలో ఏదో వింత జంతువు ఎగిరి నీళ్ళు తాగుతున్నట్టు తోచింది మొదట. కాని పనిలేకపోతే దోసిళ్ళతో ఎత్తి తాగుతుందా? అని ఆశ్చర్యపోయాడు. బాగా కళ్ళను నులుముకుని చూశాడు. మెరుస్తున్నాడు ఒక్కసారిగా.

మోకాళ్ళ కింది వరకూ పెరిగిన జుట్టు జడలు కట్టి వేళ్ళాడుతోంది. సూర్యకాంతిలో కరిగిపోయే బంగారు రంగు దేహఛాయతో, మిసిమిగా నిగనిగలాడే కనిపిస్తోంది, మూరెడు గడ్డంతో, గాలిలో ఎగిరిపోయేలా వున్న మువ్వలాంటి శరీరంతో వున్న ఓ విగ్రం బరువు దోసిలితో నీళ్ళు తాగి, పైకి లేచాడు. ముడుచుకున్న నారిగాడు "బాబోయ్! ఎవరా ఏవా? మనిషివా?" అన్నాడు బెదిరిపోతూ తడబడుతూ.

మధ్యన వారయ్యనేపే చూశాడా వింత మనిషి! మనిషి! ఎంతో రోజులు వెదికినట్టు ఆ చూపులు... ఆ లేత కళ్లలో నుంచి... ఒక్క క్షణం... క్షణమే... ఏదోలా వారిగాడిని చూశాడు... ఆ గుబురు మీసాల గడ్డంలో కలిసిపోయిన నోటి... పెదవుల విచ్చిన పళ్ళు... మెరుస్తూ నవ్వాడు...

"పడిపోవేం నువ్వు? వెనకాపేమావే...." చాల్య వాత్సల్యంతో కాస్తంత ధైర్యం పొందిన వాడు అన్నాడు. వాడ్ని పుక్కిలించి కోప్పేస్తూ, వాడెవడూ ఆపుకొని పొందిన పూల పరిమళం... దివ్య పరిమళం ఆ దిగంబరునివైపు నుంచి వస్తున్నట్లుంది. సుడిగాలిలా ఆవరించింది ఆ ప్రాంతమంతా! "ఏంటి? ఎలా మంచే? ఈ వాసన?" అన్నాడు వాడు ఉక్కిరి బిక్కిరౌతూ.

ఆ దిగంబరుడు మళ్ళీ చిరునవ్వు నవ్వాడు. ఆ దివ్యపరిమళంతోపాటు ఆయన ఎర్ర తామర పూలాంటి పాదాలు గాలిలోకి లేచినట్టు అనిపించింది నారిగాడికి... మరోక్షణం మెరుపు మెరిసి నట్టై కళ్ళు మిరుమిట్లుగొలిపి, భయంతో, కళ్ళు రెండూ తన చేతులతో గట్టిగా మూసేసుకున్నాడు వాడు. ఓ నిముషం తర్వాత కళ్ళు తెరచి చూసేసరికి ఎవరూ లేరు! దొనమీదికి వెళ్ళినా వారిని చెట్టుకొమ్మల నీడలో దొనలోని నీళ్ళు వల్ల నా, అక్కడక్కడా ఆకులమాటు నుంచి పడుతున్న సూర్యకిరణాలు మెరుస్తున్నాయి... మెరుస్తున్నాయి ప్రకృతి అంతా నిశ్శబ్దంగా వుంది.

నారిగాడు దిగ్భ్రమ పొందాడు. తను భ్రమ పడ్డాడా? ఎంత వికారంగా మనిషిని చూశాడా? కలగనడానికి తను నిద్దరలో లేడే ఇప్పుడే దాకా నిద్రపోయి లేచి వచ్చాడే! తనలో లోలోపలే ఆ 'కొత్తవాసన' ఇంకా వుంది. ఆ మనిషి నీళ్ళుతాగి, తన మాటలకు గిరుక్కున వెనుదిరగడంలో, ఆయన నీళ్ళలోకి వడిన జడలు... తడిసి దోసిళ్ళ విడుచుకోవడంలో... పడిన నీటి తుంపరలు ఇవిగో... ఇంకా ఈ నల్లరాళ్ళమీద మెరుస్తూనే వున్నాయి... ఆమె దాపె ఇప్పటి సుంపొచ్చింది పైన మబ్బు తునక లేదుకదా? ఎగిరిపోతున్న...

ఆయన పాదాలు తన కళ్ళముందు వరుసగా వచ్చాయి... ఒళ్ళాయనో... తనలోని పసుపుకాలి పిల్లగాళ్ళ వెనుకపక్కేమో? దెయ్యమా? భూతమా? తన అయ్యచెప్పే దేవుడికథల్లోని దేవుడా? భయంతో మునివేళ్లతో పోపిన నారిగాడు కొండ దిగ్గరట్లేలా "ఒరయ్యో!" అని కేక పెట్టాడు. అది కొండ కేకే అయ్యింది. కేకతోబాటు పరుగు తీశాడు. ఆ పరికే, ఆ కేక, అప్పుడే ఒడ్డాణం గజ్జె పట్టైన పూర్తి చేసి, అందుల తీర్చుకుంటూ తోరెళ్ళే వెయిన్నుల్ని వెయ్యడానికి... చెవుల్లో పడింది లక్ష్మయ్యకు. కొడుకు గొంతు అది! తల్లీ, తండ్రీ తనే అయి సాకడంవల్ల, వాడు ఎవరో పక్క ఆడిపిపప్పుడు ఆ గడ్డ తీసి, మరో గడ్డ మీద పడుకోబెట్టినట్టు, వాడి కడుపులో ఆకలి తన కడుపులో వేసుకుంటే, గుండెల్లో రక్తనాళాలకే తెలిసినట్టు, ఆ కేక... ఆ కేక... పిల్లాడు భయంతో పెట్టిన పెనుకేకగా పోల్చుకున్నాడు. ఏది ఆకలి గుట్టు ఏ పూరాలతనాల్లున్న ఎక్కడి ఆడవిలోకి వస్తాయి ఎరుతిలు... దేవుడికొండలో ఎప్పుడూ, ఎక్కడా ఎరుతను చూసినట్లు ఎవరూ చెప్పలేదిప్పటిదాకా! అది దేవుడికొండ ప్రత్యేకతంటారు పెద్దలు. ఏమను బంటి వచ్చిందా? ముళ్ళపంది వచ్చిందా? పెద్దాడు మొహం తెలిసి సోకుపడిపోలేదు గదా? "ధూల్! ధూల్... మెకమొచ్చిందా! చేరొత్తుండా నాయనా!" అంటూ... లక్ష్మయ్య ఎంత వేగంగా పిల్లాడి పిలుపుకు అభిముఖంగా పరుగెత్తాడో, ఆ సమయంలో ఏ 'కాంతివేగం' లెక్కల శాస్త్రజ్ఞులూ అంచనా వేయలేరేమో!

కొండ మలుపులో పిల్లవాడూ, తండ్రీ ఒకరొకరు తారసపడ్డారు. "ఏందిరా నాయనా!" అన్నాడు లక్ష్మయ్య, వాడి ఉచ్ఛ్వాస నిశ్వాసాలు తన గుండెల్లో ప్రతిధ్వనిస్తుంటే, తనక్కలిసిన ఆయాసాన్ని అణచుకుంటూ. పరిగాడు భయపడ్డాడే గానీ, ప్రాణభయం వాడిక్కడ లేదనే ఆనందంతో వస్తిక్కల కమ్ముకురాగా.

మళ్ళీ "ఏందిరా నాయనా?" అన్నాడు లక్ష్మయ్య పిల్లాడి ఒళ్లంతా నిమురా, భయం పోయేలా ఎమురుతూ.

"నీళ్ళ తాగుదారని కొండ మలుపు దొంగ దొన కాడికెళ్లానే అయ్యా! అడ... అడ... "బూత" వంటి, "ఇదిం వసనం"లాంటి మనిషి... మాయమయ్యాడయ్యా! ఎంత మంచి వాసనొచ్చిందా మనిషికాడ? నా కళ్లముందే అంతెత్తున ఎగిరినట్టు మాయమయ్యిండయ్యా! మెరుపేసిందయ్యా! భయమేసి కళ్ళ మూసుకున్నానో లేదో అది మటుమాయమైపోయిందయ్యా! ఒంటిమీద గుడ్డ పేలిక లేదయ్యా!" నారిగాడు గబగబ చెబుతూ ఆయాస పడ్డాడు.

లక్ష్మయ్య ఆలోచనలో పడ్డాడు క్షణకాలం. భూతంలాంటి... ఇదం వసనం లాంటి... మంచి వాసనొచ్చే... ఒంటిమీద గుడ్డ పోగన్లేని... "పిల్లాడి మాటలు విచిత్రంగానూ వున్నాయి... కానీ... కానీ దేవుడికొండ ఈ నాటిది కాదు. దీనిమీద ఋషులూ, దేవతలూ, దేవుళ్ళు అదృశ్యంగా తిరుగాడుతుంటారని తరతరాలుగా వాడుక వుంది. అందుకే పూర్వఋషులు ఈ కొండను వేదపని, దేవుడెలా ఆశక్త విధించాడనే ఓ కథ ప్రచారంలో వుంది తరతరాలుగా...

తండ్రి తన మాటలు నమ్మడం లేదేమోననిపించింది నారిగాడికి.

"నిజంగానయ్యా! నీ మీద ఒట్టు... నా మీద ఒట్టు... దేవుడి కొండమీద ఒట్టు... గొర్రె పిల్లల మీదొట్టు... మేక పిల్లల మీదొట్టు, పసరాల మీదొట్టు..." వాడు గట్టిగా వరదలో పడ్డాడు.

లక్ష్మయ్య పుర్రాల్ని వారిస్తూ "ఒద్దురా! ఒట్లు ద్దురా నాయనా! యాడ కనిపించిందో, సూపిద్దావు గాని రా!" అన్నాడు "పరవాసరం" లాంటి కోలే, అదాయినా ఎయిసుటంటే కాపట్టునేమో, అడుగు జాడలు తెలుస్తాయమని... నారిగాడు ఉత్సాహంగా దారితీశాడు.

ఇద్దరూ ఆ దొంగ దొన దగ్గరకొచ్చారు. దొనలోకి దిగేవాయిలో, పిల్లాడు చెప్పిన్న చిన్ని అడుగుజాడలున్నాయి శీతాకాలం కావున అక్కడ తడి ఇసుకమన్ను... పూర్తిగా ఎండదు గనుక...

"ఇదుగో నా పెల్లంగోలి! భయపడి, జారి పడిందేమో నేజాడలేదు... ఈడే... ఈడే! నరి



## రాధా సేఠ్

మీకు తెలుసో లేదో... ప్రముఖ టీవీ తార మోడల్ రాధాసేఠ్ ఓ పెద్ద బర్ద కిస్టు!... ఈ సంగతి ఎవరో చెప్పింది కాదు. తనే సేఠ్ స్వయంగా చెప్పింది. ఒక ఇంట ర్వ్యూలో. తెరపై ఆక్టివ్‌గా, శ్రద్ధగా కన్పడే సేఠ్ వాస్తవంలో లేజీ అంటే ఎవరికైనా ఆశ్చర్యమే మరి...!!

అంతేగాదు, తనూ అందరిలాంటి దాన్నేనని, విపరీతంగా వాగేయడం, తనొక లోటస్ ఈటర్‌నని సేఠ్ ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పింది. దీనికితోడు సేఠ్‌కి డ్రైవింగ్ అంటే మహా చెడ్డ ప్రీతి! మామూలు సాఫీ డ్రైవింగ్ అయితే ఏ గొడవా ఉండదు. కానీ, యమస్పీడ్‌గా నడపాలన్నది ఆమె ఇచ్ఛ! అమెరికాలో రేసు డ్రైవింగ్‌లోనూ పాల్గొందట! అయినా ఇంకా ఆ తృష్ణ తీరలేదు! ప్రయాణాలన్నా కూడా ఆమెకు చాలా ఇష్టం! ఒకసారి ఏకంగా మోటర్ సైకిల్‌పై లండన్ నుంచి మ్యూనిచ్ వరకూ వెళ్ళొచ్చింది!!

రాధ చూడటానికి కలువపూవులా ఉన్నా గుండె గట్టిదే. ధైర్యానికి కొదువ లేదు. రోడ్డుమీద ఒంటరిగా నడిచి వెళ్తున్నప్పుడు ఓ దొంగ వచ్చి మిమ్మల్ని దోచుకో బోతే ఏంచేస్తారో...!? అన్న ప్రశ్నకుధైర్యం గానే జవాబిచ్చింది.

గ్గా ఈడే ఆ మడిసి కనిపించింది. ఇగో... బండల మీద ఆయన జడల నీళ్ళింకా ఎండిపోలేదు!'' అన్నా డువాడు. పిల్లనగోవికంటిన దుమ్ము దులుపు కుంటూ. దొనవాలులో నుంచి పైకి... ఎగువకు బొట్లుబొట్లుగా జారిన నీటి తుంపరలు వల్ల రాళ్ల మీద ఇంకా మెరుస్తున్నాయి... పెద్దపెద్ద మనిషి పాదాల గుర్తులూ వున్నాయి తడిమన్ను మీద...

లక్ష్మయ్యకు వెన్ను పొడుగుతా పులకరింత లాంటిది కలిగింది. నారిగాడు చెబుతున్న 'మంచి వాస

నేదో'' ఆ పరిసరాల్నింకా మృదువుగా స్పురిస్తూనే వుంది గాలిలేని ఆ మిట్ట మధ్యాహ్నం వేళా!

ఒక్కసారిగా నారయ్యను వాటేసుకున్నాడు.

''ఒరే నాయనా! ఎంత పున్నెం చేసుకున్నా వురా! తండ్రీ ఆయన ''పసరం గాదురా నాయనా!'' రుషీశ్వరుడు కనిపించాడురా నీకు! రుసులురా నాయనా వాళ్లు! అబ్బో! అంత పొడుగు జడల న్నావు... ఏ వెయ్యేళ్ల నుంచి తపస్సు జేత్తుంటాడో ఈడ...'' మాసులక్కనిపించరురా వాళ్లు! ఎంతో పున్నెం చేసుకోవాల వాళ్లని చూడాలంటే! నీక్కని పించాడీ రోజు... ''ఆళ్లాకాశంలో'' గుహల్లో వుంటారు. ఎప్పుడో వత్తారిట్టా నీల్లకి! మా జేజి నాయన! జేజి నాయన మాశాడంట ఓసారి ఓరుసిని! ఆ మానుభావుడు దీవిచ్చాడట. మా జేజి నయన జేజి నాయన కందుకే, పండితులు మట్టాడే ''బాస'' ఒచ్చేసినాదట, తెల్లారే తలికి!

ఇది దేవతా కొండరాబిడ్డా! రుసులూ, ''మానుభావులూ,'' దేవతలూ వుంటారీడ. ఎప్పుడేనా అట్టాటి రుసి కనిపిస్తే... అరవమాక... భయపడమాక... సాగిలపడి మొక్కు... ''సామీ! నేన్నీబిడ్డను... దీవించు...'' అహో... ఆళ్లు దీవి త్తారు. ఆళ్లు దీవిస్తే 'మోచ్చం' వస్తాది అన్నాడు సంతోషంగా.

నారిగాడికీ సంతోషం కలిగింది తండ్రి మాటల తో, తనకు 'ఋషి' కనిపించాడు. ఈసారి కనిపిస్తే ఆయన చెప్పినట్టే చేయాలి అని నిశ్చయించు కున్నాడు.

లక్ష్మయ్య ఆ అడుగుజాడల మీద సాష్టాంగంగా పడ్డాడు. పిల్లాడి చేత సాష్టాంగపడేలా చేశాడు. ఆ నీళ్ల చుక్కలు రాలిపడిన చోట చేతితో అద్దు కుని, మరో చేత్తో దొనలోని నీళ్లు తీసి ఆ చేతిలో పోసుకుని, పిల్లాడికి తీర్థంలా తాగించి, తానూ తాగా డు. నెత్తిమీద చల్లి, తానూ చల్లుకున్నాడు. ''అబ్బో! పున్నెపురుసులు అడుగుపెట్టిన నేలైనా... మహాపున్నెమైందిరా నాయనా! ఎవరికేనా చెప్పేవు! చెప్పమాక!'' అన్నాడు చివరిసారిగా హెచ్చరిస్తూ.

నారిగాడికెంతో విచిత్రంగా వుంది. ఏదో గొప్ప అనుభూతిగా వుంది. ఆ రహస్యం తన గుప్పిటంత ఎదలో పదిలంగా దాచుకున్నారు. లక్ష్మయ్య రోజం తా వాడికి తాను చూచిన, విన్న, వీధి భగవత పురాణ గాథల్ని చెప్పాడు. 'హిరణ్య కశిపుడు పహ లాదుడు'' నారదముని, వాల్మీకి మహారుషి, వ్యాస మహారుషి...నరసింహావతారం, వామనావతారం బలిచక్క

రవర్తి... ఇలా ఎన్నో కథలు చెప్పాడు. రాముల వారు సీతమ్మ తల్లి, హనుమంతుల వారు లంక కాల్చటం లాంటివన్నీ చెప్పాడు. తన జేజినాయన జేజినాయన అందరూ వారసత్వంగా చెప్పకొచ్చిన రుసుల' కథలు చెప్పాడు. ''ఏదో మహాద్భుత దీవెన నీ కొస్తుందిరా నాయనా! అన్నట్లు చెప్పాడు కొడుక్కి.

ఆ నాటి నుంచీ నారయ్య వయస్సు పెరుగు తున్నా, ఏ రోజుకారోజు గొర్రెలు, మేకలు, బర్రెలు, ఆవులు, కోడెలు, ఎద్దులు, ఇలా నేటిని మేపటానికి తోలుకెళ్లినా, ఏటిగట్టున వాటిని మేపు కు తోలి, కొండంతా వెర్రివాడిలా తిరిగేవాడు సవ్వ డి చేయకుండా, వాడి ఎదసిండుగా, వూహాల నిం డుగా, ఋషీశ్వరులు... మహాతపో నిధులు, వాల్మీకి, వ్యాసుడు, శుకుడు, నారదుడు, తుంబురుడు... పెద్దపెద్ద గడ్డాలతో, జటాజూటాలతో, చేతిలో దండక మండలాలతో... రుద్రాక్ష మాలలతో అభయ హస్తంతో తనని ఆశీర్వదిస్తున్నట్లే కలలు... మేలు కున్నా, నిద్రలో అయినా, ఆ ఋషి చిరునవ్వు, ఎర్రని తామర మొగ్గలలాంటి పాదాలు, జడలు... ఆ మెరుపు మెరవడం... కనిపిస్తూనే వుంది... వాడు నిరాశపడలేదెవాడూ... అన్వేషణ ఆపనూ లేదు.

''వెర్రి వెధవ... వెర్రాకుతిన్న పసరంలా కొం డంతా తిరుగుతుంటాడు'' అని ఎందరో హేళ న చేస్తున్నా వాడు తన ఎదలో ఏదో ఏట దాచు కున్న రహస్యం ఎవరికీ చెప్పలేదు.

పుల్లమ్మ కాపురానికొచ్చాక, లక్ష్మయ్య, కొడు కునీ, కోడలినీ రావుగారి కుటుంబానికి అంకితం చేసి, చిన్న కాపురంలో తను అస్తమానూ జోక్యం చేసుకోకూడదన్న విశాల దృక్పథంతో అక్కడ కూడా తనకిన్నేళ్లుగా తెలిసిన బంధువులు స్నేహి తులు, ఆత్మీయులు, ఎందరో ఎన్నోమార్లు తనని రమ్మని కోరినవారూ అయినవారి దగ్గరికి వెళ్లి పోయాడు. ఎందరికో ఎద్దుల మువ్వల అలంకారాలు, పశువుల వైద్యాలు, మరెన్నో సాయాలు చేసిన లక్ష్మ య్యను వాళ్లంతా ఆదరంగా తమ దగ్గర వంతుల వారీగా ఉంచుకుంటూ, తమ గ్రామాల చుట్టు ప్రక్కలగల గుళ్లూ, గోపురాలు చూపిస్తూ కాల క్షేపం చేస్తున్నారు. అట్లా అతడు భద్రాద్రి, యాద గిరి, సింహాచలం, అన్నవరం, కనకదుర్గమ్మ కొండ ల్లాంటి పుణ్యక్షేత్రాలు చూచి ఆనందిస్తున్నాడు.

పుల్లమ్మ లేచిపోయిందని తెలిసి... పిడుగుపడ్డ ట్టయి... లక్ష్మయ్య ఇంటికి వచ్చాడు. కొడుకేమై పోయాడోనని హడలిపోతూ నారయ్య. పరి పిడుగు లాంటి ఆ భయంకర సంఘటనని... ఆనాడు ఋషీ శ్వరుడి దర్శనాన్ని దాచుకున్నట్లే... నిబ్బరంగా ఎదు ర్కొన్నాడు. రామేశం తిరిగి వచ్చాక మాత్రం... చాలా బాధపడ్డాడు. రామేశం, పుల్లమ్మసలు తనకు తెలీదన్నట్లే మాట్లాడుతున్నాడు.

''పెపంచమంతా చాలాంటి పిచ్చి పసరాలే అను కుందీ పిచ్చిపుల్లి! యె

కాలు, పిషప్పరుగులు, ''కూరముగాలు'' వుంటయ్య నీ, తెలుసుకోలేకపోయింది. పిచ్చి పసరంలా పసుగు తీసి, ఏ ఊబిలో దూకిందో, ఏ ముళ్ల తీగెలకి కొమ్ము విరక బెట్టుకున్నట్టు ఇరుక్కుపోయిందో, ఏమైపోనాదో...

వీడు... ఈ రామేశం... తల్లి, పెల్లి అనే తలో పన లేకుండా వయస్సున్నంత కాలం, ఆవుల వెంటబడే ఆబోతులా, దాన్ని లేపుకబోయి, వది లేసి వచ్చాడు. ఎవరకు ఈగలు తోలుకోడానికి శక్తిలేక మేత లేక ఎత్తుబడి వచ్చే ఆబోతులానే వీడూ పోతాడముకో... పాపం! పిచ్చి పురి మాత్రం నాశనం చేసేసుకున్నాది తన బతుకు తాను...! అనుకున్నాడు జాలిగా లోలోపల... తన కొడుకు అవమానం కంటె, ఆమె సర్వనాశనం అయ్యిందన్న బాధే ఎక్కువగా పడ్డాడు. వారం రోజులకి మామూలు మనిషైపోయాడు.. తన పనిలో తాను మునిగి పోయాడు.

లక్ష్మయ్య మాత్రం కోలుకోలేదిక.

కొడుక్కి ఏంలోటు? ఎందుకిలా జరిగింది. ఆనాటి ఆ ఋషి దర్శనం... ఇట్లా కొడుక్కి అమంగళాన్నెందుకు కలిగించింది? కాదు... కాదు... వీధి భాగవతంలో 'నరసిమ్మావతారం'లో హరిదాసు ఏం చెప్పాడు?

విష్ణు భక్తులకు కష్టాలెక్కువట. విష్ణువు తన భక్తులని పెద్దపెద్ద పరీక్షలకు గురిచేసి, వారిలో తన పట్ల భక్తి స్థిరంగా వుంటుందా? లేదా అని బయపు చేసి చూస్తాడట ''మరణం'' అయినా సరే, విష్ణుభక్తి కంటే ఎక్కువ కాదని నిరూపించుకున్న భక్తులకు, కష్టాలు తొలగించి మోక్షమిస్తాడట. ఆ పరీక్షలలో భాగంగా, భక్తుడికి భార్యాబిడ్డల వియోగం కల్పి స్తాడట. బంధువుల, స్నేహితుల నిరాదరణ కల్పిస్తా డట. ఐశ్వర్యం అంతా హరిస్తాడట. తనకి తానుగా జీవి ''ఏకాకి'' అని భగవంతుని పాదాలవద్ద ఆశ్ర యం లభించాలంటే ఆ జీవికి ఏ ఇహ సంబంధ మైన బంధమూ వుండకూడదనే బోధ, ఆ పరీక్షల లోనే ఆ భక్తుని మనసుకు నాటుకునేలా చేస్తాడట! తన కొడుకూ అంతేనేమో! వాడికి పసరాలు ప్రాణం! వాడికా ఋషీశ్వరుడి దర్శనం తర్వాత ఏకాగ్రత అంతా ఆ ఋషీశ్వరుల మీదే వుందన్నది తన హృద యానికి తెలుసు.

పుల్లమ్మలాటి ఆడదానికి ఆ ఔన్నత్యం అర్థం చేసుకునే తెలివిలేదు. మంచిదైంది! పీడా వదిలిపో యింది. వుంటూ, చాటుమాటు ప్రణయాలు సాగి స్తూ వాడి ప్రాణంమీదకు తెచ్చేకంటే, ఇలా పోవడం ఎంతో మంచి జరిగింది.

ఇట్లా రాత్రింబవళ్ళు తనలో తాను ఆలోచిస్తూ, తనకి తాను నచ్చ చెప్పుకుంటూ ఇకముందు నారయ్య జీవితం ఎలా సాగాలి? అన్న లోలోపలి సహజ పిత్ర మమకారంలో, లోకుల హేళన ఎంచి న చూపులేవో తనని, తన బిడ్డనీ వెన్నాడుటున్నా యనే మానసిక క్షోభింపుతో, లక్ష్మయ్య, ఎక్కువ భాగం ఏటి ఒడ్డునా! దేవుడి కొండ గుహల వద్దా

గడిపేవాడు... ఒరు నెలలు తిరక్కుండా లక్ష్మయ్య ... దేవుడి కొండగుహ వద్ద ఓ సంధ్యా వేళ... నిజంగా ఎవరో ఋషీశ్వరుడి దర్శనమై 'సామీ'! నాకు కనిపించావా! మోక్షం ఇవ్వు తండ్రీ! నా బిడ్డను కాపాడు తండ్రీ!" అని సాగిలపడ్డాడు... ఋషీశ్వరుడి చెయ్యి అతడి తల నిమిరినట్లు అనుభూతి చెందాడు. "నీ బిడ్డకు ఈ ప్రకృతే తల్లి! ఈ ప్రకృతే తండ్రి! వాటి వసరాలే వాడికి ప్రాణం! వాడికి నా దీవెనలెప్పుడూ వుంటాయి. మనిషికేది శ్రేయస్కరమో, మనిషికి తెలియదు. వాడి బంధాలు, నాడు పెంచుకున్న మమకారాలు, వాడి అత్యాశలు వాడిని 'అవి కావాలి ఇవి కావాలి! అనే కోరికలు కోరడం, అవి అమర్చుకోవడం"లోనే అణగద్రొక్కి వాడికేది శ్రేయస్కరమో అది తెలుసుకోనివ్వకుండా చేస్తాయి... దైవంమీద భారం వేసిన మనిషి "నాకేది శ్రేయస్కరమో నాకు తెలియదు. నువ్వే అది చెయ్యి. అది ఇవ్వు. ఆ మార్గాన్ని నడిపించు" అనుకుంటాడు. అనాటి మనుషులే జ్ఞానులు, ఋషులు... సంసారం వారిని అంటదు. బంధాలు, ఆశలు వారిని పీడించవు. దైవం ఐశ్వర్యం ఇచ్చినా పోగొట్టినా, అది తమ శ్రేయస్సుకే జరిగిందన్న స్థిమితం వుంటుంది...

నారయ్యను గురించి భయపడకు... నిర్మలత్వం వున్న హృదయం దైవానికి ఆలయం... నీ బిడ్డ హృదయం అర్థంచేసుకో. అక్కడ దైవం కొలువున్నాడు..."

ఈ మాటలన్నీ ఆ ఋషీశ్వరుడు తనతో చెబుతున్నట్లు అనుభూతి చెందాడు... మరుక్షణం ఆ వృద్ధ హృదయం... నిశ్చింతగా చివరి శ్వాస వదిలింది.

పశువుల కాపర్లు చూసి, లక్ష్మయ్య శవాన్ని ఇంటికి తెచ్చి నారయ్యకప్పగించారు.

"కొడుకు బతుకిట్లా కావడంతో, గుండెలవిసి, పిచ్చోడిలా మారి, కొండలో తిరుగుతూ, ఏ పాము కాటేసిందో, చచ్చిపోయాడు లక్ష్మయ్య!" అనుకున్నారు వాళ్లంతా... కాని పాముకాటు జాడ లేని అతగాడి శరీరంలో లేవని, దేవుడి కొండమీద అయ్యను, ఏ దేవుడో, దేవతో, ఋషో, మునో... "మోక్షం" ఇచ్చివుంటారని, ప్రగాఢంగా లోలోపల నమ్మి మౌనంగా వుండి పోయినవాడు నారయ్య ఒక్కడే...

అలా మౌనంగా వున్నప్పుడు, చిన్న తనంలో ఉబ్బసం వస్తే "చుట్ట" పొగ పీల్చడం అలవాటు చేసిన తండ్రి, ప్రేమకు చిహ్నంగా చుట్టపొగ పీలుస్తూ, ఒకానొక సమాధి స్థితిలాటిది పొందటం నారయ్యకు అలవాటుగా మారింది.

రావుగారు, సీతమ్మ నారయ్యను ఓదార్చారు.

"ఒరేయ్ నారిగా! ఎక్కడేనా పిల్లను చూట్లాడమంటావా?" అనడిగారు రావుగారు ఓ రోజు నారయ్యను, తోడు కోరుకుంటున్నాడేమోనని అలోచనతో!

నారయ్య నవ్వాడు. "ఒద్దు అయ్యగారూ! అమ్మ నాకు అన్నం పెడుతుండే, బట్టలు పిరిత్తుండిరి. జీతం డబ్బులూ మీ కాడే వుంచుతుంటిని... నాకేం కావాలి? పసరాల దగ్గరే కొట్టాంలో పడుకుంటుంటిని... ఇక నాకో పెళ్లి, పెళ్లాం ఎందుకు? అదో బంధం!" అన్నాడు.

రావుగారు, సీతమ్మ సంప్రదించుకుని వాడి ఊహే కరెక్ట్ అనుకొన్నారు. మరో పెళ్లిచేసి వాడి జీవితాన్ని మరో పరీక్షకు గురి చేయడమో, వాడిని బంధాలలో ఇరికించడమో అనవసరం అనుకున్నారు. పుల్లమ్మ లేచిపోయాక... పూర్తిగా రాజారావు పట్ల పెద్దలకూ, కాస్తంత ఆలోచనా శక్తి వున్న యువకులకూ బాగా కోపం పెరిగిపోయింది. మంచి పైరులో "గంజాయి మొక్కల సాగు" గురించి రాజారావు కొందరు యువకులకి చిట్కాలు బోధించాడు. ఆ మేరకు పొగాకు పైరులో ఓ మూలగా గంజాయి మొక్కలు నాటించడం ప్రారంభించేశాడు. అవి పూతకొచ్చినప్పుడు వాసన వెదజల్లుతాయి. అప్పుడటు వైపు అధికారులు రాకుండా చూసుకోవడమొక్కటే కాస్తంత యాతన! ఆ తరువాత దొంగతనంగా గంజాయి కొనుక్కుని వెళ్లే వారిని మెల్లిగా ఊరులోకి ప్రవేశపెట్టాడు... నాలు గంజాయి ఆకు పీల్చుకొంటారు. బస్తీ దళారులు వాళ్ని కొంటారు. శుద్ధిచేసి, స్మగ్లర్లు దాన్ని ఎగుమతి చేసి లక్షలార్జిస్తారు.

చాటుమాటు ప్రణయాలలో తప్పు లేదని, అది 'గొప్ప' అని ఒకానొక విషబీజాన్ని పల్లెలో నాటి, పెంచి, పోషించి మానులా మార్చాడు. అందాకా... ఎవరో కొందరు యువతీ యువకుల మధ్య, కొన్ని ఉమ్మడి కుటుంబాలలో అతి రహస్యంగా సాగుతూ వచ్చిన అక్రమ సంబంధాలు, ఇప్పుడవి 'తప్పు'కాదని యువతీ యువకులకు ఆదర్శప్రాయమని, ఓ తప్పుడు విషం వెదజల్లబడింది.

"చదువు సంస్కారం" అన్నది కాక, చదువన్నది సెక్స్ బుక్స్ చదవటానికేనన్న ధ్యేయం ఏర్పరిచాడు.

పల్లె... అంతర్గతంగా... పిచ్చి పోకలు వెర్రి పోకడలు, నేర్చుకుంది.

రాజారావుకో రాత్రి వేళ... కొందరు యువకుల చేత దేహశుద్ధి జరిగింది. ఆ యువకులలో ఒకడి అన్న భార్య(వదిన) అందాకా అమాయకంగా వున్న స్త్రీ... రాజారావు మాయాజాలంలో పడి నాశనమై, అన్న కాపురం ధ్వంసమై, ఆ అన్న ఆమెని పుట్టింటికి తరమగా, నాలుగేళ్ళ తల్లిపాలు బిడ్డ, అన్న దగ్గరే మిగిలి కుటుంబానికే సమస్య అయిపోయాడు. మరో యువకుడి చెల్లాయి, హాయిగా తగిన జంటలో కాపురం చేసుకుంటున్న పిల్ల... వీడి వలలో పడి పుట్టిల్లు చేరుకుంది. మరో నలుగురు యువకుల చెల్లాయిలు, అక్కలూ, వీడి బోధంతో తప్పుదారి తొక్కి, కుటుంబ పరువు బజారుకెక్కించారు... ఆ అక్కసు ఆ యువకులలో రగిలి రగిలి... రాజారావుని చావచితక తన్నేలా చేసింది.

రాజారావుని ఆ యువకులే మూటకట్టుగా కట్టి, పల్లె అవతల ఓ రోడ్డు వారగా పడేసి వెళ్లారు. ఓ బస్సు డ్రైవరు బస్సు ఆపి, ఎక్కించుకుని, వాళ్ల వూరు చేర్చాడు. రావుగారు రాజారావుకు ట్రాన్స్‌ఫర్ తెప్పించి, మరో మంచి మాస్టారు వచ్చేలా చేశాడు. కానీ ఆ సరికే జరగవలసిన చెడు ఆ గ్రామానికి జరిగేపోయింది. ఓ కాలు విరిగి, ఓ చెవి సగం తెగి, ఓ చేతి వేళ్లు రెండు విరిగి, ముఖమంతా వికృతమైపోయిన రాజారావు, తన గ్రామంలోనూ తలెత్తుకుని తిరగలేక, ఉద్యోగం చేయలేక, దూర ప్రాంతానికి వెళ్లి ఆ గ్రామ రాజకీయాలలో వేలుపెట్టి, ఆ గ్రామ ప్రెసిడెంటు పుణ్యమా అని వాడికి సంపోదారుగా మారి, ప్రచ్ఛన్న జీవితం మొదలెట్టాడు తలలు నరికినా, పుట్టుకు వచ్చే రావణ శిరస్సుల్లా.

రావుగారు, కృష్ణమూర్తి కలిసి తననిలా చేయించి వుంటారని రాజారావు నమ్మాడు. రాజ్యలక్ష్మి, సీతమ్మల తిరస్కారం అతగాడి హృదయమ్మీద పుండు మీద కారం చల్లినట్లు గుర్తు వస్తుంటుందప్పుడప్పుడూ! అలాంటప్పుడు.

"నేను... నేను... ఈ రాజారావు అనబడే వాణ్ని... జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు... మీ ఇరు కుటుంబాల మీదా కక్ష తీర్చుకోక మానను. నన్ను తన్ని తగలేసిన ఆ గ్రామాన్ని రాజకీయ కక్షలతో ముక్కలు చెక్కలుగా చేయక మానను. నా వలలోకి రాకపోయిన ఆ కుటుంబాల వారిని ఓ ఆట ఆడించక మానను!" అని క్రూరంగా శపథం చేశాడు.

తేలులాటి కీటకాలివి!

తేలు పుట్టినే కుడుతుంది. మనుషుల్నీ, పశువుల్నీ, ఎవరిని ఏదీ దొరకకపోతే బిందెలు, చెంబులు, తప్పేలాలులాటి లోహపు వస్తువులనైనా సరే! కొండిలో చేరిన విషం......

ఎలాగోలా అప్పుడప్పుడూ వదిలించుక పోవాలి అది. మృగాల తీరు వేరు. మృగాలలో క్రూర మృగాలు సైతం, తమకి ఆపద ఎదురైనప్పుడు ఎదుటి మృగంమీద విరుచుకుపడతాయి. లేదా ఆకలి అయినప్పుడు తమకు కనిపించిన మృగాన్ని చీల్చి చంపి తింటాయి. పాము అయినా అంతే! కడుపు నిండాక మళ్లీ ఆకలయ్యే వరకూ పాము నిద్రపోతుంది. క్రూరమృగం విశ్రాంతిగా గుహలోనో, మారుమూల ప్రదేశంలోనో గడుపుతుంది. తనకు సాధుజంతువులు కనిపించినా వేటాడదు వృధాగా! కాని మనిషలాకాదు ...

సాటిమనిషి మీద వేట అతగాడి వినోదం. అది మానసికం, వాచికం, శారీరకం, నైతికం, సామాజికం, ఆర్థికం, రాజకీయం అనే రకరకాల పద్ధతులలో సాగుతుంది.

వేట అతగాడి హాబీ.

ప్రకృతి మీద .. పట్టణం మీద .. పశువుల మీద.. అడవుల మీదా... జలచరాల మీదా.. ఆకాశం మీదా .. ఈ సృష్టి మీదా .. అది కేవలం శాస్త్రీయ [illegible] కాదు. పరిశోధన కాదు. విజ్ఞాన సముపార్జన కోసం కాదు. ఆధ్యాత్మిక చైతన్యానికి కాదు ..

కేవలం తనలో పరిణామ సిద్ధాంతంగా పేర్కొనబడే జంతు లక్షణాన్ని పునరుజ్జీవింపచేసుకోవడానికి! మృగ లక్షణాన్ని శాశ్వతం చేసుకోవడానికి! కోట్ల సంవత్సరాల ప్రకృతి మహాతపస్సు, మానవతపస్సులో తనని తాను మలచుకుంటూ నాగరికుడై, విశ్వాసఘాతకుడిగామారి ... ఆ ప్రకృతిని చెరబట్టి, హింసించి, హింసాత్మక ఆనందం పొందే అనాగరిక, ఆటవిక, రాక్షస మనస్తత్వానికి తనని తాను పతనం చేసుకోవడానికి!

ప్రకృతిలో ఏ పక్షీ, ఏ పశువూ, ఏ వనమూ తన స్వార్థానికే తప్ప దానికంటూ ఓ ప్రత్యేక ప్రయోజనమూ, ఆశయమూ ఉండదని భావించే అతివివేకపు, అతిస్వార్థపు అంధుడు తననితాను తోసుకు వెళ్లేందుకు ...

అంచేత మనుషుల్లో ఎందరో రాజారావులు. మరెందరో రావణాసురులు, హిరణ్య కశిపులు, మహిషాసురులు, క్రూర మృగాలు .. ప్రతి పల్లెలో, ప్రతి పట్నంలో, ప్రతి రాష్ట్రంలో, ప్రతి దేశంలో ప్రపంచమంతటా ఉన్నారు ... ఉంటారు. అయితే వారికి తెలియనిదొకటుంది ...

ప్రకృతికీ ప్రతిఘటన తెలుసు! గుణపాఠం నేర్పడం తెలుసు.

అదే రాజారావుకి తెలియదు. సమయం వచ్చినప్పుడు మానవజాతిని అంతమొందించగల శక్తి ప్రతి పురుగుకీ, పక్షికీ, పశువుకీ, ప్రకృతికీ తెలుసు.

●●●●●●●

తండ్రి చనిపోయాక.. సరిగ్గా మూడేళ్లు గడిచాయి. తండ్రి చనిపోయిన రోజుతిథి బాగా గుర్తు నారయ్యకు. ఈ సంవత్సరమూ ఉంది. సీతమ్మ మాతృహృదయం ... పెద్దపసరం లాటి ఆ బిడ్డను ఆకలి తెలిసి అన్నం పెట్టింది. వీలు చిక్కినప్పుడల్లా రామాయణ, భాగవతాలు నూరిపోసింది. వాటిలోని ప్రతి పాత్ర, ప్రతి సంఘటనా వాడి భాషలో వాడికి కంఠస్థమూ, హృదయగతమూ, ఆత్మగతమూ అయిపోయాయి .. ఆసరికి ప్రహ్లాదుకు ఏడేళ్లు వచ్చాయి ఆ పిల్లాడికి మంచి చదువు, మంచి ఇంగ్లీషు, మంచి డిగ్రీ రావాలన్నది రావుగారి ధ్యేయం.. అపురూపం

గా. ఎక్కువ ఖర్చుతో కూడుకున్నదే అయినా 'ఋషీవాలీ'లోని కాన్వెంటులో చేర్పించి వచ్చాడు. ఆసరికే తల్లి దగ్గర తెలుగు పురాణకావ్యాలసారం తెలుసుకున్నాడా పిల్లవాడు. తండ్రి చనిపోయిన తిథి రోజూ, నారయ్య అమ్మగారి దగ్గరా, అయ్య గారి దగ్గరా శలవు తీసుకుని ఆ రోజుకి ఎద్దుల్ని ఎవరేనా సాటి జీతగాళ్లకి వదిలి .. దేవుడి కొండల్లో మౌనంగా, నిరాహారంగా గడిపివస్తాడు. మర్నాటి నుంచీ మామూలు పన్లు చేసుకుంటాడు. వాడి సెంటిమెంటు అర్థం చేసుకుని, గౌరవించి ఆమేరకు పంపుతుంది సీతమ్మ. ఆరోజు అలాగే వెళ్లాడు నారయ్య ..

కొండంతా తిరిగి, సరిగ్గా ఆరోజు తను పడు కున్న పెద్ద నదరవు బండమీద చాలా సేపు మౌనం గా కూర్చుని, అమ్మగారు చెప్పిన పురాణాలలోని పాత్రలన్నిటినీ మననం చేసుకుంటూ, నిరాహారం గా ఉండటం మూలాన కాస్తంత నీరసం కమ్ముకు వచ్చినట్లై ఆ బండమీదే నిద్రపోయాడు. పొద్దు వాలుతుండగా మెలకువ వచ్చింది. సూర్యాస్తమ యానికింకా ఓ గంట పైగా ఉంది సమయం. కొండంతా సంధ్యారుణకాంతులు పరుచుకుని ఎరు పు, బంగారు రంగు కలిపిన విచిత్రమైన రంగులో కాంతులీనుతోంది. గూళ్లకు చేరుకుంటున్న పక్షుల కలకలంతో కొండంతా ఓ లయబద్ధమైన సంగీతం ప్రతిధ్వనిస్తున్నట్లుంది. నారయ్యకు మనసంతా ఏదో ప్రశాంతత అలముకుందొక్కసారిగా ... ఏదో వింత లోకంలో తానున్నట్లు అనుభూతి కలిగింది. ఈ వేళ్లు ఆకుల గలగల లెన్నో సంవత్సరాలుగా పరిచయ మైనవే. ఈ పక్షుల కలకలారావాలు కొత్తవి కావు. కొండ క్రింది ఏటి నీటి నిశ్శబ్ద పారుదలలోని సుస్వరత స్వరమూ వింతకాదు. ఈ సంధ్యారుణ కిరణాలు నూతన మైనవికావు.

కానీకానీ ఈ సమయంలో ఆకుల గలగల, పక్షుల కిలకిలా రావాలు, ఏటినీటి నిశ్శబ్ద పారుదల సంధ్యారుణ కిరణాలలో ప్రకృతిలో నిక్షిప్తమై, సగటు మనిషి వసూన గుర్తించలేని, ఒకానొక దివ్య నాదం, శృతి, లయ, స్వర తాళ, యతి, ప్రాస సమ్మి ళితమై, దివ్యలోకాలకు చెందిన మధురగానం విని పిస్తున్నట్లు తోచింది. ఛందోబద్ధమైన దివ్యకావ్యం కోసి మంత్రాక్షర, బీజాక్షర సముదాయం లాంటి దేదో మనసుముందు పరచుకొన్నట్లు తోచింది.

"ఓ మనిషీ, నీకోసం, ఈ ప్రకృతి ఎంత ఐశ్వర్యం ప్రసాదిస్తున్నదో మనసుకు దృష్టి తెప్పించు కుని పరిశీలించు. ఈ ప్రకృతిలోని ప్రతి పురుగూ, ప్రతిపక్షీ, ప్రతి జంతువూ, ప్రతివృక్షమూ, ప్రతి చరాచర జీవరాశీ, కొండా, బండా, పుట్టా, గుట్టా కూడా ఎంతటి నియమ బద్ధమైన, నీతినిండిన జీవనాన్ని పరోక్షబోధ చేస్తున్నాయో మనసుకు చెవులు సృష్టించుకుని విను.

ఈ ప్రకృతి నిస్వార్థంగా- మౌనతపస్విలా పూలు- పళ్లు, కాయలు, కట్టెలు, నీరు, నిప్పు, రాళ్లు, మందులు అన్నీ అన్నీ నీ అభ్యుదయం కోసం నీ వినోదంకోసం నీ మానసిక వికాసంకోసం నీజ్ఞాన తృష్ణ అభివృద్ధికోసం... ప్రసాదిస్తున్నదో నీమనసులో మనసుని సృష్టించుకుని ఆత్మావలోకనంతో ఆలో చించు. ఆ ఆకాశంలోని సప్తవర్ణాలు గమనించు! మేఘాలలో చిత్ర విచిత్ర చిత్రలేఖన సౌందర్యాన్ని వీక్షించు. ఈ ఉదయ, సంధ్యలలోని విచిత్ర వర్ణ, వర్ణ భేదాల్ని కాలంలోని మహత్తర మార్పుల్ని పరి గణాల్ని, ఆయా సమయాలలో ప్రతిజీవరాశికీ ఏర్పడి వున్న నియమిత కర్తవ్యాలనీ గుర్తించు.

ఈ ప్రకృతిని అర్థం చేసుకో. ఇదంతా సృష్టిం చిన దివ్యశక్తి ఔన్నత్యాన్ని స్మరించు, కృతజ్ఞత తెలుపు! ప్రకృతి పాటించేవున్న త్యాగం, నిస్వా ర్థం, నిర్మలత్వం నువ్వూ అలవర్చుకుని ఈ ప్రకృతి లా మహర్షివి, మహాజ్ఞానివి, మహోన్నత దివ్యదృష్టి, దివ్యసృష్టి గలవాడిగా నిన్ను నీవు మలచుకో. అప్పుడు నువ్వే నరుడివి. నువ్వే దేవుడివి. అందుకు నీవు వేరువనంచేదేమీ లేదు. నీ హృదయమనే వేదిక ను పశుత్వ, అసురత్వాలకు అతీతమైన వేదికగా మలచుకో అంతే! ఎక్కడివో అలాంటి మాటలు దివ్యవాణిలా మనస్సుకవ వినిపిస్తున్నట్లు తోచింది. అంతే! అంటున్నట్లుందేమిటి? కొత్తగా ఆలోచనలు ముసురుకుంటున్నాయి. ఎదవిందుగా దివ్యపరిమళం వ్యాపించింది. అది పరిసరాల్ని నింపివేస్తోంది. క్షణ కాలం కళ్లు మూసుకుని... తెరిచాడు. దివ్యతేజస్సు రూపుదాల్చినట్లు.. తలెత్తిచూస్తేతప్ప ముఖం కని పించనంతటి ఎత్తుగా పండుటాకులాటి శరీరంతో, పండిపోయిన జటాజూటం.. జడలు..దిగంబరా కారం.. స్ఫురిస్తూ, దివ్యపరిమళం వెదజల్లుతోంది. మెరపు కొట్టినట్లు నారయ్య అడుగు వెనక్కివేసి, అంతలోనే తన చిన్నప్పుడు, తండ్రి చెప్పిన అనాటి మాటగుర్తొచ్చి.

"స్వామీ! మాయమైపోవద్దు, అన్నాడు ఆర్ద్రంగా వచ్చిన సాగిలబడి, ఆ దివ్యతేజస్వి ఎర్ర తామర మొగ్గలలాటి పాదాల్ని స్పృశించాడు. మరుక్షణం నారయ్యలో ఆపాదమస్తకం, ఓ కరెంట్ ప్రవహించి నట్లై, శరీరమంతా 'షాక్' తగిలినట్లు కంపించి, పోయింది. అతగాడి సిరలు ధమనులు, నరాలు పేగులు, కీళ్లు, కీళ్లసంధులు, తలా మెదడు, ఆ ప్రకంపనతో కొత్త చైతన్యాన్ని పుంజుకున్నాయి. దివ్యమైన పులకింత వుందా ప్రకంపనలో ఇందాకటి ఆలోచనం వివరి వేదిక అయ్యిందతగాడి హృదయం స్వామీ, అన్నాడు నారయ్య. ఈ మారు అతగాడి గొంతుక అతగాడికే కొత్తగా ధ్వనించింది. నాలుక మీద ఏ అదృశ్యశక్తి హస్తమో... బీజాక్షరాలు వ్రాస్తు న్నట్లు సన్న పులకింత.

"స్వామీ!" అదే ఉచ్ఛారణ స్పష్టంగా...

ఆ తేజస్వి చిరునవ్వుతో...తన వందల సంవత్స రాల తపస్సమాధి తాలూకు ఆకారంలోని కుడి చేతిని- వంగి, నారయ్య శిరసుమీద ఆన్చాడు. అంతే మళ్లీ మరో మారు అత్యద్భుత ప్రకంపన.

"స్వామీ!" మళ్లీ నారయ్య ఆర్ద్రత నిండిన కంఠం, ఏ కోరికా లేని, కోరటం చేతరాని, తనకై ఏమీ అక్కరలేని నిష్కపటమైన హృదయవేదిక తాలూకు ఆత్మార్పణ!

"అపును నీవు కోరినప్పుడు నీవు స్వచ్ఛంగా మాట్లాడగలవు సర్వభాషలు ఉచ్చారణ మార్పేగానీ, భావం అంతా ఒకటే. సర్వభాషలూ నీ హృదయా నికి అవగతం అవుతాయి. నీ మనోనేత్రం తెరుచు కుంది నాయనా! అది స్వరమో, నాదమో, సంగీత మో, సర్వప్రకృతి ఆశీస్సో తెలియని గంభీరవాణి!

"స్వామీ! నీ అపారకరుణకు నా ఆత్మార్పణ ఏనా... ఏమివ్వగలను? ఇది భ్రాంతి కాదుకదా! కలకాదు కదా? భ్రాంతివి, కలనూ వెయ్యకు.. ఇది నిత్యం, ఇది సత్యం. ఈ క్షణాలు సత్యం! ఈ నీ కరుణ సత్యం.. అపును స్వామీ..... నా నిరంతర అన్వేషణ ఫలించిందా! నీవు నిజంగా కన్పిస్తున్నావా? నారయ్య కళ్లు జలపాతాల్లా వర్షిస్తున్నాయి.

"ఇది సత్యం నాయనా! నీ నిరంతర అన్వేషణ కు మించిన తపస్సు లేదు. అదే ఏకాగ్రతగా మారి, నా దర్శనానికి నీకు అర్హతనిచ్చింది. నీకు దివ్య చక్షువులు, దివ్యదృష్టి సమకూరుతాయి కానీ అన్ని సమయాలలో అవి అనవసరం. అసమంజసంకూడా నీలో ఏకాగ్రత, తపన, విషయాన్వేషణ తీవ్రతరం అయినపుడు, నీ దివ్యదృష్టి, దివ్యచక్షువులు,దేశ కాల భాషలకు అతీతంగా నీకు కావలసిన దృశ్యాల్ని, మాటల్ని చూపుతాయి వినిపిస్తాయి. మానసికంగా నీ శరీరం... మరో విధంగా చెప్పాలంటే, నీ ఆత్మ, ఆయా సమయాలలో ఆయా దేశ కాల భాషాతీతం గా చరించగలదు. నీవు స్వయంగా వుండగలవు. మాట్లాడగలవు. కానీ అదృశ్యంగా....అది కొన్ని గంటలు... క్షణాలు....అంతే.

ఇది వరం. దీన్ని నీకూ ఇతరులకూ శాపంగా మలచుకోకు, అదే విజ్ఞత. సాధారణంగా నీవు మా మూలు మనిషివే! అసాధారణంగా నీవు అసాధారణ అతీత శక్తులను సాధించిన వ్యక్తివి. అయితే ఇది ప్రదర్శన కోసం కాదు. అహానికి కాదు.... అప కారానికసలే కాదు....

ప్రకృతిలా, మౌనతపస్విలా, అణగి మణగి వుండు! నిష్కారణంగా వెన్నెల ఇచ్చే ప్రకృతిలా వెలుగునిచ్చే ప్రకృతిలా... పరోపకారం తప్ప, మరో ఆలోచనందు అస్కారం ఇవ్వని మహోన్నత తపస్సు అలవర్చుకో...

ఇదో సువర్ణావకాశం.

మానవుండూ, పశువుండూ,

మానవుండూ, మానవుండూ,

మానవుండూ, దానవుండూ

మానవుండూ, దైవానికీ ... తేడా నీవు చూడ గలవు.

మానవుల ఔన్నత్యానికీ, పతనానికీ కారణాలు నీవు చూడగలవు.

ఈ రహస్యం నీలోనే నిక్షిప్తం చేసుకో. నీ శరీ రానికి మానవసహజ దైహిక వాంఛలు ఏ క్షణంలో నూ ఉండవు. నీ శరీరమూ, మనసూ నీ అదుపాజ్ఞ లలో ఉంటుంది.

ఆ దివ్యవాణీ, దివ్యతేజస్సు పలుకులు, హృద యానికి నేరుగా వినిపిస్తున్నాయి. అవి అక్కడ మంత్రాక్షరాలలా నాటుకుంటున్నాయి ...

స్వామీ తమరు వాల్మీకి మహర్షులా? వేదవ్యా సులా ? శుకయోగీంద్రులా ? నారద మహర్షులా? నారయ్య ప్రశ్న గొంతుకలో ఉంది గానీ .. దివ్య పరిమళం ... వెన్నెల విరిసినట్లు దివ్యతేజస్సు... దివ్యవాణీ.

ఈ భూమికీ, ఆకాశానికీ, సకల చరాచరాలకు ఆధారం తపస్సు. అది త్యాగంతో మొదలవుతుంది. సత్యం దానికి వెన్నెముక. తపస్సులో నుంచి ఉద్భవించిన వారే మహర్షులు, వారి మహాకావ్యాలు, మహామంత్రాలు.

అవన్నీ లక్షించిన దొక్కటే ధ్యేయం.

అది మానవాళి ఔన్నత్యం. మానవ శరీరం ఇహలోక పరలోక సారథిగా మారటం...

ఆ తపస్సు, మంత్రాలు, కావ్యాలు అన్నిటి లోనూ మానవాళి శ్రేయఃకామన, దీవెన, నిండి ఉన్నాయి. ప్రకృతీ, మహర్షులూ దైవం ఏమీ ప్రతి ఫలం కోరరు. పశువులూ, పక్షులూ కోరవు. ప్రకృ తిలో అవి భాగాలు కాబట్టి. దీవెనలిస్తారు ఆయా చితంగా మానవాళికి. ఆ దీవెన అందుకునే అర్హత ఒకానొకరికి కానీ ఉండటం లేదివాడు. కారణం స్వార్థం. హింస, అత్యాశ, అసత్యం, లాఘవం, ఆధా రంగా తన ఐహిక వాంఛలకే మనిషి ప్రాధాన్యత ఇస్తున్నాడు.

నీకో చిన్న మంత్రం ఉపదేశం ఇస్తాను .. నిరం తరం జపించుకో .. నీకు కలిగే సందేహాలకు .. నీలోనుంచే ఓ దివ్యవాణి సమాధానాలు ఇప్పటి లానే నీలోనే ప్రతిధ్వనిస్తాయి.

'ఇప్పుడు .. ఇప్పుడు మీరు మాట్లాడటం లేదా ? నా హృదయంలో నుంచే ఈ మీ మాటలన్నీ ప్రతిధ్వనిస్తున్నాయా ?' ఆశ్చర్యంగా అడిగాడు నారయ్య రెండుచేతులూ జోడిస్తూ ..

'మౌనాన్ని మించిన మాటలేమున్నాయి నాయ నా? ఇందాక నీకా ప్రకృతి మౌనంలో మహోన్నత నాదం వినిపించలేదా ? మహామౌనం నుంచే మహత్త ర కావ్యాలు, మహానాదం ఉద్భవిస్తుంటాయి .. మహా వాక్యాలన్నీ మౌనంలోనే ప్రతిధ్వనిస్తుంటాయి. అవే

# యువ రచయిత(త్రు)లకో పోటీ (వివరాలు లోపలి పేజీల్లో)

శబ్దతరంగాలుగా వెలువడతాయి. నిజానికి సృష్టిలో ఉన్నది మహామౌనమే! జీవరాసులన్నిటి శారీరక, మానసిక, ఆధ్యాత్మిక సంస్కారాల ననుసరించి మాటలు, ఉచ్చారణ, భాష, ధ్వని ప్రకటితమౌతాయి.

ఏదో అర్థమయింది. మరేదో అర్థం కాలేదు. దివ్యతేజస్సు క్రమంగా వెన్నెలలా కరిగి, సంధ్యారుణ కాంతులలో కలిసి అదృశ్యమైపోయింది.

శరీరమూ, మనసూ, దూదిపింజలా తేలిక్తై గాలిలో తేలుతున్నట్లు అనుభూతి కలిగింది నారయ్యకు. దివ్యపరిమళం గాలిలో అలలు అలలుగా కదిలిపోతోంది. దూరతీరాలకు సాగిపోతోంది. ఎదల దివ్యమంత్రోచ్చారణ సాగిపోతోంది దివ్యనాదంలా!

ఇది కలా ? కాదుగాక కాదు.

భ్రాంతా ? కానే కాదు.

శరీరం మనస్సు తేలికై - దేశకాలాతీతంగా, భాషాతీతంగా ... ఇది సాధ్యమేనా ?

రామాయణంలో ఆంజనేయుడు ఎగిరిపోయిన వాయుమార్గంలా ...

నిజమే ప్రకృతిలో ఆయా ఎత్తులలో ఎగరగల ప్రాణులూ, యంత్రాలూ ... మేఘాలూ ...

అలాగే ఆయా గ్రహాల ఉనికీ, నక్షత్ర మండలాల ఉనికీ, ఖగోళ, భూగోళాలకు సంబంధించిన ఎన్నో విచిత్ర వేదికలున్నాయి కదా ?

ఈ జరిగింది ... తనలో ఈ సంస్కార వేదికకు పునాదిగా నిరంతరం రామాయణ, భాగవత కావ్యాలని రంగరించి పోసిన ......

కన్న తల్లి నెరుగనితనలో మాతృమమతను పాలుపోసి పెంచిన సీతమ్మకు చెప్పవద్దూనా?

వద్దు... నీవు చెప్పనవసరంలేదు..ఎవరి సంస్కారాన్ని బట్టివారికి వారే తెలుసుకుంటారు. తెలుసుకో వన్నా ఫర్వాలేదు! "మన్ని జవాబులో పద్యాండే.

మలో మారుస్తోంగ వచ్చాడు. కిందపడిన పిల్లన గ్రోవి...సరిగ్గా దివ్యతేజ ప్రసాదాలుపడిన చోటులో పడింది...చేతికి తీసుకుని, అధరాలకి ఆన్చి, ఆనందంగా పిల్లనగ్రోవితో అలవాటుగా వివ్వవడం వాయించబోయాడు.

కానీ..విచిత్రం...దానిలో నుంచి పిచ్చి రదం అపశ్రుతులతో కాక స్వరంతో, స్వరబద్ధమైన నాదం, భూపాలం, కల్యాణి, మోహన, హిందోళం,...దేవగాంధారం, శుద్ధసావేరి

సర్వ ప్రకృతి స్తంభీభూతమైవింటోందానాదాన్ని... కొండ వింటోంది. ఏరు వింటోంది. పక్షి, పురుగు, పాము, పుట్టపుట్ట వశువులు వింటున్నాయనిపిస్తోంది

మాధుర్యమైన వేణునాదం గొట్టంలోనుంచి, దిగంతం పర్యంతం ప్రతి ధ్వనించే దివ్యనాదం అది.

పశువరాలు, తీగెలుగా మార్మోగే తంత్రులుగా మార్మోగింపచేసే దివ్యనాదం అది... ఎవరిది ఆ పాటో, ఎక్కడో ఎక్కడ పాడాడో, ఎవరికి తెలుసు.

రెండో రోజు సాయంత్రం ఇంటికొచ్చాడు నారయ్య. పశువులన్నీ కొట్టంలో కట్టేసివున్నాయి కోడూలానే. సీతమ్మ అన్నం పెట్టింది. తింటున్నాడు. ఏదో విచిత్రమైన మార్పు గమనించిందా మహాతల్లి హృదయం.

పిల్లన కరబడి రోజూ అన్నానికి గొంతుక కూర్చుంటాడు. ఆ అలవాటుగా చేత వెట్టి పెట్టి మాట్లాడ లేకపోయింది నోట్లోపెట్టుకుంటాడని, ఇక పెట్టటం మానేసింది. అన్నంతింటుంటేనూ ఓ మౌనముద్ర....

ఇవాళొచ్చారాకాడు. పరిశుభ్రంగా వున్న శరీరంతో, భోజనపుట్ట చేసుకున్నట్టుని, మొదటి ముద్ద కంచంలోనూ ఓ ప్రత్యేకత గోచరిస్తుందనా! అది చేతబట్టుక... ఏది వ్యక్తికోసేదన చేస్తూ నివేదించినట్టు.. ఆ తర్వాత ముద్దముద్దగా మౌనంగా భోజనం చేస్తున్నాడు. మనిషిలోనూ ఏదో తేజస్సు....

"నారయ్యా, ఏమిటో మారిపోయావు గుడా!" అంది సీతమ్మ ఆశ్చర్యంగా! ఆలోచిస్తున్నట్లు వాడివేపు పరిశీలనగా చూస్తూ!

"మారానా అమ్మా? మారేయుండమ్మా?" నవ్వాడు పసిపాపనవ్వులా స్పష్టంగా సరళంగా! ఈ భాష? ఈ ఉచ్చారణ? ఆమె మరింతగా ఆశ్చర్య పడింది. ఏయుండమ్మా? అనే భాషలేదు ఉచ్చారణ కాదిది! ఒక్క నాటితో వచ్చేమార్పు కాదిది! ఏది వ్యక్తిత్వమో... ప్రేరణ....

"ఏం జరిగిందిరా? నిన్న చేప్పడి కొండలో ఏంచేశావు? ఎక్కడున్నావు? ఏంజరిగింది?" అంది ఆమె మరుస్తున్నట్టూ, సంకటమైన జన ప్రమృదువైన కంఠస్వరంతో తడబడుతూ ఉంది. నారయ్య, రహస్యం చెప్పకూడదు.

సీతమ్మ దిగ్భ్రాంతిపొందింది.

నారయ్యను దివ్యశక్తి ఆవహించింది.ఆశీర్వదించింది. దివ్యశక్తిలో నారయ్య శరీరాన్ని హృదయాన్ని దివ్యసంస్కార పూరితం చేసి వేసింది. కరుణతో మహర్షిగా మారినయి.. దివ్య మంత్రోపదేశం ఏదో జరిగింది.

'నారద్లని మువ్వ! నిబద్ధనునేను బద్ధ రహస్యాన్ని తల్లి గ్రహించగలదు. ఆ రహస్యాన్ని తల్లే కాపాడగలదు. కను ముదవి పారేయటానికి వెళ్తా' అన్నాడు. నారయ్య ఎన్ని జన్మల అనుబంధమో ఇది.. మని ప్రి భాష అందామె "కోసినవుడే ఈ భాష! పుస్తపు డునే మనే వనలాన్నే అమ్మ అన్నాడు నారయ్య.

అలాగే నాయనా... అందామె..

ఆ రాత్రి పిల్లల్ని బయల్దేరాక మేడమీద పడక గదిలోకి వెళ్లింది సీతమ్మ ఏదో ఇంగ్లీషునవల చదువుతుంటూ. ఆమె కోసం ఎదురుచూస్తున్నాడు రావుగారు ఆ ఇంగ్లీషు నవలలోని క్రైం, సస్పెన్స్ ఆయన్ని ముగ్ధుల్నిచేశాయి. ఆమెను చెప్పింది చిత్రంగావుందాయనగారికి.

'నారయ్య ఓ విచిత్రమైన మార్పుగమనించాను నేనీరోజు. వాడు నిన్నటి వరకూ పిచ్చి నరసే! కానీ ఈ రోజు కాదు! అందామె భర్త పక్కన కూర్చుంటూ భర్తతో చెప్పకూడని రహస్యమేమనే నిర్మల హృదయంతో రావుగారి కామె అమాయకత్వమంటే ఇష్టం ముగ్ధత్వం అంటే ఇష్టం. పెళ్ళి ఐనప్పటినుంచి తప్పునా ఆమె కనబరిచే మాతృమమత అంటే ఇష్టం... ఆమెను అలా పట్టించటం ఆయనగారికి హాబీ! అందుకే ఆయన గారు నవ్వుతున్నారు.

"పశువులకాపరి కిలో మార్పు కనిపించిందా? నువ్వే వెర్రి బాగుందావని? వాడో పసరం పెళ్ళి వాటికేతల్లని! వేష్, ఇద్దరి కిద్దాలే నీపురాగాలంటే లేవాడు వాడిపిచ్చి అలోచనంటే వాళ్ళారమప్పు!

"కాదు..కాదు వాడిలో మార్పు..."

రావుగారికామె అమాయకత్వంమరింతముద్దు చేసింది క్షణంలో తన ఇంగ్లీషునవలగురించి చెప్పసాగారు దాయనగారు.

"వాడి పూలచెత్తకి. మంచిమూడ్ వచ్చిపో తుంది. కొంపదీసి పెళ్ళి కావలంటున్నాడా? ఈ పసరంగాడికి పిల్ల నెవరిస్తారు? ఇచ్చినా అది ఎవరితో కాపురం... రావుగారి నవ్వును అడ్డుకుంటూ ఆమె అంది,

"ఛా..ఛా.. అదికాదు..."

ఆమెను మాట్లాడనివ్వలేదు

"సీతా! నిన్ను చూస్తుంటే., ప్రతిక్షణం నాకు నా పెళ్లినాటి సీతే గుర్తొస్తుంటుంది. ఏదో క్లాస్ గ్రాడ్యుయేట్ని పెళ్ళాడుతున్నానేమిటని నా ఫ్రెండ్సంతా అల్లరి పట్టించారా వాడునన్ను. కొందరు కోపగించుకున్నారు కూడా తొందరపడి పెద్దాల మాటలకులంగిరెద్దలా తలాడించానని..

కానీ ఏమితేనేమిటదు.. ఎదగని నీ మనసు అదేనాకిష్టం... నువ్విలా వుంటునేనాకిష్టం.. ఇలారా! టైం వేస్టుచెయ్యక మాట్లాడుతూ..." అంటూనే వున్నా రాయన..

కానీ... లవేస్టైంలో ఆయనగారి మత్తువదిలిస్తున్నట్లు.. కింద నుంచి... పశువుల కొట్టాల వెనుకవైపు అరుబయట వెన్నెలలో...వంపులుబండ (రోలింగ్), మీద కూర్చుని..నారయ్య వెదజల్లిన పిల్లన గ్రోవి.

మోహనరాగాలాపన స్వర ప్రకృతిని పరవశింప చేస్తూ... దిగంతాలను ఏకం చేస్తున్న సుస్వర మాధుర్యం.. అలలు అలలుగా తేలివస్తోంది. సీతమ్మ ఉలిక్కిపడింది. గబగబ మేడగది కిటికీ దగ్గరగా వెళ్లి నిల్చుంది. అక్కడ్నుంచి అవరణ అంతా కనిపిస్తుంది. వెన్నెలలో లీలగా నారయ్య కనిపిస్తున్నాడు. వెండి కొండల్లాటి ఎద్దులు మోరలెత్తి ఆరమోడ్పుకన్నులతో వింటున్నాయి...కాదు కాదు స్వాహా కోలోయిన ట్లు పరవశం వున్నాయి.

రావుగారూ వచ్చినిల్చున్నా రామెపక్కగా...

"సీతా! వీడు..వీడు.. నారయ్యా... ఈ పసరం గాడు... వారినాడేనా ఆ అద్భుతంగా వీడు.. వీడు.. వాయించటం ఎప్పుడు నేర్చుకున్నాడు"? అన్నాడు ఆశ్చర్యంగా ఆరాగం ప్రఖ్యాత సంగీత విద్యాసులని ధాగాలా వనలా రాగతాళము బద్ధంగా సాగుతోంది. భర్తకు చెప్పే లాభం లేదు. ఆయనగారు బిడ్డరహస్యం కాపాడరు సరిగదా! హేళన చేస్తాడు పదుగురికీ ఈ రహస్యం తెలియకూడదు. ఆదివ్యా వరం నిలవదు. బిడ్డను తల్లి గుండెలోల దాచుకో గలదు.

"రోజూ ఎద్దుల్ని కాచుకుని వస్తూ! ఏటి గట్టున, దేవుడి కొండమీదా కూర్చుని అభ్యాసం చేసి వుంటాడు!" అంది మృదువుగా.

'జానేను! అభ్యాసం కూసువిద్యా అన్నట్లు వీడు ఆ పిచ్చివద్దాలు....

వాయించి మన బుర్రలు వగలగొట్టకుండా ఈ

మా(త్రం, రాగం తీస్తే చాలు- శక విరగ్గొడతాననువీడి పిల్లన(గోవి... అన్నారాయన నవ్వుతూ.

ఎంతసేపా ఆలాపన అలాసాగిందో... ఎప్పుడు ఆగిందో ఎవరూ గుర్తించలేదు..

ఒక్క సీతమ్మ మా(త్రం, రావుగారు ని(ద పోయాక, ఆ కిటికీదగ్గర నిల్చుని, చేయెత్తి దీవిస్తూ...

"వాయనా! నీశక్తి నీలోనే నిక్షిప్తంగావుంచుకో!" అంది. ఆమె కన్నీళ్లుకారి ఎద తడిపి, మాతృమమత పొంగులువారిందాక్షణంలో. సర్వ (ప్రపంచానికేమూలమై, సర్వకావ్యాలూ, ఉపనిషత్తులూ ఏ దివ్యశక్తి ఉనికిని గురించి యుగాల పర్యంతం చాటి చెబుతున్నాయో... ఆ దివ్యశక్తికి చేతులు జోడిస్తూ ఆమె మనసులో అనుకుంది. "భగవాన్ నువ్వున్నావు! నువ్వున్నావు... అణువణువులో... అడుగడుగులో. .. కానీ నీ ఉనికిని గుర్తించలేని పశుత్వపు మొరటు మొద్దుతనం ఆవరించి వుంది... మానవజాతిలో ఈనాడు. అది తొలగించి, నీ ఉనికిని గుర్తించే మనో సంస్కారం మాలో ఉద్భవింపజేయి... భగవాన్!"

●●●●●●●●●●●

రావుగారి అబ్బాయి ప్రహ్లాద, రావుగారిలాగే వయసుకు మించి పెరిగిపోయాడు. ఎం.బి.బి.ఎస్‌లో సీటు వచ్చిందతగాడికి. కృష్ణమూర్తి, రాజ్యలక్ష్మిల కుమార్తె స్నేహలత ఆసరికి మెట్రిక్ పాసయింది. ఎయిత్‌క్లాసు వరకూ పొరుగున వున్న బస్తీలో పది నెంబారా పిల్లని బంధువుల ఇంట్లో వుంచి. తర్వాత ఆ పిల్ల పెద్దమనిషి కావటంతో రాజ్యలక్ష్మి ఇక బంధువులింట ఆడపిల్లను వుంచటానికి ఇష్టపడలేదు. అంచేత కృష్ణమూర్తి స్నేహలతను ఇంటిపట్టే వుంచుకుని, వారంరోజుల్లో రెండుమార్లు వచ్చి పాఠాలు చెప్పిపోయేలా, బస్తీనుంచి ఓ రిటైర్డ్ హెడ్ మాస్టరు గారిని ఏర్పాటు చేశాడు. తీరికవేళల్లో తానే కూతురికి లెక్కలు, సైన్సు, ఇంగ్లీషులాటివి చెబుతుండేవాడు. అంచేత పదిహేనేళ్ళు నిండేసరికే, లత మెట్రిక్ ఫస్ట్ క్లాసులో పాసైంది.

"సీతమ్మత్తయ్యకు కావ్యాలు బాగా తెలుసు. ఆమె దగ్గర సంస్కారం, తెలుగు భారతం, భాగవతం లాటివి తెలుసుకో లతా! జీవితానికి కావల్సిన చదువామె చక్కగా బోధిస్తుంది." అనేవాడు కృష్ణమూర్తి లతతో. ఆ రెండు కుటుంబాల మధ్యా స్నేహం సోదర సోదరీ బంధుత్వాలలా పెనవేసుకుపోయింది.

సైనిక స్కూల్లో చదువుతుండటంవల్ల ప్రహ్లాదకు తరచూ ఇంటికి వచ్చేందుకు వీలయ్యేదికాదు. సెలవులూ తక్కువే. సెలవుల్లో ఇంటికి వచ్చినప్పుడు ప్రహ్లాద, లత, వాళ్ల కుటుంబ పెద్దలు అంతా కలిసి తమతమ తోటల్లోకి, ఏటి గట్టుకూ, దేవుడి కొండకూ సరదాగా పిక్నిక్‌లకు వెళ్లి వస్తుండేవాళ్లు. కృష్ణమూర్తికీ, రాజ్యలక్ష్మికీ లతని ప్రహ్లాదకివ్వాలనివుంది. రావుగారికీ, సీతమ్మకీ ఆ భావనే వుంది. మెట్రిక్ చదువుతూ ఇంటి దగ్గరే వున్న లత, ఎక్కువగా సీతమ్మదగ్గరే వుండేది. "అత్తయ్యా! అత్తయ్యా!" అంటూ వెంటా, వెనకా తిరుగుతూ ఆమె పనుల్లో సాయం చేస్తూ ఆమె చేత రామాయణం, భారతం, భాగవతం చెప్పించుకుంటూ...

ఎం.బి.బి.ఎస్‌లో సీటు వచ్చాక, అక్కడచేరి, ఇంటికి వచ్చిన ప్రహ్లాద, మర్నాడు ఉదయాన్నే ని(దలేచి అలవాటుగా ఏద్దులకొట్టంకేసి నడుస్తూ వులికి పడ్డాడు. మెరుపు తీగలాంటి అమ్మాయి. పాలచెంబు చేతబట్టుకవస్తోంది. కొట్టంలోనుంచి...

"ఎవరూ?" తడబాటుగా అన్నాడు ని(ద మత్తు వదలని కళ్లతో!

"మరే! కళ్లకి లావుపాటి కళ్లద్దాలు కావాలి బాబో లిక బావగారికి!" అందా మెరుపు తీగ కిలకిల నవ్వుతూ.

"అరె... అరె... లతా! ఎంత మారిపోయావు! ఎంత ఎదిగిపోయావు? ఎంతాశ్చర్యం?" అన్నాడు ప్రహ్లాద నవ్వుతూ.

"ఆడపిల్లలు ఎంతలో ఎదుగుతా(రా ప్రహ్లాదా!" అంది సీతమ్మ కొట్టంలోనుంచి బయటకు వస్తూ. మరో పాలచెంబు నిండుగా పాలుతెస్తూ.

అక్కడే కొట్టాలు శు(భపరుస్తున్న నారయ్య పకపక నవ్వాడు.

"ఎదగటమేటమ్మగోరూ! ఈ ఏడాది లతమ్మని మనబాబుగారికిచ్చి పెళ్ళిచేసేస్తారట కిష్టమూర్తి బాబుగారు. రాజ్యలక్ష్మమ్మ అమ్మగారు చెప్పినారు నాకామాట!" అన్నాడు తనో గొప్ప వార్త చెబుతున్న ఆనందంతో మళ్లీ నవ్వుతూ.

"సర్లే నీకే చెప్పారు కాబోలు మా అమ్మ, నాన్న.. అంటూ వడివడిగా ఇంట్లోకి వెళ్ళి, తర్వాత తను ఇంటికేసి వెళ్లిపోయింది లత... ఆమె కళ్లలో ఆ సమయంలో కనిపించిన సిగ్గు, తెచ్చి పెట్టుకున్న కోపం, ప్రహ్లాద హృదయాన్ని గిలిగింతలు పెట్టింది క్షణకాలం...

"ఈ ఏడాది పెళ్లేమిట్రా నారిగా? అబ్బాయి చదువు పూర్తి కావాలి కదా?" అన్నారు రావుగారు అప్పుడే రంగప్రవేశం చేస్తున్నట్లు వస్తూ.

"భలేవోరే బాబుగోరూ! ఈ ఏడాది పెళ్లి చేసెయ్యాలి. తమరికి పెదబాబుగోరు చదూకుంటున్నప్పుడే కదూ చేసేశారు! అమ్మగారొచ్చేసినాకాగూడా తమరు చదూకోలేదేటి? అట్టాగే చిన బాబుగోరూ, ఆనక చదూకుంటారు. లతమ్మ మనమ్మగారి దగ్గర వనీపాటలు నేర్చుకుంటుంది. ఏమా?" అన్నాడు నారయ్య, తనకన్నీ తెలుసన్నట్లు ధీమాగా సీతమ్మవేపు చూస్తూ...

సీతమ్మ కళ్ళు, రావుగారి కళ్లతో క్షణకాలం కలుసుకున్నాయి. ఇరువురి హృదయాలలో తమ పెళ్లి చూపులు... పెళ్లి... పెళ్లి తర్వాత జరిగిన సంఘటనలు, రావుగారు "లా" చదవనని మొరాయించటం... ఎన్నో మరెన్నో దృశ్యాలు సినిమా రీలులా గి(రున తిరిగాయి. ఇద్దరి పెదవుల మీదికీ హృదయంలో దాగలేని చిరునవ్వు క్షణకాలం విరిసింది. సీతమ్మ గబగబా లోపలికెళ్లిపోయింది. రావుగారు తన భావాలు ప్రహ్లాద చదవకుండా జాగ్రత్తపడుతూ నవ్వారు.

"ఆ రోజులు వేరురా నారయ్యా! అప్పుడిక్కడ అందరూ పెద్దవాళ్లా, జబ్బువాళ్లాను! అందరికీ వండిపెట్టే ఆడదిక్కు లేదాయె! అంచేత నాన్నగారు నా చదువు పూర్తిగాకుండానే పెళ్లి చేసేశారు.

ఈ రోజుల్లో అలా చెయ్యకూడదు. పిల్లల చదువులు పూర్తికావాలి. వాళ్లకు ఉద్యోగాలు రావాలి. వాళ్ల కాళ్లమీద వాళ్ళు నిలబడాలి. తర్వాత, పెళ్లిళ్ళు ఊసు..." అన్నారు.

"అయితే మన చినబాబుగోరి చదూ పూర్తయ్యే వరకూ, లతమ్మలాగ వుండాల్సిందేనా వాళ్లింట్లో? ఇదేం న్యాయం? అన్నాడు నారయ్య ఆశ్చర్యంగా. పెళ్లైపోతే... ఎంత చదువుకుంటుంటే ఏమిటి లెమ్మని అతగాడి ఆలోచన.

"నీ కెందుకులేరా నారయ్యా! ఆ సంగతులన్నీ మేం మాట్లాడతాంలే! అంతగా లతకి త్వరగా పెళ్లి చేసెయ్యాలని వాళ్లనుకుంటే చేసేసుకోనీ!" అన్నారాయనగారు ఓరగా ప్రహ్లాదకేసి చూస్తూ. ప్రహ్లాద చిరునవ్వు నవ్వుతూ. "అంతే!" అన్నాడు నారయ్య నుడికిస్తూ.

"ఏటీ? ఏరే సంబంధమే! నా గొంతుకలో పానంవుండగా... జరుగుద్దా అది? లతమ్మ పుట్టిన్నాడే నేననుకున్నాను. మన చినబాబుగారికి ఈడు, జోడు సరిపోద్దని! మనకంటే కిష్టమూర్తిగారు ఎందులో తక్కువండీ! వాళ్ళూ లతమ్మను చిన్నప్పట్నుంచీ మన చినబాబుగారికిద్దామనే అనుకుంటున్నారు... మీకూ తెలుసామాట. మీరూ సరేనన్నారు.. ఇప్పుడు వేరే సంబంధమా? ఇదుగో... అయ్యగారూ! ఇప్పుడే చెబుతున్నా! లతమ్మ ఈ ఇంటికోడలుగావాల్సిందే! ఇరవై ఏళ్ల తరవాత చిన బాబుగోరు పెళ్లాడినా... లతమ్మను చేసుకోవాల్సిందే తప్ప.... మరో పిల్ల మెళ్లో తాళికడితే... నేనొప్పుకుంటానేటి? పెళ్లి పందిరిలోనే వురేసుకు సస్తానండీ! పరసవాడి మరిచి, సంవత్సరానికో కొత్త నసరంతో జతకట్టే పసరాల్లా, మడుసులు మాట తప్పొచ్చటండీ"? అన్నాడు. నారయ్యకు నిజంగానే కోపం వచ్చింది. బాధకలిగింది. రావుగారు పకపక నవ్వాడు. నారయ్య, తనకులేని పిల్లల్ని ప్రహ్లాదలో, లతలో చూసుకుంటున్నాడని వాళ్లందరికీ తెలుసు.

ప్రహ్లాదనీ, లతనీ, జంటగాతప్ప వేరువేరుగా వూహించుకోవటం కూడా అతగాడికి ఇష్టం లేదు. "నారయ్యా! నువ్వు వురేసుకోవద్దుగానీ నా చదువు పూర్తి కానీ!" అన్నాడు ప్రహ్లాద నవ్వుతూ..

"అట్టా చెప్పండి బావుంది." అన్నాడు నారయ్య తృప్తిగా...

"బానాను చదివేది డాకటరీ ఆయె! పెళ్లి అయితే చదూరాదని తమరిబాధ కదా? అన్నాడు మళ్లీ.

"బాను!" అన్నాడు ప్రహ్లాద

రావుగారు, సీతమ్మ కూడా సర్దిచెప్పారు. "చదువు పూర్తయ్యాక, మన వూళ్లోనే మన అబ్బాయి మంచి ఆస్పత్రి పెట్టి, ఈ ప్రాంతంలో ఆస్పత్రి లేదుకదా నారయ్యా! పేదవాళ్లకి ఉచిత వైద్యసాయం చేస్తాడు. అప్పుడు పెళ్లిచేస్తే, లతమ్మ ఇల్లు సర్దుకుంటుంటుంది. మేం యాత్రలు చేస్తాం.. నువ్వు పసరాల్ని చూస్తూ, చినబాబునీ, లతమ్మనీ కనిపెట్టుక వుందువుగాని. నువ్వు ముసలివాడివైతే, నీకు మనబాబే పోషణ, వైద్యం చేస్తాడు. ఏమంటావ్?" అన్నారు ఇద్దరూ వంతుల వారీగా అతగాడిని సంతోషపెడుతూ. "బేషుగ్గా వుందమ్మగోరూ ఈ ఆలోచన. ఈరోజే నేను రాజ్యలక్ష్మమ్మ అమ్మగారికీ, కిష్టమూర్తి బాబుగారికీ చెప్పేస్తాను ఇట్టాగని.." అన్నాడు నారయ్య. అందుకప్పుడే సిద్ధపడిపోతే... ఒద్దొద్దులే... మేం చెబుతాంలే! అని అతగాడిని ఆపేసరికి రావుగారికి దేవుడు దిగివచ్చినంత పనైంది...

నారయ్య ఎద్దుల్ని మేపుకి తోలుకుపోతుండగా ప్రహ్లాద రహస్యంగా చెప్పాడు. "నారయ్యా! లతమ్మతో రహస్యంగా చెప్పు... ఏటిగట్టునవున్న వాళ్ల నిమ్మతోటలోకి రమ్మను. ఇద్దరంకలిసి దేవుడి కొండ దగ్గరకాసేపు షికార్లుచేసి కబుర్లు చెప్పకుంటాం. నా చదువు పూర్తయ్యే వరకూ, లతని బాధ పడవద్దనీ, ఆనక తప్పక పెళ్లాడతాననీ, నన్ను చెబుతాను. అమ్మ, నాన్నగార్ల ముందు అలా చెప్పటానికి నాకు సిగ్గుగా, భయంగావుంటుంది." అలా ఆమెతో ఏవేవో మాట్లాడాలని కొత్తగా ఊహ కలిగిందతగాడికి. నారయ్య సంతోషంగా అన్నాడు "నే చెబుతాగా చినబాబూ! రహస్యాలు దాచుకోవటంలో ఈ గుండెను మించిన పెట్టి మీరెక్కడా చూడరండీ!" అంటూ... ఎద్దులని తోలుకుంటూ వెళ్లిపోయాడు.

ఆ సాయం(త్రం ఏటిఒడ్డున, దేవుడి కొండ తెప్పంలో తిరుగుతూ, ప్రహ్లాద, లత చెట్టాపట్టాలేసుక తిరుగుతూ కబుర్లు చెప్పుకోవటం నారయ్య కన్నుల పండగగా చూశాడు. రావుగారికీ, కృష్ణమూర్తికీ, సీతమ్మకూ, రాజ్యలక్ష్మికీ తెలుసది. కానీ పిల్లలిద్దరికీ హద్దులు దాటని సంస్కారం వుందనీ, అపహాస్యంగా ప్రవర్తించరనీ, కాబోయే భార్యాభర్తలేకాబట్టి, వాళ్లకంతమా(త్రం చనువూ, సరదా వుండటంలో తప్పులేదనీ భావించారు పెద్దలం

తా! అంతగా పెళ్లలు తొందరపడి "అడ్వాన్స్" అయితే, వెంటనే ముహూర్తాలు పెట్టించి పెళ్లిళ్ల చేసెయ్యాలని నిశ్చయించుకునే వున్నారు వాళ్లంతా..

ఇలా పచ్చగా, పల్లగా హాయిగా సాగిపోతున్న ఆ గ్రామీణ వాతావరణంలోకి మల్లీ రావుప్పరా.. రావుగారి, కృష్ణమూర్తిల కృషితో పిరాశాంతో, గవ ర్నమెంటు గ్రాంటుతో ఆ గ్రామంలో ఓ హైస్కూ లు, ఓ పశువుల ఆస్పత్రి, ఓ ప్రైమరీ హెల్త్ సెంటరూ వచ్చాయి. పనిచేసుకుంటి మాస్టర్లు, పశువుల డాక్టరూ, కాంపౌండరూ, ఎల్.ఎం.పి డాక్టరూ, ఓ నర్సు, ఓ మిడ్‌వైఫ్ ఇలా చదువుకున్న వారితో ఆ గ్రామం కొత్త సంస్కారం సంతరించుకుంది.

ఆ సరికే ఆ జిల్లాకంతటికీ 'సాగారు' ప్రాజెక్ట్ వచ్చింది. భాస్వరం పంటలకంటే త్వరగా డబ్బురాసులు తెచ్చే సాగారు సైరుమీదనే రైతుల దృష్టి మరలింది... ఫలితంగా పది ట్రాక్టర్లు, ట్రాక్టర్ డ్రైవర్లు, సాగారు వ్యాపారీలు, వ్యాపార డ్రైవర్లు, సాగారు నాటి, కొట్టి అమ్మే పంట మారీలు వచ్చేలా వచ్చేశారు. నేతవిరెం బదులుగా నైలాన్, పాలిస్టర్, గార్డెన్ చీరల మోజులు... ఇంటింటికీ... వని మారీ మేస్త్రికీ ఓ ట్రాన్సిస్టర్, టేప్ రికార్డర్, సినిమా ల్లోని బూతుపాటలకాసెట్లు, వేరుంచు వాటిల ఆ రంతారాయిగా, స్టేటస్ సింబల్‌గా వచ్చేశాయి. ప్రతి చోట సాగారు కొట్టడం, అల్లటం, గేడింగు చెయ్యటం... స్త్రీ పురుషుల సాన్నిహిత్యం... పది రాత్రులు, చీకటి తప్పులు... తప్పుకాదని, వాయిదాలు నింపా దనకటో కొత్తవారి అని... "బియ్యు" వాళ్లంతు లేదా తెలియని కొత్త. నాగరికత 'ప్రైవేజ్'లా వెల్లువగా వచ్చేసింది పల్లెపల్లెకీ! సుఖవ్యాధులు, కంటి జబ్బులు, టి.బిలు.. అంతర్వాహినిలా అంటుకుంటు న్నాయి లోలోపల! మాస్టర్లలో కొందరు 'రాడికల్' సిద్ధాంతాలు, కొందరు యువతీయువకులు "సెక్స్"కు "పెళ్లి"లాటి అడ్డుండకూడదనీ, కమ్యూనిజం అంటే అదేనని సిద్ధాంతాలు, మరి కొందరు ఆధునిక సాహిత్యం తప్ప, పురాణాలు, కావ్యాలు, వాటిలో పాత్రలూ అన్నీ పిచ్చివనీ, తుచ్ఛమైనవనీ పురాణవైరం నూరిపోసే సిద్ధాంతం... ఇలా విద్యార్థిని విద్యార్థుల 'లేత' మనసుల్లోకి తమదైన

ఒకానొక "విషాన్ని" ఇంజక్ట్ చేసే 'చదువు' ప్రారంభమైంది. ట్రాక్టర్లలో రాత్రివేళ ఆడ, మగా పక్కవూళ్లో వెండిన సినిమాలకు వెళ్ళటం, రావటం నాగరికతకు పరాకాష్టగా భావింపబడుతోంది. రాజకీయంగా పూరిలోనూ రెండు మూడు పార్టీలూ, వర్గాలూ... మనుషులూ, దళారులూ తయారై పోయారు. శాయిలుగాడు రావుగారింట్లో జీతగాడుగా చేరేనాటికి... రావుగారి మధ్యా, కృష్ణమూర్తి మధ్యా పగలు ప్రారంభమైవున్నాయి......!

•••••••••••••••

మనిషి.... పశువులోనుంచి పరిణితి చెందిన ప్రాణి అంటోంది సైన్స్... అది బుజువు చేస్తుంది మానవ మనస్తత్వం తరచూ. వెంకట్రావు లోభ లోని ఏ ప్రలోభమో, లేక రావుగారికి అంత ర్గతంగా దాగివెట్టబడి వున్న కోర్కె ఏమో.. రావుగారికి రాజకీయాలమీద ఆసక్తి ఉప్పెనలా పెరిగి పోయింది. దాంతో ఆతగాడు ఇల్లు, పొలాలు, పశువులు నిర్లక్ష్యం చేయటం మొదలెట్టాడు. అస్తమానూ ఇతర గ్రామాల నుండీ, తాలూకా సెంటర్ నుండి "రాజకీయ పక్షులు" వచ్చి ఆయనగారితో 'బాతాఖానీ' అనే మోటు మాటగాక "చర్చలు" అనే నాగరిక పదంతో గంటలు, రోజులు, వారాలు, నెలలు గడుపుతున్నారు. అందరికందరికీ సీత చేతు కాఫీలు, టిఫిన్లు, భోజనాలు అమరుస్తోంది. నారయ్య కాకుండా, శాయిలుగాడి పెత్తనం ఎక్కువయింది పశువులకు. పశువుల భాష, పశువుల హృదయం తెలిసిన నారయ్య చేతి మేపులూ పనరాల ఆకలీ, దాహం తెలియని, పట్టించుకోని శాయిలుగాడిని చూస్తేనే పశువులకు కంపరంగా వుంది. ఆ కంప రాన్ని అవి మాటల్లో వ్యక్తపరచలేవుగనుక, కొత్తగా బుసకొట్టడం, మనుషుల్ని తరమటం! పుమ్ముటానికి ప్రయత్నించటంలాటి నిరసనతో కూడిన ప్రవర్తన మొదలెట్టాయి. ఫలితంగా శాయిలు చేతిలో 'వెర్నాకోల' ఫెళ్లు ఫెళ్లుమంటూ గాలిలో తిరిగి, కొండల్లాటి తెల్లని ఎద్దుల శరీరాలమీద వాతలు తేలేలా చేసింది.

సీతమ్మ హృదయం గిలగిలలాడిపోతోంది పరి గామాలకి.

"ఒరేయ్! శాయిలూ! ఎద్దుల్ని ఎందుకలా కొడతావురా? అవేం మనం తిడితే తిడతాయా? కొడితే కొడతాయా? ఎన్ని ఎకరాలనేం దున్నినా ఎంత బరువు బండ్లు లాగినా ఒక్క దెబ్బ తినలేదు నారయ్య చేతిలో అవి!" అందామె శాయిలుని మందలిస్తూ. "నేనూ కావాలని కొట్టటం లేదమ్మగారూ! నన్ను పొడవబోతున్నాయి." అన్నాడు శాయిలు వసుగుతూ.

రాజకీయాలు సప్త వ్యసనాలలో ఒకటైతే, ఆ వ్యసనం ఇప్పుడు రావుగారి శరీరాన్ని, మెదడునీ, మేధనీ ఆక్రమించింది. కృష్ణమూర్తి బాధపడ్డాడీ మార్పుకి. స్నేహంగా రావుగారిని మందలించాడు.

"చూడండి రావుగారూ! మీకిప్పుడు రాజకీయ విషం తలకెక్కుతోంది.

చెంది. మన గ్రామాలలో మన ఉనికిని నిలవ కాపాడుకోవటానికీ, గ్రామాభివృద్ధి సాధించటానికీ గ్రామంలో ఎక్కువమంది నిరక్షరాస్యులూ, అజ్ఞానులూ, మూఢులు గనుక, వారి మేలేదో, వారి కీడేదో వారికి తెలీదు గనుక, అలాటివారిని ఒక మంచి మార్గంలో నడపటానికి మనబోటివారి నాయకత్వం అవసరం గనుక, ఆ మేరకు మనం అధికారం, రాజకీయం కలిగి వుండాలి. ఆ అధికారమైనా, ఆమాయకులను బాధించేదీ, సాధించేదీ కాకుండానూ, మనకు భగవంతుడిచ్చిన ఈ ఐశ్వర్యం, సంస్కారం మానవ సేవకు ఓ సువర్ణావకాశంగా భావించుకొని, గ్రామాభివృద్ధి, పశుగణాభివృద్ధి, మానవతా అభివృద్ధికి అధికారం ఓ వరంగా మనం మలచుకొనేదిగానూ వుండాలి.

ఇన్నాళ్ళకి, పైపైకి అంటూ, రాజకీయ పరమపద సోపాన పటంలోని పాముల మల్లే అర్థాశ పట్టాకుంటే, అది శాంతి, సుఖము, సంతృప్తి లేని 'దినదిన గండం, నూరేళ్లాయుష్షు' అనే దీవెనలా సాగుతుంది జీవితం. ఎండాకాలంలో రైతులు పశువుల్ని స్వేచ్ఛగా బీళ్లమీదికి తోలేస్తారు. ఎక్కడా పైర్లు పండవుకాబట్టి. కానీ ఆ పశువులు పచ్చిమేత ఆశతో, దూరతీరాలలో కనిపించే ఎండమావుల్ని పచ్చిక బయళ్లనా, నీటి గుంటలుగా భ్రమపడి, మందలుమందలుగా పరుగులెత్తుతూ వెంటవేపుపోగి

ఎవరూ మరీ ఆశపోతు పశువులు, మిగిలినవాట కంటే ఎక్కువగా త్వరగా తినెయ్యాలని, మందవిడి వడి ఒంటరిగా వెల్లావెదురుగా వెళ్లిపోతాయి. అంతే, అవి తమ గ్రామం పొలిమేరలు దాటటంగానీ, దారి తెన్నూలేని ఇతర గ్రామాల, తాలూకాల, జిల్లాల పొలిమేరలు దాటడంగానీ గ్రహించుకో లేవు.

అలా తప్పిపోయిన పశువులను, దొంగలు,కసాయి వాళ్లు వండుకు తింటారు. కొన్ని పశువులను కొందరు దొంగబుద్ధిగల రైతులు తమ లోగిళ్లలో దాచి మాయిగా కట్టేసి, తమ సేద్యపు పనులకు ఉపయోగించుకుంటారు. అసలు యజమానులు వెతుక్కుంటూ వస్తే, తమకు మాట వస్తుందని దూర ప్రాంతాల కసాయిలకు, కబేళాలకూ అమ్మి సొమ్ము చేసేసుకుంటారు. మరికొన్ని పశువులు వాగులలోని తెలియని ఊబిలలో ఇరుక్కుని, పైకి రాలేక మరణిస్తాయి. సరిగ్గా నువ్వు ఆశపడ్తున్న రాజకీయం ఆ పశువుల ఆశలాటిదే!

రావ్! మనకున్న ఈ ఆస్తీ, ఈ అంతస్తు, ఈ సంస్కారం! ఈ అవకాశం! మరోసారి మరోసారి... అంటే నా ఉద్దేశ్యం మరోజన్మకు వస్తాయో రావో మనకు తెలీదు. మనకున్న ఈ సదవకాశంలో సగం జీవితం ఎలాగూ గడిచిపోయింది. ఒక సన్మార్గపు బాట, వేదిక తయారుచేశాం మనకీ, మన పిల్లలకీ. ఇక శేషజీవితం ఈ వేదికనే మరింత పటిష్టంగా సంతరించగలిగామంటే, మన ఆశయాలలో అసంపూర్తిగా మిగిలినవాటిని మన పిల్లలు పూర్తిచేస్తారు."

అలా చెబుతున్న కృష్ణమూర్తి మాటలకు రావుగారి తల తలపూపిందేగానీ, మనసు సమాధానపడలేదు. కారణం ఆ సాయంత్రమే వెంకట్రావు రావుగారు డోలాందోళనగా వుండటం గమనించి, అందుకు కారణమూ అన్వేషించి, తనదైన వాక్చాతుర్యంలో మొదలెట్టాడు.

"రావుగారూ! పనరానికి మెదడుపొరలు మందం. దూరం. అందువల్లే అది మనం పెట్టే పిడికెడు మేతకీ, కడివెడు కుడితికీ, కట్టు కొయ్యకూ కట్టుబడివుంటోంది. "ఈ జన్మ ఎందుకు? ఏమిటి?" అనే ఆలోచనకు దానికి అవకాశము, అస్కారమూ లేవు. మనిషికలా కాదే! మన తాతముత్తాతలు ఎడ్లబండ్లలో ప్రయాణాలు చేశారు. మనం ఈనాడు అలాగే చేద్దామా? కాలం మనకోసం ఆగుతుందా! మీ తాతముత్తాత గ్రామంతా వ్యవసాయం జీవనాధారంగా ప్రారంభించిన వాళ్లు గ్రామం వారు. మరి మీరీనాడు మీ అబ్బాయి ప్రస్ఫుటను డాక్టర్‌గా చేస్తున్నారు!

కాలినడక స్థాయినుంచి, రాకెట్‌లో చేరుకునే ప్రయాణాలవరకూ మనిషి సాధించిన ప్రగతిలో "మనకెందుకు? మనం స్థిమితంగా ఈ జీవితమే చాలనుకుందాం!" అనే బద్ధకంతోనే ఎవరికి వారు గడిపివేస్తే ఈనాటి పారిశ్రామిక, ఆర్థిక, వైజ్ఞానిక, సాంస్కృతిక ప్రగతి సాధించేవాడా మానవుడు? చెప్పండి? ఆలోచించండి.

రాజకీయాలనగానే, అవేవో ఊబిగుంటలని ఎందుకు ఊహించుకోవాలి? స్వాతంత్ర్య సమరంలో దూకిన మహాత్ములు, మహనీయులు, మహిళామతల్లులు అందరూ రాజకీయాలు మనకెందుకులెమ్మనుకునివుంటే... ఏదేశానికాదేశం ఎలా మారుతుంది? కుక్కలు చింపిన విస్తరిలా మారిపోదూ? నీకేది మంచి? ఏది చెడు, ఆలోచించుకో!" అని ప్రజలలో నిద్రాణమైవున్న చైతన్యాన్ని జాగృతం చేసేదే రాజకీయం. అలా జాగృతం చేయటంలో నాయకుడిగా ముందుకు రాగలిగినవాడే రాజకీయ నాయకుడు. అతగాడి మార్గ దర్శకత్వంలో అస్తవ్యస్తంగా పారే నీరు, ఆనకట్టలో ఓ క్రమమార్గంలో సాగినట్లు ఓ గ్రామానికి గ్రామం, ఓ జిల్లాకి జిల్లా, ఓ రాష్ట్రానికి రాష్ట్రం, ఓ దేశానికి దేశం ముందుకు సాగుతుంది.

ఈ గ్రామంలో మీ వంతు కృషి మీరు చేశారు. ఇక ఈ అభివృద్ధి చాలు ఈ గ్రామానికి. కొరవ ఏదేనా వుంటే... డాక్టరుగావచ్చి మీ అబ్బాయి చేస్తాడెలాగూ, మీరు జిల్లాస్థాయిదాటి, రాష్ట్రస్థాయికి ఎదగాలి. ప్రస్తుతం మీ కర్తవ్యం అదే!" అన్నాడు.

ఇక రావుగారు కృష్ణమూర్తి సలహా వినదల్చుకోలేదు. కృష్ణమూర్తిలో పిరికితనం పాలు ఎక్కువగా వున్నట్లు తోచిందాయనగారి మనసుకి.

ఈ సమయంలోనే వెంకట్రావు మరో దురాలోచనలాంటి దురాలోచనను రావుగారి మస్తిష్కంలోకి 'ఇంజక్ట్' చేశాడు. తెలివిగా మీ రోజుల్లో

# ముగ్గురికీ కల్సి 'జ్యోతి' ఓ పోటీ నిర్వహిస్తోంది!

## (వివరాలకు లోపలి పేజీల్లో చూడొద్దు. వచ్చే నెలాఖదే పేజీల్లో చూడండి!)

పేరు కట్నం, కానుకలు పుచ్చుకోకుండా పెళ్లాడారు సీతమ్మక్కని. అది అనాటి ఆదర్శం. ఈనాడూ కట్నాలు పుచ్చుకోకూడదు, ఇవ్వకూడదు అనే నినాదం "ఆదర్శం"గా మారింది. అలాగని ఇవ్వనివారూ, పుచ్చుకోనివారూ అంటూ లేరు.

పల్లెటూరి అమాయక, నిరక్షరాస్యుడి నుంచి అమెరికాలో డిగ్రీలు తెచ్చుకుంటున్న సిటీ, టౌన్ కుర్రాళ్లవరకూ వారివారి అంతస్తు, సంస్కారాలని బట్టి కట్నం రూపంలోనో, కానుకల రూపంలోనో, కార్లు బంగ్లాల రూపంలోనో, కరెన్సీరూపంలోనో, ఇచ్చి, పుచ్చుకోవటాలు జరుగుతూనే వున్నాయి. అవి షట్ప్రకారమే జరుగుతున్నాయి.

మీరు లాకీయంగా ఎదగండి ముందు, తర్వాత మీ అబ్బాయి ప్రహ్లాద పెళ్లి విషయం ఆలోచించవచ్చు. కనీసం పదిలక్షల డబ్బు, ఓ ఫారిన్ కారూ, అన్ని హంగులతో బంగ్లా ఇచ్చే కోటీశ్వరులెందరో వున్నారు మీ అబ్బాయికి, తమ పిల్లతో సహా. ఇక ఈ పెళ్లిలోనే, పాతకాలపు వాసనలతో, ఈ ఇంటివాళ్ల ఆ ఇంటి పిల్లని, ఆ ఇంటి పిల్లాడికి ఈ ఇంటి పిల్లని కట్టబెట్టే పద్ధతులకు స్వస్తి పలకటం అన్నివిధాలా మంచిది కాదా? ఆలోచించండి అన్నాడు పరోక్షంగా ప్రహ్లాద, ఆతల వివాహం పద్ధతి సూచిస్తూ. రావుగారు ఆలోచించారు. తావొక్కడే రాత్రంబవళ్లు ఆలోచించాడు. సీతమ్మలోని అంతర్యామిని లాటి విజ్ఞానాన్ని తమ హర్షించాడు. విజ్ఞానికా విజ్ఞానమైనా ఆమెలోవుందని తనకు తెలీదు పెళ్లి మావుంచాడు. కేవలం ఐదుక్లాసులు చదువుకున్న తల్లిదండ్రిని కోల్పోయిన, ఓ అమాయకపు అందమైన ముగ్ధలా మాత్రమే ఇష్టపడ్డాడు ఆమెను తనాడు! ఈనాటికీ ఆమెలోని ఆ ముగ్ధత్వాన్ని తాను ఆరాధిస్తున్నాడు.

ఈనాటి ఈ తరానికాస్వంపేంది భారతం, రామాయణం, భాగవతంలోని సారంతారు. జీవితం పరుగుల పోటీ, ఎవరు ముందుకు దూసుకు వెళితే వాళ్లకే కీర్తి, డబ్బు, గుర్తింపు, గౌరవం. ఆ పరుగులో ఆడ, మగ తేడా లేదు.

అంచేత ప్రహ్లాదకు వెంకటావు సూచించిన విధంగా కొన్ని లక్షల క్యాష్, అతగాడి జీవితాంతం 'దీనజనసేవ" చేస్తూవున్నా, ఇంట్లో ఏ విలాసానికీ, వస్తువుకీ, డబ్బుకీ లోటులేని జీవితం అమర్చాలి. అత-వాళ్లకి అంతశక్తి లేదు. పైగా కృష్ణమూర్తి "మా అమ్మాయికి పైసా కట్నం ఇవ్వను. నా బిడ్డే కోట్ల విలువచేసే వజ్రం, ఆమెకు నేనిచ్చిన నా వారసత్వపు సంస్కారమే కోట్ల విలువచేసే కట్నం" అంటుంఅతడు తరచూ అంటే, కట్నాలిచ్చి తలిదండ్రుల ఆడపిల్లలంతా సయా పైసంత విలువ లేని వాళ్లన్నట్లు! ఆ కృష్ణమూర్తే "కట్నం తీసుకొనే తలిదండ్రులు, మగ పిల్లాడు వ్యక్తులోపి మనుషులే గానీ మనుషులు కారు!" అంటుంటాడు. వెధవ పెంటి పెంట్లు!

ఇష్టంగా ఇచ్చేది కానుక! బలవంతంగా గుంజుకొనేది కట్నం! కాబట్టి, కృష్ణమూర్తి ఆతకి తన ఆదర్శాల కనుగుణమైన ఏ ఏబ్రాసి కుర్రాణ్ణో తెచ్చుకోని అల్లుడిగా! తానుమాత్రం ప్రహ్లాదకు ఆతని కి పెళ్లి చేసేందుకు అయిష్టతచూపాలి. ఆ నిర్ణయానికి రావువచ్చాక, ఆత తమ ఇంటికి వచ్చినా, ఎప్పటిలా ఏమ్మా కోడలా! ఈ రోజింత ఆలస్యమైందేం? మీ అత్తయ్యవంటరిగా అన్నిపన్లు చేసుకోంటోంది. త్వరగా లోపలికెళ్లి సాయం చెయ్యి! అనిగానీ, ఆగంతకుంలో ఈ అమ్మాయి మాకాబోయే కోడలు! అనిగాని ఆప్యాయంగా పలకరించటం మానేశాడు. ఆత మొదట్లో ఈ మార్పు గమనించలేదు. మామయ్య కొత్తగా రాజకీయ గ్రంథాలోకి దిగాడని, ఆ కొత్తరకం వ్యసనంలో మునిగి తేలుతూ ఇక్లేనటిగా పట్టించుకోవటంలేదని, ఇక తనని అలాగే పలకరించటం లేదని భావించుకుంది.

కానీ, రాను రాను, ఆత వివెలా రావుగారు సీతమ్మతో "సీతా!పరాయి ఆడ పిల్ల, అందునా పెళ్లికావలసిన ఆడపిల్ల, అస్తమానం మనింట్లో ఎందుకు వుండటం? నీకన్ని సాయం కావలిస్తే, మరో నౌకరును ఏర్పాటు చేసుకో. అంతేగానీ ఇలా, పరాయి ఆడపిల్ల చేత మన పనులు చేయించుకోవటమేమిటి? అంటున్నారు తరచూ. ఆత మనస్సు ఆ 'పరాయి' 'పరాయి' అన్న మాటకి విలవిల్లాడుతోంది. తన ఇంటికి పరాయిదా? ఆ భావం ఇందాకా, తమలోనూ, ఇటు సీతమ్మ, రావుగారు, ప్రహ్లాద వారయ్య, మరెవరిలోనూ కలగలేదు. ఇలా ఎందుకంటున్నట్లు మామయ్య!

ఆ మాటే, తల్లినీ, తండ్రినీ అడిగిందా అమ్మాయి. రాజ్యలక్ష్మి విస్తుపోయింది. కృష్ణమూర్తి ఓ అరగంట తీవ్రంగా ఆలోచిస్తూ వుండిపోయాడు. తర్వాత మెల్లగా రాజ్యలక్ష్మితో 'ఆతని ఎక్కువగా వాళ్లింటికి వెళ్లనీయకు' అని చెప్పాడు మాతురితో. చూడమ్మా! మీ మామయ్యలో ఓ కొత్త మృగం తలెత్తింది. అది అయిన వారిని పరాయి వారిగా, పరాయివారిని అయిన వారిగా చూపుతోంది. అంచేత మామయ్యగారింటికి తరచూ వెళ్లక! ఇంట్లో మన హోం లైబ్రరీలో నీకు తెలియనివి, నువ్వింకా చదవనివీ, చదివి తెలుసుకోదగినవీ చాలా మంచి పుస్తకాలున్నాయి. నీకు తోచనప్పుడల్లా, ఒక్కొటిగా ఆ పుస్తకాలు చదువుకో. అర్థంగానివి నేను చెబుతాను. మంచి పుస్తకాన్ని మించిన మిత్రుడు ప్రపంచంలో అరుదు. నువ్వు చదువుతానంటే, ఇంటర్ మీడియట్‌కు ప్రైవేటుగా చదివిస్తాను అన్నాడు. అతగాడి హృదయంలో రావుగారి ఆలోచనా సరళి లీలగా గోచరించింది.

ఆ తెల్లవుండు ప్రహ్లాద వచ్చాడు. అతగాడి కళ్లు ఆతురతగా ఆతకోసం చూశాయి. తల్లి వెంటా, వెనకా వుంటూ ఆ పనీ, ఈ పనీ చేస్తూ, తనతో సరదాగా కబుర్లు చెప్పేఆత, తమ ఇంటికి, ఎప్పుడో తన తల్లి మరీ మరీ పది మార్లు చెప్పి పంపితే గానీ రావడం లేదని తెలిసి ఆశ్చర్యపోయాడు. సీతమ్మ నడిగాడు. సీతమ్మ బాధగా అంది. వాడు నాయనా! మీ నాన్నగారి మాటకి 'అవును' పరే, అలాగే అనటం తప్ప 'కాదు' ఒద్దు, అలా ఇష్టం లేదు అనటం నాకు తెలీదు. ఇక అలా అనలేను కూడానేమో! అదే నాకు నిశ్చింత అయిన జీవితం కూడా! మీ నాన్నగారి మనసులో ఏ ఆలోచన వచ్చిందో... ఆతని మన ఇంటికి ఎక్కువగా రానివ్వద్దన్నారు. నేను తర్కించినా ప్రయోజనం శూన్యం. నీలానే, ఆతనీ, మాడాంచి అపరిమితమైన కోరిక కలిగినప్పుడు మన వారయ్య చేత కబురంపుతాను రాజ్యలక్ష్మి, కృష్ణమూర్తులకు. వాళ్లు నా మాట మీద గౌరవం కొద్దీ పంపుతారు. అదీ కథ!

నారయ్య ద్వారా రహస్యంగా ఆతకి మాత్రం, దేవుడి కొండ దగ్గర కలుసుకోమని కబురంపాడు ప్రహ్లాద.

ఆ సాయంత్రం ఇద్దరూ కలుసుకున్నారక్కడ. మట్టూరా ఎన్ని వందల సంవత్సరాల నాటివో అనిపించేంతగా పెరిగిపోయి, విస్తరించిన మహా వృక్షాలు, వాటి మీద గెంతుతూ, కిచకిచమనే కోతులు, పక్షులు, దట్టమైన నీడ, చల్లని పరిసరాలు వాళ్లకిష్టం. అక్కడికే వచ్చే వారు చిన్నప్పట్నుంచీ, ఒకరి కొకరు తోడుగా, నీడగా ఈ రోజూ అలాగే కూర్చున్నారిద్దరూ. వూడలుదిగిన మర్రి, మర్రి మాను మధ్యలో విత్తనం పడగా, అదీ మహా వృక్షమై, సైన్సు ప్రకారం అయితే పారసైట్‌గా ప్రకృతి భాషలో అయితే జంట వృక్షాలుగా మారిన రావి మర్రి వృక్షాలవలో.

ఎందుకొచ్చిందీ మార్పు ఆతా? అన్నాడు ప్రహ్లాద ఆశ్చర్యంగా. నాకూ అర్థం కావటం లేదు. మామయ్య చాలా మారిపోయాడు. అంది ఆత ఆవేదనగా. ప్రహ్లాద ఓనిముషం మౌనంగా వుండిపోయాడు. కృష్ణమూర్తే మారిపోయాడంటున్నాడు తన తండ్రి. నీ కోసం నువ్వు రావచ్చుగా? అన్నాడు నవ్వుతూ.

'రావచ్చు. కానీ రావొద్దంటూ పరోక్షంగా మామయ్య పదేపదే హెచ్చరిస్తుంటే, అత్తయ్యతో నా ముందే పరాయి ఆడ పిల్లని మనింట్లో తిప్పకోవటమెందుకు? అని తరచూ అంటుంటే ఎలా రావటం? మా అమ్మ, నాన్నగారూ బాధపడి, ఒద్దన్నారు అంది ఆత బాధగా

పెద్దవాళ్ల ఎలా అయినా మారనీ. మనిద్దరం మారవద్దు. మన మధ్య ప్రేమ ఇలాగే వుంచుకుందాం. మనిద్దరం పెళ్లాడదాం. అందాకా, ఇలా కల్సుకుందాం! అన్నాడు ప్రహ్లాద, ఆమె చేయి తన చేతిలోకి తీసుకుంటూ.

"అలాగే"! అంది ఆత.

తర్వాత ఇద్దరూ ప్రహ్లాద కాలేజి చదువు, అక్కడి వాతావరణం, కాలేజిలో జరిగిన తమాషా సంఘటనలు, కాలేజి ప్రైజు, ప్రహ్లాద మెడిసిన్ పాఠంలోని కొన్ని విషయాలు, చర్చించుకుంటూ కూర్చుండిపోయారు. సంధ్యారాగం అలముకుంటున్న వేళ, ఎవరిళ్లకు వాళ్ల వచ్చారు.

అయితే రావుగారికి విషయం, చేరవేయబడింది వెంకటావు ద్వారా.

"పిల్లల మధ్య అతి చనువు అపాయకరం!" అనే హెచ్చరికతో రావుగారి మతిపోయింది.

అలా రెండు మూడు మార్లు ఆత, ప్రహ్లాద కలుసుకున్నారు. గారికి వూరుకోలేకపోయారు. ఇది అతి సున్నిత సమస్య అయినా, కొడుకుతో చర్చకు సిద్ధమయ్యారాయన.

"ఆతని తరచూ అలా కొండల్లో, కోనల్లో, తోటల్లో కలుసుకోవడం మంచిది కాదు ప్రహ్లాద్! పెళ్లికావలసిన పరాయి ఆడపిల్లకి ఆశలు పెట్టడం,

కాయజారటం, తప్పు!" అన్నారాయన, ఆకాశంలోకి చూస్తున్నట్లు ఎటో చూస్తూ. ప్రహ్లాదకి తండ్రి పట్ల మొదటిసారిగా కోపం, ఆయనగారి ఆందోళన, ఆలోచనం తీరుపట్ల నవ్వూ ఒకేసారి వచ్చాయి.

'నేను మెడికల్ విద్యార్థిని. నేను చదివే చదువులో ఆడ, మగ శరీరాల గురించిన సూక్ష్మమైన జ్ఞానమే తప్ప, దాపరికం అంటూ ఏమీ వుండదని మీకు తెలుసు నాన్నగారూ! ఏ రకం ప్రవర్తన, ఏ పరిణామాలకు దారి తీస్తుందో అర్థంగాని అమాయకుడినే నేనైతే, నా ఈ డిగ్రీ చదువు వ్యర్థం. లత చిన్నప్పట్నుంచీ నా స్నేహితురాలు. స్నేహితురాలి జీవితాన్ని నాశనం చేసి, ఆమెను అపకీర్తి పాలు చేసేంతటి నీచత్వం.... అమ్మ రక్తంలో నుంచి, నా కొచ్చిందంటారా వారసత్వంగా? మీలో ఆ రక్త కణాలున్నాయంటారా?" అన్నాడు నవ్వుతూ.

చాలామంది తల్లిదండ్రులు, తమ కళ్లెదురుగా కనిపిస్తున్న-తమ బిడ్డలు, ఇంకా చిన్న వాళ్లనీ, వాళ్లకి తాము చాలా తెలియచెప్పాలనీ ఆందోళన పడ్తుంటారు. కానీ, ప్రకృతిలోని ప్రతి ప్రాణీ తన సహజమైన పద్ధతిలో తాను జీవన విధానాన్ని మలుచుకొన్నట్లే, తమ పిల్లలూ, వయసు, బయటి ప్రపంచం, తమ స్వంత ఆలోచనంతో తమ పరిధిలో, తమ సంస్కారంతో, తమదైన వ్యక్తిత్వాన్ని ఏర్పరచుకొనే వుంటారని గ్రహించలేరీ తల్లిదండ్రులు.

అంచేత రావుగారు ఖంగుతిన్నారు.

"సర్లే"! అంటూ మాట తప్పించి మరో మార్గం అన్వేషించారు లోలోపల.

వెంకట్రావు రావుగారి సమవయస్కుడు. చిన్నప్పుడు హైస్కూలులో స్నేహితుడు. ఆ తర్వాత విడిపోయినా, ఆనాడూ, ఈనాడూ వెంకట్రావులో పెద్ద ఆట్రాక్షన్ అతగాడి వాక్చాతుర్యం! ఎదుటి వారిని తనవాదన కనుగుణంగా కన్విన్స్ చేయగల "ఆర్ట్" వెంకట్రావుకి 'బర్త్ గిఫ్ట్'! కృష్ణమూర్తి లాటి శిలాసదృశ మెదడు, మేధగల వాళ్ల దగ్గర వెంకట్రావు పాచికలు పారవు గానీ, రావుగారి లాటి సున్నిత హృదయుడూ, పుట్టింది మొదలు, తనమాట కెదురులేని రీతిలో పెరిగిన సహజ దర్పం, అహం గలిగి, లోకజ్ఞానం కాస్తంత తక్కువగా వుండే వ్యక్తిదగ్గర వెంకట్రావు విజృంభిస్తాడు.

మనిషిలో పగ, ద్వేషం, కోపం, సాధింపు లాంటి సర్వదుర్గుణాలు, లోలోపల అణగి వుంటాయి. వాటి చుట్టూరా, ఆ మనిషి విజ్ఞానం,వివేకం, చదువు, సంస్కారం, సహజ మానవత్వం లాటివన్నీ ఆచ్ఛాదనలుగా, ఆవరణలుగా వుంటాయి. కానీ, ఆ ఆవరణలు ఛేదించుకుని, మనిషిలోని పరిణామ దశ తాలూకు మృగత్వం ప్రేరేపించినప్పుడు మాత్రం ఆ మనిషికిక యుక్తాయుక్త విచక్షణా జ్ఞానం నశిస్తుంది. పశుత్వం ప్రకోపిస్తుంది. అప్పుడతగాడు మనో నిగ్రహం లేని కోతి అవుతాడు. కోపం జయించలేని క్రూరమృగమూ అవుతాడు.

రావుగారి చిన్ననాటి స్నేహితుడూ, రాజారావు కు దూరపుబంధువూ అయిన వెంకట్రావు, చదువులో డిగ్రీ తెచ్చుకోలేక పోయినా, రాజకీయాల్లో పండిపోయాడు. ఐదారు మార్లు పోటీ చేసి ఓడిపోయి, వున్న ఆస్తి అంతా హరించుకుపోగా, చివరగా, ఈ గ్రామానికి వచ్చి, కొందరు రైతుల దగ్గర వృథాగా పడివున్న మెట్ట పొలాల్ని, బీడు పొలాల్ని తక్కువ ధరలో కొన్నాడు. రావుగారి సాయంతో, మరికొంత "అనాథీనం శివాయ" భూమిని కలుపుకున్నాడు తన పొలంలో. కొంత సాగు పైరు, మరి కొంత "పట్టుపురుగుల పెంపకం" మరి కొంత మల్బరీ తోటల సాగు అంటూ తన నిత్య జీవిత నైజాన్ని వ్యవసాయంలో కూడా ప్రయోగాల రూపంలో చూపుతూ, ఆదాయం మాట ఎలా వున్నా, కాలక్షేపం జరిగిపోయేలా చూసుకొన్నాడు. అతగాడి భార్య, ఒకే ఒక కొడుకు కలరాతో చనిపోగా బంధం తెగిపోయిందన్నట్లు దుంపరించుకుని, రాజకీయ రంగంలోకి తెగిన గాలిపటంలా దూసుకువచ్చాడు.

ఎన్నో ప్రేమ వ్యవహారాలతో శరీరం పుచ్చిపోయిన రాజారావు, ట్యూషన్లతో పొట్టగడవక, ఇక తనకు పెళ్లి, పెళ్లాం, పిల్లలు అనవసరమని తేల్చుకుని, వెంకట్రావు లాటి రాజకీయపు కీటకాన్ని ఆశ్రయించుకుని బతకటం నేర్చుకున్నాడు. వెంకట్రావు పొలాన్ని, పట్టుపరిశ్రమనీ, మల్బరీ తోటనీ, అజమాయిషీ చేసే తంతునిష్ఠేనా రాజారావు వెంకట్రావు దగ్గర వున్నాడు. ఇద్దరికీ వండి పెట్టేందుకు ఓ నౌకరు కుర్రాడూ, వుండేందుకు గ్రామంలో ఓ చిన్న ఇల్లూ అమర్చుకున్నారు. వెంకట్రావు నేర్పుగా, రావుగారిలోని రాజకీయ మృగాన్ని నిద్ర లేపాడు.

రావుగారికి ప్రహ్లాద మళ్లీ కాలేజికి వెళ్లిపోయాక, ఇక మరో మారు, లత, ప్రహ్లాద సన్నిహితులుగా మెలగ కూడదన్న ఆలోచన దృఢమైంది. ప్రహ్లాదను తర్కంతోగాక, కృష్ణమూర్తి వేపునుంచే, లతని ఇంటి కోడలు కాకుండా అరికట్టాలనే ఆలోచన మొదలై, పదిరోజులయ్యే సరికి అది మరింత మొండి పట్టుగా మారింది. వెంకట్రావు కృష్ణమూర్తికీ, రావుగారు లతను తన కొడుక్కి వివాహం చేయటానికి అంగీకరించటం లేదనీ, "లత" బరి తెగించిన పిల్లనిపిస్తోందనీ, తన ద్వారా కృష్ణమూర్తి పేరు ప్రఖ్యాతులూ, పలుకుబడీ, రాజకీయ సంపత్తీ పొందాలని చూస్తున్నాడనీ... నమ్మకస్తుల ద్వారా చెప్పించాడు. కృష్ణమూర్తి అంత త్వరగా ఏదీ నమ్మడు. ఎదుటి వారిని శంకన చేయడు. కానీ 'లత' విషయంలో రావుగారు తనని కేవలం "ఆడ పిల్ల తండ్రిగా"నే చూడటం, అవసరమైతే అలాగే నా కాళ్ళు పట్టుకోవాలి! అన్నట్లు ప్రవర్తించటం, ముఖ్యంగా అతని గురించి చెడుగా వ్యాఖ్యానించటం లాంటివి "హిజ్ మాస్టర్స్ వాయిస్"లా వెంకట్రావు ప్లేబ్యాక్‌తో రావుగారి ద్వారా జరగటంతో, కృష్ణమూర్తి అభిమానపడ్డాడు. లతని ప్రైవేటుగా ఇంటర్ పాస్ చేయించి, మెడికల్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్‌కు కట్టించి, మెడిసిన్‌లో సీటు సాధించి, ఆమెను తిరుపతిలో మెడికల్ కాలేజిలో చేర్పించాడు.

"నా కూతురు డాక్టరై, ఇక్కడే ప్రాక్టీసు పెట్టుకుంటుంది! ప్రజా సేవ చేస్తుంది. తన కిష్టమైన మరో డాక్టర్ని పెళ్లాడుతుంది. ప్రపంచంలో ప్రహ్లాద ఒక్కడే డాక్టరూ, వరుడూ కాడు"! అని నిర్ణయించుకున్నాడు. రాజ్యలక్ష్మిని అలాటి మనస్థితికి తెచ్చాడు. సీతమ్మ ఒక్కర్తే బాధపడ్తుంటుంది పరిణామాలకి. నారయ్య లోలోపల బాధపడ్తుంటాడీ మార్పులకి. ఎవరి బాధంతో ఎవరి ఆలోచనంతో ప్రమేయం లేకుండానే కాలం పరుగులు తీస్తూనే వుంది.

•••

వెంకట్రావు అతగాడి అనుచరులు గ్రామంలో చేరుకొన్నాక... గొర్రెల తోళ్లకూ, మేకల తోళ్లకూ గిరాకీ పెరిగిపోయిందొక్కసారిగా! గొర్రెల మేకల దొంగలూ ఎక్కువై పోయారదేమిటో! వాటిని దొంగిలించి, చెట్టుకి కట్టి, సజీవంగా తోళ్ళ వలిచి పారిపోతారా కిరాతకులు. పాము తోళ్లకి గిరాకీ పెరిగి, యానాదులు పుట్ట పుట్టగా గాలించి పాముల్ని పట్టి, కోరలు తీసి, సజీవంగా తోళ్ళ వలిచే విద్యా నేర్చారు.

'చంపితే వడుం విరిగితే, తోలు పాడుగ్గా, సాఫీగా చక్కగా రాదు. మంచి ధర పలకదు. విదేశీయులు కొనరు. అంచేత ప్రాణంతోనే తియాలి! అంటాడు వెంకట్రావు గుసగుసగా. అడవిలో పందేళ్లని పట్టడానికి, చంపేసి పట్టే పద్ధతిగాక, కరెంటు తీగెల పద్ధతి కరెంటు దోసుం పద్ధతి ప్రవేశ పెట్టిందతగాడే! అమాయకమైన పందేళ్ళు గుంపులుగా సంచరించే ప్రదేశంలో, చెట్ల గుబురు మాటున.... ముందుగా కరెంటు షాక్ వచ్చే వుంచబడిన్న పెట్టెపెట్టి, దాని తీగెల్ని నేల మీద గడ్డి కింద పరిచి, చాటుగా కాచుకుంటారు వేటగాళ్లు. చేరదీసే కర్రతో సరదాగా పరుగెత్తుకు వచ్చిన పందేళ్లు.... తమకేమౌతుందో తెలియకుండానే, గింగిర తిరుక్కొని మరణిస్తాయి. వాటిలోని కరెంటు షాక్ పూర్తిగా పోయాక, సంతోషంగా గోతాంలో వేసుకు వస్తారు. ఇక పక్షుల్ని, కొంగల్ని అంతే! కప్పల్ని, చేపల్ని అంతే! పిచ్చిటపిట్టలకి గాక జింక తోళ్ల గిరాకీ, చిరుతపులి, పులి తోళ్లకి మరింత గిరాకీ అని వెంకట్రావు బోధించాడు. వాటిని మేకలని 'ఎండ్రిన్' లాటి విషపదార్థంతో చంపి ఆ విషపు ఎరని పెట్టి పులుల్ని చంపే 'కళ' పెరిగింది. సాధు జంతువుల మాంసం అంతా జాగ్రత్తగా పాక్ చేయించటం, రాష్ట్ర స్థాయిలోని మాంసాహార హోటల్స్‌కి తరలించటం, పాము తోళ్ళు, జింక చర్మాలు, లాటివి విదేశీ ఆశ్రమాలకు,విదేశీయులకూ తరలించటం లాటి అద్భుత వ్యాపారాన్ని వెంకట్రావు రాజారావు దేవుడి కొండ గుహల్లోనే కొందరు దొంగలకి భోజన వసతి కల్పించి 'చాటు' కల్పించి, అత్యద్భుతంగా, తమ మీద అనుమానం కలగని రీతిలో చేస్తున్నారు. సాధారణంగా స్మగ్లింగ్ వ్యవహారంలో చాన్లు, సిటీ మీద వుండే నిఘా ఇలాటి పల్లె ప్రాంతాలలో వుండదు. 'ఎవరో ఏదో చేసుక బతుకుతుంటే మనకెందుకు "వాళ్ల వూసు?" అనే పల్లె ప్రజల నిరాసక్తత కావొచ్చు. వాళ్ల సమాచారం అందించినా, రాజకీయ, ఆర్థిక వత్తిళ్లకు లొంగి దోషులని శిక్షించని కొందరు ఉద్యోగుల మనస్తత్వం కావొచ్చు.

"ఈ కాలం ఎవరి కుటుంబ పోషణ వాళ్లకి తలకు మించిన భారంగా వుండగా, ఈ కేసులు, సాక్ష్యాలూ అంటూ కోర్టులు చుట్టూరా ఎవరు తిరుగుతారు?" అన్న నిర్లక్ష్య వైఖరి కావచ్చు?

అడవిలోతుమ్మ జిగురు మొదలు రక్త చందనం వరకూ కొందరు అటవీ శాఖాధికారులు, రాజకీయ నాయకులెందరి అండదండలతోనూ స్మగ్లింగ్ సాగి పోతుండగా, అడవిలోని వృక్షాలనూ, పక్షులనూ, వన్య మృగాలనూ, చెరువుల్లోని కుంటల్లోని, వాగుల్లోని కప్పలనూ, చేపలనూ, తాబేళ్లనూ [illegible]డగా విచిత్రహింసలు పెట్టి మానవ ఆహారానికే, అత్యాశకూ, తిండిపోతుతనానికే బలిపెడుతుండగా, పట్టించుకొనే నాథుడెవడు?

గ్రామానికి గ్రామం,జిల్లాకి జిల్లా, రాష్ట్రానికి రాష్ట్రం, దేశానికి దేశం, తమ స్వార్థానికి తాకట్టు పెట్టే రాజకీయ వినాయకులకు ప్రకృతి వనరుల నష్టాలు, పట్టాయా? పట్టించుకొనే తీరికా! ఓపికా ఏ పార్టీకి, ఏ ప్రజానాయకుడికి, ఏ రాజకీయ చదరంగపు ఆటగానికి, ఏ కింగ్ మేకర్‌కి వున్నాయి? అంచేత వెంకట్రావు వ్యాపారం మూడు పూవులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. మాటు వేసి, చంపి తెచ్చిన వాడికి చెందేది సగటున పది పైసలే! వెంకట్రావుకి లాభంగా వచ్చేది మాత్రం వందల వేల సంఖ్యలో వుంటోంది. ఆ గ్రామానికి యాభై మైళ్ల దూరంలో వున్న సముద్ర తీరం నుంచి చిన్న చిన్న పడవలలో దొంగ రవాణా అవుతాయివన్నీ! ఆ గ్రామం మీదుగా వెళ్లే కట్టెల లారీలలో రవాణా అవుతాయి కొన్ని. ఇప్పుడిలాటి అన్యాయాలెన్నిటినో మౌనంగా తనకడుపులో దాచుకొనే స్థాయికి వచ్చింది చేయగలిగింది లేకే.

•••

"ఓరేయ్ నారయ్యా! ఓరేయ్ నారయ్యా!"

ఎక్కడో దూర తీరాల నుండి పిలుపు. నారయ్య ఉలిక్కిపడ్డాడు. చిత్రమయ్యేలా ఆవరించిన గతం చెదిరిపోయింది. వర్తమానం కళ్లెదుట నిలిచిం ది. సంధ్య చీకట్లు ముసురుకుంటున్నాయి. ఉదయమనగా రావుగారింటి నుంచి బయల్దేరి వచ్చిన తను గత జీవితపు దృశ్యాలు చూస్తూ చూస్తూ, ఊరులోకి జారి దేవుడి కొండ పెద్ద పడరపు బండ మీదే పడి వున్నాడన్న సత్యం బోధపడింది. లక్ష్మయ్య స్నేహితుడైన కంసాలి బ్రహ్మయ్య, పండు ముసలివాడు, కొండ ప్రతి ధ్వనించేలా పిలుస్తు న్నాడు. నారయ్యను రావుగారు పనిలోనుంచి తీసి వేయటమూ, తరిమి వేయటమూ, ఊరు ఊరం తా తెలిసిపోయింది సరికే. ఊహా తెలిసిన్ది మొదలు, పెరిగిన, ఇల్లైనటి మనిషి ఏమైపోతాడో నని ఆందోళనతో నారయ్యను వెతుక్కుంటూ వచ్చాడు బ్రహ్మయ్య.

"వస్తున్నా! పెద్దయ్యా!" అంటూ వచ్చాడు నారయ్య.

"రావుగారు చాలా అన్యాయంగా ప్రవర్తించారు రా నారయ్యా! ఆ శాయిగాడి మాటలు తలకెక్కి వున్నాయి ఆయనగారికి. పోన్లే! నువ్వొక్కడివే ఏం చేస్తావు. కిష్టమూర్తిగారి పశువులను మాపుకుం దువుగానిలే! అన్నాడు బ్రహ్మయ్య ఓదారుస్తూ నారయ్యతో.

"మాకెందుకే పెద్దయ్యా"! అన్నాడు నారయ్య. ఆ తర్వాత నెల రోజులు సీతమ్మ ఎంత నచ్చ చెప్పినా రావుగారు నారయ్యను పనిలోకి తీసుకోవ టానికి ససేమిరా ఇష్టపడలేదు. ప్రహ్లాద కెంపుం కోప్పి చెప్పి చూశాడు. తండ్రి పట్టుదల వదల్లేదు. నారయ్యకూడా వాళ్లపైన మాట్ల తనంత తానుగా పనిలోకి వెళ్దామని... ముఖ్యంగా పశువులతో తనకు న్న అనుబంధం వదులుకోలేక, రోజులోకి రావాలని ప్రయత్నం చేశాడు. అది గమనించే వున్న శాయిగాడు, అయ్యగారిని మళ్ళీ మళ్ళీ పురి గొలిపి, నారయ్యను గోడలో అడుగుపెట్టనీయకుం డా చూశాడు.

●●●

మరో నాలుగేళ్లు గడిచిపోయాయి. రావుగారు మంత్రిగారుగా మారి రాష్ట్ర రాజధానిలో తరచూ వుంటున్నారు. ప్రహ్లాద మెడిసిన్ పూర్త యి, గ్రామంలోనే చిన్న డిస్పెన్సరీ ఓపెన్ చేశాడు తన స్వంత ఖర్చులతో. ఇతడూ ఈ సంవత్సరంతో పూర్తవుతుంది మెడిసిన్. ఇప్పుడూ ఆ ఇంటి మీది కాకి ఈ ఇంటి మీద వాలటం లేదు కానీ ప్రహ్లాద్, తను చదువుతున్న బెంగుళూరు నుంచి, తిరుపతికి వెళ్లి అతనితో మాట్లాడి వస్తుండేవా దనీ, ఇక హాజా, గ్రామంలో ఇరు కుటుంబాల మధ్యల కక్షలు సమసిపోగానే తామిద్దరూ వివాహం చేసుకుంటామని చెప్పిందనీ, ఎవరికీ తెలియదు.

సీతమ్మ చాలా కృంగి పోయింది. శారీరకంగా మానసికంగా ఆమె ఒంటరి అయిపోయింది. హైదరా బాదులో భర్త వెంట వుంటానంటూ బయల్దేరి వెళ్లింది. కానీ ఆమెకి గ్రామ పరిసరాలు, పశువులూ వదలి వెళ్లాలని లేదు. అంత పెద్ద రోగిలో ప్రహ్లాద ఒక్కడూ, ఓ వంట వాడి సాయంతో వుండటం ఆమెకిష్టంలేదు.

ఆమె ఇష్టా ఇష్టాలతో ప్రమేయం లేకపోయిం ది. అదే కర్తవ్యం. కఠోర శ్రమ క్షణాలో తనని తాను జీవ శిలగా మారుతున్న, మండుతున్న ఆమె, తన మనసుని తన ఇష్టా ఇష్టాల కతీతమైన స్థితిలో నిర్వికారంగా వుంచుకోగల మానసిక స్థితికి ఎదిగి పోయింది. అందేత భర్త పూరి గుడిశలో వున్నా, అనాక హార్మ్యంలో వున్నా తనాయనని అనుసరించి తీరాలని, అదే తన జీవిత ధ్యేయమనీ ఆమెకి తెలుసు. అందేత హైదరాబాదు బయల్దేరి వెళ్లింది భర్త వెంట. అక్కడ, రావుగారికి కేటాయించిన బంగళా విశాలంగా వుంది. కింద ఎనిమిది విశాలమైన గదులు, మేడ మీద నాలుగు విశాలమైన గదులు, ఖాళీ జాగా, బంగళా చుట్టూరా రంగురంగుల గులాబీ లు, క్రోటన్స్, ఆ మొక్కల పోషణ చూసేందుకు మాలీ, కాపలా వాళ్లు అన్నీ హంగులూ వున్నాయి. ఆమె చేసేందుకు ఒక్క పనేమీ లేదు. మొదట్లో వాడు లేవటం లేదు. వంట పని నేనే చేస్తాను. అంటూ ఆ పని మానుకోలేదు. కానీ రాను రాను రావుగారి కోసం వచ్చే రాజకీయ స్నేహితులూ, ఉద్యోగాలు, ప్రమోషన్ల పైరవీకారులు, వగైరాలందరి కీ, వాళ్ల అవసరానికి తగినట్లు టీలు, కాఫీలు, మసాలా వారలు, హాట్ డ్రింక్సులాటివి అందజేయటం ఆమెకి చేతకావటం లేదు. అదీగాక మంత్రిగారి శ్రీమతిగా ఆమె అలాటి పన్లు స్వయంగా చేయటమా ఈ నాగరిక ప్రపంచంలో.

అస్తమానూ ఇంట్లో హలోయిజం, టి.వి. చూడటం విసుగ్గా వుంది. రావుగారు ఉదయం పది గంటలకు వెళ్తే ఇక రాత్రి పన్నెండు దాటితే వస్తున్నారు ఇంటికి. అదేమంటే రాష్ట్ర సమస్యలు, ప్రజా సమస్యలు అంటారు. ఆ సమస్యలేమిటో ఆ సమస్యల పరిష్కారం కోసమని ఏం చేస్తున్నారో ఆమెకు అర్థంకావటం లేదు.

ఇక మరో రకం వత్తిడి ఎదుర్కోంటోందామె! రావుగారితో తమ స్వంత పనులు చేయించుకోవా లనుకున్నవారి భార్యలు.... ఓ మహిళా మండలి పేరుతోనో, ఓ స్త్రీ సంక్షేమ సంఘ సభ్యురాళ్లగా నో చెప్పుకుంటూ వస్తారు సీతమ్మ దగ్గరకు.

"మీరు మా సభకు అధ్యక్షత వహించండి. పట్టుచీరె ఘనంగా పెట్టి సన్మానిస్తాం. మీ వారితో చెప్పి, మావారి పనులు సానుకూలం య్యేట్లు చూడండి." అంటారు.

సీతమ్మ హృదయంలో ఆశ్చర్యం, అసహ్యం కలుగుతాయి.

భర్త పదవి అడ్డుపెట్టుకుని.. తాను మరో 'మినీ రాజకీయం' లేదా తెర వెనుక రాజకీయం నడ పాలని వారి భావన. అందుకు పారితోషికంగా పట్టు చీరె, ముత్యాలహారం, రవ్వల దుద్దులు, ఏడువారాల బంగారుగాజులు లాటి వరాలు. ఆ పని ప్రాముఖ్యతను, విలువను బట్టి ఈ "వర", ఈ "సన్మా నం" "బరువు" వుంటుందన్న మాట!

సీతమ్మకది మింగుడు పడలేదు.

"నాకీ సన్మానాలు, సభలు అంటాలు లేదు. ఇష్టం లేదు." అంది మృదువుగా.

వాళ్లలో చాలామందికి సీతమ్మ "నూతిలో కప్పలా" కనిపించింది. మరికొందరికి ఇలాంటి స్త్రీ లే స్త్రీ జాతి మగాడి బానిసత్వం కింద మగ్గి పోవ టానికి కారణభూతాలనిపించింది. ఇంకా కొందరికి రావుగారిలాటి అత్యద్భుత పర్సనాలిటీ, పవరూ వున్న వ్యక్తికి, ఈ సీతమ్మ, భార్య రూపంలో దాపురించిన "శని"లా గోచరించింది. కొందరు స్త్రీలు "నేనే ఈమె స్థానంలో వుండివుంటే, రామాయణకాలం నాటి "తార"లా, రోమన్ సామ్రాజ్యాధినేతల్ని ఓ ఊపు ఊపిన "క్లియోపాత్రా"లా, రాష్ట్ర రాజకీయ పరిస్థితుల్నే తల క్రిందులు చేసి, స్వంతా నికి ఎన్ని బంగళాలు, అరడజను కార్లు, ఎన్ని నగలు, ఏమేమిటో ఎన్నెన్ని సంపాదించుకోగలిగేదాన్ని! ప్చ్! రావుగారి దురదృష్టమది! అనిపించింది. ఇలా ఎవరికి ష్టి ఎలాగైనా అనిపించినా, ఆమెకి ఏమీ బాధని పించలేదు. రావుగారికీ ఆమె ఏ క్షణంలోనూ "శని" అనిపించలేదు. కానీ, పచ్చని పచ్చిక బయళ్లలో, ఏటి ఒడ్డున పల్లెటూరికి మైమరచిపోతూ, ఎగిరింత గా తిరిగే అమాయక పక్షుల్ని, సిటీ మధ్య ట్రాఫిక్ లోని కార్లు, ఆటోలు, బస్సులు, మోటారు సైకిళ్ళ మధ్యన ఎక్కడైనా రక్షితంగా తిరిగినప్పుడు ఆ అమాయక ప్రాణి కళ్లలో తొణికిసలాడే ఆందోళ న, భయం.. లాటి భావాలు ఆమె కళ్లలో కనిపిం చేవి క్షణక్షణమూ.

"సీతా! మనిషి జనారణ్యంలో ఇరుకు చేవు. ఇక్కడి పనులు, పదవి, పేరు, బాల అన్నీ కష్టి! నాగరికపు ముసుగువేసుకుని, మనిషి అదే భోగాల కాంక్షతో పక్కని రంగస్థలం.

ఈ సంవత్సరంలో నువ్వెంతగా ఎక్కడో చూశావో నీకు తెలీదు. కానీ నాకు తెలుసు. ఇలాగే వుంటే, ఎప్పుడు నేను పట్టించుకోలేదు. నువ్విక్క మన గ్రామంలో, మన ఇంట్లో వుండు!" అన్నారు రావుగారో రోజు..

సీతమ్మ బాధ పడింది. భర్తనొదిలి వుండటం ఆమెకిష్టం లేదు. కానీ "నా మాట విను. నీ హృ దయంలో నేనెప్పుడూ వుంటానని నాకూ, నీకూ కూడా తెలుసు. ప్రహ్లాద ఒంటరిగా వున్నాడక్కడ. నాకా క్షణం తీరటం లేదు. రోజూ ఏవో సమస్యలు. రాష్ట్ర ప్రజల సమస్యలకంటే, మా పదవుల్ని మేం కాపాడుకోవటమన్నదే గొప్ప సమస్యగా వుంది మాకు. ఓసారి సాధించుకున్న పదవి జారిపోతే ఇక మా పని ఎత్తుబడిన పసరంలా మారుతుంది! నెలకో సారి నేను వచ్చి వెళతాను. సరా!" అన్నారాయన గారు ఆమెను అనునయిస్తూ.

ప్రహ్లాద ఎలా వున్నాడో! అతనితో ఆటగాడి పెళ్ళి జరుగుతుందో.. జరగదో? నారయ్య ఎలా వున్నాడో! శాయిగాడి చేతిలో ఆవరణ, జత ఎద్దులు, మిగతా పశువులు ఎలా వున్నాయో! అనే ఆలోచన అహరహం ఆమెని వేధించేవి. కానీ ఇప్పుడు భర్తను వదిలి గ్రామంలో తనొక్కర్తే వుండాలన్నా బాధగా వుంది.

ఆయనగారి హృదయంలో నువ్వులా ఎదిగిపోయి, తనని తాను ఆత్మార్పణ చేసుకుని ఆయన కోసే జీవాన్ని మారుతున్న ఆమె.. ఆయన లేకుండా గ్రా మంలో వుండగలదా! అనే ఆలోచనకే ఒణికి పోయింది..

రామాయణంలోని భరతుడు. లక్ష్మణుడు గుర్తొచ్చారు ఆమెకి. రాముని ఛాయ లక్ష్మణుడు. రాముని క్షణకాలమైనా కన్నెదుటగా చూడకుండా వుండలేని సగుణ భక్తుడు లక్ష్మణుడు. అందుకే, అడవికి రామునివెంట వెళ్ళాడు. అన్నగారి సేవ, న్యాయమే అతనాడి ధ్యేయం.. సాకార, సామీప్య, సా రూప్య, సాయుజ్య, విదేహాముక్తులనబడే పంచముక్తి సాధనలో సామీప్యము, సాయుజ్యము కోరిన సగుణ భక్తుడతడు.

భరతుడు నిర్గుణభక్తుడు. అన్నగారి ఆజ్ఞ, ఆజ్ఞాపాలనలో నిరంతరం రామనామస్మరణతో, తనకి దూరమైన శ్రీరాముని తనలోనే ప్రతిష్ఠించు కుని, అంజనేయుడు, భరతుని చూసి శ్రీరాముడా? అని భ్రమ పడేంతగా సారూప్యం పొందిపోయిన నిర్గుణ భక్తుడతడు.

మరి తనో? ఇన్నాళ్లవరకూ లక్ష్మణుడిలా సగుణ భక్తిలో పండిపోయింది! ఇక భర్త ఆజ్ఞ ప్రకారం నిర్గుణ భక్తితో పండిపోవాలేమో!

"నా మాట విను సీతా!" అన్నారు రావుగారు అదే ఆజ్ఞలా జారీ చేస్తూ. సీతమ్మ మౌనంగా వుండిపోయింది.

ఆపాటి మౌనం, ఆయనగారికి అంగీకారమే!

తనే నచ్చచెబుతూ, కారులో గ్రామం వచ్చి, ఆమెను దిగబెట్టి, మళ్ళీ హైదరాబాదు వెళ్ళిపోయా

రాయసగారు. గ్రామంలో ఆమె ఆ రోజులో మొనగాడుకింగా పేరొకే.

ప్రహ్లాద డాక్టరుగా పనిచేసు, ప్రజాసేవ చేస్తున్న తృప్తి, సాధించుకుంటున్నాడు. నారయ్య కృష్ణమూర్తి దగ్గరే వున్నాడు.

లత చదువు పూర్తయ్యింది. ఇంటి పట్టు వుంది.

సీతమ్మ మళ్ళీ, తనకిష్టమైన రామాయణ కావ్యాలన్నిటినీ, దుమ్ము దులిపింది. పోతన భాగవతం పైకి తీసింది.

కానైతే ఇప్పుడామెను శ్రోతలుగా ఎవరూ లేరు.

ఆమె ఒక్కర్తే తనలో తాను అవి చదువుకుంటూ, మననం చేసుకుంటూ హాయ్గుంటుంది. చదువుతున్నకొద్దీ, మననం చేసుకుంటున్న కొద్దీ సముద్రపు లోతుల్లా, కొత్త కొత్త అర్థాలు, కొత్త కోణాలలో ఆయా పాత్రల స్వభావాలూ గోచరిస్తున్నాయామెకు. ఒకప్పటి గ్రంథావలోకనం సాధన. ఈ నాటి ఈ గ్రంథ మథనం ఓ దివ్యానుభూతి.

ఓ రోజు నారయ్య వచ్చాడు.

నారయ్య వేపు పరికించగా చూసిందామె! చాలా ఏళ్ళతర్వాత కన్నబిడ్డను చూసుకున్న వాత్సల్యం, ఆమె కళ్ళలో, హృదయంలో పొంగులు వారాయి. నారయ్యలో ఒకానొక దివ్యతేజస్సు ప్రస్ఫుటంగా గోచరమైందామెకు. నారయ్య మౌనతపస్విలా వున్నాడనిపించింది.

"తల్లీ!" అన్నాడు నారయ్య.

'ఏం నాయనా!' అంది.

"నా మనసు దేశ కాలాతీతాలుగా సంచరిస్తోంది. నాకు తెలియని కొత్త దృశ్యాలు అనేకం కనిపిస్తున్నాయి. అవి నా భ్రాంతి కాదు. భ్రమ కాదు.." అన్నాడు సందేహిస్తూ.

సీతమ్మ నారయ్య వేపు చూసింది. "నీలో ఆ దివ్యశక్తి నిలిపిన దూరదృష్టి, దివ్యదృష్టి నాయనా అది!" అందామనుకుంది. అనలేదు. అంటే ఆ శక్తి ఆ బిడ్డలో అదృశ్యమై పోతుందేమోనని భయం!

"పెద బాబుగారు పెద్ద హాల్లో కూర్చున్నారు మొన్ననోరోజు. చుట్టూరా ఎందరో స్నేహితులు.. గొప్ప గొప్ప వాళ్ళున్నారు. తాగుడు సీసాలు తెగ తాగుతున్నారంతా! బాబుగారిని తాగమని బలవంత పెడుతున్నారు.. బాబుగారు కాస్తంత మొహమాటపడుతున్నారు.. ఇలా కనిపించిందా దృశ్యం.

వాది భ్రమా! భ్రాంతా! అసలా ప్రదేశాలున్నాయా?" నారయ్య అమాయకంగా అడుగుతూ కూర్చున్నాడు.

సీతమ్మ తుళ్ళిపడింది.

భర్త ప్రస్తుత పరిసరాలు ఆమెకు తెలుసు. భర్తలో మరో కోణం పెరుగుతోందని ఆమెకి తెలుసు. నారయ్య చెప్పిన రకం దృశ్యాలు పేటీ నిండుగా, పగలు గొప్పవారి జీవితాల నిండుగా నిండి వున్న వైనం ఆమెకి తెలుసు. మరి నారయ్యది భ్రాంతి ఎందుకౌతుంది? భ్రమ ఎలా అవుతుంది. కాని తన భర్తని గురించి, తన బిడ్డతోనయినా సరే కాస్తంతయినా చెడుగా చెప్పలేదు.

"పట్నాల్లో అలాటివెన్నో జరుగుతున్నాయి నాయనా! అవి ఎవరెవరో అనుకోంటుండగా నువ్వు విని వుంటావు. బాబుగారంటేనే నీకిష్టం గనుక, నీ కంలో బాబుగారికి సంబంధించినదిగా ఆ దృశ్యం కనిపించిందంతే! ఇక దానిని గురించి ఆలోచించకు.

భగవన్నామం జపించుకో. ఇంకోసారి నే రమ్మన్నానని చెప్పు!" అని పంపేసింది.

నారయ్య వెళ్ళిపోయాడు. ఆమె ఆలోచిస్తూ కూర్చుండిపోయింది.

లత వచ్చింది. పరిపూర్ణ యువతిగా మారి వుంది. డాక్టరుగా డిగ్రీ ఇచ్చిన హుందాతనమూ వుంది.

ఆ కబురూ ఈ కబురూ అయ్యాకే లతే అంది.

"ప్రహ్లాదకోసం హైదరాబాదులో చాలా సంబంధాలు వచ్చాయిట గదా అత్తయ్యా!" అని.

సీతమ్మ నవ్వింది. "వచ్చాయి. మీ మామయ్యకు వచ్చినవేవీ నాకు నచ్చలేదనుకో. ఇక్కణ్ణుంచి ప్రహ్లాద వుత్తరం రాశాడు తనకిప్పుడప్పుడే పెళ్ళి చేసుకొనే ఆలోచన లేదని" అంది. "ఆ ఆలోచన వచ్చేసరికి అబ్బాయిగారికి పళ్ళూడి పోయి, కళ్ళు మసక లొస్తాయి కాబోలు!" అంది విరగబడి నవ్వుతూ.

ఎప్పుడొచ్చాడో, ప్రహ్లాద అన్నాడు నవ్వుతూ" జవాను. నాక్కాబోయే పెళ్ళి కూతురిన్నాడా అవే క్వాలిఫికేషన్లు వున్నాయో లేదో చూసుకొనే పెళ్ళాడతాలే!" అని.

ఇద్దరూ హాసపరిహాసాలలో మునిగిపోయారు.

"పిల్లలు మారలేదు." అనుకుంది సీతమ్మ హాయిగా. మరో ఆరునెలలు గడిచాయి.

రావుగారు ఇప్పుడు చాలా ఎత్తుగా ఎదిగిపోయారు. రాజకీయపదవీ భోగాలలో! సీతమ్మ అవసరంగానీ, సీతమ్మ నా బస్తీ జీవితానికి పనికిరాదని గానీ అనవసరమని భావించారాయన. ఇక్కడి జీవన విధానాలను ఆమె జీర్ణించుకోలేదు.

"నువ్విక్కడే వుండు సీతా! నీవూ, నాతో కూడా రాకు!" అని ఆజ్ఞాపించారు మళ్ళీ ఓ మారు గ్రామం వచ్చి ఓ రోజుండి వెళ్తూ. ఆయనగారిప్పుడు కొద్దికొద్దిగా వైన్‌కీ, వుమెన్‌కీ అలవాటు పడుతున్నారు. శాయిబుగాడి పర్యవేక్షణలో సేద్యం కాస్త మూలపడింది. ఎద్దులు బక్కచిక్కిపోయాయి. వాటిని అమ్మక తప్పలేదు ప్రహ్లాద్‌కి. కొండల్లాంటి ఎద్దులకి పచ్చి గడ్డిది సమస్య అయింది. అవి కోసుకవస్తే చూసేంది సమస్య అయింది. పసరాలని ప్రాణంగా చూసుకొనే నారయ్య ఇక్కడ లేడు. కృష్ణమూర్తి అతగాణ్ణి, బతిమాలి, బామాలి తన ఎద్దుల దగ్గర వుంచుకున్నాడు. మూడేళ్ళుగా నిజంగానే, కృష్ణమూర్తి ఎద్దులు, కోడెలు బహుమతులు గెల్చుకుంటున్నాయి. లత కూడా హాస్పిటల్ ఓ పెన్ చేసింది. ప్రహ్లాద, లత ఇద్దరికిద్దరూ బయట పడే సమయంకోసం చూస్తున్నారు. వెంకటావు ఏకంగా హైదరాబాదుకు మకాం మార్చాడు. ఒంటెంత బంగళా, కారు మెయిన్‌టెయిన్ చేస్తూ, రావుగారి "తోక"లా మారి, రావుగారికీ, తనకీ సరిపడా "పనులు" మొదలెట్టాడు. పల్లెటూరి తోళ్ళ వ్యాపారం రాజారావుకి అప్పగించాడు. రాజారావు మరే పనీ చేయలేదు గనుక, రూపాయికి పదిపైసల కమీషన్ మీద ఆ వ్యాపారం గుట్టుగా, వెంకటావుకి లాభసాటిగా సాగిస్తున్నాడు.

●

కృష్ణమూర్తిగారి ఎద్దుల కొట్టాంలో నిద్రపోతున్న నారయ్య ఉలికిపాటుగా కెవ్వున కేక వేశాడు. ఆ కేక అతగాడిలోనే ప్రతిధ్వనించింది. అతగాడి ఆత్మ దేశకాల, భాషాతీతంగా తిరగసాగిందా సమయంలో..

ఓ శాస్త్రజ్ఞుల బృందం. ఓ సంపన్న దేశం..!

ఆ శాస్త్రజ్ఞుడి కళ్ళలో విజ్ఞాన సముపార్జన కాంక్షా ఆ ఎరుపు! జీరలు? ఖగోళ.. భూగోళ పరిశోధనా తపనా ఆ ఎరుపు జీరలు?

కాదు కాదు. రాక్షస హింసాత్మక పరిశోధన అది.

మానవశరీరం ఎంత ఉష్ణోగతను సహించకలదు? ఆయా ఉష్ణోగతలలో మానవశరీరంలో, మాంసంలో రక్తంలో మెదడులో.. జరిగే మార్పులేమిటి?

వరసగా గొలుసులతో కట్టేసి వున్న వంద కోతులు ఆ ప్రయోగానికి ఎన్నుకోబడి వున్నాయా సమయంలో. ఆ శాస్త్రజ్ఞుడి.......

ప్రయోగాలకోసం కొన్నివేల కోతులు... తోలుకు రాబడుతున్నాయి దేశదేశాలనుండి.. వాటిని వలలు వేసి పట్టి తెచ్చేవరకూ లారీలలో తోలుకు వచ్చేవారూ.. అంతా డబ్బు ...డబ్బు

ఆ శాస్త్రజ్ఞుడి ఆజ్ఞ ప్రకారం ఆ సరికే నిర్ణీత ఉష్ణోగతల ఎలక్ట్రిక్ షాక్స్‌తో శరీరమంతా నిమిరి వున్న ఆ కోతుల్ని, ఆ మూగజీవాల్ని... "బాయిల్డ్ వాటర్‌లో" పెద్దపెద్ద గంగాళాలలో సలసల కాగుతున్న నీళ్ళలో... కాస్తకాస్తగా ముంచుతూ, థెర్మామీటర్‌లాంటి ఓ సాధనంతో వాటి శారీరక, మానసిక, మార్పుల్ని గమనిస్తూ పంపుతున్నారు ఆ శాస్త్రజ్ఞుడి అసిస్టెంట్స్...!

"ఇది దారుణం.. ఆపేదారుగాన్ని, ఆ మూగ జీవాల ఆర్తనాదం నీకు వినిపించటం లేదా? నువ్వు మనిషివి కావా? నీలో మనసు లేదా?" నారయ్య గొంతుక గర్జిస్తూ.

ఆ శాస్త్రజ్ఞుడు క్షణకాలం ఉలిక్కిపడ్డాడు. ఎవరిదా గొంతుక? తన దేశ భాషలో అరుస్తోంది? అదృశ్యంగా! ఇది భ్రమా? భ్రాంతా! "ఆ కోతులు నీకు చేసిన అపకారం ఏమిటి? సాటి ప్రాణుల్ని చంపే హక్కు నీకెవరిచ్చారు?" మళ్ళీ అదే గొంతుక గర్జన.

శాస్త్రజ్ఞుడీసారి ఉలిక్కిపడలేదు. అది తన భ్రాంతిగా తేల్చుకున్నాడు. అయినా ఆ ప్రశ్నకి తనే జవాబిచ్చాలిగా రేపు నాగరిక ప్రపంచంలో!

"నేను శాస్త్ర పరిశోధన చేసి మానవాళికి ఓ కొత్త విషయం కనిపెట్టి ధ్రువీకరిస్తాను. నా చదువు, నా తెలివితేటలూ అంకితం చేశాను. నా ప్రభుత్వం నాకు అన్ని సౌకర్యాలు కలిగిస్తోంది.. ఆ కోతులు... మూగవైతే నాకెందుకు! వాటి బాధతో నాకెందుకు! కోతులు, కుక్కలు, పిల్లులు, పందేళ్ళు, ఒకటేమిటి! ప్రకృతిలోని సమస్త జంతుజాలంమీదా నా ప్రయోగాలు జరిపేందుకు హక్కుంది..

"కరక్ జాతి గొర్రెలు." అవిగో! వాటి చర్మపు కోట్లు ఈ నాగరిక ప్రపంచం గొప్పగా ధరిస్తోంది.

ఆ కోట్లు ఎలా తయారౌతాయో చూడు!

నిండు గర్భిణిగా వున్న గొర్రెల్ని ఇనుపు ముష్టితో బాదుతారు మనుషులు... అవి బలవంతంగా ప్రసవిస్తాయి బాధతో అరుస్తూ!" ఆ పుట్టిన పిల్లల చర్మాలు వలిచి.. చేస్తారా కోట్లు! అవి కుట్టే దర్జీలు ప్రత్యేకం వున్నారు. ఎందుకంటే ఏవో దొంగకీ, గొప్ప అతిథులకీ ఈ కోట్లు ఓ ప్రత్యేక అలంకారం. బహుమానం. వాటి విలువా వేలలో వుంటుంది!

ప్రకృతిని మనిషి జయించాడు. ప్రకృతిలోని ప్రతి ప్రాణీ మనిషి సుఖానికీ, భోగానికీ శాస్త్ర పరిశోధనకీ ఉపయోగపడి తీరాలి. పాము చర్మపు కోట్లు, పాము చర్మపు పర్సులు.. కష్టంతో పూరగాయలు, పందేళ్ళని పెంచి, చంపి.. మాంసం వండి వక్కాటి మసాలా కూరలు... "షాంపూలు" తయారీలో కుందేళ్ళ కళ్ళను క్లిప్స్ వేసి వుంచి.. గంటల తరబడి- ఆ తెరవబడి వున్న కళ్ళలో షాంపూ చుక్కలు వేసి, ఆ కళ్ళకు ప్రమాదం జరగదని తేలాకే షాంపూలని మార్కెట్లో విడుదల చేస్తారు.

ఇవన్నీ శాస్త్రజ్ఞుల పరిశోధన ఫలితాలు. శాస్త్రజ్ఞుల మానవాళికిస్తున్న మహావరాలు.. మరి ఇవన్నీ

హింసలనుకుంటే ఎలా?

ఇంకా ఇంకా ప్రయోగాలు సాగుతున్నాయి.. అయితే అవి రహస్యంగా వుంచబడుతున్నాయి..

మరణశిక్ష విధించబడిన నేరస్తుల కళ్ళు పీకి.. "కళ్ళ" దానం.. ఎగుమతి జరుగుతోంది కొన్ని కారాగారాలలో! "కిడ్నీ" నెం ఇంత అని ధరలతో విక్రయిస్తున్నారు. పేదలు కొందరు తమ కిడ్నీలను అమ్ముకుంటున్నారు. సాటి మనుషుల పుర్రెలు కొంటారు, సమాధులని త్రవ్వి, శవాలని మాయం చేసి, ప్రయోగశాలలకు తరలించటం లేదా? అందు కవసరమైతే హత్యలు చేయటం లేదా?

మనిషుల శరీరంలోని ప్రధాన ఓషధ్యాలని కట్ చేసి, ఆ వ్యక్తులపై ప్రయోగాలు జరుపుతున్నారు కొందరు శాస్త్రజ్ఞులు, అయితే ఇవి రహస్యంగా సాగే శాస్త్ర పరిశోధనలు. ఆయా శాస్త్రజ్ఞులకు ఆయా ప్రయోగాల నిర్వహించే సంస్థలకూ మాత్రమే తెలుసు.

మన్యులని రోదసిలోకి పంపటం ఒకనాటి గొప్ప!

ఈనాడు సజీవ వ్యక్తుల కళ్ళు పీకినా, కాళ్ళు పీకినా, మెదడు పీకినా అది శాస్త్ర పరిశోధన.

ఇక పశువులు, పక్షులు, క్రిమి కీటకాలు.. ఒక లెక్కా! మనిషి మనిషి.. మనిషి.. భూ సభోంతరాలు తనది కావాలనే మనిషి ధ్యేయానికి శాస్త్ర పరిశోధనలే ఆయువు పట్టు, మానోటి శాస్త్రజ్ఞులే మేధావులు!

అణుశాస్త్రమూ అంతే. సర్వ ప్రపంచాన్ని ఒకటిన్నర నిముషంలో ముప్పయిమార్లు భస్మీపటలం చేయగలిన్ని క్షిపణులు తయారై సిద్ధమై వున్నాయి.. అవి పేల్చబడినా! అహ వాటంటేని ఏంటున్నాడు..

"బాబుగారూ! ఇది నిజమేనా?" అని వడిగి లాడు కృష్ణమూర్తి దగ్గరకు ఆ రాత్రివేళ!

వరండాలో వచ్చి కూర్చుని నారయ్య ఎందుకో భయపడ్డాడు కాబోలనుకుని "ఏమిటి?" అన్నాడు కృష్ణమూర్తి నిద్ర మత్తులోనే!

నారయ్య శాస్త్రజ్ఞుల వికటాట్టహాసం వివరిస్తూ చెప్పాడు. "ఎక్కడబడితే అక్కడ ఫ్యాక్టరీలు, వాటి కాలూకు వాతావరణ నీటి కాలుష్యం పెరుగుతోంతో చేవు. మనిషి అశను మించి పెరుగుతున్న ఆకాశహర్మ్యాల కోసం అడవులు నరికి ప్రకృతి సంపద మాయమై.. కొండలు రాళ్ళు తొలిచి... భూమి బ్యాలెన్స్ కోల్పోతూ, భూగర్భజలాలు దొరకక.. మానవ వనరులు సర్వం నాశనమైపోతుండగా ప్రకృతి బీభత్సాలు వరదలు, తుఫాన్లు లకాలంలో రాక ఏం చేస్తాయి? ఇవన్నీ చాలక ఈ హింసాత్మక ప్రయోగాలు? ఏ రాక్షసత్వపు అంచుల చేరుస్తోంది మనిషిని! అన్నీ తన తిండికీ, తన సౌఖ్యానికీ, తన ఉనికి కోసమే సృష్టించబడ్డాయన్న ఈ భ్రమనుంచి ఎప్పుడు బయటపడతాడు!

ప్రకృతిలోని ప్రతి పుట్టా చెట్టూ, ప్రతి పురుగూ, పక్షీ, పాము, పసరం అన్నీ ఒకదాన్నొకటి బ్యాలెన్స్ చేస్తూ! మనిషి ఉనికిని మనుగడని రక్షిస్తున్నాయనే సత్యసత్యం ఎప్పుడు గుర్తిస్తాడీ మానవుడు? అందుకే.. అందుకే ఆ మూగజీవుల వేదన "కాన్సర్"గా రూపాంతరం చెంది.. మానవ మేధస్సుకు అందని రోగంగా పరిణమించిందేమో.

ఇంకా ఇంకా ఈ హింస ఏ జబ్బులకు దారి తీస్తుందో..." అన్నాడు నారయ్య ఆవేదనగా.

కృష్ణమూర్తి నిద్ర మత్తు వదిలి పోయింది.

"మరల్ కోట్లు తయారీ!

షాంపూల తయారీ!

మర్క్యూరాం చిత్రహింస ప్రయోగాలు

బీహార్‌లో.. కొన్ని జైళ్ళలో ఖైదీల కళ్ళు పీకటం.. పిచ్చి వాళ్ళని పేరెట్టి కొందరి కళ్ళు, కొన్ని అవయవాలు తీసివేసి, ఎగుమతి చేయటంలాటి అమానుష కృత్యాలను

"ఇలస్ట్రేటెడ్ వీక్లీ" మరికొన్ని ఇంగ్లీషు పేపర్లు ఎన్నో వ్యాసాలు వ్రాయగా.. ఆ కటింగ్స్ తను చదివాడు. దేశదేశాల ప్రాణరక్షణ సంస్థలు తమ ఆందోళన వ్యక్తం చేస్తున్నా యీ అమానుషాల వల్ల... నారయ్యకివన్నీ ఎవరూ చెప్పేవాళ్ళు లేరు. అతగాడికి చదువూ రాదు.. ఇంత వివరంగా ఇంత హేతుబద్ధంగా కళ్ళతో మాచినట్లు చెబుతున్నాడేమిటి?

"కేన్సర్" గురించి ఆలోచింపజేస్తూ చెప్పాడేమిటి? క్షిపణుల వివరాలూ చెబుతున్నాడు. ఏమిటీ తమాషా?

రావుగారు వైన్, ఫ్రమేన్ సిక్సెస్ లేసవ్వుతున్న ఆ టైంలో.. అర్ధరాత్రి వేళ.. ఆ అద్దాలగదిలో రావుగారికి దగ్గరగా ప్రతిధ్వనించింది నారయ్య గొంతుక.

"ఒద్దు బాబుగారూ! పచ్చిమేత కోసం ఎవరినైనా తొక్కి వేసే పసరంలా, మనిషి మృగాలంసతో తాగుడికీ స్త్రీ వ్యసనానికీ బానిస కాకూడదు. అప్పుడిక మనిషికీ పసరానికీ తేడా ఏముంటుందో ఆలోచించండి.

గంగి గోవులాటి భార్య వుండగా.. పర స్త్రీని వాంఛించటంలో అర్థమూ పరమార్థమూ వుందా?

ఈ తాగుడు.. ఆ వెంకట్రావు లాటి వాళ్ళకే వదలండి. మీరు మనిషిగా మిగిలిపోండి!"

ఉలిక్కిపడ్డాడు రావుగారు..

నారయ్య గొంతుకా! ఈ అర్ధరాత్రి! ఈ గెస్ట్ హౌస్‌లో.. చాటుమాటు సరదాలకు నాంది పలుకు దామని ముహూర్తం నిర్ణయించుకున్నవేళ...

"ఇవి సుఖరోగాలకి దారితీస్తాయి.." మరో మారు హెచ్చరిక...

తన భ్రాంతా! ఏమో...

ఇకామూడ్ కాస్త పోయింది... కానీ తనంతగా ఎలా భ్రమ పడ్డాడో బోధ పడలేదాయన గారికి మర్నాడు కూడా.. తప్పు చేయటానికి ఏదో జంకు..

"మీ వయసు అంచనా వేసుకోండి.. ధర్మార్థ కామ మోక్షాలనబడే చతుర్విధ పురుషార్థాలలో, ధర్మానికి ప్రాధాన్యత ఇచ్చిన నరుడు శ్రీరాముడు.. దేవుడయ్యాడు. అర్థానికీ- ఐశ్వర్యానికీ ప్రాధాన్యత ఇచ్చిన వాలి సుగ్రీవులు.. ఒకన్నొకరు హింసించుకొని, వానరులుగానే మిగిలిపోయారు. మానవులుగానైనా ఎదగలేకపోయారు. కేవలం కామానికీ ప్రాధాన్యత ఇచ్చిన రావణుడి లాటి రాక్షసులు... వంశనాశనాన్ని, తమ వినాశనాన్ని కొనితెచ్చుకున్నారు. మోక్షం అంటే ఏమిటో కాదు- మనిషి జీవిత ధ్యేయం. అది సాధించే దారిలో వున్న మూడు స్టేజీలనూ చక్కగా అన్వయించుకోగలిగితే చాలు. ఆ మానవత్వం సార్థకమౌతుంది. లేనప్పుడది- దానవత్వానికీ, పసరత్వానికీ ప్రతీకగా మారుతుంది.. "ఎయిడ్స్" అనే వ్యాధికి మూలకారణం ఈ మానవుని......

వ్యభిచార మనస్తత్వమే... కాదంటారా? ఆలోచించండి... డాక్టరైనా మీ అబ్బాయిగారి నడగండి!"

రావుగారికి శరీరమంతా ముచ్చెమటలు పట్టాయి ఒక్కసారిగా.

గాలి చొరబడని అద్దాల గది... శరీరాన్ని చల్లగా, హాయిగా వుంచే ఏర్ కండిషన్డ్ గది అది. తన చాటుమాటు సరదాలు ఎవరూ చూసే అవకాశంలేని గది అది.

ఓ ఎరుద్యోగిని తన ప్రమోషన్‌కోసం, వెంకట్రావునాశ్రయించింది. ఆమెను ఏరేంజ్‌చేసి మరీ ప్రమోషన్ ఇప్పిస్తానన్నాడు తను. ఇదో కొత్త అనుభవం, అనుభూతి, వదిలి తెచ్చిన హాజం... అని పించింది. అందుకు నాందీగా ఆమెనీగదిలోకి రప్పించాడు. ఆమె వచ్చి, ఈ గదిని ఆనుకుని వున్న మరో గదిలో వుంది. ఆమె దుఃఖిస్తోందని తనకు తెలుసు! ఆమె హృదయం తనని శపిస్తోందని తనకు తెలుసు. అయినా, ఆ గిల్టీనెస్ తనలో చోటు చేసుకోకుండా, ఈ "మధువు" అనబడే మైకంలో తాను ఇలాంటి తప్పులకు నాందీ పలుక దలుచుకున్నాడీరోజు...

ఈ నారయ్య గొంతుక ఎక్కడిది? ఇంత స్పష్టంగా! కొంపదీసి వాడి దూరంలోనే ఎక్కడో దాక్కుని లేడు కదా?

వాడికి రామాయణ, భారత, భాగవతాలు ఇంత స్పష్టంగా చెప్పగల సత్తా వుందా? తన నీతి ద్వారా ఆయా పాత్రల కథలు వాడికి తెలిసివుంటే వుండవచ్చుగాక, ఇలా... చక్కని భాషలో చెప్పగలడా? పైగా "ఎయిడ్స్" గురించి చెబుతున్నాడేమిటి?

రావుగారు గందరగోళంగా రూమంతా కలయ తిరిగారు...

ఆ తిరగటంలోనే, "ఆమె" వున్న రూం తలుపు తీశారు అప్రయత్నంగా. ఆమె సుడిగాలిలా వచ్చింది. వచ్చి, కాళ్లకు చుట్టుకుపోయింది.

"బాబుగారూ! నన్ను రక్షించండి. నన్ను నాశనం చేయకండి. నా ఈ ఉద్యోగం. నా కుటుంబానికి ఆధారం. శీలం కోల్పోయి... నేను బ్రతకడం ఎందుకు? నేను మీ భార్యలాటి స్త్రీని! ఆమెకిలాటి అవమానం జరిగితే మీరు సహించగలరా? నేను మీ మాతురులాటి దాన్ని! మీ అమ్మాయిలా వూహించగలరా! నేను మీ కోడలిలాటి స్త్రీని! ఆ బిడ్డలిలా గొంతుక కోయగలరా!

ఒక్కసారి ఆలోచించండి..."

రావుగారి మత్తు వదిలిపోయింది.

ఆమె చేతులు తన కాళ్ల మధ్యోగా... సీత చేతులలా, ప్రహ్లాద చేతులలా, ఎంత చేతులలా వున్నట్లు లోచాయి... ఒకనాడు రాజారావు సీతని-మరెందరో స్త్రీలని సీచపు మాపులు చూస్తున్నాడని... తాను లోలోపల వుడికిపోయిన దృశ్యాలు కనిపించాయి... తన ఇంట్లో, చెంగుచెంగున దూకుతూ, తన బిడ్డలా పెరిగిన ఎంత గుర్తొచ్చింది.. ఆయనగారు మెల్లిగా ఆమెని లేవదీశారు.

"పద... కింద కారుంది. పద వెళదాం... మీ ఇంటి దగ్గర దిగబెడతాను. నువ్వు నాకు ఎప్పుడూ గుర్తుంటావు. నీకు ప్రమోషన్ త్వరలోనే వచ్చేలా చూస్తాను. మరెవ్వరి దగ్గరకూ ఇలా నమ్మి వెళ్లకు. పదపోదాం!"

ఆయనగారు చెమటపట్టిన షర్టుతో, అలా కారు దగ్గరికామెను వెంటబెట్టుకు రావడం, కారులో స్వయంగా పిలుచుకు వెళ్లడం చూస్తున్న వెంకట్రావు... షాక్ తిన్నాడు.

"పిరికి గొడ్డులా... అలా వెళ్లాడేమిటీయన గారు? గోల్డెన్ అపర్చ్యూనిటీ వదులుకున్నాడు ఖర్మ! ఏదో గిల్టీనెస్ ఫీలయ్యాడు కాబోలు! ఈ వయస్సు మళ్లిన వరుకులతో వచ్చిన గొడవే ఇది.

కానీయ్! ఇదేం శాశ్వత విరక్తి కాదుకదా? స్మశాన వైరాగ్యం, ప్రసూతి వైరాగ్యంలాటివి... అవెంతసేపు నిలుస్తాయి? మరో అవకాశం రాక పోతుందా?" అనుకున్నాడు లోలోపల.

గ్రామంలో కృష్ణమూర్తిగారి కొట్టాంలో జాగ్రత, సుషుప్తావస్థల మధ్యలో కొట్టుమిట్టాడుతూ, ఈ పై దృశ్యానికి ప్రయోక్తగా మారి వుండిన నారయ్య... గుండె నిండుగా గాలి పీల్చుకున్నాడు... "హమ్మయ్య! ఓ అమాయక పసరం పులివాత పడలేదు. ఓ కూర్రమృగం తాత్కాలికంగా పెదబాబుగారి హృదయంలోనుంచి పరుగు తీసింది... అంతేచాలు!" అందతగాడి హృదయం. మరుక్షణం అతగాడికి మంచి నిద్ర పట్టింది... తన

ఒళ్ళప్పగిస్తే... అదృశ్యమై-మాయమాయి వచ్చి వసరం రాపి నారయ్య గురకలు కొడుతూ నిద్రపోతున్నాడు.

●●●

"ఎయిడ్స్" వ్యాధి గురించి పరిశోధనలు దేశదేశాల్లోనూ ఎక్కువైపోయాయి. ఆ వ్యాధి లక్షణాలను గురించి, ఆ వ్యాధి నిరోధాన్ని గురించి ప్రముఖ సైంటిస్ట్‌లు తమ తమ అమూల్యాభిప్రాయాలను వెల్లడిస్తున్నారు. అవన్నీ ప్రముఖ ఇంగ్లీషు దిన, వార, పక్ష, మాస పత్రికలన్నింటిల్లోనూ వెలువడుతున్నాయి. డాక్టర్లందరూ ఈ కొత్త జబ్బు పట్ల ఆసక్తి చూపుతున్నారు. సంపన్న దేశాల్లో అయితే ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులని అస్పృశ్యులలా చూసే పరిస్థితి ఏర్పడింది.

ఆరోజు కృష్ణమూర్తిగారింటికి వచ్చాడు ప్రహ్లాద. పెద్దల మధ్య విభేదాలున్నా, రావుగారు మూర్ఖంగా లత విషయంలో మాట్లాడినా, కృష్ణమూర్తి మాత్రం, ప్రహ్లాదను ఎప్పటికీ ఒకేలా చూస్తున్నాడు. ఓసారి ఈ విషయంలోనూ రావుగారు కృష్ణమూర్తిని మందలిస్తూ మాట్లాడాడు. "ఎలాగోలా ఇల్లరికంగా చేసుకోవడానికేదో ఎత్తుతే!" అంటూ. అందుకు కృష్ణమూర్తి కోప్పడలేదు సరికదా, నవ్వుతూ ఇలా అన్నాడు. "ఎలాగోలా అల్లుణ్ణి చేసుకోవాల్సిన అవసరం నాకు లేదు. మా సత్యమ్మక్క కొడుకుగా, ప్రహ్లాదనాకు మేనల్లుడి వరసే అనుకుంటాను. ప్రపంచంలో ప్రతివాళ్ళకీ మేనల్లుళ్ళుంటారు. వాళ్ళందరూ తమ కూతుళ్ళకి మొగుళ్ళని భావించరేమో! వరసలేవైనా మనుషుల మనసులు పనరాలకు అంటకాలం కాసంతవరకూ, అన్ని వరసల్లోనూ పవిత్రత నిండివుంటుంది!" అని.

లత డాక్టర్ కోర్సులో చేరాక, ప్రహ్లాద, లత సెలవులకు వచ్చినప్పుడల్లా, ఊరందరికీ, ఏందలు వేసే అవకాశం ఇవ్వకుండా, కృష్ణమూర్తిగారింటికే వెళ్ళి వస్తున్నాడు. లతతో డాక్టర్ కోర్సుకు సంబంధించిన విషయాలు మాట్లాడుతూనే వుంటాడు. తన తండ్రిని లాంఛనంగా ఒప్పించి, లతని వివాహమాడాలని ప్రహ్లాద ఉద్దేశం.

ఈరోజు అలాగే వచ్చాడు. లత కోసం.

లత, కృష్ణమూర్తి, రాజ్యలక్ష్మి, నారయ్యలు, ప్రశాంతిగా వరండాలో కూర్చుని వున్నారు. ప్రహ్లాదను సాదరంగా ఆహ్వానించాడు కృష్ణమూర్తి.

నారయ్యకీ మధ్య ఆరోగ్యం ఎందుకో అంతగా బాగుండటం లేదు. ఎక్కువగా దగ్గు, ఆయాసం వస్తోంది రాత్రివేళల్లో. అవి ఆపుకోవటానికి చుట్టలూ ఎక్కువగానే కాలుస్తున్నాడు. ప్రహ్లాద నారయ్యకు మందులిస్తానంటే, నారయ్య ఒప్పుకోలేదు.

"మరీ ఎక్కువగా వున్నప్పుడు, ఓ మాత్రో, కాస్తంత మందో వేసుకోవచ్చుగాని, బాబూ, అస్తమానూ శరీరాన్ని మందులకు అలవాటు చేస్తే, ఇక మందులు పట్టని పరిస్థితి వస్తుంది" అంటుంటాడు. కృష్ణమూర్తి, రాజ్యలక్ష్మి, లత, ప్రహ్లాద, రావుగారు, సీతమ్మ, వగైరాలెవ్వరి ముందూ, అతగాడు చుట్ట తాగడు. వాటుగా వెళ్ళి కూర్చుంటాడు. ఈరోజూ అలాగే, గోడవాటుగా కూర్చుని చుట్ట పీలుస్తూ, ఒకానొక దివ్యానుభూతిలో మునిగిపోయి వున్నాడు. చుట్టతాలూకు సన్నని పొగా, పొగాకు కాలుతున్న వాసనా అలుముకున్నాయి అక్కడంతా. అందరికీ ఇది అలవాటే గనక, ఎవరూ ఒద్దనలేదు.

"లతా! ఓ ప్రకటన వచ్చింది పేపర్లో. నేను అప్లై చేద్దామనుకుంటున్నాను" అన్నాడు ప్రహ్లాద నాందిగా.

"ఏమని?" కుతూహలంగా అడిగారు లత, కృష్ణమూర్తి ఒకేసారి.

"ఎయిడ్స్" వ్యాధి నిరోధించటానికి జరుగుతున్న పరిశోధనలో ఒక్కో దేశం నుంచి నలుగురు డాక్టర్లను ఎంపిక చేసి అమెరికా పంపిస్తారట. ప్రపంచ ఆరోగ్య సంస్థ తరపున ఈ డాక్టర్ల బృందం, సైంటిస్టుల బృందం ఎయిడ్స్ వ్యాధికి ముందుగా చికిత్స, ఆ తర్వాత నిరోధం పరిశోధించి కనుక్కుంటారట. యువ డాక్టర్లకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. అమెరికాలోనూ, బ్రిటన్‌లోనూ ఈ పరిశోధనలు జరుగుతాయి. అవసరాన్నిబట్టి మరి కొందరు డాక్టర్లను కూడా ముందుముందు తీసుకుంటారట. నేనూ అప్లై చేద్దామనుకుంటున్నాను. పరిశోధనకు కనీసం ఓ సంవత్సరం పట్టవచ్చునట. అందాకా తప్పని సరిగా వాళ్ళు నిర్ణయించిన ప్రదేశంలో వుండి పరిశోధనకు సహకరిస్తామని బాండ్ రాసివ్వవల్సి వుంటుంది" అన్నాడు.

"అలా అయితే మన పెళ్ళి?" అంటూ నాలుక్కరుచుకుంది లత.

కృష్ణమూర్తి, రాజ్యలక్ష్మి కోపంగా చూశారు కూతురి వేపు.

"రావు అన్నయ్యగారు నిన్ను తన కోడలిగా చేసుకోనని చెప్పారు గదా... నీకింకా ఈ ఆలోచన పోలేదా? ఈ సంవత్సరం ఆఖరుకల్లా నీకు మేం పెళ్ళి చేసేస్తాం!" అంది రాజ్యలక్ష్మి కోపంగా. లత ఏదో చెప్పబోయేలోగా ప్రహ్లాద పకపక నవ్వి "అత్తా! ఎందుకలా కోప్పడతావు. మా నాన్న అంగీకరించడం అంగీకరించకపోవడం... మీరిష్టపడటం...పడకపోవడం, అన్న స్టేజీలు దాటిపోయాం. ఇప్పుడు నేను, లత మేజర్లం, డాక్టర్లం, మానసికంగా మేమెప్పుడో పెళ్ళాడాం. మీ పెద్దల కోసం చేసుకునే పెళ్ళి, అతి త్వరలో జరుగుతుంది. నా ఈ పరిశోధన ముగించుకు వచ్చాక, బహిరంగంగా పెళ్ళి చేసుకుంటాం. లేదూ. మీరలా మరో మనువు లతకు చూస్తామంటే ఈ క్షణంలోనే తాళి కట్టేస్తాను" అన్నాడు.

కృష్ణమూర్తి, రాజ్యలక్ష్మి ఇద్దరూ నిర్ఘాంతపోయారు క్షణకాలం.

"మేమేదో నీ కోసం ఎరవేసి, ఇలా చేశామని... మీ నాన్నగారు..." కృష్ణమూర్తి ముందుగా తేరుకుని అన్నాడు.

"అనుకుంటారా? అంటారా! అననీండి... అనుకోనీండి. మీ అమ్మ అనదు. నేననను. సరా? ఏం లతా! అప్లై చేయనా?" అన్నాడు ప్రహ్లాద లత అభిప్రాయం కోసం ఆమె వేపు తిరిగి.

'తప్పకుండా" అంది లత. ఈలోగా మీ హాస్పిటల్, మా హాస్పిటల్ నేనే చూసుకుంటాను. విష్ యూ ఆల్ సక్సెస్!" అంది మళ్ళీ.

వాళ్ళ సంభాషణని వింటున్నాడో, లేదో తెలీదు నారయ్య, ఒక్కసారిగా ఇవతలికి దూసుకు వచ్చాడు. అతగాడి కళ్ళు దివ్యతేజస్సుతో మెరుస్తున్నాయి. ఇందాకా తమకు పరిచయంవున్న నారయ్యను గాక, మరెవ్వరో కొత్త వ్యక్తిని చూసినట్టు, ఆశ్చర్యంగా చూశారా నలుగురూ నారయ్యకేసి.

"తప్పకుండా చినబాబూ! నువ్వా వ్యాధికి చికిత్స, నిరోధము పరిశోధించి మరీ రావాలి. "ఎయిడ్స్" ఈ తరానికి భగవంతుడిచ్చిన శాపం! ఎయిడ్స్ విదేశీ పట్టణాల్లోనే కాదు బాబూ! మన పల్లెల్లోనూ అంతర్గతంగా వ్యాపించివుంది గమనిస్తే" అన్నాడు అక్కడే బాసింపట్టు వేసుక్కూర్చుంటూ. అతగాడి కళ్ళు అర్ధనిమీలితాలయ్యాయి.

రాజ్యలక్ష్మి, లత, ప్రహ్లాద నిర్ఘాంతపోయారు. నారయ్య భాష, మనిషి మారు వాలకాలు అంతుబట్టలేదు. కృష్ణమూర్తి మాత్రం ఏమీ మాట్లాడవద్దన్నట్టు మిగతా ముగ్గురికీ సైగ చేశాడు. చిత్తరువుల్లా కూర్చున్నారంతా. నారయ్య గొంతుక ఖంగుమంటోంది.

"మనిషిలో సుఖలాలసత, కామవాంఛ అపరిమితమై హద్దులు దాటినప్పుడు, పశుత్వం, మృగత్వం, దానవత్వం మానవుడిలో పెద్ద ఎత్తున విజృంభించినప్పుడు, ప్రకృతి, దైవం నిస్సహాయంగా కొంత కాలం చూస్తుండిపోయి, ఆ తర్వాత ఇలాటి ప్రళయాన్నేదో సృష్టిస్తారు!

పురాణకాలంలో సత్యవతి కొడుకు విచిత్రవీర్యుడనే వాడు, విపరీతమైన కామదాహంతో, స్త్రీలోలత్వంతో వివాహానికి ముందే... "ఓజోక్షయ" అనే వ్యాధితో బాధపడినట్టు వుంది. అదే ఈనాటి "ఎయిడ్స్" అనవచ్చేమో! వివాహమై సంతానోత్పత్తి కతగాడు అనర్హుడై, మరణించగా, సత్యవతి కోరిక మేరకు "దేవర న్యాయం" ప్రకారం వ్యాసుడు విచిత్రవీర్యుడి భార్యలకు పుత్రభిక్ష పెట్టాడు. ఆ పుత్రులే ధృతరాష్ట్ర, పాండురాజులు... భారత కథంతా వాళ్ళ బిడ్డలకు సంబంధించినదే.

అలాగే చరిత్రల్లో, పురాణాల్లో అతి కాముకులుగా వర్ణింపబడిన రాజులలో దశరథుడూ ఒకడు. మూడువందల యాభైమంది భార్యలున్నారా రాజుకు! ఆయన కొడుకు శ్రీరాముడు, ఏకపత్నీవ్రతాన్ని ప్రవేశపెట్టి... మానవజాతికో కొత్త సంస్కారాన్ని రూపొందించాడు. బహు భార్యాత్వం, వ్యభిచారంలాటి అధర్మ వర్తనలను అరికట్టి, దేవుడైనాడు.

నవాబులలో ఎందరో సుఖవ్యాధులతో మరణించిన వారే! ఈనాడు మన ప్రపంచమూ "ఎయిడ్స్" వుందని కనుగొనడంతో, బ్రిటన్, అమెరికాలాటి సంపన్నదేశాలు తలలు పట్టుకుంటున్నాయి... నిన్న మొన్నటి "రజనీష్ యోగి" శిష్యులలో ఎందరికో ఎయిడ్స్ సోకింది! బాబూ! హద్దులేని పశుకామానికి... ఇది సరైన శిక్ష కాదంటావా?" నారయ్య క్షణకాలం ఆగాడు. అతగాడు ఒకానొక సమాధి స్థితిలో వున్నాడు. శ్రోతలు కొయ్యబొమ్మల్లా మారివున్నారు... కృష్ణమూర్తి సైగను అర్థం చేసుకోలేని రాజ్యలక్ష్మి గబుక్కున అంది "అసలీ ఎయిడ్స్ ఎలా వచ్చింది?"

కృష్ణమూర్తి వురిమి చూశాడామెవైపు. నారయ్యలోని ఒకానొక అద్భుత శక్తిని కళ్ళారా చూస్తూ, చెవులారా వినే మహత్తర అవకాశంలో ఇలా రాజ్యలక్ష్మి అమాయకంగా అడ్డుపడటం ఇష్టంలేదతగాడికి. రాజ్యలక్ష్మి మాట గ్రహించుకుంది.

నారయ్య ఏమీ వినే స్థితిలో లేడు. అతగాడీ ప్రపంచానికి సంబంధించిన వాడిగా లేడు.

"హైతీ ఐలండ్"లోని గ్రీన్ మంకీస్... ఆకుపచ్చరంగు గలిగిన అరుదైన కోతులు... వాటి ద్వారా ఈ ఎయిడ్స్ వచ్చిందని శాస్త్రజ్ఞుల నమ్మకం... ఆ కోతుల గీరటంవల్ల వచ్చిందంటారు! విదేశీ విలాస యాత్రికులు, ఆ ద్వీపానికి వెళ్ళినప్పుడు, ఆ కోతులు ప్రమాదవశాత్తూ మీద పడి గీరటమో! పరాచికానికి గీరటమో చేయగా వచ్చిందీ "వైరస్" అంటారు శాస్త్రజ్ఞులు... "నారయ్య పకపక నవ్వాడు" అలాకాదు... అలాకాదు... మానవుడిలో దానవి జంతులక్షణం, కళ్ళు పొరలు కమ్మే కామం నశించిన వివక్షణా జ్ఞానంతో... కొందరు విదేశీయ స్త్రీ పురుషులు తమ పెంపుడు జంతువులైన కుక్కలు, కోతులు, విరుతపులులు వగైరాలతో సంపర్కాన్ని, సంభోగాన్ని సాగిస్తారు..."

ప్రహ్లాద మెదడులో విశ్వనాథ సత్యనారాయణ కవి వ్రాసిన "పురాణ వైర గ్రంథమాల"లో 'పులిముగ్గు" అనే నవల మెదిలింది. అందులోని కథానాయకుడైన మహారాజుకు, తను ఒక ఆడపులితో సంభోగించాలని వెర్రికోరిక కలుగుతుంది. అది తీవ్రతరమై, తన మహారాణిని ఆడపులిగా మార్చే

ప్రక్రియకు ఓ సాధువును ఆశ్రయిస్తాడు. ఈ పుస్తకాలన్నీ కృష్ణమూర్తిగారి హోం లైబ్రేరీలోనూ, తన తల్లి దాచుకున్న పుస్తకాలలోనూ వున్నాయి.

'ఆ అత్యాశే... ఆ జంతు లక్షణమే ప్రకోపించి, కొందరు విదేశీ విలాస యాత్రికులు, ఆ హైతీ ఐలండ్‌లోని గ్రీన్ మంకీస్‌తో సంబంధాలు కొనసాగించి వుంటారు. అపరిశుభ్రత, అసంబద్ధ కలయిక, వేరువేరు జాతుల రక్తకణాల కలయిక, మానవ జంతు శరీరాల్లోని జబ్బుల, సుఖవ్యాధుల తాలూకు పరస్పర మార్పిడి... ఆ వ్యక్తులలో ఈ భయంకర వ్యాధి "వైరస్"ను ప్రవేశపెట్టింది. ఇది నగ్నసత్యం.

అలాటి మదమెక్కి యువతీ యువకులలోనే "హోమోసెక్స్" కూడా ఒక విలాస కార్యక్రమంగా మారింది. అక్కడా ఈ "వైరస్" విజృంభించింది.

ఇక బాహ్యానికి తాము జితేంద్రియులుగా వలామణీ అవుతూ, మానసికంగా కామవాంఛతో సతమతమౌతూ, తమని తాము ఆత్మవంచనకు పరవంచనకు గురి చేసుకునే కొందరు మతాధిపతులు, పీఠాధిపతులు, యోగులు, బాబాలు... "వేదాంతం" ఆధ్యాత్మిక పేర్లతో లోలోపల జరిపే విచ్చలవిడి శృంగారంలో సుఖవ్యాధుల పరమాంకంగా, వారికి భగవంతుడు బహిరంగంగా విధించిన శిక్షకు ప్రతిబింబంగా "ఎయిడ్స్" రూపొందింది.

"వినబాబూ!" నారయ్య కంఠస్వరం ఆర్ద్రంగా పలికింది. ప్రహ్లాద త్రుళ్లిపడ్డట్లు చూశాడు. అది నారయ్య గొంతు కానేకాదు. ఏదో దివ్యవాణి పిలుపు.

"మీరంతా రోజూ పేపర్లు చదువుతున్నారు... పేపర్లలో కొన్ని భయంకర వార్తలుంటాయి. ఇలా చదివి, అలా మరచిపోతారు... కానీ ఆ వార్తలలాటి సంఘటనలెన్నో వందలు, వేలు, జరిగిపోగా, పేపరులోకి వచ్చేది ఒకానొక వార్త మాత్రమే!

యాభై ఏళ్ల కాలేజీ ప్రిన్సిపాల్ ఒకాయన, తన దగ్గర పనిచేసే పది పన్నెండేళ్ల కుర్రాడిని, కామపరంగా వేధించే సంఘటనని మానవ జాతి ఏ దృష్టితో చూస్తోంది? మనిషికీ, మృగానికీ తేడా వుందా? పద్నాలుగేళ్ళలోపు వయసు ఆడ, మగ పిల్లల శృంగారాన్ని దృశ్య రూపంగా మలచే సినిమా నిర్మాతలు, బ్లూఫిల్మ్స్ నిర్మాతలు...లో అంతర్గతంగా వున్నదేమిటి? మృగత్వం కాదా? రాక్షసత్వం కాదా? ఓ జాతి జాతినే "కామం" తప్ప మరో ధ్యేయం లేదు. మానవ వస్త్ర లోపే దుర్మార్గపు బాటలోకి నెట్టి వేస్తున్న ఈ ప్రయత్నాలన్నీ ఏమిటి? వీటికి శిక్ష ఏమిటి? అదే "ఎయిడ్స్".

మూగ జీవాల రోదన, ప్రకృతి రోదన... ఎన్ని హోయల రోదన. మనిషిలో హద్దుమీరిన కామ భోగలాలసత అన్నిటికీ శిక్షగా మానవజాతి మీదకు భగవంతుడు విసిరిన శిక్షా శాపమే ఈ ఎయిడ్స్.

ఆ! ఏం చెప్పాను? గ్రీన్ మంకీస్ ద్వారా వచ్చిందని చెప్పబడుతున్న ఈ ఎయిడ్స్, హైతీ ఐలండ్ వాతావరణంలోనయితే నిరపాయకరమైనదనీ, అక్కడి స్త్రీలతో సంబంధాలు పెట్టుకు తిరిగి వచ్చిన పురుషులలో, తమ తమ దేశాలకు రాగానే, ఈ వాతావరణ మార్పుకి అది విజృంభిస్తుందనీ శాస్త్ర పరిశోధన చెబుతోంది.

ఎప్పుడో శ్రీరాముడు చెప్పిన ఏకపత్నీ వ్రతం ఒక్కటే... ఇక ముందు తరాలకి "ఎయిడ్స్" రాకుండా వుండగల "రెమెడీ"! అంటున్నారు విదేశీయులిప్పుడు." నారయ్య పకపక నవ్వాడు. మరుక్షణం మళ్లీ తన వ్యాఖ్యానంలో మునిగిపోయాడు.

"మానవ రక్తకణాలలో టి.4 $(T\ 4)$" లింఫోసెట్స్ వ్యాధి నిరోధక శక్తి కలిగి వుంటాయి కదా డాక్టరు బాబూ? వ్యాధి నిరోధక శక్తి కోసం యాంటీ బాడీస్ ప్రొడ్యూస్ చేస్తాయి...

ఎయిడ్స్ వైరస్ వేరుగా టి.4 $(T\ 4)$ లింఫోసైట్స్‌ను "ఎటాక్" చేసి... యాంటీబాడీస్ ప్రొడ్యూస్ చేయకుండా నిరోధిస్తుంది... ఓ టి సెల్‌ను నాశనం చేసి మరో సెల్, ఇలా శరీరమంతా వ్యాపించి, శరీరంలోని వ్యాధి నిరోధక శక్తిని చంపివేసి, శరీరాన్ని నిర్వీర్యం చేసి వేస్తుంది. అలాటి వ్యక్తికి కాస్తంత 'జలుబు' కొద్దిపాటి 'జ్వరం' అయినా చాలు, ప్రాణం తీయడానికి. 'రాక్ హడ్సన్' అనే సినీ నటుడికీవ్యాధి అని తెలిశాకే, దీనికెంత ప్రాముఖ్యం, ప్రాధాన్యత వచ్చేశాయి కదా వినబాబూ! ఇది అంటువ్యాధి అనే భమే కానీ, అంటువ్యాధి కానేకాదు!"

"అమెరికా వగైరా సంపన్న దేశాలకు, క్యాన్సర్ ఆపరేషన్స్ కోసమో, లేక "కిడ్నీ" మార్పిడి కోసమో, గుండె జబ్బుల తాలూకు, గుండె ఆపరేషన్ కోసమో. సంపన్నులెందరో, వివిధ దేశాల నుంచి వెళ్తుంటారు కదా? ఆ ఆపరేషన్స్ సందర్భంగా, ఆయా రోగులకు ఒక్కోసారి రక్తం ఎక్కించవలసి వస్తుంటుంది. అలా రక్తం ఎక్కించేటప్పుడు, ఆ రక్తం, ఆ రోగి రక్తం గ్రూపుది అవునా? కాదా? అని డాక్టర్లు చూసేవారే తప్ప, ఆ రక్తంలో "ఎయిడ్స్" వైరస్ వుందా? లేదా? అని పరిశీలించే వారుకాదు ఇందాకా! అలా రక్త మార్పిడి జరిగిన కొందరు రోగులలో ఆ రక్తంతోబాటు ఎయిడ్స్ వైరస్ కూడా వచ్చి చేరింది శరీరంలో. ఇలా ఈ కారణం వల్ల కూడా ఎయిడ్స్ దేశదేశాలకీ పాకిపోయింది.

రక్తహీనత, బుద్ధి మాంద్యం, మతి మరుపు, శరీరమంతా అంతుపట్టని బాధ, వ్యాధి లక్షణాలుగా వచ్చి, మానవ శరీర కేంద్ర నాడీ మండలాన్ని ఆక్రమించుకుంటుందీ వ్యాధి కొన్ని సందర్భాలలో.

ఇప్పుడు బ్లడ్ బ్యాంకులకు బ్లడ్ సేకరించే ముందు, ఆ వ్యక్తుల రక్తంలో "ఎయిడ్స్" వ్యాధి లక్షణాలున్నాయా? లేదా అని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు డాక్టర్లు.

కానీ వినబాబూ! ఈ పరికే జరగవల్సిన అపకారం జరిగిపోయింది మానవజాతికీవ్యాధి వల్ల!

ప్రహ్లాద్, లత నివ్వెరపోయి ఉన్నారు. వాళ్లకిదంతా అయోమయంగా వుంది. రాజ్యలక్ష్మికీ మతిపోతోంది. అరవాలనిపిస్తోంది. ఏడవాలనిపిస్తోంది ఆమెకి. కృష్ణమూర్తి భయానికే ఆమె అవి ఏమీ చేయలేక మౌనంగా కూర్చుని వుంది. కృష్ణమూర్తి ఒక్కడే నారయ్యలోని దివ్యత్వానికి జోహారు అంటున్నాడు. బైక్యంలో కంప్యూటర్ మించిన జ్ఞానం, ఒక 'శకుంతల' బొమ్మిదేళ్ల వయసులోనే భరతనాట్యం క్షుణ్ణంగా చేయగల కొందరు 'బేబీ' ప్రతిభ, పదేళ్లలోపు అద్భుతగానం, మాండలిక వాద్యం, వీణ వగైరాలలో నిష్ణాతులైపోయే కొందరు బాల కళాకారుల దివ్యత్వం.. గుర్తు కొస్తున్నాయి. అవన్నీ జన్మజన్మల సంస్కారాలు, దివ్యవరాల ప్రభావాలు, నారయ్యకీ.. అలాటిదేదో వచ్చింది.. తామెవాడు గుర్తిస్తున్నారు. బహుశా సీతమ్మక్కకీ తెలిసివుండవచ్చు. అయితే నారయ్యని కన్నబిడ్డలా కడుపులో పెట్టుకోగల తల్లి ఆమె! తామూ ఆ పనే చెయ్యాలి. నారయ్యలోని ఈ శక్తిని తామే గుప్తంగా వుంచాలి.

'వినబాబూ! విదేశీయులు బాహాటంగా స్త్రీ పురుషులు ముద్దెట్టుకుంటారు. అదో రతిమైన జంతు లక్షణం.. గేదెలు,దున్నపోతులు.. పశువులు బాహాటంగాఒకదాన్నొకటి 'మూ' మూసుకుంటాయి గమనించు. ఆ లక్షణాన్ని మనిషి స్వంతం చేసుకున్నాడు నాగరికత పేరుతో! చాలా పళ్ల జబ్బులు 'ఆముద్దులతో' వస్తున్నాయన్నారు శాస్త్రజ్ఞులు! నిజమే! ఇప్పుడీ 'ఎయిడ్స్' కూడా పరస్పర సన్నిహిత 'శ్వాస' (బ్రీత్), ముద్దుల ద్వారా ఒకరి నుంచి ఒకరికి అలాగే వచ్చే అవకాశముంది. ఫ్రాన్స్ లోని 'సుసేతపాంమస్' అనే ఆవిడ చాలా పరిశోధన జరిపారు ఎయిడ్స్ మీద. ఒక్కమాటలో చెప్పాలంటే! కంట్రోల్ లేని సెక్స్, దొంగ బాబాలు,దొంగ యోగుల మితిమీరిన కామకలాపాలు, [illegible] విదేశాలలో వ్యభిచారిణులు రోగ భూయిష్ట 'సెక్స్' విశృంఖలత, దానిని ప్రోత్సహిస్తున్న నాగరికత అనే ముసుగులోని అనాగరిక పశుత్వం...మనిషిలోని హింసాత్మక ప్రవృత్తి అన్నీ కారణాలే.

'అబార్షన్స్,' అంటే గర్భస్రావాలు చేస్తూ 'ఫీటల్ టిష్యూ' మరొకరికి మార్చటం లాటి భయంకర ప్రయోగాలు, మనిషిలోని ప్రధాన టిష్యూలను మార్పిడి చేయటం, లాటి హింసాత్మక పైశాచిక ప్రయోగాలు... అణుబాంబుల తయారీ, ప్రయోగాలు.. జాత, భాషా ప్రాంత, విభేదాల కారణ హోమాలు ఇవన్నీ మానవ జాతి మేధకు పట్టిన గ్రహాలుబాబూ! ఈ గ్రహాలకు శిక్ష ఈ ఎయిడ్స్ ! మరో భయంకర వ్యాధి...'నారయ్య వాక్ప్రవాహం ఆగింది క్షణకాలం.. నింపాదిగా అన్నాడు మళ్లీ...

వినబాబు!నువ్వెళ్లిరా! ఆ ప్రయోగాలలో పా

# ఒకసారి వీరిలా అన్నారు!

మేధావులలో చాలామంది సమకాలీన బకాసురులతో రాజీపడతారు. వారు రాజీలోపనులు వారిది 'మేతావి' వర్గం. కంచం మంచం వరకే వారి బతుకుల పరుగులు. వారెప్పుడు గెలిచినోని బాబతుగాళ్లు. ఓడినవానితో జల సూతకాలు రద్దుచేసుకుంటారు. మజాగా కాలం గడుపుతారు. ప్రజానీకం అగచాట్లనువారు గుర్తించరు. తమ హాయి జీవనమే వారి లక్ష్యం.

—కాళోజీ

ఈనాటి కవిత సామాజికమవుతూ రాజకీయ మౌతుంది. రాజకీయమౌతూ సామాజిక మౌతుంది. ఈనాటి కవిత అనేకానేక సంఘటనల్ని పైపైన స్పృశించటం కాక, వ్యాఖ్యానించటం కాక పీల్చటం కాక, సంఘటనల సారాన్ని సేకరించి సంక్షిప్తీకరించి ఒక విశ్లేషణని ఒకవివేచనని ఒక దృక్పథాన్ని ఉద్వేగభరితం చేసిఒకవాతావరణాన్ని కల్పించి నిమగ్నంచేసి వెళుతుంది. ఒక *Particularity* నుంచి ఒక *Generality* నీ ఒక *Universality* ని ద్యోతకం చేస్తుంది.

—శివారెడ్డి

చూపె తిరిగిరా! ఓ డాక్టరుగా నీవంతు కృషి నువ్వు చెయ్యి, ఎయిడ్స్‌కి అతిత్వరలో మందు కనుక్కుంటాడు మానవుడు.. ఆ పేరుతో, ఆ వఖ్యాతి లోనువ్వు నీవాటా సాధించుకో.. మన పల్లె ప్రాంతాంలో ఈ పొగాకునాగరికత వెదజల్లిన కాలుష్యంలో...'ఎయిడ్స్' అనే పేరుతో తెలియక, సుఖరోగాలకు ఎందరో స్త్రీ పురుషులు బలై పోతున్నారో గమనించు బాబూ! వీళ్ల నిరక్షరాస్యులు.. అజ్ఞానులు. దరిద్రులు, ఓ జబ్బుకి మందు వేసుకోవాలనే తత్వంగానీ, దానిని గాలిగానో, దెయ్యంగానో, చేతబడిగానో భావించే అజ్ఞానులు..వీళ్లని ఉద్ధరించు..రాబోయే తరాన్ని రక్షించు.

ఏ విస్ఫోటనమో జరిగి తిరిగీ మానవజాతి, క్రిమి కీటక పశు, వానర పరిణామ దశనుండీ మానవులుగా ఉద్భవించే సమయం చాలా త్వరలో వుంది బాబూ!

ప్రపంచ నాగరికత గతవందేళ్లలో కోటిరెట్లు పెరిగింది. మనిషి మేధ వైజ్ఞానిక పరంగా పెరిగింది. అతగాడు అందుకోలేని హద్దులంటూ లేవిప్పుడు.

కానీ, ఆ మేధలోనే అతి కాముకత్వం, హింసాతత్వం, పశుత్వం, దానవత్వం చోటు చేసుకుని, మరల.. అధః పాతాళానికి త్రొక్కి వేస్తున్నాయి అతగాడిని...

నువ్వు అతమ్మ ఈ ప్రాంతానికి మానవ సేవ చెయ్యాలి.. అదే మీ ఇరువురి జీవిత ధ్యేయం కావాలి.. నువ్వెళ్లిరా! తప్పక వెళ్లిరా నాయ్యా

శోషకొట్టిన వాడిలా పడిపోయాడు.

శ్రోతలు నయుగురూ అతగాడిని కదప లేదు.. అలా ఎంతసేపు పడివున్నాడో.. కృష్ణమూర్తి కొట్టాంలోని ఎద్దు రంకెవేయడంతో జూలు విదిల్చుకున్నట్లు.. త్రుళ్లిపడిలేచి కూర్చున్నాడు నాయ్య ...'ఎర్రెద్దుకు మరికాస్త పచ్చిగడ్డి వెయ్యాలి. అది కడుపునిండక పోతే, కోపమొచ్చి, నామీద కేకలేస్తాది. పిచ్చి పసరాలు.. నోరా? వాయా? నాటి ఆకలి, కేకలూ మనమే చూడాలి...' అంటూ ఎద్దుల కొట్టంకేసి పరుగెత్తాడు... ప్రహ్లాద ఇంటికి వచ్చాడు.. మరో నెలలో అతగాడు అమెరికాలోని శాస్త్రజ్ఞుల బృందంతో లాస్‌ఏంజల్స్ ప్రయోగశాలలో 'ఎయిడ్స్' మీద జరుగుతున్న పరిశోధనలో మునిపోయాడు. దేశ విదేశాల డాక్టర్లెందరితోనో పరిచయాలు ఏర్పడ్డాయతగాడికి.

ప్రహ్లాద అమెరికా వెళుతున్నట్లు తెలుసుకుని రావుగారు చాలా సంతోషించారు. తను మినిష్టరయ్యాక, తన ఏకైక పుత్రుడికి పాతిక లక్షల పైగా కట్నం, రెండు వందల తులాల బంగారం, కారు, బంగళా వగైరాలన్నీ ఇచ్చి పిల్లనిస్తామంటూ ఎందరో గొప్ప గొప్ప వాళ్లు రావటం మొదలెట్టారు. ఇక ఇప్పుడు ప్రహ్లాద అమెరికా వెళుతున్నాడు. కోటీశ్వరులైన బిజినెస్ మేగ్నెట్స్. ప్రహ్లాదను అమెరికాలోనే సెటిల్ అయ్యేట్లు చూస్తామనీ, అందుకు అవసరమయ్యే హంగులన్నీ, తమ పిల్లతో బాటు అమరుస్తామనీ ముందుకు వస్తున్నారు. ఆ కోటీశ్వరుల అమ్మాయిలను కూడా చూచివచ్చారురావుగారు.వాళ్లంతా చదువు, అందం సర్వనాలిటీ వున్న అమ్మాయిలే. ప్రహ్లాదను ఒప్పించి, వారిలో ఎవరినో ఒకరిని కోడలిగా చేసుకోవాలని ఉబలాట పడుతున్నారాయనగారు.

మరో వేపు వెంకటావు మెల్లిగా ఓ బుల్లి మినిష్టరు పదవి పొందాడు రావుగారిసాయంతో. ఆకాస్తంత పదవితో అతగాడు రాష్ట్ర ముఖ్యమంత్రికి అస్తమానూ 'కాకా' పడుతూ, ఆయన గారిని అత్యంత సన్నిహితుడుగా మారిపోయాడు. తన వాక్చాతుర్యంతో! తరుచూ రావుగారికి సలహాల మీద సలహాలు గుప్పిస్తున్నాడు.

'రావుగారూ! ఏవో పిచ్చి సెంటిమెంట్స్ పెట్టుకుని, ఆ రాత్రి, అనాఘ్రాణిత పుష్పం లాటి ఆ అమ్మాయిని ఏమీ అనుభవించకుండానే, వదిలిపెట్టి, స్వయంగా కారులో వెళ్లి దిగబెట్టి వచ్చావు. మళ్లీ అలాటి అవకాశం ఇప్పట్లో వస్తుందా? ఎవరెవరి శీలాలో, ఏడుపులో, బాధలో మనకెందుకయ్యా? దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న రీతిలో ఈ పదవి మనచేతిలో వుండగానే సిటీలో ఓ నాలుగు బంగళాలు,రెండు థియేటర్లు, ఆరు కార్లు, పల్లెలో అధునాతనమైన బంగళా టైప్ ఇల్లు, పొలాలు, బంగారం లాటివన్నీ అమర్చుకోవాలి. మన ఒక్కళ్ల పేరిట ఇవన్నీ తీసుకుంటే, మాట పడాలి. ఎంక్వైరీలు,వెధవ గోల మన బంధువర్గంలోని నమ్మకస్తులందరి పేరా ఒక్కో ఆస్తిగా సమకూర్చుకోవాలి.

ఇక అమ్మాయిలంటావా?

అవకాశాలు ఎప్పుడూ రావు. మన వయసిప్పుడు యవ్వన, కౌమార దశలు దాటేస్తోంది. వృద్ధాప్యానికి ముందున్న దశ ఇది! ఈదశలో అందమైన వయస్సు అమ్మాయిలని అనుభవిస్తే, తిరిగి మనలో యవ్వనం వస్తుంది. ఇదో నమ్మకం! అంచేత మహారాజులు, చక్రవర్తులు, నవాబులు, జమీందారులు, వగైరాలంతా అరడజను నుంచి వందం మంది వరకూ భార్యల్ని కలిగివుండే వారు. వారి అంతర్గత భావం యవ్వనం తిరిగి పొందటమే! అందుకుగాను,సామదాన బేధ దండోపాయాలు ఉపయోగించి, కన్నె పిల్లలను తమ తమ అంతఃపురాల్లోకి తరలించే వారు భార్యలుగా!

మన ఈ వయస్సు చూసి, తమంతా తాముగా ఏ యువతీ మనతో ప్రణయాన్ని అంగీకరించదు. సహజమైన వయసు, సాటి వయసునే కోరుకుంటుంది.

మనచేతిలో వున్న ఈ పదవి పవర్ తోనే, అలాటి యువతులని మనం ఉపయోగించు కోవాలి.

ఈమంత్రి వర్గం మరో ఆరు నెలలే వుంటుంది. ఆ తర్వాత అర్ధాంతర ఎలక్షన్స్ వచ్చినా ఆశ్చర్యం లేదు. రాజకీయ వాతావరణం. అలా కనిపిస్తోంది నాకు. ఈ లోగానే మనం మనక్కావలసిన డబ్బు అనుభవాలు గుంజుకోవాలి.

నీ ఇష్టం. ఆఖరు సారిగా అతి వివరంగా చెప్పాను. ఇందాక 'అక్రమ సంపాదనలకు మీ సీతక్క ఇష్ట పడదు. బాధ పడ్తుంది!' అంటూ వచ్చావు..

కానీ ఆడవాళ్ల దేమిటి? ఫంటింటికే! ఇల్లు దిద్దుకోవటానికి చక్కగా సరిపోయే స్త్రీలనుమన ప్రైవేటు వ్యవహారాల్లో తలదూర్చనివ్వకూడదు. ప్రతి విషయం చెప్పకూడదు. మీ ప్రహ్లాదకు, అతగాడి ముని మనవడి తరం వరకూ ఆస్తి, డబ్బు బంగారం సమకూర్చావనుకో సీతమ్మక్క నీ ప్రయోజకత్వానికి మురిసిపోతుందేగానీ బాధపడదు...'

ఇలా వెంకటావు చెప్పటమే గాక, రాష్ట్రాన్ని దోచుకుతినే కార్యక్రమంలో తను మునిగి పోయాడు.

రావుగారిలోనూ 'ఆశ' మొదలైంది.

రాష్ట్ర రాజధానిలోని ఓ కోటీశ్వరుడి కుమార రత్నం తప్పతాగి కారు డ్రైవ్ చేస్తూ,రోడ్డు పక్కగా నడుస్తున్న ఇద్దరు కాన్వెంటు పిల్లల్ని గుద్దేశాడు. ఆ పిల్లలిద్దరూ అక్కడి కక్కడే మరణించారు. ఆ ఇద్దరు పిల్లల తల్లిదండ్రులు మధ్యతరగతి వారే! అయితే వాళ్ల తండ్రులు తమ పిల్లల మరణానికి కారకుడైన ఆ కుర్రాడికి శిక్ష పడితీరాలనీ, తమ పిల్లల బతుకుల ధర పదివేలో, పదిక వేలో కాదనీ పట్టుబట్టారు.

కోటీశ్వరుడు గారు రావుగారిని ఆశ్రయించాడు.

సిటీలోని ఏర్‌కండిషన్డ్ థియేటర్ మీకు సమర్పించుకొంటాను లోపాయి కారిగా. పకడ్బందీగా సాక్ష్యాలు తయారయ్యాయి ఈ కేసులో! కేసుకు మంచి బలం వుంది. నాకున్నది ఒక్కగానొక్క కొడుకు. ఓ కూతురు.

మా అమ్మాయిని మీ అబ్బాయి కిచ్చి, నా ఆస్తిలో సగం ఆమెకు రాసిస్తాను కట్నంగా. మీరు ఎలాగోలా నన్ను బయట పడేయ్యాలి' అంటూ మొహమాట పెట్టేశాడు.

ఆ రాత్రి రావుగారు తీవ్రంగా ఆలోచించారు.

ఈ ఒక్క పనీ చేస్తే చాలు.. తాను కోటీశ్వరుడిగా మారిపోతాడు. తనకు చేతగాని పని కాదది!

'తెల్లవారిరండి. అవసరమైన ఏర్పాట్లుచేస్తాను' అని ఆయన గారికి చెప్పిపంపి, పడుకున్నారు.. రాత్రంతా కంత నిద్ర.. తెల్లారు ఝామున మెలుకువ వచ్చిరానిస్థితిలో , ఆ గదిలో నాయ్య గొంతు ఖంగుమంది. ఆయన హృదయాంతరాళాలు ప్రతి ధ్వనిస్తున్నట్లు,

'బాబుగారూ! ఆత్యాశకు పోయిన దొంగ పసరం పంటచేలో పడి, తన్నులు తింటుంది. 'బండకొయ్య' మెడలో వేయించుకుంటుంది. కేవలం అది దాని 'పొట్ట ఆత్రం'.

కానీ తమరికేమిటి లోటు?

రెండు తరాలకి సరిపడా ఆస్తివుంది. చినబాబుగారు డాక్టరయ్యారు. ఆయన బతుకు తెరువాయన చూసుకోగలరు? ఇక ఎవరి కోసం మీ ఆత్యాశ?

చరిత్రలో ఎందరో రాజులు, రాణులు, చక్రవర్తులు, నవాబులు, మణి ఖచిత ఖడ్గ కిరీటాలు ధరించి వెలిగొందారో గదా? వాళ్లలో ఒక్కరేనా తమ వెంట ఒక్క మణిగానీ, ఆభరణంగానీ ఆస్తిగానీ పట్టుకెళ్లగలిగారా? సమాధులలో తమతో బాటు బంగారం, వజ్రాలు ఎక్కువగా వేయించుకున్న రాజుల ఎముకలే ఆ సమాధులలో వున్నాయి ఆ ఐశ్వర్యానికి సాక్ష్యాలుగా!

ఒద్దుబాబుగారూ!

మనిషికీ, దొంగ పసరానికీ తేడా తెలుసుకోలేక పోతే, ఇక మానవ జీవితం వృధా. మా అమ్మ సీతమ్మ కలలో కూడా హర్షించదు ఈ ఐశ్వర్యాన్ని అధర్మాన్ని!

ఇద్దరు బిడ్డల మరణం తాలూకు కడుపు కోతలో వున్న ఆ తల్లిదండ్రుల నిట్టూర్పుకు, శాపానాన్ని ఈ కోటీశ్వరుడి డబ్బు ఆర్పలేదు బాబుగారూ!'

త్రుళ్లిపడి లేచారు రావుగారు. మళ్లీ నాయ్య గొంతుక! ఇదేం విచిత్రం! తను తప్పు చేయబోతున్నపుడల్లా ఇలా నారిగాడి కంఠస్వరం ఎలా వినిపిస్తోంది. ఇదీ భ్రాంతియేనా? తన భ్రమేనా?

తెల్లారేసరికి ప్రహ్లాద వచ్చాడు. అమెరికా వెళ్లేముందు తండ్రిని కలుసుకుని మాట్లాడాలని వచ్చానన్నాడు.

'నాన్నగారూ! నేను సంవత్సరం కాగానే వచ్చేస్తాను. లతను తప్ప మరెవ్వరినీ పెళ్లాడను. నేను వచ్చేసరికి మీ మనసు సర్దుకుని, మా వివాహానికి అంగీకరించమనీ, మీ పెద్దరికపు గౌరవం నిలుపుకోమని కోరుతున్నాను.

రాష్ట్ర రాజధానిలో జరిగిన ఈ యాక్సిడెంట్ వార్తలు అప్పుడే అన్ని పేపర్లో ప్రముఖ వార్తగా వచ్చేశాయి. మీ పేరు రాయకుండా మీరింటులో కొంత పక్షపాతం చూపుతున్నారనేవార్త కూడా ప్రచురితమైంది.

మీరు పెద్దలు.. నేను మీ కొడుకుని.. మీకు సలహా ఇవ్వకూడదు కానీ..నాన్నగారూ! ఆ కోటీశ్వరుడి కొడుకు కారుకింద నేనే పడి వుంటే, నేనే చనిపోయివుంటే, నా బతుకువిలువ, అమ్మ కన్నీళ్ల విలువ మీరెన్ని లక్షలుగా నిర్ణయిస్తారు? మీరు సంపాదించ బోయే ఆ రక్తపు డబ్బు నాకు ఒద్దు. అమ్మ ముట్టుకోదు. మీ ఒక్కరూ..మీరొక్కరూ మనసున్న

లస్తలో తేవింపరేరా?' రావుగారు నిర్హాంత పోయారు.

తన వేపు భయం భయంగా మాస్తూ! తల్లి పైటకొంగు వెనకాల తప్పుకు తప్పుకు తిరిగే ప్రహ్లాద కాడితగాడు!

యవ్వనం రోజుల్లో తమన్నట్లే.. తన ప్రతి బింబంలా వున్నాడు. తనంతవాడై తనకి సలహా హెచ్చరిక కూడా చేస్తున్నాడు. ! విందీపి ప్రశ్నిస్తు న్నాడు. ఆత్మ విశ్వాసానికి, తన సీతలోని అచర్యాలకీ ప్రతి రూపంలో నిల్చుని వున్నాడు. కళ్లెదుట, కళ్లెరజేస్తూ! రావుగారు క్షణ కాలం మౌనంగా వుండి మెల్లిగా అన్నారు.

'నీ ఇష్ట ప్రకారమే కానియ్ ప్రహ్లాద! నీ వివాహం ఐతలోనే తప్పక జరుగుతుంది. ఈ కేసులో నేనేమీ జోక్యం చేసుకోనని మాట ఇస్తున్నా ను. నువ్వు నిశ్చింతగా అమెరికా వెళ్లిరా! నీ పరిశోధనలో విజయం, కీర్తి సాధించుకురా!' ప్రహ్లాద తల, వెంపలు సుతారంగా నిమురుతూ అన్నారాయన. హఠాత్తుగా తను చాలా వయసు మీరినట్లు, ఇక వానప్రస్థం స్వీకరించవలసిన సమయం ఆసన్నమైనట్లు ఫీలయ్యారాయన.

ప్రహ్లాద కళ్లు కూడా చెమ్మగిల్లాయి.

'అమ్మ ఆరోగ్యం కూడా బావుండటం లేదు నాన్నగారు! మీరు దగ్గర లేక, నేను లేకపోతే, ఆమె మరింతగా తనలో తాను కృశించిపోతుందనిపిస్తోంది' అన్నాడు ప్రహ్లాద.

రావుగారు నవ్వారు.

'రాజకీయం అన్నది, ప్రజాసేవకు అనుకుని భావించి, వ్యవహరించేంత వరకూ బావుంటుందనీ, దానిని స్వార్థానికి ఉపయోగించుకుంటే, ఆ వ్యక్తికి శాంతి వుండదనీ, మహత్తర అనుభవ పాఠం తెలుసుకున్నాను ప్రహ్లాద నేను.

అవసరమైతే ఈ పదవికి రాజీనామా ఇస్తాను. మీ అమ్మను కాపాడుకుంటాను.. నువ్వెళ్లిరా!

ప్రహ్లాద సంతోషంతో పొంగిపోయాడు.

ఆరోజు విమానాశ్రయానికి ఓ మంత్రి గారి కొడుక్కి, వీడ్కోలు ఇవ్వటానికి వచ్చిన సుమారు ఏభైమంది కోటీశ్వరులతో కళకళలాడి పోయింది.

•

రావుగారింత హఠాత్తుగా మంత్రి పదవికి రాజీనామా ఎందుకు చేశారో ఎవరికీ అంతు పట్టలేదు. రాష్ట్ర మంతటా ఇదో పెద్ద వర్చనీయాంశమూ, పత్రికల్లో వూహాగానాలు బయి కూర్చుంది. ముఖ్యమంత్రి, రావుగారికి నచ్చచెప్పాలని మాశారు. కానీ రావుగారిక ఏమీ వినిపించుకోదల్చుకోలేదు. కానీ రాజీనామా ఇచ్చిన మరుక్షణం, రావుగారి చుట్టూరా వందిమాగధుల్లేరు, నవ్వుకున్నారాయన గారు లోలోపల. వెంకట్రావు మాత్రం కసిగా , కోపంగా పనికిమాలిన మనిషి! 'సిరిరామోకాలడ్డే రకం!' 'సెంటిమెంటల్ ఫూల్! ఇక ఇంతటితో ఈయన గారి రాజకీయ జీవితానికి సమాధి కట్టబడింది!' వగైరా కామెంట్స్ చేశాడు తన సన్నిహితుల దగ్గర. అలాగే ఆ కోటీశ్వరుడి కొడుకు కేసు తప్పించటానికి తాను కృషిచేస్తానని మాట ఇచ్చాడు. ఆ మేరకు డబ్బు, పదవి పవర్ అన్నీ చేతులు, నోళ్లు మారుతున్నది.

హఠాత్తుగా ఇంటికి వచ్చిన భర్తను చూసి సీతమ్మ దిగ్భ్రాంతి పొందింది.' విక్కిశల్యం కావటం' - అనే మాటకు ప్రతిబింబంలా వున్న ఇల్లాలిని మాచి రావుగారు నిర్ఘాంతపోయారు.

చాలా ఏళ్ల తర్వాత, ఇరువురూ అరమరలు విడిచి, ఒకరి కౌగిలిలో మరొకరు ఊరట పొందారు.

సీతా! తోవ తప్పిన పసరంలా పరుగెత్తాను. అలుపు వచ్చింది. ఇక విశ్రాంతిగా వుండిపోతాను. నీ దగ్గరే ప్రహ్లాద రాగానే, లతకీ ప్రహ్లాదకీ వివాహం జరిపించేద్దాం...గతం పీడకలగా మర్చిపోదాం!' అన్నారాయన గారు..

సీత మాట్లాడలేదు. ఆమె కన్నీళ్లతో ఆయన గారి ఎద తడిసిపోయింది.

•

తెల్లవారి ఆవరణంతా కలయ తిరిగిన రావుగారికి మతి పోయినట్లనిపించింది. ఆవరణ నిండుగా ఉమ్మెత్త, జిల్లేడు లాటి పిచ్చిమొక్కలు బలిసిపోయి వున్నాయి. ఎద్దుల కొట్టాలు, ఆవుల కొట్టాలు, గేదెల కొట్టాలు పేడ, కసువు కలిసి ఎండి ఖట్టలుకట్టి అపరిమితమైన అశుభ్రత, వెదువాసనలతో నిండి వున్నాయి. ఆవుదూడలకూ, గేదెదూడలకూ, ఆ అపరిశుభ్రవాతావరణంలో వుంచినందువల్ల, శరీరమంతా 'గోమర్లు' పట్టేవున్నాయి. 'రెక్క పేలు' పట్టే వున్నాయి. ఎద్దులు రెండూ బక్కచిక్కి, నిర్లిప్తమైన చూపులతో గాడిసుంజం దగ్గర కట్టివేసి వున్నాయి.

ఒక్కసారిగా తన వెండి కొండల్లాడి ఎద్దులు, పరిశుభ్రంగా వుంటుండిన కొట్టాలు, ఆరోగ్యానికీ, అందానికీ ప్రతిరూపాలుగా చెంగుచెంగున ఎగిరి దూకుతూ పరిగెత్తే లేగదూడలు కళ్ల ముందు మెదిలాయి. వాటి మధ్య ఈశ్వరాలయం ముందు 'నంది' విగ్రహంలా, వైష్ణవాలయం ముందు జయ విజయుల విగ్రహాల్లా, దేవీ ఆలయం ముందు 'శ్రీ చక్రంలా' వుండే నారయ్య... ఇప్పుడు లేకపోవడం వెలితిగా తోచింది. ఓ ప్రఖ్యాత చిత్రంలో పనికట్టుక ఓ చక్కని రంగు తుడిచి వేసినట్లుంది!

నారయ్య జీవితంలో ఇలా ఉంచేవాడా పసరాలనీ, పరిసరాలనీ?

నారయ్యని తనెలాగెంచేవాడు? ఎంత అవమానించాడు? ఎంతటి వావుదెబ్బ కొట్టాడు? దానిఫలితం ఈ తన గృహప్రాంగణపు వెలితి!

అయ్యగారు రాత్రి వచ్చిన విషయం చాయిలుకు తెలుసు. 'మళ్లీ వెళ్లిపోతారులే హైద్రాబాదు' అనే ఆలోచనలోనే ఉన్నాడు వాడు. ఈమధ్య వాడు వూళ్ళోనే ఓ చిన్న 'నాటక సమాజం' పెట్టి, సాంఘిక నాటకాల పేరుతో పిచ్చి సినిమా డ్యూయెట్లు, బూతుపాటలతో నాటకాలు ఆడిస్తున్నాడు. తనూ వేషాలు వేస్తున్నాడు. అయ్యగారు రాజకీయాల్లోకి వెళ్ళటం, హైద్రాబాదులోనే మకాంపెట్టడం వాడి ప్రాణానికి హాయిగా ఉంది! ప్రహ్లాద కూడా చదువు, హాస్పిటల్ ధోరణిలోనే ఉండేవాడు. సీతమ్మ ఏదీ పట్టించుకోవటం లేదు. కొట్టాలలో పేడ తీసినా, మానినా అడిగే వారు లేరు. ఎద్దులను మేపినా, మానినా అడిగే నాథుడు లేడు. గ్రామ రాజకీయాలు, నాటకాలు, వాడికి ముఖ్యవృత్తిగా మారి, ఈ ఇంటి పని బాధ్యతారహితమైన పనిగా మారింది...

రావుగారు కొట్టంలో ఉన్నారని వాడు గమనించలేదు. కొట్టం గోడ అవతలగా చాయిలుగాడు మరో స్నేహితుడితో మాట్లాడుతున్నాడు.

''ఒరేయ్ అంజీ! ఈ నెల తెలకపిండి, తవుడు, బెల్లం బస్తాలు అట్లాగే మిగిలి ఉన్నాయిరా...'' అంటున్నాడు చాయిలు గుసగుసగా.

అంజిగాడు నవ్వి ''ఏ మిగిలకేం చేస్తాయిలేరా చాయిలూ! నువ్వేం ఎద్దులకీ, గేదెలకీ, ఆవులకీ ఆ పిండీ, బెల్లం కుడితిలో కలిపి వేస్తున్నావా? ఏమన్నానా? వాటి ముఖానికి పుట్టే నీళ్లే గతి! సర్లే ఇంతకీ ఏం చేస్తానంటావా బస్తాలు''? అంటున్నాడు.

''చేసేదేముందీ? అలవాటేగా? మనిద్దరం కలిసి, ఈ రాత్రికి కోమటి రాములుకు అమ్మేద్దాం అన్నీ. డబ్బు కావాలినాకు... ఈ బాండీ ఒకటి పని మాపించావా? అది లేకుంటే, నాకు కాళ్ళా, చేతులూ పీకేస్తున్నాయి... అమ్మగారెటూ పట్టించుకోరు. తవుడు బస్తాలు, పిండి బస్తాలు ఉండే ఈ వరండా గది తాళం నాదగ్గరే ఉంటుందాయె! రాత్రికే అమ్మేద్దాం!'' అంటున్నాడు చాయిలు. రావుగారి కళ్ళు, మెదడు విప్పారాయి!

ఆ పగలంతా ఆయనగారెక్కడికీ వెళ్ళలేదు. ఇంట్లోనే సీతమ్మ వెంటా, వెనకా తిరుగుతూ కబుర్లు చెబుతూనే ఉన్నారు...

'నాకర్థం కానిదొకటుంది సీతా! నేనేతప్పు చేయబోయినా... మన నారిగాడి గొంతుక ప్రతిధ్వనించినట్లుండేది.'' ఒద్దు బాబుగారూ!? అంటూ! ఆ భ్రాంతి ఏమిటో బోధ పడలేదు నాకిప్పటికీ!'' అన్నారాయనగారు తన గత అనుభవాలు చెబుతూ.

సీతమ్మ చిరునవ్వు నవ్వి వూరుకుంది.

ఆ చిరునవ్వులో కోటి వెన్నెలలు కనిపించాయి రావుగారి కళ్ళకి. ఈ ఒక్కరోజులోనే ఆమెలోని అనారోగ్యం, నైరాశ్యం, ఆవేదన సగానికి సగం తగ్గినట్లనిపించాయి.

''ఈ రాత్రికి నీకో విచిత్రం చూపిస్తాను'' అన్నారాయనగారు నవ్వుతూ.

''ఏమిటి?'' అనలేదామె! గుండె నిండుగా గాలి పీల్చుకుంది తృప్తిగా! చాయిలుగాడు, అంజిగాడు, రాములుశెట్టి, తవుడు, తెలకపిండి, ఉప్పు, బెల్లం బస్తాలని...కొట్టాల చాటుగా చేరవేశారు...

రాములు రొంటి నుంచి డబ్బుతీసి చాయిలు గాడి చేతిలో పెడుతున్నాడు. సరిగ్గా ఆ టైంలోనే టార్చిలైటు వెలుగు చాయిలుగాడి కళ్ళు కనిపించకుండా చేసింది...

''దొంగవెధవా! నమ్మి, సమస్తం నీ చేతి కప్పగించినందుకు, ఇలాగేనా చేయటం?'' రావుగారి గర్జనతోబాటు, రావుగారి వెనుకటి పని వాళ్ళు రుద్రుడూ, వెంకటపతి కూడా ముందుకొచ్చి చాయిలుగాడ్ని, అంజిగాడ్ని వాటేసుకున్నారు. రాములు శెట్టి భయోత్పాతంగా అరిచాడు'' బాబుగారూ; నా తప్పులేదండీ! నెలనెలా ఇట్టాగే అమ్ముతున్నాడు చాయిలు... ఒద్దంటే వెళ్ళిపోతానండీ! నన్ను తన్నించకండి బాబూ!'' అంటూ.

''తెల్లారేసరికి, ఈ ఛాయలలో కనిపించావంటే, కాల్చిపారేస్తాను. వెళ్ళు.. వెళ్ళు.. నా కళ్ళకి కనిపించకుండా వెళ్ళు!''

రావుగారు మళ్ళీ గర్జించారు. చాయిలు అంజిగాడు, పరుగుతీశారా చీకట్లో.

''ఉలవలు, పత్తిగింజలు కూడా ఇట్టాగే అమ్మేవాడండీ వీడు'' అన్నాడు రాములు ప్లేటు ఫిరాయిస్తూ.

''కొనేవాడివిసువ్వేగా?'' అన్నారు రావుగారు కోపంగా...

'నేనేకాదండి. చాలామంది ఉన్నారు. వెళ్తొస్తానండీ బాబుగారూ! దణ్ణాలండీ!'' రాములు శరవేగంతో వెళ్ళిపోయాడు.

కొట్టాల క్రీనీడలో నిల్చుని ఉంది సీతమ్మ ఇదంతా మాస్తూ, రావుగారి ఆజ్ఞమేరకు.

''మాశావా! ఇల్లిలా మారిపోయిందో!'' అన్నారు రావుగారు నిట్టూరుస్తూ.

''రాముడులేని అయోధ్యలా!'' అంది సీతమ్మ.

అంతటి బాధలోనూ రావుగారికి నక్కలిగింత పెట్టినట్లు నవ్వొచ్చింది... ఆమె వేపు ఆరాధనగా, ఆప్యాయంగా మాశారు.

''మరి నువ్వెలా ఉన్నావీ ఇంట్లో ఇంత నిర్లిప్తంగా!'' అన్నారు.

''రెండోసారి వనవాసంలో సీత ఎలా బతికి ఉంటుంది? అలా!'' అంది సీతమ్మ. ఆమెకు కన్నీళ్ళు కమ్ముకువచ్చాయి...

మేడమీదకు నడిపించుకు వెళ్ళారు రావుగారామెను.

''ఒద్దొద్దు. అలాంటి ఉపమానం చెప్పకు...

వేసొచ్చాను... నీకోసం... నాకోసం... మన కోసం... మరి వెళ్ళమగాక వెళ్ళను! నీ కన్నీళ్ళు నన్ను నిలువునా కాల్చేస్తున్నాయి సీతా!

వాలో తాత్కాలికంగా ఓ మృగం తలెత్తిన మాట నిజమే! అది పారిపోయింది! ఇప్పుడు నేను నేనుగా, నీ వాడిగా ఉన్నాను. నన్ను నమ్ము. శేష జీవితం నిశ్చింతగా, ప్రశాంతంగా గడిపివేద్దాం. రేపు ఉదయం కృష్ణమూర్తిగారింటికి వెళ్ళొద్దాం ఇద్దరం!" అన్నారాయనగారు.

"నిజమా?" అంది సీతమ్మ ఆశ్చర్యంగా, అనుమానంగా.

"గతానికి పశ్చాత్తాపం చెంది పునీతుణ్ణయ్యాక కూడా, నీతో అబద్ధాలు చెబితే, వాక్కుళ్ళుంటా యా? కృష్ణమూర్తితో చాలా విషయాలు మాట్లా డాలి. నారిగాడిని పిల్చుకురావాలి మనింటికి!" అన్నా రాయనగారు ఆవులిస్తూ.

• • •

"అరె! ఏం విచిత్రం? ఎంత సంతోషం? రావుగారు, సీతమ్మక్క ఉదయాన్నే వచ్చేశారు! రాజ్యం! త్వరగా రావోయ్! మీ అన్నగారినీ, వదినగారి నీ మర్యాద చెయ్యాలి నువ్వు. లతా! త్వరగా రామ్మా! మాసయ్యగారికీ, అత్తయ్యకీ కాఫీ పట్టా!" కృష్ణమూర్తి హడావుడి పడిపోయాడు. అతగాడి ఏ అణువులోనూ, అంతక్రితం రావుగారి తో తనకు వచ్చిన మనస్పర్థల ఛాయకూడా లేదు!

రాజ్యలక్ష్మి, లత వచ్చారు...

అందరికందరూ గతం త్రవ్వుకోదల్చుకోలేదు. సుదీర్ఘ వియోగానంతరం కలుసుకున్న ప్రాణ స్నేహితుల మధ్య వెల్లివిరిసే ఆనందోత్సాహాలతో ఆ ఇల్లు కళకళలాడి పోయింది. నారయ్య ఎద్దుల కొట్టంలో ఎద్దులను కట్టివేస్తున్నాడు కుడితి తాగించి. కృష్ణమూర్తి ఎద్దులు కొండల్లా మెరుస్తు న్నాయి... కొట్టాలు పరిశుభ్రతకు మరోరూపుగా వున్నాయి...నారయ్య వాటన్నిటిమధ్య మహాయోగిలా, తన పని తాను చేసుకుపోతున్నాడు. నారయ్యను తనిప్పుడు ఎలా పిలవాలో, ఎలా రమ్మని అర్థిం చాలో అర్థంగాక సతమతమౌతున్నారు రావుగారు. అహం ఓ వేపు, ఆత్మార్పణం ఒకవేపు ఆయనగారి కళ్ళల్లో, మనస్సులో దోబూచులాడుతున్నాయి.

సీతమ్మకు తెలుసాయనగారి మనస్సు.

కొట్టాలదగ్గరగా నడిచింది.

"నాయనా! నారయ్యా! ఇంకా ఇక్కడే ఉండి పోతే ఎలా నువ్వు? ప్రహ్లాద రాగానే, లత, ప్రహ్లాదల పెళ్లి ముహూర్తం పెట్టించాలంటున్నారు మీ బాబు గారు. మన ఇల్లు, కొట్టాలు, శుభ్రం చెయించు కోవాలి. పశువుల ఆలనా, పాలనా చూసుకోవాలి... నువ్వు సాయంలేకుంటే, నేనొక్కర్తెనూ ఆ రుద్రు డూ, వెంకటపతిలతో అన్నీ సవరించలేను. ఈ రోజుమంచిరోజు... పద వెళ్దాం!" అంది నారయ్యతో.

నారయ్య తలెత్తి ఆమె వేపు చూశాడు.

తను పురిటిగుడ్డుగా ఉన్నప్పుడే చనిపోయిన తన తల్లి రూపం తన అయ్య వర్ణించగా విన్నది... ఆమెలో ప్రతిబింబించిందా క్షణంలో అతగాడి కన్నుకి.

దేవుడికొండలో ఆ రోజు తను మొక్కిన దిగంబర దివ్యమూర్తి కళ్ళలోని కరుణ, తేజస్సు కనిపించాయామె కళ్ళలో. ఆ దివ్యమూర్తి దివ్యవాణి ఝంగుమందామె గొంతుకలో... కన్నతల్లి చేతులు చాచి పిలుస్తున్నట్లు అనుభూతి కలిగింది నారయ్యకు.

"పదండమ్మా! వచ్చేస్తా!" అన్నాడు నారయ్య.

రావుగారు "హమ్మయ్య" అనుకున్నారు లో లోపల.

"కృష్ణమూర్తీ ఇదే చెప్పటం! నీ ఎద్దులు, నా ఎద్దులు, నీపని, నాపని అనే తేడా లేదు నారయ్యకిక. రుద్రుడూ, వెంకటపతీ కూడా ఉన్నారులే. అందరూ కలిసి రెండిళ్ళనీ చూసుకుంటుంటారు. లతా! మీ అత్తయ్య ఆరోగ్యం బాగాలేదు. నువ్వు రావాలి. ఆమెకొస్త వంటసాయం చెయ్యాలి. కాదంటావేమో! ప్రహ్లాద అమెరికావెళ్తూ, నీ కిలా చెప్పమని నాతో చెప్పి మరీ వెళ్లాడు. నీ హాస్పిటల్, ప్రహ్లాద హాస్పిటల్ తాత్కాలికంగా మూసేసి, ప్రహ్లాద వచ్చాక, ఇద్దరూ ఒకే ఆస్పత్రి నడుపుదురుగాని... మీ ఇద్దరూ ఇల్లు చూసుకుంటుంటే నేను, మీ అత్తయ్య యాత్రాస్పెషల్‌లో వెళ్ళి, కొత్తగా "హనీ మూన్" చేసుకుంటాం!" అన్నారు రావుగారు నవ్వుతూ.

లత, రాజ్యలక్ష్మి, కృష్ణమూర్తి హృదయాలు ఉప్పొంగాయి ఆనందంతో.

• • •

లాస్‌ఏంజిల్స్‌లోని వైద్య పరిశోధనా సంస్థ నుండి వెలువడిన ప్రకటన, అన్ని దేశాల ప్రముఖ పత్రికలలోనూ ప్రచురింపబడిందారోజు!

సర్వ ప్రపంచాన్ని భయభ్రాంతం చేస్తున్న 'ఎయిడ్స్' వ్యాధికి లాస్ ఏంజిల్స్‌లో ప్రయోగాత్మ కంగా చికిత్సా విధానం కనుగొనబడింది.

ఎయిడ్స్ వైరస్‌ను ఎదుర్కోవటంతోబాటు, అటు రోగి శరీరంలో వ్యాధి నిరోధకశక్తిని కూడా పెంపొందించగల మిశ్రమ ఔషధాలను కనుగొన్నా రు శాస్త్రజ్ఞులు. ఇక వర్ధమాన దేశాలలో కూడా ఈ ఔషధాలను ప్రయోగించి ఫలితాలు సేకరించే కార్యక్రమం రూపుదిద్దుకొంటోంది.

"ఎయిడ్స్" (అక్వాయిర్ ఇమ్యూన్ డెఫిషియెన్సీ సింఢ్రోమ్స్") ("ACQUIRED IMMUNE DEFICIENCY SYNDROME" ఎదుర్కొనేందుకు ఆ మిశ్రమ ఔషధాలను, రోగులను రెండు వర్గాలుగా రూపొందించి, ప్రయోగం జరుపుతారు. ఎయిడ్స్ వ్యాధికి గురై, ఆ వైరస్ మెదడుకు చేరుకొన్న దశలో, ఆ వ్యక్తికిక జ్ఞాపకశక్తి తగ్గి, మానసిక బలహీనతలన్నీ ఏర్పడతాయి. అలా ఈ సరికే ఎయిడ్స్ వైరస్ శరీరంలో ప్రవేశించిన వ్యక్తులకు "రిబావిరిన్" ఔషధాన్ని ఇస్తారు.

ఇక రెండో ఔషధమైన "థైమో పెంటిన్" కూ, థైమస్ గ్రంధి ఉత్పత్తి చేసే ఒకానొక హార్మోనుకూ రసాయనిక సంబంధం ఉంది. ఈ గ్రంధిపైననే ఎయిడ్స్ వైరస్ దాడిచేస్తుంది. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులలో వ్యాధి నిరోధక శక్తిని పునరుద్ధరించేందుకు 'థైమో పెంటిన్' ఉపయోగ పడుతుంది.

"A.Z.T" (AZIDOTHYMIDINE) అనే ఔషధం ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు-ఇంకా వ్యాధి ఎక్కువకాకుండా కొంతకాలం అరికడుతుంది.

ఎయిడ్స్ వ్యాధి కేంద్రనాడీ మండలాన్ని దెబ్బ తీసిన సందర్భాలలో "రిబావిరిన్" ఔషధం బాగా పని చేస్తుంది.

"హెచ్.టి.ఎల్.వి-3 (H.T.L.V-3), ఎల్ ఏ పి (L.A.P) వైరస్‌ను అణచి వేయటంద్వారా ఎయిడ్స్ వ్యాధిని పెరగకుండా ఆపటం, తగ్గుముఖం పట్టించడం సాధ్యమౌతుంది.

"రిబావిరిన్" మాత్రలుగానూ, "థైమో పెంటిన్" కండరానికి వేసే ఇంజక్షన్‌గానూ రోగు లకు ఇస్తారు. ప్రఖ్యాత శాస్త్రవేత్తలు డాక్టర్ "స్కాలరో" డాక్టర్ పీటర్ కెన్నెడీలు పై సమా చారాన్ని ప్రయోగాత్మకంగా విడుదల చేశారు. ఈ ప్రయోగాలలో పాల్గొన్న ఇతర శాస్త్రజ్ఞులు, డాక్ట ర్లు, అన్ని దేశాలకు సంబంధించిన వారూ ఉన్నా రు. వారిలో ప్రహ్లాద ఒకడు!

అమెరికా జరిపిన ఒకానొక సర్వేలో ప్రస్తుతం డెబ్బైఏడు (77) దేశాల్లో, సుమారు ముప్పై నాలుగువేల మంది పైగా ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు ఉన్నారు (34000). అయితే, ఈ చికిత్సా విధానం, ప్రయోగ ఫలితాలు పూర్తిగా విజయ వంతం కావటానికి మరో ఆరు నెలలుపైగా పడుతుంది. ఆ తర్వాత, దేశ దేశాలలో మారు మూలల్లో సైతం, ఎంత వరకూ ఈ వ్యాధి సోకిన వ్యాధి గ్రస్తులున్నారో అంచనా వేయబడాలి. వారివారి రోగ తీవ్రతనుబట్టి, మందుల వాడకం ఆధారపడి ఉంటుంది. ఒక్కొక్కసారి రోగి ఆరోగ్యపరిస్థితినిబట్టి కొత్త రక్తం ఎక్కించవలసి రావొచ్చు.

• • •

కృష్ణమూర్తి, రావుగారు, లత, ఉప్పొంగిపోయారా వార్త చదివి. ప్రహ్లాద కూడా వివరంగా తనూ ఆ ప్రయోగాలలో భాగం పంచుకోగలిగినందుకు గర్విస్తూ వ్రాశాడు. స్వదేశానికి వచ్చాక ప్రహ్లాదకు సన్మానం జరుగుతుందని దేశ వైద్య ఆరోగ్య శాఖ కేంద్ర మంత్రిత్వశాఖ ప్రకటించింది. కృష్ణమూర్తి

# ఒకసారి వీరిలా అన్నారు!

కథ, నవల ఈ రెండు పూర్తి ఆధునిక రాత సాహిత్య రూపాలు. ఇవి మధ్యతరగతి ప్రజలకే పరి మితమవుతాయి పాత సమా జాన్ని ధిక్కరించి కొత్తసమాజం వైపు అడుగువేస్తున్న క్రమంలో ఆయా పరిస్థితుల్ని, ప్రజల చైత న్యాన్ని రాజకీయ మలుపుల్ని కథా రూపాలు ప్రతిబింబిస్తాయి. దృశ్య, మౌఖిక రూపాలు మళ్ళీ చరిత్ర నిర్మాతలైన ప్రజలకు దగ్గ రగా పోతాయి. కథ, నవలకు ఆ పరిధి స్వభావం లేదు. కాబట్టి అవి శ్రమజీవులైన ప్రజలకు దూరంగా ఉంటాయి. ప్రజల పోరాట క్రియాశీలక స్వభావాన్ని యధాతథంగా సమర్థించాయి. 'మాలపల్లి' లాంటి ఒకటి అరా నవలలు ప్రజల జీవితాన్ని చిత్రిం చాయి. తెలంగాణా రైతాంగ పోరా టం ప్రభావంతో వెలువడిన ముఖ్యమైన నవలల్లో (ప్రజల మనిషి, గంగు, ఓనమాలు, మృత్యువు నీడల్లో, మృత్యుంజ యులు, సింహ గర్జన) రైతాంగ సంబంధాలు పోరాటాలు గాఢం గా హత్తుకునేలా వైవిధ్యపూరితం గా రచింపబడినాయి.

—జయధీర్ తిరుమలరావు

రావుగార్లు ఆ విషయాలు చర్చించుకుంటుంటే, ఎంటుండిన నారయ్య ఏట్టార్చాడు సంతోషంగా!

• • •

అంత, సప్తోదం వివాహం అయింది. ఆ పెళ్ళి సంబరంలో నారయ్య అన్ని పనుల్లో తానే అయి తిరిగాడు. "నా పనిపూర్తయ్యింది" అనిపించిందేమకో అతగాడికి చాలాపార్లు ఆ పెళ్ళిలో!

అంత, సప్తోద హనీమూన్‌కు వెళ్ళారు.

ఆ రోజు సాయంత్రం పశువులని ఇంటికి తోలుకు రాబోతున్న నారయ్యకు, వింటున్న, దేవుడికొండ మీద నుంచి "నాయనా!" అన్న పిలుపు వినిపించింది.

ఆ పిలుపతగాడిని అయస్కాంతంలా ఆకర్షించి, దేవుడి కొండకేసి పడివేలా చేసింది.

తోటి పశువుల కాపర్లు "నారయ్యా! ఎక్కడికి? ఇంటి కెళదాం! ఎద్దులు ఇంటి ముఖం పట్టాయి!" అని కేకలేస్తున్నారు. ఆ కేకలతగాడి చెవులకు వినిపించలేదు. అతగాడి చూపు, మనసు, దేవుడికొండ మీదా! ఆ దివ్యవాణి పిలుపు మీదా కేంద్రీకృతమైపోయాయి. మరో ప్రపంచానికి సంబంధించిన వ్యక్తిలా దేవుడి కొండ ఎక్కసాగాడు. "ఆ పిలుపు మరెవరికీ వినిపించలేదు మరి"

పశువుల కాపర్లు చెప్పగా, రావుగారు, సీతమ్మ విని పూరుకున్నారు. ఏం చెయ్యాలో తోచకుండా ఉంది వాళ్ళిద్దరికీ.

"పిచ్చి పనరం గాడెందుకలు పరుగెత్తాడో!" అనుకున్నారు రావుగారు. ఆయనగారిలోనూ పితృవాత్సల్యం కలవరపరిచింది నారయ్యపట్ల. అయితే బైట పడలేదు వ్యాగ్రాసంలో. సీతమ్మకు మాత్రం తల్లిపేగు ఒకింత మంటగా తోచింది అపశకునంలా! కానీ "మనిషి బ్రతుకెంత నిత్యం సత్యమైందో, మృత్యువూ అంతే! జరామరణ చక్రనేమిలో ఒక్కో టైం ఒక్కొక్కరికి కేటాయించబడి ఉంటుంది. ఆ టైం వస్తోందని ఆందోళన చెందటం కంటే, ఆ సమయానికి నిండుమనసుతో మనల్ని మనం సన్నద్ధం చేసుకోవటం మనిషి కర్తవ్యం!"

-అనే ప్రతిధ్వని పలికిందామె గుండెలోతుల్లో.

అది నారయ్య గొంతుకలా, అతగాడి పిల్లన గ్రోవి వాద్యంలా మృదువుగా... కన్నబిడ్డ కంఠస్వరంలా వినిపించిందామెకు.

ఇది భ్రాంతా? భ్రమా? అనుకుందికాసేపు... ఆ రాత్రంతా ఆమె తన పడకమీద అశాంతంగా అటూ ఇటూ పొర్లుతూనే ఉంది. కంత ఎద్దురతో ఆమె గుండె లోతుల్లో కన్నీళ్ళు పొంగుతున్నాయెందుకో!

• • •

కొండమలుపు తిరిగాడు నారయ్య... ఆ పిలుపు వినిపిస్తూనే ఉంది. "నాయనా!" అంటూ. అదతగాడి అంతరంగాన్ని శీతల చందన స్పర్శలా స్పృశిస్తోంది. కన్నతల్లి పిలుపులోని మాధుర్యం, సర్వపరాపర సృష్టికే మూలమైన ఒకానొక దివ్యశక్తి దివ్యవాణిలోని మాధుర్యం ఆ పిలుపులో ఉంది. సంధ్య చీకట్లు అలుముకుంటున్నాయి. కొండలోని మహావృక్షాలమీద సంధ్యారుణకాంతులు ఇంద్రధనస్సు రంగులలో పరచుకుంటున్నాయి. ఎరుపు, తెలుపు, నారింజ రంగులతో వింత అందాలను విరజిమ్ముతోంది 'కొండలోయల్లోని "దాసం" ప్రాంతం"

ఆ పిలుపు అక్కడ ఆగింది!

నారయ్య కళ్ళెత్తి చూశాడు.

ఎదురుగా దిగంబరుడైన దివ్యరూపం... శరీరాన్ని కప్పుతున్న జడలు... సంధ్యారుణ కాంతులలో పోటీపడుతున్న శరీరచ్ఛాయ.

"నాయనా!" అదే దరహాసం... అదే పిలుపు కదలిక. ఎర్రతామర మొగ్గలలాంటి అవే పాదాలు...

"స్వామీ!" నారయ్య గుండె, కళ్ళు ఆర్ద్రమైపోయాయి. "ఎన్నాళ్ళకి? ఎన్నేళ్ళకి నామీద దయ కలిగింది స్వామీ!" అన్నాడో లేదో తెలియదు. మాటలకందని హృదయస్పందన అది. మాటలు నిండిన మౌనం అది. సాష్టాంగపడ్డాడు నారయ్య. "ఇక వదిలి వెళ్ళకు. నా కిక్కడ చేయవలసిందంటూ ఏమీలేదు. నాకు బంధాలు ఏమీలేవు... ఈ అనంత శాంతిని నాకిక దూరం చేయకు..."

అంది నారయ్య ఆత్మార్పణ ఆర్తి.

ఆ దివ్యరూపం చెన్నెంలా కరిగింది... నారయ్య శిరస్సు మీద ఆ దివ్య హస్తం క్షణకాలం నిమిరింది. నారయ్యలో విద్యుత్ ప్రసారంలాటి వింత కదలిక...

"బాబు నాయనా! ఇక నీ అద్భుతశక్తిని అనవసరంగా బహిర్గతం చేస్తారు అందరూ! నీకు శాంతి, సుఖం ఉండవు. అందుకే పిలిచాను. వెన్నెల్లో వెళ్ళాము. నిన్ను నాలోనే కలుపుకుంటాను!"

అది దివ్యవాక్కో, అనుభూతో నారయ్యకు తెలియదు. అతగాడు లేచి ధ్యానంపట్టు వేసుకున్నాడు. సంధ్యారాగం మాయమై, వెన్నెల వెల్లువలై వస్తోంది. ఆ వెన్నెల వెలుగులో ఆ దివ్యమూర్తిలో కలిసి పోయాడు నారయ్య. అంతటి వెన్నెలలోనూ ఆ గ్రామం అంతా విస్మయపోయేలా, వింత చూసేలా... దేవుడి కొండ మీద నుంచి గ్రామం వడివెత్తిపోదరకూ సాగి, నీలి, శ్వేత, పసుపు, ఎరుపు రంగుల మిశ్రమ మనోహర వర్ణంలో ఓ పెద్ద నక్షత్రం వింత కాంతులు విరజిమ్ముతూ రాలిపోయింది!

సీతమ్మ గుండె కలుక్కుమంది.

రావుగారు నిర్ఘాంతపోయారు.

ఊరు ఊరంతా అదేమిటని చర్చించుకొంటోంది. నారయ్య నిర్జీవ కళేబరం, మెల్లిగా పక్కకు ఒరిగింది. ఆ గ్రామంలో అందరి కొట్టాలలో ఉన్న పశువులన్నీ మోరలెత్తి ఆకాశం కేసి చూశాయి. అన్నిటి హృదయాలలో... తమ అప్పుడెవరో మరణించిన ఆవేదన పొంగిపొరలింది ఆ క్షణంలో.

• • •

(సమాప్తం)

(శ్రీ మాల్యాద్రి లక్ష్మీనృసింహస్వామి దివ్య పాదారవిందములకు భక్తి ప్రపత్తులతో అంకితం).

# 'ఎన్టీఆర్' చెప్పిన 'యోగ' చిట్కాలు

సినిమారంగంలోనైతేనేమీ, మరే రంగంలో అయినా ఎవరైనా దారుఢ్యంతో, ఉత్సాహంతో చిర కాలం నవనవలాడుతూ ఉండాలంటే యోగవిద్య క్రమపద్ధతిలో అభ్యసించడం మంచిదని ఎన్టీఆర్ సలహా ఇచ్చారు.

1967 మే ఏడో తేదీన మద్రాస్ త్యాగరాయ నగర్లో వాల్తేరు యోగవిద్యాచార్యుడు సచ్చిదానందస్వామి యోగవిద్యా ప్రదర్శనలకు అధ్యక్షత వహిస్తూ రామారావు మాట్లాడుతూ స్వానుభవంతో యోగాసనాల సత్ఫలితాలను చెప్పగలుగుతున్నానన్నారు. వేదకాలం నుంచీ యోగవిద్య ఆచరణలో ఉందని, మరెన్ని శతాబ్దాలకైనా దాని విలువ ఉండనే ఉంటుందన్నారు. కైలాస పర్వతం ఎత్తిన రావణాసురుడు నుంచీ సినీనటుడు రామారావు వరకు యోగవిద్య సత్ఫలితాలు పొందిన వారేనన్నారు.

# తేనెటీగలు పొగ మేఘాలు

శాస్త్రవేత్తలు ఈ మధ్య తేనెటీగలు, తేనె తుట్టెపై తమ దృష్టిని సారించారు. తేనె తుట్టెలో వేలాది తేనెటీగలుంటాయి. ద్వారం ఒకటే ఉంటుంది. అయినా తేనెటీగలకు తేనె తుట్టెలో మంచి గాలి లభిస్తుంది. లోపలి వేడుగాలి బయటికి వచ్చేస్తుంది.

తేనెటీగలపై ఈ పరిశోధనను న్యూయార్క్ స్టేట్ విశ్వవిద్యాలయానికి చెందిన ఒక వైజ్ఞానిక బృందం చేపట్టింది—

అయితే తేనెటీగల బృందం తేనె తుట్టెలో సామూహికంగా నిర్వహించే కృత్యం ద్వారా తేనె తుట్టెలోని వేడు గాలి బయటికి వస్తుందనీ, వెలుపలి గాలి లోనికి ప్రవేశిస్తుందనీ కనుగొన్నారు. అయితే తేనె తుట్టె లోపలి వేడు గాలిని బయటికి పంపించడానికి తేనెటీగలన్నీ కలిసికట్టుగా, ఒక క్రమ పద్ధతిలో తమ రెక్కల్ని ఆడిస్తాయి. అలా క్రమంగా లోపలి వేడుగాలి బయటికి వస్తూవుంటుంది. కాగా ఆ స్థానాన్ని బయటి మంచి గాలి ఆక్రమించుకుంటుంది.

తేనె తుట్టెలోని వాతావరణ కాలుష్యాన్ని తేనెటీగలన్నీ ఇలా కలిసికట్టుగా దూరంచేసుకుంటున్నాయి. మంచి వాతావరణాన్ని సృష్టించుకుంటున్నాయి.

అయితే తేనెటీగలు కలిసికట్టుగా 'ఎగ్జాస్ట్ ఫ్యాన్' పద్ధతిలో వేడుగాలిని బయటికి పంపించి మంచిగాలిని లోనికి వచ్చేలా చేసుకుంటున్నాయి.

—ఎ.పి.నాథ్